ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
శుక్రవారం 18 ఆగస్టు 2017 • 16



కాకినాడ కార్పొరేషన్ లో తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతో కూడిన కరపత్రాన్ని విడుదల చేస్తున్న మంత్రులు కళావెంకట్రావు, చినరాజప్ప, జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, ఎమ్మెల్సీలు వీవీవీ చౌదరి, చిక్కాల రామచంద్రరావు, ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్

ఆలోచించండి..!

ఆరాచకం వైపా..అభివృద్ధి వైపా..

ఇన్ చార్జి మంత్రి కళావెంకట్రావు

40 డివిజన్లలో గెలుపు మాదే : డిప్యూటీ సీఎం చినరాజప్ప

- మధ్య పేజీల్లో..




గ్రూపుల బెడద.. రెబెల్స్ దెబ్బ

కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీకి ఆది నుంచీ సవాళ్లే

విజయసాయి వ్యూహాలకు వర్గపోరుతో గండి

ప్రాధాన్యత ఇవ్వడంలేదని కీలక నేతల అలక



కాకినాడ కార్పొరేషన్‌లో వైసీపీకి దెబ్బమీద దెబ్బ తగులుతోంది. కోఆర్డినేటర్లు, ముఖ్యనేతల మధ్య సాగుతున్న వర్గపోరుతో సతమతమవుతున్న వైసీపీకి ఇపుడు కొత్త తలనొప్పి ఎదురైంది. మెజార్టీ డివిజన్లలలో రెబల్స్ దెబ్బ ఆ పార్టీకి తలనొప్పిగా తయారైంది. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 16తో గడువు ముగిసినా 48 వార్డులకుగానూ, 30 వార్డులకుపైగా రెబల్స్ బరిలో నిలబడ్డారు. రెబల్స్‌ని ఎన్నికల బరి నుంచి తప్పించేందుకు ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటిదాకా ఫలించలేదు. దీంతో వైసీపీకి ఎదురీత తప్పేలాలేదు.

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)

కాకినాడ నగరంలో ముత్తా శశిదర్ వైసీపీ కోఆర్డినేటర్‌గా ఉంటుండగా.. మూడు నెలల కిందట జగన్‌కు కీలక అనుచరుడు, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డికి కాకినాడ సిటీ పార్టీ కోఆర్డినేటర్ పదవి కట్టబెట్టారు. దీంతో అప్పటి వరకు కోఆర్డినేటర్ బాధ్యతలలో ఉన్న శశిధర్‌కి చెక్‌పెట్టినట్లయింది. దీంతో శశిధర్, ఆయన వర్గం వైసీపీ అధినేత జగన్ వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తి కిలోనయ్యింది. ఈ పరిణామాలు చక్కబడకుండానే కాకినాడ కార్పొరేషన్‌కి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. వైసీపీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని ఆ పార్టీ అధినేత జగన్.. రంగంలోకి దించారు. విజయసాయి వచ్చి నేతల మధ్య సమన్వయం చేసి వెళ్లారు. ఈ సమన్వయం **- మిగతా 15లో**

కాకినాడ ఎన్నికలకు హైకోర్టు ఓకే

కాకినాడ : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు యధావిధిగా నిర్వహించుకోవచ్చని ఉమ్మడి హైకోర్టు గురువారం తీర్పు చెప్పింది. ఏబై వార్డులకు ఎన్నికలు జరపాలని కాకినాడకు చెందిన టీబీ ప్రసాద్ హైకోర్టును ఆశ్రయించారు. కాకినాడ కార్పొరేషన్‌కి 48 వార్డులకే ఎన్నికలు నిర్వహిస్తున్నారని.. ఈ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోర్టుకు విన్నవించారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఎటువంటి మార్పులు అవసరం లేకుండా యథావిధిగా ఎన్నికలు జరపవచ్చని హైకోర్టు బెంచ్ ఆదేశించింది. కేసును సెప్టెంబరు రెండవ వారానికి వాయిదా వేసింది. అయితే కోర్టు ఏ తీర్పు ఇస్తుందోనని ఆందోళనగా ఉన్న అధికారులకు ఎన్నికలు యథావిధిగా నిర్వహించుకోవచ్చని హైకోర్టు ఇచ్చిన తీర్పు ఊరటనిచ్చింది.



వెళ్లిరండి!

లక్ష్యాన్ని చేరుకోని ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు శ్రీముఖం

జిల్లాలో 138 మంది తొలగింపు... అయినా అందరూ విధుల్లోనే..

కొనసాగుతున్న వారిని అంగీకరించని ఆన్ లైన్

కొత్తవారి నియామకం ఉన్నట్టా లేనట్టా

అమలాపురం రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకంలో లక్ష్యాన్ని చేరుకోలేని క్షేత్ర సహాయకులు (ఫీల్డ్ అసిస్టెంట్లు)ను విధుల నుంచి తొలగించారు. జిల్లావ్యాప్తంగా 138 మంది క్షేత్ర సహాయకులు తొలగించినట్టు సమాచారం. వారి స్థానంలో కొత్తవారి నియామకానికి సంబంధించి మాత్రం ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. విధుల నుంచి తొలగించబడిన వారే ఇప్పటికీ విధులు నిర్వహిస్తున్నారు. కానీ ఆన్‌లైన్ విధానంలో మాత్రం తొలగించబడిన వారిని కంప్యూటర్లు అంగీకరించడంలేదు. చివరికి వారి పేర్లను సైతం ఆన్‌లైన్‌లో తీసివేశారు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఉత్పన్నమై జిల్లాలో సుమారు 400 మందిని విధుల నుంచి తొలగించడంతో వారంతా కోర్టును ఆశ్రయించి న్యాయం పొందారు. మరోసారి న్యాయస్థానాన్ని ఆశ్రయించాలా లేక తిరిగి వారినే కొనసాగిస్తారో తెలియని పరిస్థితి. చిత్రమేమిటంటే ఉపాధి హామీలో పనిచేసే క్షేత్ర **- మిగతా 15లో**



విద్యాలయంలో విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్వరి

విద్యాలయం ప్రత్యేకాధికారి సస్పెన్షన్

- 3లో

టీడీపీకి జ్యోతుల చంటిబాబు రాజీనామా

- 7లో

గూడు చెదిరిపోదు..



ఆక్రమణదారుకు అండగా ప్రభుత్వం జీవో

ఏళ్ల తరబడి ఉంటే పట్టా మంజూరు

నిబంధనలకు లోబడి వంద గజాల్లోపు వారే అర్హులు

తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలి

మండ పేట : గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి ఏళ్ల తరబడి నివాసం ఏర్పాటుచేసుకుని ఉంటున్న పేదలకు దానిపై ఎలాంటి హక్కులు ఉండేవి కాదు. ఎప్పుడోకప్పుడు వీటిని తొలగించడమూ చూస్తున్నాం. ఇక నుంచి అలాంటి వారికి ఆ భయం లేదు. ప్రభుత్వమే నేరుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారి ఇళ్లకు సంబంధించి 100 గజాలలోపు **- మిగతా 15లో**

మినీ లోకం



నువ్వే నిలువెత్తు బంగారానివి డియర్... నీకు బంగారంతో పనేంటి...!



అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో గురువారం 3570 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.30లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.లక్షా90వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	22
ఓల్డ్‌సీసీ	47	16
న్యూసీసీ	47	19
ప్రకాశ్‌సదన్	86	11
ఎస్‌జీహెచ్	59	18
హరిహరసదన్	140	65
సత్యనికేతన్	60	25
వనదుర్గ	12	4



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి గురువారం 611మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.98877 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.27712 వచ్చినట్టు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	63
రిటైల్	77
విత్‌స్కిన్	108
స్కిన్‌లెస్	127

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.59
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.59

లాభమా.. నష్టమా..?

2019 ఎన్నికల నాటికి మన్యంలో తగ్గనున్న గిరిజనేతర ఓట్లు
పోలవరం పునరావాసంతో 5 మండలాల నుంచి తరలిపోనున్న గిరిజనేతర్లు
పెద్ద సంఖ్యలో తగ్గిపోయే ఓటు బ్యాంకుతో ఎవరికి నష్టం.. ఎవరికి లాభం?
రంపచోడవరం నియోజకవర్గ పునర్విభజన అసాధ్యమేనా?
జగ్గంపేట నియోజకవర్గానికి పెద్ద ఎత్తున పెరగనున్న ఓట్లు

రంపచోడవరం: రాష్ట్ర పునర్విభజన, పోలవరం ప్రాజెక్టు అంశాలు రంపచోడవరం నియోజకవర్గ రాజకీయ స్వరూపాన్నే మార్చేస్తున్నాయి. 2019 ఎన్నికల నాటికి 25 నుంచి 30శాతం ఓట్లు ఇక్కడి నుంచి తరలిపోనుండగా, జగ్గంపేట నియోజకవర్గానికి పెద్దఎత్తున ఓట్లు చేరుతున్నాయి. ఏడు మండలాలుగా ఉన్న రంపచోడవరం నియోజకవర్గం పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణ నుంచి 4 మండలాలు ఇందులో కలవడంతో 11 మండలాలతో అతిపెద్ద నియోజకవర్గంగా ఆవిర్భవించిన సంగతి తెలిసిందే. 2019లో జరిగే సాధారణ ఎన్నికల్లో ఇంత పెద్ద నియోజకవర్గంలో నెగ్గుకు రావడం భారంగా భావిస్తున్న పార్టీలకు ఇక్కడినుంచి 30శాతం గిరిజనేతర ఓట్లు తరలిపోతున్న అంశం శరాఘాతంగా మారింది. ఓటర్ల శాతం తక్కువగానే ఉన్నప్పటికీ అత్యధికంగా పోలింగ్‌లో పాల్గొని విజయాన్ని నిర్దేశించే శక్తిగా పేరుగాంచిన గిరిజనేతర ఓటు బ్యాంకు ఊహించని రీతిలో పెద్ద ఎత్తున తరలిపోవడం ఖాయమవుతోంది.

పోలవరం ప్రాజెక్టు కింద ముంపునకు గురవుతున్న 276 గ్రామాల్లో 234 గ్రామాలు రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోనే ఉన్నాయి. అంటే నియోజకవర్గం మొత్తం మీద ఉన్న 829గ్రామాల్లో ఈ గ్రామాలు లేకుండా పోతున్నాయి. ఇవి కాకుండా మరో 61 గ్రామాలను కూడా ముంపులోకి చేర్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రకారం చూస్తే 11 మండలాల్లోని ఐదు మండలాల్లో ఉన్న 290 గ్రామాలకు చెందిన లక్షమంది నిర్వాసితుల్లో 45శాతం మంది గిరిజనేతరులు ఉన్నారు. పునరావాస విధానంలో భాగంగా గిరిజన నిర్వాసితులకు వారికి చేరువలో మన్యంలోనే పునరావాసాన్ని కల్పించే చర్యలు చేపడితే, గిరిజనేతర నిర్వాసితులకు మాత్రం మైదాన ప్రాంతంలో మన్యానికి సరిహద్దులోని జగ్గంపేట నియోజకవర్గ పరిధిలోని గోకవరం మండలం కృష్ణునిపాలెంలో పునరావాస కాలనీలను నిర్మిస్తున్నారు. 2018-19 సంవత్సరాలకు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి పట్టుదలతో పునరావాస చర్యలను అధికారులు వేగవంతం చేశారు. గిరిజనులకు మన్యంలోను, గిరిజనేతరులకు గోకవరం మండలంలోను పునరావాసం కల్పించేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా, గిరిజనేతర నిర్వాసితులను ఇక్కడినుంచి తరలించే చర్యలను వేగవంతం చేశారు. భూములు, ఇళ్లకు నష్టపరిహారాలను చెల్లించేస్తున్నారు. ఇక పునరావాస కాలనీలను నిర్మించడమే తడవుగా గిరిజనేతరులను అధికారులు సన్నద్ధం చేస్తున్నారు. ఈ పరంపరలోనే గోకవరం మండలంలోని పునరావాస కాలనీలకు తరలించే గిరిజనేతరులందరికీ అక్కడే నివాస హక్కులను, రేషన్‌కార్డులను, ఆధార్‌కార్డులను మార్పుచేయడం, అందులో భాగంగానే ఓట్లను జగ్గంపేట నియోజకవర్గంలోకి మార్పుచేయడం జరిగిపోతోంది.

ఈక్రమంలో 2019 ఎన్నికల నాటికి దేవీపట్నం, చింతూరు, కూనవరం, వీఆర్‌పురం, ఎటపాక మండలాల నుంచి పెద్దఎత్తున అంటే 50వేలఓట్లు తరలిపోయే అవకాశం ఉంది. దీంతో ఈ నియోజకవర్గంలో ఎన్నికల విజయాన్ని నిర్దేశించే ఓటు బ్యాంకు ప్రధాన పార్టీల చేజారిపోనుంది. ఈ పరిణామం ఆయా పార్టీలకు జీర్ణించుకోలేని అంశమే. 11మండలాలతో అతిపెద్ద నియోజకవర్గంగా ఆవిర్భవించిన దీన్ని రెండుగా చేయాల్సి ఉంటుందని భావిస్తున్నప్పటికీ ఐదు మండలాలు పోలవరం పేరుతో కనుమరుగవుతున్న పరిస్థితులు, పెద్దఎత్తున తగ్గిపోతున్న ఓట్లు నేపథ్యంలో రెండుగా చేయాల్సిన పరిస్థితి కూడా లేకపోవచ్చు. 2019 ఎన్నికల నాటికి రంపచోడవరం(మన్యం) నియోజకవర్గం లో ఎటువంటి ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాలి.

వైసీపీలోకి శ్రీఘాకోళ్లపు

రాజమహేంద్రవరం వైసీపీలో వర్గపోరేనా?

ఆంధ్రజ్యోతి, రాజమహేంద్రవరం: ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం వైసీపీలో చేరనున్నారు. నంద్యాల ఎన్నికల ప్రచారంలో ఉన్న వైసీపీ అధినేత జగన్‌ను కలవడానికి గురువారం తన అనుచరులతో కలసి బయలుదేరివెళ్లారు. ఆయనకు జగన్ స్పష్టమైన హామీ ఇచ్చినట్టు సమాచారం. వచ్చేనెలలో బహిరంగ సభ ఏర్పాటు చేసి అక్కడే జగన్ సమక్షంలో తన అనుచరులతో పార్టీలో చేరడానికి ఆయన వ్యూహరచన చేసినట్టు సమాచారం. దీంతో రాజమహేంద్రవరం వైసీపీలో వర్గ పోరు పెరగనుంది. ఇప్పటికే నగర వైసీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, జక్కంపూడి కుటుంబీలకు మధ్య సయోధ్యలేదు. గ్రేటర్ రాజమహేంద్రవరం ఇన్‌చార్జిగా మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్ వ్యవహరిస్తున్నారు. రూరల్ నియోజకవర్గం విషయంలో దుర్గేష్‌కు, ఆకుల వీర్రాజు మధ్య సయోధ్యలేదు. నగరపాలక సంస్థ కౌన్సిల్‌లో ప్రతిపక్షనేతగా ఉన్న మేడపాటి షర్మిళారెడ్డి కూడా తన ఉనికికోసం ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం వైసీపీలో చేరనున్నారు. ఆయనకు, రౌతుకు మధ్య పచ్చగడ్డివేసినా భగ్గుమంటుంది. గత ఎన్నికల్లో ప్రముఖ వస్త్రవ్యాపారి బొమ్మన రాజకుమార్ ఇక్కడ నుంచి పోటీ చేసి బీజేపీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ చేతిలో ఓడిపోయారు. తర్వాత బొమ్మన రాజకీయాలకు దూరమయ్యారు. తర్వాత చాలారోజుల వరకూ నగర కన్వీనర్‌ను నియమించలేదు. తర్వాత మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు పార్టీలో చేరి కన్వీనర్ అయ్యారు. శ్రీఘాకోళ్లపు శివసుబ్రహ్మణ్యాన్ని పార్టీలో చేర్చుకోవడానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పార్టీ సీనియర్‌నేత బొత్స సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు ఈ దారి వేసినట్టు సమాచారం. సుబ్రహ్మణ్యంతోపాటు ఆయన అనుచరులైన నలుగురు కార్పొరేటర్లు, మరో 8మంది మాజీ కార్పొరేటర్లు కూడా పార్టీలో చేరనున్నట్టు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన సమైక్యాంధ్ర పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేశారు. ఆ పార్టీకి ఎక్కడా కనీస ఓట్లు రాకపోయినా, ఇక్కడ సుబ్రహ్మణ్యానికి 14వేలవరకూ ఓట్లు వ చ్చాయి. ఈ నేపథ్యంలో వైసీపీలో ముందు ముందు ఎటువంటి పరిణామాలు జరుగుతాయో వేచి చూడవలసిందే.

ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసుల బాధ్యత కీలకం

ఏఆర్ కానిస్టేబుళ్ల శిక్షణ తరగతుల్లో ఎస్పీ రాజకుమారి



సభలో మాట్లాడుతున్న అర్బన్ ఎస్పీ రాజకుమారి

రాజమహేంద్రవరం సిటీ: ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసుల బాధ్యత అత్యంత కీలకమైనదని రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ బి.రాజకుమారి అన్నారు. రాజమహేంద్రవరం అర్బన్ పోలీస్ శిక్షణ కేంద్రం లాలాచెరువులో గురువారం ఏఆర్ కానిస్టేబుళ్ల శిక్షణ తరగతులను ఎస్పీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ ప్రజల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత పోలీస్ యంత్రాంగంపై ఎక్కువగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో 13 జిల్లాల నుంచి 181మంది మహిళా కానిస్టేబుల్స్‌కు 9 నెలల పాటు శిక్షణ ఇస్తామని చెప్పారు. ఈ శిక్షణలో ఏఆర్ కానిస్టేబుళ్లు సక్రమంగా బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ సమయంలో ఎటువంటి ఇబ్బందులున్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. శిక్షణ కేంద్రం వద్ద ఫిర్యాదుల బాక్స్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. శిక్షణ పొందుతున్న వారికి శాంతిభద్రతలను కాపాడడం, నేరాలు జరగకుండా చూడడం, ప్రజల ఆస్తులను కాపాడడం వంటి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తామని చెప్పారు. సీఆర్‌పీఎస్, సీపీసీ, ఎవిడెన్స్ వంటి చట్టాలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ శిక్షణ పొందుతున్న వారిలో పీజీ పూర్తి చేసిన వారు పదిమంది, బీటెక్ పూర్తి చేసిన వారు ముగ్గురు, బీ ఫార్మశీ పూర్తి చేసిన వారు ఒకరు, డిగ్రీ పూర్తి చేసినవారు 81మంది, ఇంటర్ పూర్తి చేసిన వారు 85మంది ఉన్నారని ఎస్పీ చెప్పారు. వీరికి ఈ శిక్షణ కాలంలో పోటీ పరీక్షలకు వెళ్లేందుకు వీలుగా లైబ్రరీ సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. ఆయా పరీక్షలకు వెళ్లేటప్పుడు సెలవులు కూడా మంజూరు చేస్తామన్నారు. 9నెలల శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్నాక డ్యూటీలో చేరి సక్రమంగా పని చేసి ఐదేళ్లు పూర్తి చేసుకున్న వారికి సివిల్ కానిస్టేబుల్స్‌లో కూడా అవకాశం కల్పిస్తామని చెప్పారు. తొలుతగా దాతలు ఈ శిక్షణా శిబిరానికి బహుకరించిన వాటర్ కూలర్‌లను ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఎస్పీలు రెడ్డి గం గాధరరావు, రజనీకాంతరెడ్డి, ట్రైనింగ్ సెంటర్ వైస్ ప్రిన్సిపల్ ఎం.సత్యానందం, డీఎస్పీలు కె.రామకృష్ణ, జి.శ్రీనివాస్, ఏ.సత్యనారాయణ పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం: జిల్లా మత్స్యశాఖ జేడీ

ఏలేశ్వరం: మత్స్యకారులకు ఆర్థికంగా ఉపాధిని కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ పి.కోటేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన పలువురు జిల్లా, మండల మత్స్యశాఖాధికారులతో కలిసి మండల పరిధిలోని పేరవరం గ్రామంలో పర్యటించారు. మత్స్యకారులకు ఆర్థికంగా ఉపాధి కల్పించేందుకు మత్స్య సంపద అభివృద్ధి పథకంలో భాగంగా 11లక్షల రాగండి, కట్ట అనే రకం చేపపిల్లలు మత్స్యకారుల సమక్షంలో చెరువులో విడిచిపెట్టారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని ఏలేరు, ధవళేశ్వరం గోదావరి ప్రాజెక్టులతోపాటు నీటి వనరులు న్న ప్రాంతాల్లో మత్స్య సంపదను అభివృద్ధి చేయడం ద్వారా మత్స్యకారులకు ఆర్థికంగా ఉపాధిని కల్పించే చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామంలోని చెరువుల్లో నెలరోజులపాటు పెరిగిన చేపపిల్లలను ఏలేరు రిజ ర్వాయర్‌లో విడిచిపెట్టి మరింత పెంపకం తర్వాత మత్స్యకారులు వేట ద్వారా ఉపాధి పొందే అవకాశాన్ని కల్పిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీరామకృష్ణ, ఎంపీహెచ్ ఈవోలు జె.సునీత, ఎస్.శ్రీనివాసరావు, మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు పి.సత్యనారాయణ, కార్యదర్శి బి.వెంకటరమణ, డైరెక్టర్ ఎస్.రాజాగణేష్ పాల్గొన్నారు.


పేరవరంలో చెరువులోకి చేప పిల్లలు విడిచిపెడుతున్న జిల్లా మత్స్యశాఖాధికారులు

‘ఆంధ్రా హజ్‌యాత్రికులపై తెలంగాణ ప్రభుత్వ వివక్షత దారుణం’

రాజమహేంద్రవరం సిటీ: ఆంధ్రా హజ్ యాత్రికులపై తెలంగాణ ప్రభుత్వం చూపుతున్న వివక్షత దారుణమని ముస్లిమ్ యూత్ వెల్ఫేర్ రాజమహేంద్రవరం అధ్యక్షుడు మహ్మద్ ఆరిఫ్ అన్నారు. ప్రపంచ ముస్లిమ్‌ల సమాజం అత్యంత విశిష్టతతో, భక్తిశ్రద్ధలతో తన జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్రకు వెళ్లడం సంప్రదాయమని, ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుంచి వేలాదిమంది హజ్ యాత్రకు బయలుదేరుతున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ నుంచి హజ్ యాత్రకు వెళ్లే మక్కా యాత్రికులపై తీవ్రమైన వివక్షత చూపుతోందని ఆరోపించారు. ఆంధ్రాలో ఇప్పటివరకు హజ్‌హౌస్ నిర్మాణం చేపట్టకపోవడంవల్ల హజ్ యాత్రికులు హైదరాబాద్ వెళ్లి అక్కడినుంచి విమానాలు ఎక్కడమే దీనికి ప్రధాన కారణమన్నారు. హైదరాబాద్‌లో ఉన్న హజ్‌హౌస్‌లో వాస్తవానికి 400మందికి మించి ప్రయాణికులు పట్టరని, కానీ హజ్‌కమిటీ 1200మందిని అందులో ఉంచ డం దారుణమని విమర్శించారు. ఆంధ్రాలో వెంటనే హజ్ హౌస్ నిర్మాణం చేపట్టాలని, తెలంగాణాలో ఆంధ్రా ముస్లిమ్‌లు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని హజ్ యాత్రికులకు సౌకర్యాలు కల్పించాలని, విజయవాడ నుంచే విమానాలు ఎక్కేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



వై.రామవరం ఆసుపత్రిలో కేజీబీవీ విద్యార్థినులకు సూచనలిస్తున్న వైద్యులు

తోటకూరపాలెం కేజీబీవీ ప్రత్యేకాధికారి సస్పెన్షన్

వై.రామవరం: మండలంలోని చవిటిదిబ్బలు పంచాయతీ తోటకూరపాలెం కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయ ప్రత్యేకాధికారి విజయకుమారిపై సస్పెన్షన్ వేటుపడింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున తయారు చేసిన బిర్యానీ, ఉప్మా తిని 47మంది విద్యార్థినులు విరోచనాలు, వాంతులతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వై.రామవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ విచారణకు ఆదేశించడంతో సర్వశిక్షాభియాన్ పీవో ఎం.శేషగిరి గురువారం విచారణ చేపట్టి ఈ సంఘటనపై బాధ్యు లైన విజయకుమారిని సస్పెండ్ చేశారు. ఎమ్మెల్యే వంతల రాజేశ్వరితో సమావేశమై ఈ విషయాన్ని వెల్ల డించారు. ఆమె స్థానంలో హిందీ సీఆర్టీ ఎస్.జ్యోత్స్న దేవిని ఎస్‌వోగా నియ మించామని పీవో తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పాఠశాలలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి మెమోలు ఇస్తామన్నారు. మెరుగైన సౌకర్యాలు అందిం చడంలో ఎస్ఎస్ఏ కృషి చేస్తోందన్నారు. విధుల్లో ఎటువంటి లోపాలు తలెత్తిన 24 గంటల లోపు తొలగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ యూసఫ్‌జిలానీ, ఎంపీడీవో బాపన్నదొర, ఎంఈవో ప్రసాద్‌బాబు, అడ్డ తీగల ఇన్ చార్జి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సతీష్‌బాబు, జీసీడీవో విజయదుర్గ, ఎస్ఎస్ఏ ఈఈ రాంబాబు, డీఈ నాగేంద్రకుమార్, ఫైనాన్షియల్ అధికారి నాగలక్ష్మి పాల్గొన్నారు.

చీటింగ్ కేసులో వ్యక్తి అరెస్టు

ఆత్రేయపురం: మోసగించిన కేసులో ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ తెలిపారు. ఆత్రేయపురం మండలం వెలిచేరుకు చెందిన ఉపాధ్యా యుడు దుగ్గిరాల పూర్ణచంద్రరావు విజయవాడకు ట్రైన్ లో బంధువుల ఇంటికి బయలుదేరాడు. అదే ట్రైన్‌లో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన విస్సకోట దుర్గామల్లేశ్వరరావుతో పరిచయం ఏర్పడింది. రియల్ ఎస్టేట్ వ్యా పారం చేస్తున్నా నంటూ మల్లేశ్వరరావు పూర్ణచంద్రరావు ను నమ్మించాడు. వ్యాపారంలో భాగ స్వామ్యం కావాలని కోరాడు. ఈమేరకు స్థలాలు కొంటున్నానంటూ నమ్మించి పూర్ణ చంద్రరావు నుంచి దఫదఫాలుగా రూ.23.20 లక్షలను మల్లేశ్వరరావు తీసుకు న్నాడు. ఏళ్ల గడుస్తున్నా స్థలాలు చూపించకపోవడంతో మల్లేశ్వరరావుపై అనుమా నం వచ్చి పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టగా గురువారం మోసగించిన మల్లేశ్వరరావును అరెస్టుచేసి కొత్తపేట కోర్టులో హా జరుపరచగా రిమాండు విధించినట్టు ఎస్ఐ తెలిపారు.



మృతుడు రావుల రాంబాబు

జ్వరంతో గిరిజనుడి మృతి

రాజవొమ్మంగి: మండలంలోని అమీనాబాద్ కాలనీకి చెందిన ఓ గిరిజనుడు జ్వరంతో బాధపడుతూ మృతి చెందాడు. గ్రామానికి చెందిన రావుల రాంబాబు(35) వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ ఏలేశ్వరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం రాం బాబు పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ జీజీహెచ్‌కు తీసుకువచ్చారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్టు బంధువులు తెలిపారు. రాంబాబుకు గుండె సంబంధిత వ్యాధి ఉండగా జ్వరంతో పాటు కామెర్లు సోకినట్టు తెలిపారు. మృ తుడికి భార్య చెల్లాయ్యమ్మ, నలుగురు చిన్నారులు ఉన్నారు.

రూ.2.35 కోట్ల రాయల్టీ చెల్లించాలని రాజమహేంద్రవరం పేపర్‌మిల్లుకు ఆదేశం

● మన్యంలో వెదురు ప్రాంతాల లీజు కేసులో

అటవీ శాఖ ఉత్తర్వులు

రంపచోడవరం: మన్యంలో వెదురు సంపద కలిగిన ప్రాంతాల లీజుకు సంబంధించి రూ.2.35 కోట్ల రాయల్టీ బకాయిలను వడ్డీతో సహా చెల్లించాలని అటవీ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సుప్రీంకోర్టు, హైకోర్టు ఉత్తర్వుల మేరకు కేసును పునర్విచారించిన అటవీ శాఖ ఈ ఉత్తర్వులను జారీ చేసింది. 1988-89లో రాజమహేంద్రవరం పేపరుమిల్లు తనకు కేటాయించిన వెదురు ప్రాంతాల నుంచి సేకరించిన 36,243 మెట్రిక్ టన్నుల వెదురుకు సంబంధించి కనీస రాయల్టీగా టన్నుకు సుమారు రూ.483 చొప్పున రూ.2.35 కోట్ల రాయల్టీని చెల్లించాలని 1991, ఆగస్టులో అటవీ శాఖ డిమాండ్ నోటీసును జారీ చేసింది. ఈ నోటీసును చాలెంజ్ చేస్తూ పేపరు మిల్లు ప్రభుత్వం వద్ద వాదనలు వినిపించినా ఆ రాయల్టీని చెల్లించి తీరాలని ప్రభుత్వ ఆదేశించింది. దానిపై పేపరుమిల్లు సుప్రీంకోర్టుకు వెళ్లడం, కోర్టు ఆదేశాల మేరకు 2015, జూన్‌లో తిరిగి విచారణ జరిపిన అనంతరం కూడా రాయల్టీ సొమ్మును చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించింది. వాటిపై పేపరుమిల్లు హైకోర్టును ఆశ్రయించగా, మళ్లీ కేసును విచారించాలన్న ఆదేశాలతో ఈ ఏడాది జూలైలో సమగ్రంగా విచారించారు. అనంతరం బుధవారం నాడు అటవీ శాఖ ద్వారా ప్రభుత్వం జిఓఆర్‌టి నెం.146ను విడుదల చేస్తూ సదరు రాయల్టీ బకాయి రూ.2.35 కోట్లను ఏడాదికి 15 శాతం వడ్డీ చొప్పున 1991 ఆగస్టు నుంచి చెల్లించాలని ఆదేశించింది. ఈ మేరకు తక్షణ చర్యలు చేపట్టాలని కూడా అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్‌ను ఆదేశించింది. ఈ ప్రకారం రూ.2.35 కోట్ల రాయల్టీని 26ఏళ్ల వడ్డీతో సహా ప్రభుత్వం ఆ పేపరుమిల్లు నుంచి వసూలు చేయనున్నది.

31 వరకు ఇంటర్ అడ్మిషన్ల గడువు పొడిగింపు: ఆర్ఐవో

రాజమహేంద్రవరం సిటీ: ఇంటర్మీడియేట్ 2017-18కి సంబంధించి కోర్సులకు 4వ విడత అడ్మిషన్ల గడువును ఈ నెల 31 వరకు పొడిగించినట్టు ఇంటర్మీడియేట్ విద్యా మండలి సెక్రటరీ బి.ఉదయలక్ష్మి ఉత్తర్వులిచ్చారని ఆర్ఐవో ఏ.వెంకటేష్ తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎయిడెడ్, ఏపీ రెసిడెన్షియల్, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్, ఏపీ సోషల్ వెల్ఫేర్, కో ఆపరేటివ్, అన్ ఎయిడెడ్ కళాశాలలు 4వ విడత అడ్మిషన్ల గడువును ఈ నెల 31 వరకు కొనసాగించాలని ఆర్ఐవో ఓ ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో 50.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

కలెక్టరేట్: జిల్లాలో గడిచిన 24 గంటల్లో 0.8 మిల్లీమీటర్ల సరాసరితో మొత్తం 50.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా ఉప్పలగుప్తం మండలంలో 14.2 మిల్లీమీటర్లు, అత్యల్పంగా ఐ.పోలవరం మండలంలో 0.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కాట్రేనికోన 0.4, ఎటపాక 0.6, బిక్కవోలు 0.8, పిఠాపురం 1.0, కాకినాడ రూరల్ 1.6, కొత్తపేట 2.2, అమలాపురం 2.4, పెద్దాపురం 2.8, సామర్లకోట 2.8, రామచంద్రపురం 5.8 సఖినేటిపల్లి 6.2, రావులపాలెం 9.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

ఐఈఆర్‌సీ భవిత సెంటర్‌లో ఎమ్మార్ టీకాలు

చింతూరు: చింతూరు ఐఈఆర్‌సీ భవిత సెంటర్‌లో ఎమ్మార్ టీకా కార్యక్రమం గురు వారంనిర్వహించారు. దివ్యాంగ చిన్నారులకు కూడా విధిగా ఎమ్మార్ టీకా వేయించాలని ఎంఈవో ఎంటీఎస్ రస్కిన్ సూచించారు. కార్యక్రమంలో సెంటర్ రిసోర్స్ టీచర్ ఆర్.శ్యాంసుందరబాబు,ఏఎన్ఎంలు పాయం లక్ష్మి, సోడె లక్ష్మి, ఆశ వర్కరు మడకం కవిత, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



‘మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలి’

చింతూరు: మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను కించపర్చే విధంగా వ్యాఖ్యానించడం సరికాదని, ఆయన తీరును నిరసిస్తున్నామని భారతీయ అనుసూచిత్ జాతి సంక్షేమ సంఘం కన్వీనర్ చదలవాడ కృపాకుమార్ పేర్కొన్నారు. ఆదినారాయణరెడ్డిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మంత్రి పదవి నుంచి తొలగించాలని, అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదినాయణరెడ్డి తక్షణమే దళిత, గిరిజనులకు క్షమాపణ చెప్పాలన్నారు.

చట్టిలో మద్యం షాపును అడ్డుకున్నగ్రామస్థులు

చింతూరు: చింతూరు మండలం చట్టిలో మద్యం షాపు ప్రారంభోత్సవాన్ని గురువారం గ్రామస్థులు అడ్డుకున్నారు. అంగన్‌వాడీ కేంద్ర పరిసర ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటుచేయడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. దీంతో మద్యం షాపు ప్రారంభోత్సవ కార్యక్రమం నిలిచిపోయింది. గ్రామస్థులు డిమాండ్ మేరకు నిర్వాహకులు షాపును మూసివేశారు.

‘మంత్రి ఆదినారాయణరెడ్డిని భర్తరఫ్ చేయాలి’



సమావేశంలో మాట్లాడుతున్న జెర్రి ఉమామహేశ్వరి

మోతుగూడెం: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిని ప్రభుత్వం భర్తరఫ్ చేయాలని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జెర్రి ఉమామహేశ్వరి, పార్టీ గ్రామ కార్యదర్శి పాపారావు డిమాండ్ చేశారు. బుధవారం మోతుగూడెంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, అణగారిన వర్గాల పట్ల మంత్రి అవమానకరంగా మాట్లాడటం సబబు కాదన్నారు. దళితులపై ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఏఎస్‌గా విక్రమసేన్‌కు అవార్డు

మోతుగూడెం: మోతుగూడెం ఏఎస్ఐ విక్రమసేన్‌కు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్‌చార్జీ మంత్రి కిమిడి కళావెంకటరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ఎస్ఐ వాడపల్లి కిశోర్‌బాబు, సిబ్బంది స్థానికులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

పరదేశమ్మకు పల్లకీ సేవ

తునిరూరల్: ఎస్.అన్నవరం ప్రజలు ఆరాధ్య గ్రామ దేవతగా విరాజిల్లుతున్న పరదేశమ్మ అమ్మకు పల్లకీ సేవాకార్యక్రమం గురువారం అట్టహాసంగా నిర్వహించారు. అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవను గ్రామ పురవీధుల్లో శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు అర్చకస్వామి పేర్కొన్నారు. కుంకుమార్చనలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

వేతనాలు ఇప్పించాలని కాంట్రాక్ట్ ఉద్యోగుల ధర్నా



కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై పీవోను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి

చింతూరు: వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు ఉద్యోగులు గురువారం చింతూరులో ధర్నా నిర్వహించారు. వికాస నేతృత్వంలో నియమించబడ్డ తమకు 11నెలలుగా వేతనాలు చెల్లించడంలేదని కాంట్రాక్టు ఉద్యోగులు వాపోయారు. తాము ఆర్థికంగా ఇక్కట్లు పడుతున్నామన్నారు. తమ సమస్యను పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కరించలేదని వారు వాపోయారు. గత్యంతరం లేక ధర్నా నిర్వహించామన్నారు. ధర్నా వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈవిషయమై చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు నుంచి వివరాలు అడిగితెలుసుకున్నారు. సమస్య పరిష్కరించి కొద్దిరోజుల్లోనే వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి కాంట్రాక్టు ఉద్యోగులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులు, వైసీపీ నాయకుడు డీవీఎస్ రమణారెడ్డి, ఎండీ మూసా, పాయం వెంకయ్య, ఎస్పే ఆసిఫ్, మోతుగూడెం సర్పంచ్ ఆకేటి సీత తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

పీడీఎస్‌యూ డిమాండ్

రంపచోడవరం: వై.రామవరం మండలంలోని చవిటిదిబ్బలు కస్తూర్బా పాఠశాలలో జరిగిన సంఘటనపై విచారణ జరిపి భాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డివిజన్ కార్యదర్శి ఎస్.ప్రకాష్ డిమాండ్ చేశారు. సంక్షేమ హస్టల్స్ సమస్యలు అధికారులు, అధికార యంత్రాంగం సక్రమంగా చర్యలు తీసుకోక పోవడం వలనే సమస్యలు అధికం అవుతున్నాయన్నారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను ఆయన పరామర్శించారు.

అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి

మాజీ ఎంపీ మిడియం బాబూరావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ మిడియం

రంపచోడవరం: ఏజెన్సీలో గిరిజనుల పోడు భూములకు రక్షణగా ఉన్న అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు ఆరోపించారు. గురువారం గిరిజన సంఘం డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి అచ్చారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా మిడియం బాబూరావు మాట్లాడుతూ మారేడుమిల్లి మండలం ఉక్కులూరు, కొత్తవీధి గ్రామాల గిరిజనులను అటవీ అధికారులు వేధిస్తున్న విషయం ఉన్నతాధికారులు, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కె.బాపిరాజు, ఎల్.రాంబాబు, కె.సూరిబాబు, కె.శాంతిరాజు, ఎం.వాణిశ్రీ, కె.చెల్లాయమ్మ, బి.బాబూరావు, టి.శ్రీనివాస్, కె.చెల్లన్నదొర, టి.అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించే వరకూ ప్రాజెక్టు పనులు ఆపాలి

నిర్వాసితుల సంఘం నాయకుల డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న ననిర్వాసితుల సంఘం నాయకులు

ఎటపాక: నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించాకే ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని నిర్వాసిత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని తోటపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. గతంలో ఎకరానికి రూ.1.15 లక్షలు పరిహారం పొందిన రైతులకు 2013 కొత్త భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని, రెండున్నర ఎకరాలు దాటిన గిరిజనులకు కూడా కొత్త చట్టం ప్రకారం పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తయ్యే వరకు ఈమండలాల్లో విద్యా, వైద్య, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. నిర్వాసితుల సమస్యల కోసం నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19న చేపట్టనున్న విలీన మండలాల బంద్‌ను ప్రజలు జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో నిర్వాసిత సంఘం నాయకులు దుద్దుకూరి హరినాథ్, మర్లపాటి నాగేశ్వరరావు, బీబీజీ తిలక్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, పూసం రాఘవయ్య, సుకూ నాయక్, రత్నాకర్ సులుసు సూర్యం, నవీన్, సోందె రామారావు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే రాజేశ్వరి



వై.రామవరం ఆసుపత్రిలో కేజీబీవీ విద్యార్థినులను పరామర్శిస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శీతంశెట్టి వెంకటేశ్వరరావు

వై.రామవరం: తోటకూరపాలెం కస్తూర్బాబాలికా విద్యాలయం విద్యార్థినులు అస్వస్థతకు సంఘటనకు సంబంధించి బాధ్యులపై అట్రాసిటీ కేసు నమోదుచేసి, కఠినంగా శిక్షించాలని రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అధికారులకు సూచించారు. గురువారం కేజీబీవీ పాఠశాలలో అనారోగ్యంతో ఉన్న విద్యార్థినులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈసందర్భంగా విద్యార్థినులతో సమావేశమై గిరిజన విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆమె తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రాణాపాయం నుంచి విద్యార్థినులు బయట పడ్డారని లేకుంటే వారి తల్లిదండ్రులకు ఏసమాధానం చెబు తారని అధికారులను ప్రశ్నించారు. ఈవిషయాన్ని శాసనసభలో చర్చిస్తానన్నారు. పాఠశాలలోని విద్యార్థి నులను ఎస్‌వో భర్త వేధింపులకు గురి చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసుల అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ పీవో శేషగిరి, ఇన్‌చార్జి సీఐ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జీ శీతంశెట్టి

తోటకూరపాలెం కేజీబీవీ విద్యార్థినుల అస్వస్థత సంఘటనకు సంబంధించి ఆ పాఠశాలలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నియోజ కవర్గ ఇన్‌చార్జీ శీతంశెట్టి వెంకటే శ్వరరావు అధికారులను కోరారు. గురువారం వై.రామవరంలో చికిత్స పొందుతున్న కేజీబీవీ విద్యార్థినులను ఆయన పరామర్శించారు. పాఠశాలల్లో, వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారం అందించడంలో అధికారులు విఫలమవుతున్నారని, గిరిజన విద్యార్థినులకు ప్రభుత్వం అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తుంటే వాటిని తుంగలోకి తొక్కుతున్నారని అధికారుల తీరును దుయ్యబట్టారు. ఉన్నతాధికారులు వసతి గృహాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గొర్లె శ్రీకాంత్, పార్టీ మండల అధ్యక్షుడు లచ్చిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆహార పదార్థాల తనిఖీ:

కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థినులు నిల్వ ఆహారం తిని అస్వస్థతకు గురైన సంఘటనపై ఫుడ్ సేఫ్టీ అధికారులు గురువారం పాఠశాలలోని ఆహార పదార్థాలు తనిఖీ చేశారు. ఆహార పరిరక్షణ అధికారి వై.పాండురంగారావు పాఠశాలలోని స్టోరూమ్‌లో ఉన్న కూరగాయలు, పప్పు పదార్థాలు, కోడిగుడ్లు తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూను పరిశీలించి వండిన పదార్థాలను నాలుగు గంటల్లోపు విద్యార్థినులకు అందించాలని సూచించారు. విద్యార్థినులకు ఆహార పదార్థాలు అందించడంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్

తొండంగి రూరల్: ఈనెల 21, 22 తేదీ ల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు 23న ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్ ఉంటుందని ఎంఈవో షేక్ బాబ్జి తెలిపారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానంపై ఒక రోజు టెలికాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. మొదటి రోజు సగం మంది, రెండో రోజు సగం మంది హాజరు కావాలన్నారు. 23న హైస్కూల్ ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులపై శిక్షణ ఉంటుందన్నారు. త్వరలో నేషనల్ అచీవ్‌మెంట్ టెస్టు నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు శిక్షణ ఉపయోగ పడుతుందన్నారు.

ఆంధ్రజ్యోతి

మన్యసీమ

శుక్రవారం 18/8/ 2017

ఆంధ్రజ్యోతి ప్రాంతీయం



'పోలవరం నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకుంటుంది'

వరరామచంద్రాపురం: పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయే నిర్వాసితులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని మాజీ ఎంపీ సోడి రామయ్య అన్నారు. గురువారం రేఖపల్లిలో జరిగిన టీడీపీ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన, గిరిజనేతర నిర్వాసితులకు పరిహారం ఇవ్వడంలో సీఎం చంద్రబాబునాయుడు ఆంధ్రాలో విలీనమ్మైన ఏడు మండలాల ప్రజలకు ప్యాకేజీ ఇవ్వడంలో ప్రత్యేక దృష్టిసారించారన్నారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షుడు గొంది చంద్రయ్య మాట్లాడుతూ గిరిజనేతరులకు ప్యాకేజీ విషయంలో అన్యాయం జరుగుతుందని అంటున్న సీపీఎం నాయకులు, ఆనాడు రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఎకరాకు రూ.1.15 లక్షలు ఇచ్చినప్పుడు ఎందుకు వ్యతిరేకించలేదని ఆయన ప్రశ్నించారు. రూ.10.50 లక్షలు ఎకరాకు ఇస్తూ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, కుటుంబ ప్యాకేజీ, 18ఏళ్లు నిండిన వారికి ప్యాకేజీ, భూమిలేని నిరుపేదలకు ప్యాకేజీ ఇస్తుంటే, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు ముత్యాల కుసుమాంబ, జంగాల మల్లికార్జునరావు, బొర్ర నరసింహారావు, కోలా బాబూరావు ముత్యాల రామారావు, బి.సూర్యప్రకాశరావు, పాయం రామారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కును బాధితురాలికి అందిస్తున్న సర్పంచ్

మోతుగూడెం: ఒక మహిళకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందజేశారు. చింతూరు మండలం మోతుగూడెంకు చెందిన వెల్ల అంభికాదేవి కిడ్నీ వ్యాధితో బాధపడుతుంది. స్థానిక పశువైద్యాధికారి ఎన్‌వీ రవితేజ, సర్సాపురం వ్యావసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కైలా వీర్రాజు స్థానిక టీడీపీ నాయకుల సహకారంతో ఈవిషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. సీఎం స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి బాధితురాలికి రూ.75 వేలు మంజూరు చేశారు. చెక్కును సర్పంచ్ ఆకేటి సీత అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సూరిశెట్టి నారాయణమూర్తి, కారం బాబులు, ఎంపీటీసీ మడకం సుశీల, కరణం శ్రీనుబాబు, మడిమి ఊలయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.1.24 లక్షల చోరీ

అంతర్వేది: సఖినేటిపల్లి లూథరన్ చర్చిని నిర్వహిస్తున్న ఫాదర్ ఇంట్లో దొంగలు పడి రూ.1.24లక్షలు విలువైన బంగారు ఆభరణాలను చోరీచేసినట్టు ఉన్నమట్ల ప్రభాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 15వ తేదీ రాత్రి చర్చి ఫాదర్ పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగిన సమావేశానికి వెళ్లారు. తిరిగి వచ్చే సరికి చోరీ జరిగినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

పునరావాస కాలనీల్లో తాగునీటికి ప్రణాళికలు: పీవో



నిర్వాసితులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్

దేవీపట్నం: పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాల్లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.3కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు రంపచోడవరం ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ అన్నారు. మండలంలోని మూలమెట్ట,మెట్టగూడెం గ్రామాల నిర్వాసిత గిరిజనులతో గురువారం పీవో అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు గ్రామాలకు పోతవరం సమీపంలో 140 కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నామని, ప్రతి ఇంటికి సోలారు సిస్టం ద్వారా విద్యుత్ సరఫరాతో పాటు ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. 2013భూసేకరణ కొత్త చట్టం ప్రకారం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని నిర్వాసితులకు అందించటంతో పాటు 18ఏళ్లు నిండిన యువతీ, యువకులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందిస్తామన్నారు. ఈరెండు గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనేతరులకు గోకవరం మండలంలో పునరావాసం కల్పిస్తామన్నారు. కొత్తగా నిర్మితమౌతున్న పునరావాస కాలనీలు నవంబర్ నెలకు పూర్తవుతాయని, అప్పటికి ఇరు గ్రామాల నిర్వాసితులకు భూమికి భూమి, ఇళ్లు అప్పగిస్తామన్నారు. పునరావాస కాలనీల సమీపంలో రైతులకు భూమికి భూమి అందిస్తామని, ఆ భూములను చదును చేసుకోవటానికి అన్ని సహాయ సహకారాలు అందించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్లు, ప్రతి ఇంటి ఎదురుగా మొక్కలు నాటేలా చర్యలు చేపడుతున్నామన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈసందర్భంగా పలు సమస్యలను పీవో దృష్టికి తీసుకువెళ్లారు. పశు శాలలు, శ్మశాన వాటిక, రోడ్డును ఏర్పాటు చేయాలని కోరారు.

కోరుకున్న చోట స్థలాలు ఇవ్వండి

ఏనుగులగూడెం గ్రామానికి గతంలో చూపించిన ముసినిగుంట పుంత ప్రక్కన స్థలాన్ని తమకు ఇవ్వాలని నిర్వాసిత ఏనుగులగూడె గిరిజనులు పీవో దినేష్‌కుమార్‌ను కోరారు. నాలుగేళ్ల క్రితం ఏనుగులగూడెం, మూలపాడు, గానుగుగొంది గ్రామాలకు ముసినిగుంట సమీపంలో 200 కుటుంబాల ఇళ్ల నిర్మాణానికి రెవెన్యూ అధికారులు స్థలం సేకరించారని, ఇటీవల ఆ స్థలాలను తమకు కాదని గంగంపాలెం గ్రామానికి అధికారులు కేటాయించారని పీవో దృష్టికి గిరిజనులు తీసుకెళ్లారు. ఆయన పరిశీలించి తగు చర్యలు చేపడతానని గిరిజనులకు హామీ ఇచ్చారు.

గిరిజనేతరుల సమస్యను పీవో దృష్టికి:

గిరిజనులు మాదిరి గిరిజనేతరులకు కూడా కోరుకున్న పునరావాసం కల్పించాలని పీవోను గిరిజనేతరులు కోరారు. పునరావాస ప్రాంతంలో అందరికి సరిపడే ఉపాధి అవకాశాలు లేకపోవటంతో పాటు జీవనోపాధి లేక అవస్థలు పడే పరిస్థితులు ఉన్నాయని చెప్పడంతో దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు. నిర్వాసిత గ్రామాల్లో ఏర్పాటుచేసిన కమిటీల అభిప్రాయం సేకరించి తెలపాలన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి

చింతూరు: జర్నలిస్టులకు తన సహకారం నిత్యం ఉంటుందని రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలను చింతూరులో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజేశ్వరి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఏజెన్సీలో విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టులకు మన్యంలో ఇళ్ల స్థలాలు చట్టరీత్యా కేటాయించలేని పరిస్థితి ఉంద న్నారు. ఈక్రమంలో మైదాన ప్రాంతంలో మన్యం జర్నలి స్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే విషయంలో తన వంతు కృషి చేస్తానన్నారు. జిల్లా స్థాయి అధికారులు, రాష్ట్ర మంత్రులను సంప్రదిస్తా మన్నారు. అనంతరం చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు మాట్లాడుతూ అధికార యం త్రాం గానికి జర్నలిస్టుల సహకారం ఎంతైనా అవసర మన్నారు. జర్నలిస్టులు వెలుగులోకి తీసుకొచ్చిన ప్రతి సమస్యను తాను తక్షణమే స్పందించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటు న్నానన్నారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండెల శ్రీరామమూర్తి, జిల్లా అధ్యక్షుడు స్వాతిప్రసాద్, చింతూరు డివిజన్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక:

చింతూరు డివిజన్ సంఘ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా ఎం.చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా వసంతాల శివకుమార్‌తో కూడిన కమిటీ ఎన్నికైంది.

ఎరువుల వినియోగంపై అవగాహన



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, రైతులు

రంపచోడవరం: రైతులు అందుబాటులో ఉన్న జీవరసాయనాలను వినియోగించుకొని, భూసారాన్ని తగు పాళల్లో ఉంచుకొని అధిక దిగుబడులు పొందవచ్చని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం వెంకటరామన్నగూడెం విద్యార్థులు దుర్గహేమంత్ కుమార్, కిషోర్, దుర్గప్రసాద్, రాంబాబు, గణేష్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని ఇర్లపల్లి గ్రామంలో రైతులకు జీవరసాయన ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కకు అవసరమైన పోషకాలు ఇవ్వడం వల్ల మొక్క బాగా పెరుగుతుందని, తద్వారా పోషకాల లేమితో కలిగే దుష్పరిణామాలను అధిగమించవచ్చన్నారు. కార్యక్రమంలో రైతుల పాల్గొన్నారు.

'పోలవరం బంద్‌ను జయప్రదం చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కొమరం పెంటయ్య

కూనవరం: పోలవరం ముంపు మండలాల్లో ఈనెల 19వ తేదీన చేపట్టే బంద్‌ను ప్రజలు విజయవంతం చేయాలని ఎంపీపీ కొమరం పెంటయ్య కోరారు. గురువారం మండలంలోని టేకులబోరులోని శ్రీసాయి ప్రశాంతి డిగ్రీ కళాశాలలో జరిగిన నిర్వాసితుల రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. పోలవలరం ప్రాజెక్టు మూలంగా ముంపునకు గురయ్యే కూనవరం, చింతూరు, వరరామచం ద్రాపురం, ఎటపాక మండలాల్లో నిర్వాసితులకు ప్రభుత్వం అన్యాయం చేయాలని చూస్తుందన్నారు. ప్రతీ ఒక్కరికీ న్యాయమైన ప్యాకేజీ ఇచ్చాకే ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొడియం అప్పారావు, జుత్తుక సూర్యచంద్రరావు, ఆవుల మరియాదాస్, ఆలూరి కోటేశ్వరరావు, వైఎస్ ఎంపీపీ గుజ్జాబాబు, శ్రీమంతుల వెంకటరమణ, రాధాకృష్ణ, బండారు శివ, కుంజారాధ, బత్తుల నరసింహామూర్తి, మేకల నాగేశ్వరరావు, శ్యామల కృష్ణ, యర్రంశెట్టి ప్రీనివాస్, ఎంపీటీసీ పాయం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం నుంచి సీలేరు వరకు

'బస్ సౌకర్యం ఏర్పాటు చేయండి'

మోతుగూడెం: భద్రాచలం నుంచి సీలేరు వరకు బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను మోతుగూడెం గ్రామస్థులు కోరారు. గురువారం మోతుగూడెంలో ఎమ్మెల్యే వంతల రాజేశ్వరికి మోతుగూడెం వాసులు వినతి పత్రం అందజేశారు. గతంలో కొత్తగూడెం డిపో నుంచి బస్ సర్వీసులు ఉండేవని, విభజన తరువాత నుంచి ఈసర్వీసులు రద్దు చేయడంతో ప్రజలు, విద్యార్థులు వ్యాపారస్తులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. తక్షణమే ఈసర్వీసును పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మోతుగూడెం సర్పంచ్ ఆకేటి సీత తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న స్థానికులు

బ్యాంకు రుణాలకు ఇంటర్వ్యూలు



అడ్డతీగల: ఆన్‌లైన్ ద్వారా రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు గురువారం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ఆధ్వర్యంలో ఎనరోల్ నిర్వహించారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి రుణాలు మంజూరు చేసేందుకు లబ్ధిదారులతో బ్యాంకు అధికారులు, స్థానిక నాయకులు ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. సుమారు 50మంది ఆన్‌లైన్ ద్వారా సంబంధిత రుణాలకు దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌దొర తెలిపారు. ఇంటర్వ్యూల్లో బ్యాంకు మేనేజర్ దిలీప్, ఎంపీడీవో, ఎంపీపీ అన్నం సత్తిబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పీఠంలో సుబ్రహ్మణ్యేశ్వరుడికి త్రిశతి హోమం

రాయవరం: మండలంలోని వెదురుపాక విజయదుర్గాపీఠం 45వ వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి త్రిశతి హోమం, స్వామికి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. తమిళనాడు తిరుత్తణి అర్చకులు, వేదపండితులతో శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి త్రిశతి హోమం నిర్వహించారు. వేదపండితులు సంపత్‌గురుకుల్, గోపిగురుకుల్ ఆధ్వర్యంలో వివిధ రకాల పుష్పాలతో అష్టోత్తర, సహస్ర నామ అర్చనలు నీరాజన మంత్రపుష్పాలు, పూర్ణహుతి జరిపారు. పీఠాధిపతి గాడ్ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని పూజించడం వల్ల సంతాన ప్రాప్తి, శతృజయం, సకలశుభాలు కలుగుతాయన్నారు. అనంతరం శాంతి కల్యాణం ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన శ్రీసాయిసత్సంగ నిలయం ఆధ్యాత్మికవేత్త కోట సునీల్‌కుమార్, అన్నవరం దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ సభ్యుడు కందర్ప హనుమాన్, ద్రోణంరాజు లక్ష్మినారాయణ పాల్గొన్నారు.



త్రిశతి పూజ నిర్వహిస్తున్న అర్చకులు



ఆర్టీసీ డిపో వద్ద ఎన్‌ఎంయూ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల పతాకాన్ని ఆవిష్కరించిన దృశ్యం

ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ఎన్‌ఎంయూ కృషి

రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరరావు

అమలాపురం టౌన్: ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఘనత నేషనల్ మజ్దూర్ యూనియన్‌కు దక్కుతుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఈశ్వరరావు అన్నారు. కార్మికుల సంక్షేమంలో భాగంగా ఎస్‌బీబీఎస్, ఎస్‌బీటీ, మెర్జెడ్ పేస్కేల్, 12,20 సంవత్సరాల ఇంక్రిమెంట్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను సాధించిన ఘనత ఎన్‌ఎంయూకు దక్కుతుందన్నారు. ఎన్‌ఎంయూ ఆవిర్భవించి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా అమలాపురం ఆర్టీసీ డిపో ఆవరణలోని కార్యాలయం వద్ద గురువారం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహించారు. ముఖ్యఅతిథి ఈశ్వరరావు ఎన్‌ఎంయూ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి విశ్రాంత నాయకులు సూదా గణపతి, ఎంఎస్‌కేఎస్ శర్మ, పలువురు కార్మికులు పాల్గొన్నారు.



మృతుడు శ్రీనివాస్

అదృశ్యమైన వ్యక్తి మృతి

ఆలమూరు/కె.గంగవరం: అదృశ్యమైన వ్యక్తి బుధవారం రాత్రి మృతి చెందినట్టు పోలీసులు గుర్తించారు. ఆలమూరు మండలం నవాబుపేటకు చెందిన చిక్కిరెడ్డి శ్రీనివాస్ (40) ఈ నెల 11 నుంచి కనిపించడం లేదు. బంధువుల ఇళ్లవద్ద గాలించగా ఎటువంటి ఆచూకీ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆల మూరు ఎస్‌ఐ పి.దొరరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం రాత్రి కోటిపల్లి వద్ద కాలువలో మృతదేహం ఉన్నట్టు గుర్తించారు. శ్రీనివాస్ మృతదేహంపై గాయాలు ఉండడంతో హత్యగా అనుమానిస్తున్నారు. తలపై బలమైన గాయం, మెడకు బెల్ట్ బిగించి ఉండవచ్చునని బంధువులు భావిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం రామచంద్రపురం తరలించినట్టు ఆయన తెలిపారు.

గేదెను ఢీకొన్న వ్యక్తి మృతి

కె.గంగవరం: మండలంలోని దంగేరు సెంటర్‌లో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుడుపూడి సత్తిబాబు(46) చికిత్స పొందుతూ మృతి చెందినట్టు పామర్రు పోలీసులు తెలిపారు. సత్తిబాబు కోటిపల్లి నుంచి కుందూరు శివారు శేరిపొలం తన మోటార్‌సైకిల్‌పై వెళుతున్నాడు. దంగేరు సెంటర్‌కు వచ్చేసరికి గేదెను ఢీకొని రోడ్డుపై పడిపోయాడు. తలకు తీవ్ర గాయమైంది. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌X సీ జి. సురేష్‌కుమార్ తెలిపారు.

తొలకరికి రూ.3,890 కోట్ల రుణాలిచ్చాం: జేడీ ప్రసాద్



బిక్కవోలు: ఈ ఏడాది జిల్లాలో తొలకరికి సంబంధించి ఇప్పటి వరకు రూ. 3,890 కోట్ల వ్యవసాయ రుణాలను 2లక్షల 9వేల 713 మంది రైతులకు అందించామని జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు కెఎస్‌ఎన్ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన బలభద్రపురంలో మాట్లాడారు. ఇప్పటి వరకు కల్టివేషన్ ఆఫ్ సర్టిఫికెట్ పొందిన 22వేల 216 మంది రైతులకు రూ. 80.05 కోట్లు రుణాలు అందించామన్నారు. లక్షా 4వేల 26 మంది కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు ఇచ్చామని, వీరిలో 53వేల 201 మందికి రూ. 134.28 కోట్ల రుణాలు ఇచ్చామన్నారు. జిల్లాలో 5లక్షల 50వేల మందికి పంటల బీమా చేయించాలనుకోగా 3లక్షల 49వేల 341 మందికి చేయించామన్నారు. 2837 రైతుమిత్ర గ్రూపులద్వారా 38వేల 226 మంది రైతులకు రూ. 72.63 కోట్లు రుణాలందిం చామని తెలిపారు. 3393 జేఎల్‌జీ గ్రూపులద్వారా 15వేల 985 మంది రైతులకు రూ. 34.641 కోట్లు రుణాలిచ్చామన్నారు. ఈ ఏడాది జిల్లాలో సాధారణంగా 486.8 మి.మీ వర్షపాతం కురవాల్సి ఉండగా 443 మి.మీ వర్షం కురిసిందని చెప్పారు. తూర్పు, మధ్య డెల్టాలలో లక్షా 38వేల 572 హెక్టార్లలో వరినాట్లు పడాల్సి ఉం డగా లక్షా 29వేల 387 హెక్టార్లలో నాట్లు పడ్డాయన్నారు. మెట్ట ప్రాంతంలో 93వేల 930 హెక్టార్లలో నాట్లు పడాల్సా ఉండగా వర్షం తక్కువగా ఉండడం వల్ల 45వేల 209 హెక్టార్లలో నాట్లు పడ్డాయని మిగిలిన ప్రాంతంలో ఈనెలాఖరులోగా నాట్లు పడతాయన్నారు. లక్షా 91వేల 078 హెక్టార్లలో ఈ క్రాపింగ్ చేయాల్సి ఉండగా లక్షా 89వేల 189 హెక్టార్లలో నమోదు చేశామన్నారు. సూక్ష్మపోషక ఎరువులను 1235 టన్నులను పంపిణీ చేయాల్సి ఉండగా 1322.34 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని ఆయన వివరించారు. ఈ నెల 25 నుంచి ఎలుకల నివారణామందును అన్ని మండలాలలోని రైతులకు అందించేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నామని తెలిపారు. ఈయన వెంట డీడీ విటి రామారావు ఉన్నారు.

అవినీతి ఆరోపణలపై వీఆర్వో శ్రీరామచంద్ర మూర్తి సస్పెన్షన్

రౌతులపూడి: పి.చామవరం, శృంగవరం గ్రామాల వీఆర్వో ఎం.శ్రీరామచంద్రమూర్తి సస్పెండయ్యారు. కలెక్టరేట్ నుంచి ఉత్తర్వులు అందినట్టు తహసీల్దార్ ఎం.సావిత్రి తెలిపారు. అవినీతి ఆరోపణలపై సస్పెండ్ చేసినట్టు తెలిపారు. తరచూ గ్రామస్థులను డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేసినట్టు తెలిపారు. ఆయన స్థానంలో శృంగవరానికి చెందిన శివరామకృష్ణకు, పి.చామవరం నాగేశ్వరరావుకు అదనపు బాధ్యతలు ఇచ్చినట్టు తెలిపారు. వీఆర్వోలపై అవినీతి ఆరోపణలు వస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

ఇద్దరి మృతి

జీజీహెచ్ (కాకినాడ): వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. కిర్లంపూడి మండలం రామచంద్రపురానికి చెందిన కాయల సూరిబాబు (36) ఈ నెల 15న పురుగుల మందు తాగాడు. కె.గంగవరం మండలం శేరుపాలేనికి చెందిన కుడుపూడి సత్తిబాబు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. వీరిద్దరూ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు.



నిందితుల వివరాలు తెలుపుతున్న ఎస్‌ఐ

10 కిలోల గంజాయితో ముగ్గురి అరెస్టు

తునిరూరల్: గంజాయిని అక్రమంగా తరలిస్తూ ముగ్గురు చిక్కినట్టు ఎస్‌ఐ కె. సుధాకర్ తెలిపారు. విశాఖ జిల్లా నర్సీపట్నం నుంచి అన్నవరం వైపు గంజాయిని తరలిస్తుండగా జగన్నాథగిరి కూడలిలో పట్టుబడినట్టు తెలిపారు. నిందుతులు నర్సీపట్నానికి చెందిన ఉల్లి కోటేశ్వరరావు, నర్సీం లింగరాజు, శంకర్, పవర్‌తో పాటు ఓ ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి రిమైండ్‌కి పంపుతున్నట్టు తెలిపారు.



జ్ఞానాంబను సత్కరిస్తున్న చిత్రం

జిల్లా ఉత్తమ తహసీల్దార్ జ్ఞానాంబకు సత్కారం

అమలాపురం టౌన్: జిల్లాస్థాయిలో తొమ్మిదవ పర్యాయం ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డును అందుకున్న బండి బేబీజ్ఞానాంబను రెవెన్యూ ఉద్యోగులు, రేషన్ డీలర్లు గురువారం ఘనంగా సత్కరించారు. ఉత్తమ సేవలందించి అమలాపురం మండలాన్ని జిల్లాలో ప్రథమస్థానంలో నిలిపిన జ్ఞానాంబను రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వాసా ఎస్.దివాకర్ కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్‌కుమార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కేశవదాసు రాంబాబు, వీఆర్‌వోల సంఘ జిల్లా అధ్యక్షుడు కల్వకొలను వెంకటరమణ(బాబు), మండల సంఘ అధ్యక్షుడు జి.ముక్తేశ్వరరావు, నవుండ్రు జయరాజు, పార్ధసారధి, శ్రీనివాస్ శ్రీధర్, గణేష్ తదితరులున్నారు.



నవదంపతులను ఆశీర్వదిస్తున్న నిమ్మకాయల చినరాజప్ప

నవదంపతులకు హోంమంత్రి ఆశీర్వాదం

అమలాపురం(ఆంధ్రజ్యోతి): చల్లపల్లి నీటి సంఘం అధ్యక్షుడు దంగేటి వెంకటరెడ్డినాయుడు(చిట్టిబాబు), గంగాభవాని దంపతుల కుమారుడు రామాంజనేయ వెంకటసాయిసత్యనారాయణమూర్తి(అంజిబాబు) వివాహం మాధురితో వైభవంగా జరిగింది. కాకినాడ ద్వారంపూడి భాస్కర రెడ్డి పద్మావతి కల్యాణ మండపంలో బుధవారం రాత్రి జరిగిన దంగేటి వారి పెళ్లికి పలువురు ప్రముఖులు హాజరైన నవదంపతులైన అంజిబాబు, మాధురిలను ఆశీర్వదించారు. హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎంపీలు తోట నరసింహం, పండుల రవీంద్రబాబు, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, గొల్లపల్లి సూర్యారావు, పిల్లి అనంతలక్ష్మి, వనమాడి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో పాటు పలువురు ప్రముఖులు హాజరై నవదంపతులను ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో దంగేటిసత్యనారాయణమూర్తి(కొండయ్య), సూర్యభాస్కరమ్మ, దంగేటి ప్రభాకరరావు(చంటిబాబు), విష్ణుశ్రీలక్ష్మి, దంగేటి శ్రీరామకృష్ణమూర్తి(రాంబాబు), వీరఅచ్యుతజానకి, సత్తి లక్ష్మీఅమ్మాజీ, వెంకటేశ్వరరావు దంపతులు, కొటికలపూడి గణపతి, వరలక్ష్మి దంపతులతోపాటు నాగమోహనమణికంఠ భాస్కర్(మణికంఠ), ఈశ్వరసత్యకల్యాణశ్రీరామ్, భాస్కర సంతోష్‌దుర్గ, సాయిభాస్కరదత్‌కళ, సాయిసత్య, పలచోళ్ల పద్మనాభం, లంకే భీమరాజు, మేకల దొరబాబు, మేకల నానాజీ, పినిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన లింగంపర్తి వీఆర్వో

● రూ.4వేలు లంచం తీసుకున్న నేరంపై కేసు నమోదు





ఏలేశ్వరంలో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వీఆర్వోను విచారిస్తున్న ఏసీబీ అధికారులు, స్వాధీనం చేసుకున్న నగదు

ఏలేశ్వరం: ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) ఎలుచూరి రాజేంద్రప్రసాద్ ఒకరైతు వద్ద నుంచి రూ.4వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడిచేసి పట్టుకున్నారు. రాజమహేంద్రవరం ఏసీబీ డీఎస్పీ ఎం.సుధాకర్ నేతృత్వంలో ఏలేశ్వరం తహసీల్దార్ కార్యాలయంవద్ద ఈ దాడిచేసి వీఆర్వో రాజేంద్రప్రసాద్ వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి బాధిత రైతు పితాని శ్రీనివాస్, ఏసీబీ డీఎస్పీ సుధాకర్ వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామానికి చెందిన పితాని శ్రీను, పితాని వీర్రాజు అనే ఇద్దరు రైతులు గ్రామంలో మూడెకరాల భూమిని సాగు చేసుకుంటున్నారు. ఆ భూమిలో వ్యవసాయ సాగునీటి నిమిత్తం ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని పొందేందుకు తహసీల్దార్ కార్యాలయంలో నోఅబ్జక్షన్ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. వీఆర్వో ఎన్‌వోసీ సర్టిఫికేట్ ఇవ్వకుండా జాప్యం చేశాడు. వీఆర్వో తనకు రూ.5వేలు లంచం ఇస్తేనే సర్టిఫికేట్ ఇస్తానని రైతు శ్రీనుకు తెలిపాడు. దీంతో రైతు శ్రీను సర్టిఫికేట్ నిమిత్తం రూ.4వేలు ఇచ్చేందుకు అంగీకరించాడు. మరోవైపు రెవె న్యూ అధికారుల తీరుతో విసుగుచెందిన బాధిత రైతు శ్రీను వీఆర్వో లంచం డిమాండ్ చేసిన వైనంపై రాజమహేంద్రవరం ఏసీబీ అధికారులను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేశాడు. ఈక్రమంలో గురువారం సాయంత్రం మీరు అడిగిన విధంగా రూ.4వేలు ఇస్తానని ఎక్కడికి రావాలంటూ వీఆర్వోకు రైతు ఫోన్ చేశాడు. వీఆర్వో సూచన మేరకు రైతు శ్రీను తహసీల్దార్ కార్యాలయంవద్ద ఉన్న వీఆర్వో రాజేంద్రప్రసాద్‌ను కలిసి రూ.4వేలు సొమ్మును ఇచ్చారు. అప్పటికే తహసీల్దార్ కార్యాలయంవద్ద మాటువేసి ఉన్న ఏసీబీ అధికారులు దాడిచేసి వీఆర్వోవద్ద ఉన్న రూ.4వేలు లంచం సొమ్మును ఆధారాలతోసహా స్వాధీనం చేసుకు న్నారు. రైతు పితాని శ్రీను ఫిర్యాదుమేరకు వీఆర్వో రాజేంద్రప్ర సాద్‌పై కేసు నమోదు చేశామని విజయవాడ అవినీతి నిరోధకశాఖ కోర్టులో హాజరుపరుస్తామని ఆ శాఖ డీఎస్పీ సుధాకర్ విలేకరులకు తెలిపారు.

నల్లచొక్కాలతో ముద్రగడ నిరసన

నేటి నుంచి గేటు వద్ద బైఠాయింపు

కాపు జాతిపై ఇంత నిర్లక్ష్య వైఖరేంటి: ముద్రగడ

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం గురువారం యథావిధిగా ఆయన ఇంట్లో నుంచి కాపు జేఏసీ నాయకులు, మహిళలతో కలిసి పాదయాత్ర చేపట్టారు. నల్లచొక్కాలు ధరించి నిరసన తెలుపుతూ పాదయాత్రగా వస్తున్న ముద్రగడ, కాపు జేఏసీ నాయకులను ఇంటిగేటు ముందు పోలీసులు అడ్డుకున్నారు. 23రోజులుగా తమను అడ్డుకోవడంపై పోలీసులు సమాధానం చెప్పకపోవడంపై ముద్రగడ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను బందిలదొడ్డిలో బంధించినట్లు కనీసం భోజనానికి కూడా వెళ్లనీయకుండా పోలీసులను కాపలాగా ఉంచి బంధించడం న్యాయమా.. అసలు ప్రజాస్వామ్యంలో ఉన్నామా బ్రిటీషుపాలనలో ఉన్నామా అని ప్రశ్నించారు. విభజించు పాలించు విధానంలో చంద్రబాబుపాలన ఉందని విమర్శించారు. శుక్రవారం నుంచి పోలీసుల అనుమతి కోరను తన ఇంటి గేటు ముందే పోలీసుల ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతానన్నారు. త్వరలోనే రాక్షసపాలనకు బుద్ధి చెప్పడానికి కాపులు సిద్ధంగా ఉన్నారన్నారు. కాపులకు రిజర్వేషన్ కల్పించేంతవరకు ఈ ఉద్యమం ఆగదని ఇప్పటివరకు పోలీసులు తనకు బందోబస్తు కల్పిస్తే రేపటి నుంచి ఆ శ్రమ లేకుండా తామే బయట ఆందోళన చేస్తామన్నారు. రోజూ మాదిరిగానే జేఏసీ నాయకులతో తన ఇంటి ఆవరణలోనే నిరసన తెలియజేస్తానన్నారు. అనంతరం వారు వెనుదిరిగి వెంటనే చంద్రబాబుకు వ్యతిరేకంగా నల్లచొక్కాలు ధరించి కాపు జేఏసీ నాయకులు, మహిళలు నినాదాలు



నల్లచొక్కాలతో పాదయాత్రగా వస్తున్న ముద్రగడ, కాపులు

చేసుకుంటూ ముద్రగడ నివాసంలోకి వెళ్లారు. మధ్యాహ్నం కాపుల ఆకలికేకల కార్యక్రమంలో భాగంగా కంచాలను గరిటెలతో వాయించి నిరసన తెలిపారు. కాపులు, మహిళలు గేటువద్దకు వచ్చి గేటు దాటేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో కాపులు, పోలీసుల మధ్య స్వల్ప వాగ్వివాదం జరిగింది. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, తోట రాజీవ్, తుమ్మలపల్లి రమేష్, గౌతుస్వామి, ఆరేటి ప్రకాశ్, చల్లా సత్యనారాయణ, సర్పంచ్ పెంటకోట నాగ బాబు, చక్కపల్లి సత్తిబాబు, గుండా వెంకట రమణ, గోపు అచ్యుతరామయ్య తదితరులు ఉన్నారు.

అగ్నిమాపక శాఖలో 55 డ్రైవర్ పోస్టులకు నోటిఫికేషన్

అగ్నిమాపకశాఖ డీజీ కె. సత్యనారాయణ

తుని: అగ్నిమాపకశాఖలో ఖాళీగా ఉన్న 55 డ్రైవర్ పోస్టుల భర్తీకి అనుమతి లభించిందని త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు అగ్నిమాపకశాఖ డీజీ కె.సత్యనారాయణ పేర్కొన్నారు. తునిలో గురువారం విలేకరులతో మాట్లాడారు. అగ్నిమాపకశాఖలో ఎస్ఎఫ్‌వో, ఫైర్‌మెన్ల పోస్టులు 1800ఖాళీగా ఉన్నా యన్నారు. వాటిని భర్తీచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ పోస్టులకు ఆంధ్రప్రదేశ్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డుద్వారా నోటిఫికేషన్ తొందరలోనే జారీ చేస్తారన్నారు. ఏపీలో 7650మంది వాలంటీర్లకు శిక్షణ ఇస్తున్నారన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికేట్లు అందిస్తారని భవిష్యత్ లో ఉద్యోగులకు ఆ సర్టిఫికేట్లు ఉపయోగపడతాయన్నారు. ఎత్తైన భవనాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని



నివారించేందుకు విశాఖలో హైడ్రాలిక్ ప్లాట్‌ఫారం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ ఏడాది కొత్త వాహనాలకు నాలుగు అడ్వన్స్‌డ్ వాహనాలకు, రెండు మల్టీపర్పస్ వాహనాలకు రెండు వాటర్ బౌజ్లర్స్, మరో 10వాటర్ వాహనాలకు టెండర్లు తీసుకుంటు న్నామన్నారు. ఇవికాకుండా ప్రథమ రెస్క్యూ రెస్పాండెడ్ వాహనాలు తయారుచేస్తున్నామన్నారు. బోర్లలో పడిన, బావిలో పడిన, వరదల నుంచి ప్రజలను కాపాడేందుకు 5వాహనాలకు ఒక్కొక్క దానికి 3లక్షలు ఖర్చుతో తయారు చేస్తున్నా మన్నారు. విశాఖలో ఏర్పాటుచేసిన హైడ్రాలిక్ ప్లాట్‌ఫారం ద్వారా 54మీటర్ల ఎత్తులో జరిగే ప్రమా దాలను నివారించవచ్చు. అందుకు ఈ ప్లాట్‌ఫారం ఏర్పాటుకు టెండర్లు పిలిచామన్నారు. బాణాసంచా కేంద్రాలకు తమశాఖ ద్వారా లెసెన్సులు ఇవ్వలేదు. కలెక్టర్ కార్యాలయం ద్వారా తీసుకుంటున్నారు. అనధికార బాణాసంచా కేంద్రాలు నిర్వహణ లను గుర్తించాలని డీఎఫ్‌వోలకు ఆదేశాలు జారీ చేశా మన్నారు. కొప్పాం, పెద్దాపురం, తిరుపతి, అనకాపల్లి, విశాఖ పట్నాలలో నూతనభవనాలు నిర్మిస్తు న్నామన్నారు. పోలవరం, ప్రకాశం జిల్లా దర్శి, నెల్లూరుజిల్లా శ్రీసిటిలలో నూతన భవనాలు నిర్మించేందుకు స్థలాలను ఎంపికచేసి భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసు కున్నామన్నారు.

టీడీపీకి జ్యోతుల చంటిబాబు రాజీనామా

జగ్గంపేట: టీడీపీనేత, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ జ్యోతుల చంటిబాబు గురువారం పార్టీకి, తన పదవికి రాజీనామా చేశారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక చంటిబాబు స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ 2009లో తనను జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించడం టిక్కెట్ ఇవ్వడం, 2014లో ఎమ్మెల్యేగా పోటీచేసి ఓటమి చెందానన్నారు. అయినప్పటికీ పార్టీపై నమ్మకంతోనే పార్టీలో కొనసాగానన్నారు. పార్టీ తనకు ఏలేరు ప్రాజెక్టుచైర్మన్‌గా పదవి ఇచ్చిందన్నారు. దాదాపు నాలుగు నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేల హవా కొనసాగినా తాను నిరాశ చెందలేదన్నారు. ఇటీవల తనతల్లి అన్నపూర్ణ అకస్మికంగా మృతిచెందడంతో తామంతా దిగ్భ్రాంతికి గురయ్యామని గత 13సంవత్సరాల నుంచి రాజకీయంలో ఉంటున్నా కానీ ఏ కష్ట మొచ్చిన తన తల్లితోనే చెప్పుకునే వాడినన్నారు. ఈ సమయంలో తనతల్లి చనిపోతే తాను నమ్మిన పార్టీ, నాయకులైన సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు మంత్రి లోకేష్ ఫోన్‌లో పరామర్శించక పోవడం బాధాకరమన్నారు. తన కేడర్ ఎన్నోసార్లు ఇబ్బందిపడిన సర్దుకు పోయి పార్టీ పరువు బజారుకీడ్చలేదన్నారు. సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనకు వచ్చిన తనను పరామర్శించ లేదని, జగ్గంపేటలో తన ఇంటి ప్రక్కనే బహిరంగసభ ఏర్పాటు చేసినప్పటికీ తనను పరామర్శించడానికి రాలేకపోయారన్నారు. కనీసం చంటిబాబు ఈ సభకు ఎందుకు హాజరుకాలేదు, లేదా స్థానిక నాయకులు సీఎంకు చెప్పలేదా అన్నారు. ఏరువాక, పాదయాత్ర తదితర కార్యక్రమాలు చేపట్టినప్పుడు చంద్రబాబు, మంత్రి అవకముందు లోకేష్ తన ఇంటికి వచ్చారన్నారు. తన తల్లి మృతి చెందితే రాలేకపో యారన్నారు. రెండుసార్లు ఓటమి చెందితే తనను మరిచి పోయారన్నారు. తననే పార్టీ గుర్తించలేనప్పుడు ఇక కేడర్‌ను ఏమాత్రం గుర్తిస్తారన్నారు. సమావేశానికి హాజరైన టీడీపీ సీనియర్ నాయకులు తాండ్రోతు రామారావు, నిమ్మగడ్డ సత్యనారాయణ, పోతుల మోహన్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న చంటిబాబు

మాట్లాడుతూ పార్టీలో మార్పులు, చేర్పులు జరగడంతో చంటిబాబుకు కొంత ఇబ్బంది కలిగిందని ఈవిషయాన్ని హైకమాండ్‌కు తెలుపుతామని పేర్కొన్న కేడర్ మాట్లాడక పోవడంతో చంటిబాబు రాజీనామా చేశారు. చివరకు తన కేడర్ కోరిక మేరకు మాత్రమే పార్టీ, పదవికి రాజీనామా చేస్తున్నానని భవిష్యత్ కార్యాచరణపై త్వరలో నిర్ణయం తీసుకుంటానని చంటిబాబు స్పష్టంచేశారు. ఈ సమావేశంలో బుర్రి చక్రబాబు, పాటంశెట్టి విశ్వనాథం, వీరబాబు, సత్యనారాయణరాజు, అల్లు విజయ్‌కుమార్, బొదిరెడ్డి చక్రరావు, ఇళ్ల అప్పారావు, కంచి అప్పారావు, కంచి లక్ష్మణదొర, నాగులపల్ల గంగాధర్, రాజబాబు, నియోజకవర్గంలోని వెయ్యిమందికిపైగా కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీకి కట్టుబడి ఉంటాం

● టీడీపీ సీనియర్ నాయకులు

తాము చంటిబాబుపై అభిమానంతో సమావేశానికి హాజరయ్యా మని టీడీపీ సీనియర్ నాయకులు తాండ్రోతు రామారావు, నిమ్మగడ్డ సత్యనారాయణ, పోతుల మోహన్‌రావు, పైణ్ణి వెంకటేశ్వరరావు అన్నారు. చంటి బాబు నిర్ణయం ఆయన వ్యక్తిగతమని భావిస్తున్నామన్నారు. తామంతా టీడీపీ పార్టీకే కట్టుబడి ఉంటామని తెలిపారు.

లా ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలు విడుదల

రాజానగరం: ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని లా(బీఏఎల్ఎల్‌బీ, ఎల్ఎల్‌బీ) కోర్సులకు సంబంధించిన పరీక్షా ఫలితాలను నన్నయ వర్సిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఏఎల్ఎల్‌బీ ఫస్ట్ సెమిస్టర్‌లో 311మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వీరిలో 181మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. దీంతో ఉత్తీర్ణతా శాతం 58.20గా నమోదైనట్లు చెప్పారు. ఎల్ఎల్‌బీలో 584మంది పరీక్షలు రాయగా వీరిలో 415 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. 71.06ఉత్తీర్ణతా శాతం లభించిందన్నారు. మొత్తం లా కోర్సులకు సంబంధించి 895మంది విద్యార్థులు పరీక్షలు



ఫలితాలు విడుదల చేస్తున్న నన్నయ వీసీ ముత్యాలునాయుడు

రాయగా వీరిలో 596మంది ఉత్తీర్ణత సాధించి 66.59 శాతంగా నమోదైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్ టి.మురళీధర్, జి.చంద్రకళ, వీఏ ఎం.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రత్నగిరిపై వ్యాపార లైసెన్స్

హక్కులకు బహిరంగ వేలం

అన్నవరం: రత్నగిరిపై పలు వ్యాపార లైసెన్స్ హక్కులకు గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. వీటిలో సంచార క్యాంటిన్ నిర్వహణకోసం పిలిచిన వేలంలో నెలకు 1.80లక్షలు చెల్లించేందుకు హెచ్చుపాటకు ఖరారైంది. సీతారామసత్రం లోపల నిర్వహించుకో దలచిన కాఫీ మిషన్ పాయింట్‌కు 8100, వెనక రాజగోపురం ప్రాంతంలో కాఫీమిషన్ ఏర్పాటు లైసెన్స్ నిమిత్తం నెలకు 8వేలు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. మరి కొన్ని వేలం పాటలకు ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో వీటిని వాయిదా వేశారు. సెల్‌ఫోన్ భద్రపరిచే లైసెన్స్, పార్కింగ్, సత్యనికేతన్ కాంప్లెక్స్‌లో మూడు షాపులకు పిలిచిన వేలంలో ఎవ్వరూ పాల్గొనలేదు. జీఎస్టీ ప్రభావం కారణంగా బహిరంగ వేలంలో పాల్గొనేందుకు ఎవ్వరూ ముందుకు రావడంలేదని భావిస్తున్నట్లు దేవస్థానం అధికారులు భావిస్తున్నారు.

సర్వశిక్షాభియాన్ సిబ్బంది జీతాలు పెంచుతూ

జీవో విడుదల

తొండంగి అర్బన్: సర్వశిక్షాభియాన్‌లో పనిచేసే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలను పెంచుతూ ప్రభుత్వం గురువారం జీవో విడుదల చేసినట్లు తెలుగునాడు ఉపాధ్యాయసంఘం నాయకుడు కొంజర్ల రమణ తెలిపారు. ఆర్‌సీ నంబరు 5555/ఎస్ఎస్ఎ/ఏపీ/ఎ9-2017 తేదీ 17-8-2017ను విడుదలచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఎంఐఎస్‌కు 15వేలు/-(నెలకు 1500లు అదనంగా), (ఈపీఎఫ్ 2042/- + ఈఎస్ఐ 713/-)మొత్తం 17755 కాగా సీఆర్‌పీఎస్‌కు 15000/-(ఈపీఎఫ్ 2042/- +ఈఎస్ఐ 713/-) మొత్తం 17755 రూపాయలకు పెంచారు. డీఎల్ఎంటి, ఐఈఆర్‌టికు 17500/-,మెసెంజర్‌కు 12000/- పీటీఐకు 12000/-పెంచుతూ జీఓను విడుదల చేశారు. పెంచిన జీతాలు ఆగస్టు 1 నుంచి చెల్లిస్తారని కూడా స్పష్టం చేశారు.

మన పుర పాలకులు వీరే..



ఆంధ్రజ్యోతి, కాకినాడ, కార్పొరేషన్

శతాబ్ధి పైగా చరిత్ర గల కాకినాడ పురపాలక సంఘం 1903లో ఆవిర్భవించింది.విశాఖ జిల్లా భీమిలి పురపాలక సంఘం తర్వాత రెండవ పురపాలక సం ఘంగా కాకినాడ నిలిచింది. ఆదిలో 17 వార్డులతో ఏర్పడిన మున్సిపల్ కౌన్సిల్ తదనంతరం 34 వార్డులుగామారి, పట్టణ చుట్టు ప్రక్కల గ్రామాల భాగాలు కలవడంతో 44 వార్డులుగా ఏర్పడింది. 2005 జనవరి 6న నగరపాలక సంస్థ హోదా సంతరించుకోవడంతో 50 డివిజన్లుగా విస్తరించారు. తొలి మేయర్‌గా కవికొండల సరోజ 2005 సెప్టెంబర్ 30 నుంచి 2010 సెప్టెంబర్ 29 వరకు వ్యవహరించారు. తొలినాళ్లలో దివాన్ బహుదూర్‌లు, రావు సాహెబ్, రావు బహుదూర్‌లు చైర్మన్‌లుగా వ్యవహరించారు.



మున్సిపల్ చైర్మన్లు	పదవీకాలం
1. దివాన్ బహుదూర్ దురిశేటి శేషగిరిరావు	1907 జూన్ 10 నుంచి 1914 ఫిబ్రవరి 20 వరకు
2. దివాన్ బహుదూర్ కె.సూర్యనారయణమూర్తి	1914 జూన్ 19 నుంచి 1926 అక్టోబరు 27 వరకు
3. రావు సాహెబ్ దామోదర కృష్ణమూర్తి	1926 నవంబర్ 9 నుంచి 1931 అక్టోబర్ 26 వరకు
4. డాక్టర్ లక్కరాజు సుబ్బారావు	1932 జనవరి 5 నుంచి 1938 మార్చి 30 వరకు
5. చావలి రామసోమయాజులు	1938 మే 14 నుంచి 1943 మార్చి 31 వరకు
6. పైండా వెంకటనారాయణ	1943 ఏప్రిల్ 1 నుంచి 1944 ఏప్రిల్ 28 వరకు
7. రావు బహుదూర్ శ్రీపాద రామయ్య	1945 మే 31 నుంచి 1947 మార్చి 31 వరకు
8. ఇంటి సీతాపతిరావు	1947 అక్టోబరు 1 నుంచి 1952 అక్టోబరు 31వరకు
9. సీవీకే రావు	1952 నవంబర్ 1నుంచి 1956 జూన్ 30 వరకు
10. దంటు భాస్కరరావు	1956 జూలై 1నుంచి 1959 సెప్టెంబర్ 30 వరకు
11. సుంకర అప్పారావు	1959అక్టోబరు1 నుంచి 1964సెప్టెంబర్30వరకు
12. పుట్టా వెంకటరమణమూర్తి	1967 అక్టోబరు 1నుంచి 1972 సెప్టెంబర్ 30 వరకు
13. జ్యోతుల సీతారామమూర్తి	1981 ఆగష్టు 24 నుంచి 1986 జూన్ 30 వరకు
14. జ్యోతుల సీతారామమూర్తి	1987 మార్చి 31 నుంచి 1992 మార్చి 30 వరకు
15. కె.ప్రభా ఇ జోసఫ్	1995 మార్చి 29 నుంచి 2000 మార్చి 2 వరకు
16. డాక్టర్ బీరక చంద్రశేఖర్	2000 మార్చి 29 నుంచి 2005 జనవరి 8వరకు

ఇక గంటల లెక్క!

అన్ని పార్టీలకు వారే రావాలి.. రూ. 300- రూ.500 వసూలు



జగన్నాథపురం (పోర్టుసిటీ): ఇప్పుడు కాలం మారింది. ఎవరి బిజీల్లో వారున్నారు.ఎన్నికల్లో ముందున్నంత ఉత్సాహం కనిపించడం లేదు. గతంలో అభిమానంతో ప్రచారానికి వచ్చేవారు అధికంగా ఉండేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. ఈనేపథ్యంలో ఏజెంట్ల వ్యవస్థ పుట్టుకొచ్చింది. వీళ్లను మేస్త్రీలు అంటున్నారు. ఏ అభ్యర్థి ప్రచారానికి జనం కావాలన్నా.. వీళ్లకు ఒక్క ఫోను కొడితే చాలు.. ఎంతమంది కావాలో చెబితే.. అంతమందిని..ఆ స్పాట్‌కి సప్లై చేస్తారు. అయితే ఇప్పుడంతా గంటల లెక్క. ఒకరోజు మూడు షిఫ్ట్‌లు పనిచేస్తుంటారు. ఒకొక్క మేస్త్రి వద్ద ఐదారు వందల మంది అన్నీ వయసుల కిరాయి అభిమానులు సిద్ధంగా ఉన్నారు. అభ్యర్థులు ఇంకెందుకు ఆలస్యం..ఒక్క ఫోను కొట్టండి మరి!






ఓటర్లులారా! ఆశీర్వదించండి..



తథాస్తు!

ఎన్నికల స్టంట్.. సిత్రాలు సూడరో..



ప్రజా సమస్యల.. నోట్ తయార్!



కాసేపు రిలాక్స్..



తమ్ముడూ! చేతులు పట్టుకొని అడుగుతున్నా!

ఎన్నికల స్టంట్ మొదలైపోయింది. మహిళా ఓటర్లనైతే గడ్డాలు పట్టుకొని మా తల్లిగదూ! అంటున్నారు. పురుష ఓటర్లనైతే చేతులు పట్టుకొని... బాబ్బాబు అని బతిమాలుతున్నారు. కొందరైతే ఏకంగా ఓటర్ల కాళ్లకు దండాలు పెట్టేస్తున్నారు. మరికొందరు ఆశీర్వదించమని కోరుతున్నారు. ఇంకొందరు ఇంట్లోకి చొరవగా వెళ్లి చంటిపిల్లలను ఎత్తుకొని ఆడించేస్తున్నారు. మరికొందరు ఈ ప్రపంచంలో తమంత అమాయకులు లేరన్నట్లు ఓటర్ల ముందు నటించేస్తుంటే..మరికొందరు ఆ ఫేస్‌లో ఓవర్ ఎక్స్‌ప్రెషన్స్‌తో జీవించేస్తున్నారు. ఈసారి మీ ముందుకు వచ్చే అభ్యర్థులను గమనించండి. తస్మాత్ జాగ్రత్త!

అరాచకం వైపా?.. అభివృద్ధి వైపా?.. ఆలోచించండి!

ఇన్‌చార్జ్ మంత్రి కిమిడి కళా వెంకట్రావు

కాకినాడ సిటీ

ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత చేస్తున్న వ్యాఖ్యలు రాష్ట్రంలో అరాచకాలు సృష్టించే విధంగా ఉన్నాయని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళావెంకట్రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. విశాఖ, నంద్యాలలో జగన్ చేసిన వ్యాఖ్యల ద్వారా ఎన్నికలు జరుగుతున్న కాకినాడ నగరంలో కూడా ఈ విధానాలు అమలు జరుగుతాయనే అనుమానాలు ఉన్నాయన్నారు. కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమంలో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారన్నారు. సిద్ధాంతాలు లేకుండా వైసీపీ వ్యవహరిస్తుందని విమర్శించారు. కష్టపడి పనిచేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ సంక్షేమమే లక్ష్యంగా ఫించన్లు, రేషన్, డ్వాక్రా, రైతు రుణమాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాకినాడ నగరాన్ని స్మార్ట్ సిటీగా తీసుకొచ్చిన ఘనత కూడా సీఎంకే దక్కుతుందన్నారు. మూడేళ్ళలో నగరాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశామన్నారు.ఆర్థిక లోటు ఉన్నప్పటికీ తమకు ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ప్రజాసంక్షేమాన్ని అమలు చేస్తున్నామన్న విషయం ప్రజలు గ్రహించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి బీసీ మైనార్టీ, కాపు

40 డివిజన్లలో గెలుపుమాదే: డిప్యూటీ సీఎం రాజప్ప

సంక్షేమానికి కోట్లాది నిధులు కేటాయించి పేదవర్గాల వారిని ఆర్థికంగా ముందుకు నడిపిస్తున్న తీరు ప్రభుత్వానిదేనన్నారు. ఒకవైపు పురుషోత్తం పట్నం ప్రాజెక్టును ప్రారంభించి మెట్టప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్న ఘనత టీడీపీదేనన్నారు. పట్టి సీమ ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి కృష్ణా- గోదావరి నదుల అనుసంధానం చేసిన ఘనత కూడా సీఎంకే దక్కుతుందన్నారు. కాకినాడ ప్రజలు విజ్ఞలన్నారు. శాంతి కోరుకునే వారన్నారు. అరాచకాలను దూరం పెడతారన్నారు. అభివృద్ధి చేసే టీడీపీ ప్రభుత్వం వైపు తీర్పు ఇస్తారో, అరాచకాలు సృష్టించే వైసీపీ వైపు తీర్పు ఉంటుందో ప్రజలు ఆలోచించాలని మంత్రి కిమిడి కోరారు. డిప్యూటీ సీఎం నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ జగన్ చేస్తున్న అరాచక వ్యాఖ్యలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. కాకినాడ నగరంలో ఇటువంటి అరాచక శక్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. కాకినాడ నగరాన్ని గత మూడేళ్ళలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. 40 సీట్లలో విజయం సాధించి కాకినాడ నగరపాలక సంస్థను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. తమ కార్పొరేటర్లను నెగ్గించేందుకు పార్టీ క్యాడర్‌ను ఇన్‌చార్జ్‌లుగా డివిజన్‌కు ఇద్దరేసి చొప్పున నియమించామన్నారు. ఎమ్మెల్సీ, టీడీపీ ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ వీవీవీ చౌదరి మాట్లాడుతూ టీడీపీకి రెబెల్స్ పెద్దగా లేరన్నారు. వైసీపీకి 42 డివిజన్లలో ఉన్నారన్నారు. టీడీపీకి ఉన్న రెబెల్స్‌ను చక్కదిద్దుతామన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, జిల్లా టీడీపీ అధ్యక్షులు నామన రాంబాబు, ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కటకం శెట్టి వెంకట సత్యప్రభాకర్, జిల్లా పార్టీ కార్యాలయ సమన్వయ కార్యదర్శి మందాల గంగసూర్యనారాయణ, మాజీ తెలుగు యువత అధ్యక్షులు బోళ్ల వెంకట కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు కళా వెంకట్రావు, హోంమంత్రి చినరాజప్ప, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, ఎమ్మెల్సీలు వీవీ చౌదరి, చిక్కాల రామచంద్రరావు

ఉల్లాసంగా..ఉత్సాహంగా..

దివ్యాంగుల క్రికెట్ పోటీలు

విశాఖలో ఘనంగా నార్త్ జోన్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

తొలిరోజు విన్నర్స్ జట్టు 'తూర్పు గోదావరి'



తొలి రోజు విన్నర్స్ జట్టు.. తూర్పుగోదావరి

ఉక్కు టౌన్‌షిప్ (విశాఖపట్నం): ఏపీ నార్త్ జోన్ దివ్యాంగుల క్రికెట్ పోటీలు విశాఖ ఉక్కు స్టేడియంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జరిగి ఈ పోటీల్లో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల జట్లు పాల్గొన్నాయి. దివ్యాంగులు ఎంతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఒక చేతితో బౌలింగ్ చేయడంతో పాటు ఒక చేతితోనే బ్యాటింగ్ చేసి అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేశారు. ఆద్యంతం దివ్యాంగులు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో నాలుగు జిల్లాలకు చెందిన సుమారు వంద మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన వారిని సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీలకు ఎంపిక చేస్తారు. తొలుత ఈ పోటీలను ఉక్కు క్రీడా విభాగాధిపతి ఎంఎస్ కుమర్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి కాటం ఎస్.చంద్రరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దివ్యాంగులమనే భావన లేకుండా క్రీడల్లో రాణించాలన్నారు. గెలుపే లక్ష్యంగా పోటీల్లో పాల్గొని... ఓటమి ఎదురైనా నిరుత్సాహపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దువ్వాడ సీఐ ఎన్.సాయి మాట్లాడుతూ దివ్యాంగులు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మధుసూధన్ నాయక్, ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.అన్వేష్, క్రీడా విభాగం అధికారులు శ్రీనివాసరావు, క్రాంతికుమార్, స్టీల్‌ప్లాంట్ ఎస్ఐ ఎస్. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజు ఫలితాలు..

విశాఖపట్నం, విజయనగరం జట్లు తలపడగా... టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన విజయనగరం జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 14.1 ఓవర్లకు 76 పరులు చేసి ఆలౌట్ అయింది. తరువాత బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టు 9.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 77 పరుగులు చేసి విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో శ్రీకాకుళం, తూర్పుగోదావరి జట్లు తలపడగా... తొలుత బ్యాటింగ్‌కు దిగిన శ్రీకాకుళం జట్టు 13.1 ఓవర్లలో 89 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన తూర్పుగోదావరి జట్టు 10.2 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసి విజయం సాధించింది.

సౌకర్యాలు బాగున్నాయి: కోదండరావు, శ్రీకాకుళం

ఇక్కడ అన్ని సౌకర్యాలు బాగున్నాయి. ముఖ్యంగా మైదానం చాలా బాగుంది. క్రికెట్ ఆడేందుకు ఎంతో అనువుగా వుంది. ఈ పోటీల్లో ఎలాగైన విజయం సాధించి జాతీయ స్థాయి పోటీల్లో ఆడాలన్నదే నా లక్ష్యం. ఈ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ కూడా తీసుకున్నా.

పెంపొందుతున్న స్నేహ భావం

ఈ క్రీడల్లో పాల్గొనడం ద్వారా చాలామంది స్నేహితులను కలుసుకునే అవకాశం దక్కింది.గత ఏడాది జరిగిన పోటీల్లో కలుసుకున్న మేమంతా మళ్లీ ఇప్పుడు కలిశాం. గెలుపే లక్ష్యంగా పోటీల్లో పాల్గొంటున్నా. మమ్మల్ని చాలా మంది తక్కువగా చూస్తున్నారు. అలా చూడవద్దని మా మనవి.

-ఎం.రాజు, విజయనగరం

విజయమే లక్ష్యంగా..

విజయమే లక్ష్యంగా ఈ పోటీల్లో తలపడుతున్నాను. సమాజంలో మేమంటే ఓ చిన్నచూపు ఉంది. అలాకాకుండా బాగా ఆడి అందరితో పాటు మేమూ సమానమని చూపాలన్నదే నా లక్ష్యం. అందుకే ఎంతో కష్టపడి ఆడుతున్నా.

-బి.రాజు, తూర్పుగోదావరి

ఈ పోటీల్లో ఆడటం నా అదృష్టం

ఇటువంటి పోటీల్లో పాల్గొన్నాలన్నదే నా జీవిత లక్ష్యం. అయితే ఈ పోటీల్లో ఎలాగైనా పాల్గొనాలని చాలా కష్టపడ్డాను. బాగా ఆడాను. నార్త్ జోన్ పోటీల్లో పాల్గొనే అవకాశం లభించింది. సెంట్రల్ జోన్ పోటీల్లో పాల్గొనాలన్నదే నా ముందున్న ధ్యేయం.

-నీలం నాగేశ్వరరావు, విశాఖపట్నం

క్లిక్.. క్లిక్.. అటు బైక్‌పై వైసీపీ..ఇటు ఆటోపై టీడీపీ..



డివిజన్లు ఒకటి 6వేల ఓటర్లతో ఉంటే, ఒకటి 2వేల ఓటర్లతో ఉన్నాయి.దీంతో అభ్యర్థులు, ప్రత్యర్థుల ప్రచారాలు ఇలా ఒకరి పక్క నుంచి ఒకటి వెళ్లిపోతున్నాయి.

అభ్యర్థులు... ఖర్చుల లెక్కలు చూపండి..

కాకినాడ కార్పొరేషన్: నగరపాలక సంస్థ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించకపోతే అనర్హతకు గురికానున్నారు. అభ్యర్థి ఎన్నికల ఖర్చు రూ.లక్షా 50 వేలు మించకూడదు.ప్రతి రోజు ఖర్చుకు లెక్కలు రాసి పోలింగ్ ఫలితాలు ప్రకటించిన 48 రోజుల్లో నగరపాలక సంస్థ కమిషనర్ ద్వారా కలెక్టర్‌కు సమర్పించాల్సి ఉంది. ఎన్నికల ఖర్చుపై సరైన లెక్కలు చూపకపోతే గెలిచిన అభ్యర్థులు పదవిని కోల్పోతారు. గెలిచిన, ఓడిన అభ్యర్థులు మూడేళ్ల ఎన్నికల్లో పోటీకి అర్హత కోల్పోతారు.

అనర్హతలు

- ✤ నగరపాలక సంస్థలో లీజు, కాంట్రాక్టులు కలిగి ఉండరాదు.
- ✤ అంటరానితనం చట్టం కింద క్రిమినల్ కోర్టు ద్వారా జైలు శిక్ష విధించి ఉండరాదు. ✤ అస్వస్థచిత్తం, చెవిటి, మూగ కలిగి ఉండకూడదు. కుష్టు రోగి అయి ఉండకూడదు.
- ✤ నగరపాలక సంస్థకు ఎటువంటి ఆస్తి పన్ను, నీటి పన్ను బకాయిలు ఉండరాదు.
- ✤ కార్పొరేషన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో లాభదాయకమైన పదవిలో ఉండకూడదు.
- ✤ ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను కలిగిన కారణంతో గ్రేటరు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 21 టీ కింద అనర్హులై ఉండకూడదు.
- ✤ దివాలాదారు, అప్పు చెల్లించనివారుగా న్యాయస్థానం ప్రకటించిన వారై ఉండకూడదు. ప్రభుత్వ, కార్పొరేషన్, స్థానిక సంస్థల సర్వీసు నుంచి తొలగించి పబ్లిక్ సర్వీసులో తదుపరి ఉద్యోగానికి అర్హులు కారని ప్రకటించి ఉండకూడదు.
- ✤ ఓటు వేయడానికి అనర్హులైనట్లయితే స్థానిక సంస్థ ఓటర్ల జాబితాలో మీ ఓటు రిజిస్టరు కాదు. దీంతో ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హులవుతారు. ఓటు రిజిస్టరు అయితేనే ఎన్నికలలో పోటీ చేయగలరు.జీహెచ్ఎంసీ చట్టంలోని 617ఎ, 617బి, 617 సీ విభాగం, దాని కింద జారీ చేసిన నియమావళి కింద నిర్ణయించిన సమయం,విధానంలో ఎన్నికల ఖర్చు రిటర్న్‌లు దాఖలు పరచక అనర్హత ఉత్తర్వులు పొందినట్లయితే..ఆ గడువు కాలం ముగిసే వరకు చట్టంలోని 20టీ విభాగం కింద అనర్హత కొనసాగుతుంది.

196 పోలింగ్ స్టేషన్లు సిద్ధం

ఎన్నికల బరిలో 241 మంది అభ్యర్థులు: కమిషనర్ అలీంబాషా

కాకినాడ కార్పొరేషన్: ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి కావడంతో బరిలో 241 మంది అభ్యర్థులు నిలిచారని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో పోటీకి అర్హత సాధించిన 449 మందిలో 208 మంది నామినేషన్లు ఉపసంహరించుకున్నారన్నారు.ఎన్ని కల కమిషన్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ ఆవరణలో మోడల్ కోడ్ ఆఫ్‌కండక్ట్ సెల్‌ను ఏర్పాటు చేశామన్నారు. మోడల్ కోడ్‌ను ఎవరైనా అతిక్రమిస్తే ఈ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన ఫోన్‌నంబర్ 0884- 2376051కు ఫిర్యాదులు, సమాచారం తెలియజేయాలని కోరారు.

వెబ్‌సైట్‌లో ఓటర్ల జాబితాలు...

ఎన్నికలు జరుగుతున్న 48 డివిజన్ల ఓటర్ల జాబితాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని కమిషనర్ అలీం బాషా తెలిపారు. వెబ్‌సైట్ http://kakinada.cdma.gov.inలో ఓటర్ల జాబితాలోని వివరాలను ప్రజలు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఉపయోగించుకోవాలన్నారు. సందేహాలుంటే కార్పొరేషన్ కార్యాలయంలోనైనా సంప్రదించాలన్నారు.

21న రాష్ట్ర ఎన్నికల కమిషనరు రాక..

కాకినాడ కార్పొరేషన్: నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 21న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డాక్టర్ ఎన్.రమేష్‌కుమార్ కాకినాడ రానున్నారు.ఆయనతో పాటు ఎన్నికల సంఘం కార్యదర్శి ఏవీ సత్యరమేష్ రానున్నారు. ఈ సందర్భంగా నగరంలోని కొన్ని పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయనున్నారు. ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ సమావేశం జరగనుంది.

ఎన్నికల పరిశీలకుల నియామకం.. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల పరిశీలకునిగా ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కేవీ రమణను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం సర్క్యులర్ జారీ చేసింది. ఒకటి రెండురోజుల్లో ఆయన కాకినాడ చేరుకోనున్నారు. ఎన్నికల నిర్వహణపై ఆయన పరిశీలన చేయనున్నారు.

196 పోలింగ్ స్టేషన్లు సిద్ధం... నగరపాలక సంస్థ పరిధిలోని 48 డివిజన్లలో ఎన్నికల నిమిత్తం 196 పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేశారు.సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నివేదిక పంపారు. దీనిపై తుది నివేదిక గురువారం రాత్రికార్పొరేషన్ కార్యాలయానికి అందింది. ఈ మేరకు పోలీస్ బందోబస్త్‌పై ఆ శాఖకు లేఖ పంపనున్నారు.

Who can approach Insurance Ombudsman?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **What is PMVVY? Give details.**
a) Pradhan MantriVayaVandanaYojana (PMVVY)
b) The scheme is open to people aged 60 years and above
c) For monthly pension, the minimum amount to be invested is Rs.1.5 lakhs and the maximum is Rs.7.5 lakhs. LIC has been given mandate to operate the scheme
d) The scheme is exempt from GST
e) All the above

2. **When currency notes of denominations of Rs. 1000 and Rs. 500 (specified bank notes or SBNs), valued at Rs. 15.4 trillion and constituting 86.9 percent of the value of total notes in circulation, were demonetized?**
a) 2015 b) November 8, 2016
c) 2014 d) 2012 e) 2011

3. **MSM releases will also feature salient facts, data and tables that are germane to the topic. What is MSM (in RBI)?**
a) Money Street Memos
b) Mint Street Memos
c) Many Street Memos
d) Most Stressed Memos
e) None of these

4. **Current Account and Saving Account (CASA) deposits are called as what?**
a) High cost deposits b) Costly deposits
c) Low cost deposits d) Fixed deposits
e) None of these

5. **Pradhan Mantri Jan-DhanYojana (PMJDY) accounts can be linked with which of the following?**
a) Aadhar card number and mobile phone number
b) PMSBY or PMJJBY c) APY
d) All the above e) None of these

6. **A significant amount of Specified Bank Notes (SBNs) viz., Rs.500 (old) & Rs. 1000 (old) flowed into which of the following special types of accounts in 2016?**
a) Basic Saving Bank Deposit Account (BSBDA);
b) PMJDY Accounts; Kisan Credit Card (KCC);
c) Dormant or inoperative accounts; co-operative banks' accounts with SCBs;
d) Bullion trader/jewellers' accounts; and loan accounts.
e) All the above

7. **About 85 per cent of the total collections by LIC of India in November 2016 were under which of the following?**
a) The 'single premium' policies, which are paid in lump sum
b) Monthly c) Quarterly
d) Annually e) None of these

8. **The Reserve Bank's Central Board, at its meeting held recently, approved the transfer of surplus to the Government of India amounting to Rs. 306.59 billion for the year ended________ .**
a) June 30, 2017 b) December 2016
c) March 31, 2017 d) April 30, 2017
e) None of these

9. **Which type of General Insurance Policies can be purchased online?**
a) Motor (2-wheeler & Private car)
b) Health/ Personal Accident/
c) Overseas Mediclaim/ Householder/
d) Shopkeeper/ Pravasi Bhartiya Bima Yojana
e) All the above

10. **When a person can renew his general insurance policy?**
a) Only from 30 days before the expiry date of policy till the date of expiry
b) Within one year from the date of expiry
c) Within 2 years from the date of expiry
d) Within 5 years from the date of expiry
e) None of these

11. **Who are entitled to join PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA?**
a) All savings bank account holders in the age 18 to 70 years in participating banks
b) Below 5 years of age
c) Below 10 years of age
d) Below 12 years of age
e) None of these

12. **What is the premium per member under PMSBY?**
a) Rs.12/- per annum per member
b) Rs.100/- c) Rs.150/-
d) Rs.250/- e) None of these

13. **Who is the Master Policy Holder for PMSBY?**
a) LIC b) RBI
c) Participating Bank will be the Master policy holder on behalf of the participating subscribers
d) NABARD e) None of these

14. **What is "Group insurance"?**
a) Insurance for only one person
b) Insurance cover obtained by a group of individuals, either through an employer or otherwise, under a single contract;
c) Insurance for a married couple only
d) Insurance only for unmarried person
e) None of these

15. **What is the method of Appropriation of Premium in PMSBY?**
a) Insurance Premium to Insurance Company: Rs.10/- per annum per member
b) Reimbursement of Expenses to BC/ Micro/Corporate/Agent : Rs.1/- per annum per member
c) Reimbursement of Administrative expenses to participating Bank: Rs.1/- per annum per member
d) All the above e) None of these

16. **Insurance Ombudsmen are appointed by the Governing Body and are empowered to entertain which type of complaints in respect of personal line insurances?**
a) any partial or total repudiation of claims by an insurer
b) Any dispute in regard to premium paid or payable in terms of the policy
c) any dispute on the legal construction of the policies in so far as such disputes relate to claims
d) delay in settlement of claims; and non-issue of any insurance document to customers after receipt of premium
e) All the above

17. **Who can approach Insurance Ombudsman?**
a) Any aggrieved individual who has taken an insurance policy on persona lines
b) if deceased the legal heir(s) under such policy
c) Both (a) and (b) d) Supreme Court
e) None of these

18. **Is there any time limit to approach the insurance ombudsman?**
a) Within one year of the rejection by the insurer of the representation of the complaint or the insurer's final reply to the representation
b) Within 2 years c) Within 4 years
d) Within 5 years e) None of these

19. **When the accident cover for the member shall terminateand nobenefit will be payable, under PMSBY?**
a) On attaining the age of 50 years
b) On attaining age 70 years (age nearest birth day).
c) On attaining the age of 40 years
d) On attaining the age of 30 years
e) None of these

20. **Aninsurance Ombudsman shall be appointed for a term of how many years? Give details?**
a) 3 years
b) Shall be eligible for reappointment provided that no person shall hold office as an Ombudsman after he has attained the age of seventy years.
c) Both (a) and (b)
d) After the age of 75 years
e) None of these

21. **"Health insurance business" means the effecting of contracts for which of the following ?**
a) For sickness benefits
b) Medical, surgical or hospital expense benefits, whether in-patient or out-patient travel cover and
c) Personal accident cover
d) All the above e) None of these

22. **No policy of life insurance shall be called in question on any ground whatsoever after the expiry of how many years from the date of the policy? (i.e., from the date of issuance of the policy or the date of commencement of risk)**
a) three years b) 4 years c) 5 years
d) 6 years e) None of these

23. **A contract of marine insurance is an agreement whereby the insurer undertakes to indemnify the assured, in the manner and to the extent thereby agreed, against which of the following?**
a) Marine losses, that is to say, the losses incidental to marine adventure
b) Air cargo c) Railway transport
d) Road transport e) None of these

24. **State Bank of India (SBI) has informed that it has introduced 'Work from Home Policy' for whom? Give details?**
a) Permanent Officers in the Bank.
b) The facility can be availed occasionally up to 5 days a month or for a longer duration
c) It is subject to approval by the Competent Authority not less than officers in the grade of TEGS-VI i.e. Deputy General Manager/TEGSS-I i.e. Chief General Manager
d) All the above e) None of these

25. **Which bank has launched a facility where by its existing customers can avail personal loansupto Rs.15 lakhs at its ATMs?**
a) ICICI Bank b) Citi Bank
c) American Express d) SBI
e) None of these

26. **The second life insurer in India to go public soonis?**
a) SBI Life b) LIC
c) New India Insurance
d) United India Insurance
e) Oriental Insurance

Praturi Potayya Sarma

ANSWERS

1) e	4) c	7) a	12) a	17) c	22) a
2) b	5) d	8) a	13) c	18) a	23) a
3) b	6) e	9) e	14) b	19) b	24) d
		10) a	15) d	20) c	25) a
		11) a	16) e	21) d	26) a

ఉద్యోగాలు

బిఎంఆర్‌సిఎల్

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బిఎంఆర్‌సిఎల్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సెక్షన్ ఇంజనీర్ పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 20**

కాంట్రాక్ట్ వ్యవధి: మూడేళ్లు

విభాగాలు - ఖాళీలు: టెలికం 2, ట్రాక్షన్ 2, ఎఎఫ్‌సి 2, సిగ్నలింగ్ 1, సివిల్ / ఆర్ఎస్ఎస్ 2, సిస్టం డిజైన్ 2, ఇ & ఎం లిఫ్ట్స్ & ఎస్కలేటర్స్ 3, టివిఎస్ & ఇసిఎస్ 2, డిపో 2

వేతనం: నెలకు రూ.35910 + ఇతర అలవెన్సులు

అర్హత: (డిప్లొమా/ బిఇ/ బిటెక్)(మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ మెకట్రానిక్స్/ ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ / ఇండస్ట్రియల్ కంట్రోల్/ టెలి కమ్యూనికేషన్ / అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ డిజిటల్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ నెట్ వర్కింగ్/ పవర్ ఎలక్ట్రానిక్స్/ సివిల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 35 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

అభ్యర్థులు ముందుగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని దాని హార్డు కాపీని కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26

చిరునామా: General Manager(HR), Bangalore Metro Rail Corporation Limited, III Floor, BMTC Complex, K.H.Road, Shanthinagar, Bangalore 560027

వెబ్‌సైట్: www.kannada.bmrc.co.in

అడ్మిషన్స్

ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్ యు

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం (ఎస్‌కెఎల్‌టిఎస్ హెచ్ యు)- ఉద్యాన **బిఎస్సీ (ఆనర్స్)**లో ప్రవేశానికి ఉద్దేశించిన **హార్టిసెట్ 2017**కు దరఖాస్తులు కోరుతోంది.

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు పంపాల్సిన చిరునామా: ద రిజిస్ట్రార్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్, హైదరాబాద్ - 500030

వెబ్‌సైట్: www.skltshu.ac.in

ఐఐఎఎస్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ (ఐఐఎఎస్)- కింద పేర్కొన్న రీసెర్చ్ విభాగాల్లో **ఫెలోషిప్**లకోసం దరఖాస్తులు కోరుతోంది

రీసెర్చ్ విభాగాలు: సోషల్/ పొలిటికల్ అండ్ ఎకనామిక్ ఫిలాసఫీ/ కంపేరటివ్ ఇండియన్ లిటరేచర్ (యాన్షెంట్/ మెడ్‌లెవల్/మోడ్రన్ / ఫోక్/ ట్రైబల్)/ కంపేరటివ్ స్టడీస్(ఫిలాసఫీ/ రెలిజియన్ / హిస్టరీ-హిస్టరియోగ్రఫీ, ఫిలాసఫీ ఆఫ్ హిస్టరీ)/ ఎడ్యుకేషన్ / కల్చర్/ ఆర్ట్స్ - పర్ఫార్మింగ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్రాబ్లమ్స్ ఆఫ్ లాజిక్ అండ్ మేథమెటిక్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్లాబ్లమ్స్ ఆఫ్ నేచురల్ అండ్ లైఫ్ సైన్సెస్/ స్టడీస్ ఇన్ ఎన్విరాన్ మెంట్/ ఇండియన్ సివిలైజేషన్ ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ ఏషియన్ నైబర్స్/ ప్రాబ్లమ్స్ ఆఫ్ కాంటెంపరరీ ఇండియా ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ నేషన్ బిల్డింగ్

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30


చిరునామా: Secretary, Indian Institute of Advanced Study, Shimla- 171005

వెబ్‌సైట్: www.iias.ac.in

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్‌ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్టన్ డి) ఎవరూ కాదు
5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కేటర్
6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
ఎ) హెకాటియస్ బి) అల్‌ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
ఎ) మెర్కేటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
ఎ) టాలమి బి) అల్‌ఇద్రిసి
సి) మెర్కేటర్ డి) హెకాటియస్
9. భూగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రాలజి బి) కాస్మోగ్రఫి
సి) ఆల్మజెస్ట్ డి) ఏదీకాదు
10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకాశం ఏ రంగులో కనిపిస్తుంది?
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) డోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జార్జ్ అబ్జెలియోటార్
బి) అలెన్ శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యుయేల్ కాంట్
సి) చాంబర్లిన్ & మౌల్టన్
డి) రస్సెల్
15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) ఇమాన్యుయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లిన్ & మౌల్టన్
16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని
17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
ఎ) హైడ్రా బి) క్లెస్టర్
సి) ఆండ్రొమెడా డి) బెటిల్‌గ్లక్స్
18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ప్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
ఎ) కాంతి సంవత్సరం బి) ఆస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. ఒక కాంతి సంవత్సరం =
ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km
21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
ఎ) ఉర్సుమెజర్ బి) గ్రేట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సుమైనర్
22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు
25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హకిన్స్ డి) ఆల్వెస్
27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
బి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోగ్రోనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ప్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
ఎ) ఫ్రోటోస్పియర్ బి) కరోనా
సి) క్రోమోస్పియర్ డి) ఏదీకాదు
34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అపక్షేపణం డి) కాంతి వివర్తనం
35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.
36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కరోనా డి) ఏదీకాదు
37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
ఎ) క్రోమోస్పియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు
38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు
40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

1) సి	7) ఎ	13) బి	20) సి	27) ఎ	34) ఎ
2) బి	8) బి	14) బి	21) డి	28) డి	35) సి
3) సి	9) సి	15) బి	22) ఎ	29) సి	36) సి
4) ఎ	10) ఎ	16) ఎ	23) బి	30) ఎ	37) బి
5) బి	11) డి	17) సి	24) సి	31) బి	38) ఎ
6) డి	12) ఎ	18) డి	25) బి	32) ఎ	39) సి
		19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్ ఆర్ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur-613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్ ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్ ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్ డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్ మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

వినాయక ఉత్సవాలకు పందిరి రాట

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు సిద్దపువారి వీధి రా మాలయం సమీపంలోని మేడదొడ్డివద్ద వినాయక ఉత్సవాల నిర్వాహణకు గురువారం పందిరిరాటను ప్రతిష్టించారు. ఏటా వినాయక ఉత్సవాలు పురస్కరించుకుని మేడదొడ్డివద్ద సంప్రదాయబద్దంగా పందిరిరాట వేసి వినాయక ఉత్సవాలకు శ్రీకారం చుడుతున్నారు. ఈ క్రమంలో తొమ్మిదిరోజులు పాటు గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు.


ప్రత్తిపాడులో వినాయక ఉత్సవాలకు పందిరిరాట వేస్తున్న దృశ్యం

'సతీష్‌చంద్ర బాధ్యత క్వారీ యాజమాన్యందే'

ప్రత్తిపాడు: మండలంలోని వంతాడ మైనింగ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుడు సతీష్‌చంద్ర బాధ్యత క్వారీ యాజమాన్యానిదేనని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్రకార్యదర్శి బుగతా బంగార్రాజు చెప్పారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పొదురుపాక గ్రామానికి చెందిన సతీష్‌చంద్ర ఈనెల 11న క్వారీలో విధుల నిర్వాహణకు వెళ్లి అదృశ్యమైనట్లు బుగతా తెలిపారు. ఆ రోజు క్వారీ పనుల్లో జాయిన్ అయినట్లు వేలిముద్రలు వేశాడని బంగార్రాజు చెప్పారు. రెండురోజులు గడిచిన సతీష్‌చంద్ర పొదురుపాకలో ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు సతీష్ చంద్ర కోసం క్వారీ యా జమాన్యాన్ని అడిగితే సరైన సమాధానం చెప్పడం లేదని విధి నిర్వాహణలో ఉన్న వ్యక్తి ఏమయ్యాడనేది క్వారీ యాజమాన్యానికి సంబంధంలేదా అని ప్రశ్నించారు. తక్షణం క్వారీ యాజమాన్యం స్పందించి అదృశ్యమైన సతీష్‌చంద్రను తల్లిదండ్రులకు అప్పగించాలని లేకుంటే తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

260 మందికి ఇంటర్వ్యూలు


డీసీసీబీ బ్రాంచ్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో గురువారం రుణాల లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించి 260మంది అభ్యర్థులు హాజరుకాగా వారిని బ్రాంచ్ మేనేజర్ పాటంశెట్టి మురళీకృష్ణ, ఎంపీడీవో రామకృష్ణ, ఎస్సీ కార్పొరేషన్ అసిస్టెంట్ ఈడీ కిషోర్, ఈవోఆర్డీ సుబ్రహ్మణ్యం ఇంటర్వ్యూలు జరిపారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించే యానిట్లు నెలకొల్పాలని కోరారు.

ధర్మవరంలో అన్నదానం

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరంలోని రామారావుపేటవద్ద గురువారం అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. కృష్ణాష్టమి ఉత్సవాలు ముగింపు సందర్భంగా రామారావుపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. గ్రామం లోని పెద్దఎత్తున భక్తులు అన్నదానంలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

● సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనే రాజు నేనే మంత్రి

కత్తిపూడి:

సత్యనారాయణ	జయ జానకీ నాయక

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు

'అన్న అడుగు జాడల్లోనే నడుస్తా'

శంఖవరం: దివంగత నేత పర్వత చిట్టిబాబు అడుగు జాడల్లో నడిచి ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన సోదరుడు, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు పర్వత రాజబాబు అన్నారు. గురువారం పర్వత చిట్టిబాబు 60వజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శంఖవరం ఆసుపత్రిలోని రోగులకు, బాలుర వసతిగృహంలోని విద్యార్థులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు, అన్న ప్రజాసేవలోనే తరించారని తాను కూడా కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మ, పర్వత జానకమ్మ, పర్వత వివేక్, ఎంపీటీసీ బైరా రాంబాబు, పగడాల బాబ్జీ, బెహరా శేషయ్య, కుర్రే సూర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

దివంగత నేత చిట్టిబాబు సేవలు మరువలేనివి

రౌతులపూడి: దివంగత నేత పర్వత చిట్టిబాబు ఎమ్మెల్యేగా ప్రత్తిపాడు నియోజకవర్గానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు టీడీపీ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సర్పంచ్ పైల సాంబ శివరావు అన్నారు. రౌతులపూడి పంచాయతీ కార్యాల యంలో చిట్టిబాబు జయంతి వేడుకలు నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు శెట్టి రమణ, మాజీ సొసైటీ అధ్యక్షుడు వాసిరెడ్డి భా స్కర్‌బాబు, బండారు సత్తిబాబు, అల్లు బుజ్జి, గొర్రిపాటి దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


చిట్టిబాబు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజబాబు

'ముద్రగడ రిలే నిరాహార దీక్షకు తరలిరండి'


ముద్రగడకు మద్దతుగా కిర్లంపూడి తరలివెళుతున్న కాపులు


కత్తిపూడిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపునేతలు

రౌతులపూడి: కాపు రిజర్వేషన్ల కోసం ముద్రగడ పద్మనాభం చేస్తున్న రిలే నిరాహారదీక్షకు కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులస్తులు తరలిరావాలని మండల జేఏసీ అధ్యక్షుడు కూరగాయల వెంక టరమణ అన్నారు. ముద్రగడకు మద్దతు తెలి పేందుకు ఎస్.పైడిపాల నుంచి బైక్‌లపై ర్యాలీగా కిర్లంపూడి వెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 9గంటలకు ముద్రగడ ఇంటివద్ద ప్రారంభమవుతుందన్నారు. రాయి త్రిమూర్తులు, దార్లంపూడి బాబులు, నందారపు లోవరాజు, ఎం.కూటయ్య పాల్గొన్నారు.

ముద్రగడ పాదయాత్రకు అనుమతినివ్వాలి

శంఖవరం: కాపులకు బీసీల హోదా కల్పించాలని ముద్రగడ చేస్తున్న పాదయాత్రకు ప్రభుత్వం అనుమతిలివ్వాలని కత్తిపూడి కాపునేతలు డిమాండ్ చేశారు. కత్తిపూడిలోని కోరలమ్మగుడివద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గౌతు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాదయాత్రకు అనుమతి ఇవ్వకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గౌతు అర్జి బాబు, గౌతు వాసు, గెడ్డం రాజబాబు, గౌతు గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి

శంఖవరం: తప్పనిసరిగా 9నెలల నుంచి 15సంవత్సరాల లోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని కత్తిపూడి పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ నాయుడు ఈశ్వరరావు అన్నారు. గురువారం కత్తిపూడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈసందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ మెదడువాపు, తట్టు అమ్మ వారు వంటి ప్రమాదకర వ్యాధులు రాకుండా ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక చర్యలే ఎంఆర్ వ్యాక్సిన్ అని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు బాలాజీ, రాజు, ఏఎన్‌ఎంలు, ఇన్‌చార్జ్ ప్రధానోద్యాయిని జ్యో తి, సునీత, లక్ష్మణ్, అప్పలరాజు, వెంకటేశ్వరరావు, కన్నారావు పాల్గొన్నారు.

ప్రాణాంతక వ్యాధులు దూరం

రౌతులపూడి: ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించడంతో తట్టు, రుబెల్లా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు దూరమవుతాయని ఎంపీపీ యిటంశెట్టి సూర్య భాస్కరరావు అన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ పైల సాంబశివరావుతో కలసి ఎంపీపీ ప్రారంభించారు. ప్రతిఒక్కరూ 9నెలలు నుంచి 15సంవ త్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని సూ చించారు. వైద్యాధికారిణి ఎన్.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు 2657మందికిగాను 2364 89శాతం ఎంఆర్ వ్యాక్సిన్లు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణకుమారి, తహసీల్దార్ ఎం.సావిత్రి, ఎంఈవో ఎస్‌వీ నాయుడు ప్రధాన ఉపాధ్యాయుడు గాడి కొండబాబు, పాఠశాల చైర్మన్ కొరుప్రోలు వరహాలబాబు, హెల్త్ సిబ్బంది శ్రీను, నానాజీ, కొరుప్రోలు నారాయణమ్మ పాల్గొన్నారు.


శంఖవరంలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది


ఎంఆర్ టీకాలు ప్రారంభిస్తున్న ఎంపీపీ, తదితరులు

సాయిబాబా రథయాత్రకు ఘనస్వాగతం

ప్రత్తిపాడు:సాయిబాబా రథయాత్రకు గురువారం సాయంత్రం ప్రత్తిపాడులో ఘన స్వాగతం లభించింది. ఈనెల 14న ఒరిస్సాలోని పూరీజగన్నాధస్వామి ఆలయ ప్రాంగణం వద్ద నుంచి బయలుదేరిన రథయాత్ర ఈనెల 24న అనంతపురం జిల్లా పుట్టపర్తి చేరుకోవడం ద్వారా పూర్తవుతుంది. సాయిబాబా చిత్రపటంతో కూడిన ఈరథం గురువారం సాయంత్రం ప్రత్తిపాడు ఫారెస్టు చెక్‌పోస్టు సెంటర్ వద్దకు చేరుకోగానే స్థానిక సాయిబాబా సేవాసమితి ప్రతినిధులు జయబాబు, గోగుల కృష్ణమూర్తి, చిట్టిబాబు, ప్రసాద్ తదితరులు స్వాగతం పలికారు. రథంపై రమణమూర్తి ప్రత్యేక పూజలు, హారతులు వంటి కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం రథం ప్రత్తిపాడు రహదారి మీదుగా చిన్నింపేట వైపుకు వెళ్లింది.


ప్రత్తిపాడులో సాయిబాబా రథానికి ఘన స్వాగతం పలుకుతున్న భక్తులు

'సభ్యత్వం లేని వరుపులను ఎలా తీసుకున్నారు'


కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న పర్వత ప్రసాద్

శంఖవరం: ములగపూడికి చెందిన టీడీపీ కార్యకర్తలు వైసీపీలోకి వస్తే సభ్యత్వం లేదంటున్న టీడీపీ నాయకులు ఏ సభ్యత్వం ఉందని వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచిన వరుపులను పార్టీలోకి తీసుకున్నారని వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో రౌతులపూడి మండలం ములగపూడికి చెందిన చింతకాయల వీరవెంకట సత్యనారాయణ, రుత్తాల బొజ్జ, ఏ.పాత్రుడు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ నాయకత్వంలో పనిచేసేందుకే వైసీపీ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు. త్వరలోనే ములగపూడిలో గడప గడపకు వైయస్సార్ కార్యాక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిరెడ్డి శ్రీను, రౌతు బాస్కర్, యామల సురేష్, యామల వీరబాబు ఎం.చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యలపై ఉద్యమిద్దాం'

ఏలేశ్వరం : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ప్రతిపక్షంగా ఉద్యమిద్దామని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో గురువారం సాయంత్రం వైసీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఆపార్టీ జిల్లా కార్యదర్శి అలమండ చలమ్మయ్య, మండల పార్టీ కన్వీనర్ కాశెపు నూకాపతిరావు నేతృత్వంలో జరిగిన ఈకార్యక్రమానికి పర్వత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన అల్లం ఆదినారాయణ, మజ్జూరి గణేష్, మదినే వీరబాబు, ఎల్లపు కృష్ణ, బోడసింగ్ శ్రీను, అంకంరెడ్డి శ్రీను తదితర పలువురు నాయకులు, కార్యకర్తలు పర్వత సమక్షంలో వైసీపీలో చేరారు. పర్వత వారందరికీ కండువాలువేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కొప్పుల బాబ్జి, మున్సిపల్ కౌన్సిలర్ సామంతుల సూర్యకుమార్, పీతల నూకరాజు, మక్కా కృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కిడ్నీవ్యాధిగ్రస్తుడికి రూ.30వేలు సాయం

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం గ్రామా నికి చెందిన హెల్పింగ్ హాడ్స్ ఫౌండేషన్ సేవా సంస్థ కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి రూ.30వేలు ఆర్థిక సహాయం అందించింది. హెల్పింగ్ హాడ్స్ ఫౌండేషన్ నిర్వాహకులు చక్కపల్లి ఆకాశ్, తోపాటి ఫణీంద్ర కాసులు, నగదును చెక్ రూపంలో బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు. జిల్లాలోని కొండగుంటూరు గ్రామానికి చెందిన ఎండి అన్వర్ షరీఫ్ రెండేళ్ల కుమారుడు ఎండీ షరీఫ్ ఆలీకి కిడ్నీ ఆపరేషన్ నిమిత్తం రూ.30వేలు అందజేస్తున్నట్లు హెల్పింగ్ హాడ్స్ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. నిరుపేద కుటుంబా నికి చెందిన ఎండి షరీఫ్ ఆలీ కిడ్నీ ఆపరేషన్‌కు లక్షలాది రూపాయలు అవసరం కావడంతో షరీఫ్ కుటుంబం దిక్కు తోచని స్థితిలో అల్లాడుతుందని తమకు మాదిరిగానే జిల్లాలోని సేవాసంస్థలు, చేయూతనందించే దాతలు కిడ్నీ వ్యాధిగ్రస్తుడు షరీఫ్‌ఆలీ ఆపరేషన్‌కు విరాళ మందించి తోడ్పడాలని హెల్పింగ్ హాడ్స్ ఫౌండేషన్ నిర్వాహ కులతో పాటు బాధిత కుటుంబ సభ్యులు కోరారు. బాలుడి కిడ్నీ ఆపరేషన్‌కు తక్షణం రూ.3లక్షలు అవసరమున్న దృష్ట్యా సహాయమందించే దాతలు 8555041116, వాట్సప్ 8523888523కు సంప్రదించాలని కోరారు.


కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి సహాయం అందజేస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి
13
జగ్గంపేట
శుక్రవారం 18/8/2017
జగ్గంపేట । గండేపల్లి । కిర్లంపూడి । గోకవరం

నేటి నుంచి రుణాల కోసం ఇంటర్వ్యూలు

జగ్గంపేట: ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించి శుక్రవారం నుంచి దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో వాసుదేవరావు తెలిపారు. శుక్రవారం నిర్వహించాల్సిన ఇంటర్వ్యూల్లో కొన్ని మార్పులు చేశామన్నారు. కాపుల ఇంటర్వ్యూలు మండల పరిషత్ కార్యాలయం, ఎస్సీ, బీసీలకు బ్యాంకుల్లో జరుగుతాయని ఎంపీడీవో వాసుదేవరావు వివరించారు. ఈ విషయాన్ని దరఖాస్తుదారులు గుర్తించాలన్నారు.



ప్రోత్సాహకాలు అందిస్తున్న ట్రస్టు సభ్యులు

చల్లయ్యమ్మ ట్రస్టు సేవలు అభినందనీయం

కిర్లంపూడి: పేపకాయల చల్లయ్యమ్మ మెమోరియల్ ట్రస్టు ఫౌండర్ రామిశెట్టి నాగేశ్వరరావు, చైర్మన్ రామిశెట్టి రామకృష్ణ, సెక్రటరీ పేపకాయల వీర్రాజు(బుజ్జి) సేవలు అభినందనీయమని హెచ్ఎం జగన్నాధరాజు అన్నారు. మండలంలోని సోమవరం జడ్పీ హైస్కూల్‌లో గురువారం పాఠశాలకు సౌండ్ సిస్టమ్, ఫర్నీచర్, విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. హెచ్ఎం మాట్లాడుతూ క్రీడా పోటీల్లో రాణించిన విజేతలకు రూ.5వేలు, ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందించి క్రీడలకు మరింత ప్రోత్సాహం ఇస్తున్నారన్నారు. ట్రస్టు సేవలను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులు చదువు, క్రీడల్లో నైపుణ్యాలు ప్రదర్శించాలన్నారు. వారిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజలు అభినందించారు.



కిర్లంపూడిలో ఎంఆర్ వ్యాక్సిన్ ను వేస్తున్న చిత్రం

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

జగ్గంపేట: స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ కాన్వెంట్ స్కూల్‌లో 250మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో డాక్టర్ గోలి శ్రీరాములు, అన్నవరం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుడు కొత్త కొండబాబు, వి.నారాయణమూర్తి, ఎల్‌వి. రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోనేడలో..

కిర్లంపూడి: మండలంలోని గోనేడ వివేకానంద పాఠశాలలో వైద్య సిబ్బంది గురువారం ఎంఆర్ వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. తొమ్మిది సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటఅప్పారావు, ఏఎన్ఎం వరలక్ష్మి, రూన్సీ రాణి, సుజాత, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

గణనాథులు వచ్చేస్తున్నారు..

గండేపల్లి: వినాయకచవితి పురస్కరించుకుని గణపతి విగ్రహాల అమ్మకాలు జోరందుకున్నాయి. గండేపల్లి మండలం జెడ్.రాగంపేట శివారున రాజస్థాన్ కళాకారులు రూపొందిస్తున్న విగ్రహాలు అమ్ముడవుతున్నాయి. ఇంకా చవితికి పదిరోజులు కూడా గడవులేకపోవడంతో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి యువత వచ్చి నచ్చిన విగ్రహాన్ని కొనుగోలు చేసి తమ ప్రాంతాలకు తరలిస్తున్నారు. అడ్వాన్స్‌లు ఇచ్చి వినాయకచవితి ముందురోజు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు చేసుకుంటున్నారు. ఈ ఏడాది అధిక సంఖ్యలో విగ్రహాలు తయారు చేశామని, ఆదేరీతిలో ఆర్డర్లు వచ్చాయని తయారీదారులు తెలుపుతున్నారు. 23 మందికిపైగా కళాకారులు రేయింబవళ్లు కష్టపడి విగ్రహాలను తయారుచేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు దాదాపు అన్ని విగ్రహాలు తయారుకాగా పెయింటింగ్ వర్కులు జరుగుతున్నాయి.





కిర్లంపూడిలో ముద్రగడను ఇంటి బయట అడ్డుకుంటున్న పోలీసులు.. పాదయాత్రకు అనుమతి నిరాకరించడంపై వారిని ప్రశ్నిస్తున్న ముద్రగడ పద్మనాభం

\- కిర్లంపూడి



ముద్రగడను కలిసిన ముక్కొల్లు కాపులు

ముద్రగడకు మద్దతు

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేస్తున్న నిరవధిక పాదయాత్ర అడ్డుకోవడం పట్ల కాపులు, మహిళలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఛలో కిర్లంపూడి పిలుపు మేరకు గురువారం ముక్కొల్లు గ్రామం నుంచి కాపు యువత భారీ స్థాయిలో తరలివచ్చి తమ నేతకు మద్దతు పలికారు. గ్రామాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయాలని కాపు రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో మహిళలు, కాపులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రుణాల కోసం ఇంటర్వ్యూలు

గండేపల్లి: మండలానికి సంబంధించి ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల కోసం గురువారం ఇంటర్వ్యూలను పెద్దాపురం ఏడీబీ రోడ్డులోని ఎస్‌బీఐలో జరిగినట్లు ఎంపీడీవో కె.రమేష్ తెలిపారు. ఇంటర్వ్యూలకు 25మంది హాజరయ్యారన్నారు. ఇచ్చిన తేదీల ప్రకారం మిగిలిన లబ్ధిదారులు కూడా బ్యాంకుల్లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

ప్రతిభావంతులకు ట్యాబ్‌ల పంపిణీ

గండేపల్లి: మండలంలో ప్రతిభా అవార్డులు పొందిన ఆరుగురు విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తామని ఎంఈవో నాయక్ తెలిపారు. 2016లో పదో తరగతిలో ఎక్కువ పాయింట్లు సాధించిన చాగంటి రత్నకుమారి, గరికిపాటి పల్లవి, జలిం మౌనిక, పోతుల కల్యాణి, పోతుల రేఖ, ఉప్పలపాటి పద్మ ప్రతిభా అవార్డులు సాధించారన్నారు. అప్పుడు వీరి ఖాతాలకు రూ.20వేలు చొప్పున నగదు జమైందన్నారు. ప్రస్తుతం వీరికి ప్రభుత్వం ద్వారా ట్యాబ్‌లందాయని, త్వరలోనే విద్యార్థులకు పంపిణీ చేస్తామని ఎంఈవో నాయక్ చెప్పారు.



కంచాలు మోగించి ఆకలికేకలు వినిపిస్తున్న కాపులు

గోదావరిలో దూకి గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

కొవ్వూరు : పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు మండలం ఆరికిరేవుల బ్రాహ్మణ రేవులో దూకి గల్లంతైన వ్యక్తి మృతదేహం గురువారం లభించింది. తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన నూనె సూర్యభాస్కరరావు (50) ఈ నెల 16 ఉదయం 7.30 సమయంలో బైక్‌పై ఆరికిరేవుల గ్రామం వచ్చాడు. బ్రాహ్మణ రేవులో బైక్‌ను, పాదరక్షలు వదిలి ఒక్కసారిగా గోదావరిలోకి దూకేశాడు. అటుగా వెళుతున్న వ్యక్తులు సర్పంచ్ చావా పాపారావుకు సమాచారం అందించడంతో ఈ విషయాన్ని పట్టణ పోలీసులకు తెలిపారు. పట్టణ పోలీసులు జగ్గంపేట పోలీసులకు సమాచారం అందించగా సూర్య భాస్కరరావు బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం తెల్లవారు జామున మృతదేహాన్ని బయటకు తీసి జగ్గంపేటకు తరలించారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

గండేపల్లి: మండలంలోని ఎన్టీఆర్‌రాజాపురానికి చెందిన ప్రేమజంట గురువారం గండేపల్లి పోలీసులను ఆశ్రయించింది. ఎన్టీఆర్‌రాజాపురానికి చెందిన కుక్కల లోవరాజు, కాకినాడ రమణయ్యపేట ఖండిబిల్లి అనంతలక్ష్మి కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. పెద్దలు పెళ్లికి అంగీకరించకపోవడంతో గురువారం తెల్లవారుజామున సోమవరం ఆలయంలో పెళ్లి చేసుకుని గండేపల్లి పోలీసులను ఆశ్రయించారు.

సినిమా గైడ్

జగ్గంపేట

శ్రీనిక్ -1	ఆనందోబ్రహ్మ
శ్రీనిక్ -2	జయ జానకి నాయక
రాజవేణి	ఫిదా
కృష్ణవేణి	నక్షత్రం
వెంకటరత్నం	పెద్దలకు మాత్రమే
శ్రీ నాగేశ్వరా	నేనే రాజు నేనే మంత్రి

'ఆదినారాయణ రెడ్డిని పదవి నుంచి బర్తరఫ్ చేయాలి'

గోకవరం: దళితుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన ఆదినారాయణ రెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని మండలంలోని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు వారు గోకవరంలో గురువారం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు దేవీచౌక్ నుంచి బయలుదేరి పాతబస్టాండ్ వరకు మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో మంత్రి ఆదినారాయణరెడ్డిపై అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. దళితుల ఓట్లతో అధికారాన్ని దక్కించుకున్న తెలుగుదేశం ప్రభుత్వానికి అదే దళితజాతి పట్ల ఏ మాత్రం ప్రేమానురాగాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మంత్రి ఆదినారాయణ రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో దళిత నాయకులు వరసాల ప్రసాద్, గునిపే భరత్, గరమారెపు శ్రీను, మత్సా మోహన్, కొల్లం సంపత్‌కుమార్, పెనుగొండ సత్యానందం, మత్సా మురళీ కొల్లపు అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గమ్మ చెరువు ఆక్రమణలు పరిశీలించిన ఇరిగేషన్ శాఖాధికారులు

గండేపల్లి: మండలంలోని జెడ్.రాగంపేట గ్రామంలో జగ్గమ్మచెరువుపై ఆక్రమణలను గురువారం ఇరిగేషన్ శాఖాధికారులు పరిశీలించారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు ఆక్రమణలు పరిశీలించి వివరాలు సేకరించారు. ఆ చెరువు గట్టు పరిశీలించారు. చెరువుగట్టుపై ఉంటున్న షాపుల యజమానులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. BONB ►.......................
2. YABB ►.......................
3. TOAC ►.......................
4. CHIR ►.......................
5. ICNH ►.......................

జంతర్‌మంతర్

1. ర్ణయంని ►.......................
2. భఅయం ►.......................
3. దులుస్తు ►.......................
4. రోపక్షం ►.......................
5. యికిరా ►.......................

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ
ముసుగులో లేను
జేబులో ఉన్నా కానీ జాబులో లేను
గీతలో ఉన్నా కానీ గీటులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

సమస్త తప్పిదాలకూ కారణం మనసు. దాన్ని సరిగ్గా ఉంచుకుంటే ఎప్పటికీ తప్పులు చేయవు.

- గౌతమ బుద్ధుడు

టంగ్ ట్విస్టర్స్

1. Who ever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan
5. A black bloke's back brake-block broke.

'ఐక్యూ'లో ఐన్‌స్టీన్‌ను దాటేశాడు!



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రాహుల్ అనే కుర్రాడి ఐక్యూ (ఇంటెలిజెంట్ కోషంట్) గురించి గూగుల్‌ను ఎక్కువ శాతం అడుగుతున్నారట. బ్రిటన్‌లోని చానెల్ 4 టీవీలో 'చైల్డ్ జీనియస్' కార్యక్రమం ప్రారంభమైంది. తొలి రౌండ్‌లోనే గట్టోడు అనిపించుకున్న రాహుల్ ఓవర్‌నైట్ హీరో అయ్యాడు. ఈ బుడతడు భారత సంతతికి చెందినవాడు కావటం మరో విశేషం.

రాహుల్ కుటుంబం ఉత్తర లండన్‌లోని బార్నెట్ ప్రాంతంలో నివసిస్తోంది. రాహుల్ తండ్రి మనీష్ ఐటి కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తల్లి కోమల్ ఫార్మసిస్ట్. రాహుల్ వయసు పన్నెండేళ్లు. బ్రిటన్‌లోని 4 చానల్‌లో ఓ వారం పాటు జరిగిన 'చైల్డ్ జీనియస్' కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటున్నాడు. ఈ పోటీ కోసం సదరు కార్యక్రమ నిర్వాహకులు 8-12 ఏళ్లలోపు వయసున్న 20 మందిని ఎంపిక చేశారు. వారే పోటీలో పాల్గొంటారు. తొలి రౌండ్‌లోనే రాహుల్ కత్తిలాంటి కుర్రాడనిపించుకున్నాడు. స్పెల్లింగ్ టెస్ట్‌లో పూర్తి మార్కులు పొందాడు. జ్ఞాపకశక్తి పరీక్షలో 15 ప్రశ్నలకు గానూ 14 ప్రశ్నలకు సరైన సమాధానాలిచ్చాడు. అతని ఐక్యూ లెవల్‌ను 162గా నిర్ధారించారు. ఇది ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ ఐక్యూ లెవల్ కంటే ఎక్కువ కావటంతో రాహుల్ మోస్ట్ పాపులరయ్యాడు. ఇక తదుపరి పరీక్షల తర్వాత ఈ వీకెండ్‌లో విజేతను ప్రకటిస్తారు.



4 చానల్ 'చైల్డ్ జీనియస్' కార్యక్రమానికి హాజరైన చిన్నారులు

లాటిన్ భాషపై ప్రేమ..

"మ్యాథ్స్, జీకే అంటే ఇష్టం. నా ఫేవరేట్ భాష లాటిన్. నాకు తెలిసి నేను మేధావి అనుకుంటా. ఏ విషయాన్నైనా సులువుగా గుర్తుంచుకుంటాను. ఎప్పుడూ అందరికంటే ది బెస్ట్ ఉండాలి.. అనుకునే మెంటాలిటీ నాది" అంటూ రాహుల్ చెప్పుకొచ్చాడు. ఏదైనా రివైజ్ చేసుకోలేకపోతే రాహుల్ బాధపడిపోతాడట. ఆటలాడుకునే ఆడుకునే ఎక్స్ బాక్స్ తన దగ్గర ఉంటే తెగ హ్యాపీగా ఫీలవుతాడట ఈ బాల మేధావి.


మా వాడే విజేత

రాహుల్ జ్ఞాపకశక్తి భేష్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. అన్నట్లు విశేషమేంటంటే రాహుల్ శిక్షణ తీసుకుంది స్వయాన తన తండ్రి దగ్గరే. మొత్తానికి రాహుల్ తలితండ్రులు మాత్రం ఈ పోటీలో తమ కొడుకు విజేతగా నిలుస్తాడని నమ్మకంగా చెబుతున్నారు. ఈ వారాంతంలో జరిగే ఫైనల్‌లో రాహుల్ విజేత కావాలని మనమూ కోరుకుందాం!

ఔనా!

ఎక్కువ ఐక్యూ (ఇంటెలిజెంట్) ఉన్న వాళ్లకు బ్రెయిన్ యాక్టివిటీ కూడా ఎక్కువే! ఆ కారణంగా వీళ్ల డిప్రెషన్‌కు గురైతే ఆ ప్రభావం మిగతా వాళ్లకంటే వీళ్లపై 3 రెట్లు ఎక్కువగా ఉంటుంది.

బొమ్మ గీయండి




రంగులు వేయండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : రోహిత్ కళ్లు మూసుకుని రాస్తున్నావేంటి?
రోహిత్ : పరీక్షల్లో చూసి రాయకూడదని మా అమ్మ చెప్పింది టీచర్.
టీచర్ : !!!


చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



జత పరచండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. NOBB 2. BABY 3. COAT 4. RICH 5. CHIN **జంతర్‌మంతర్** : 1. నిర్ణయం 2. అభయం 3. దుస్తులు 4. పరోక్షం 5. కిరాయి **చెప్పగలరా?** : విజేత

(ఒకటవ పేజీ తరువాయి)

క్రమబద్ధీకరణకు పచ్చజెండా ఊపింది. దీనివల్ల చాలామందికి ప్రయోజనం కలగనుంది. ఆక్రమణలలో ఉన్నాం, తమ పరిస్థితి ఏమిటని ప్రతి క్షణం ఆందోళన చెందే వారికి నిజంగానే ఇది భరోసాగా నిలుస్తుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.135 విడుదల చేసింది. లబ్ధిదారులు తమ నిర్మాణాలకు సంబంధించి మీ సేవ కేంద్రాలలో ఇంటి ప్రతిపాదిత నమూనాలో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న 90 రోజులలో అధికారులు విచారణ చేసి పరిష్కారం చేస్తారు. అయితే క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలను రూపొందించింది. ఆక్రమణలో నివాసం ఉన్న పేదవారు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఉండాలి. వంద గజాల్లోపు ఉన్న ఆక్రమణలను మాత్రమే కమిటీ పరిశీలించి అభ్యంతరాలు లేకుంటే పట్టాను మంజూరు చేస్తుంది. ప్రతి కుటుంబానికి ఒక స్థలం మాత్రమే ఉండాలి. 2014 జనవరికి ముందు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి ఉండాలి. ఆ తేదీ తర్వాత ఆక్రమణలు జరిగినా పరిగణలోకి తీసుకోబడవు. ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పట్టా మంజూరు చేయబడని వారూ అర్హులే. దరఖాస్తు చేసుకున్నాక తహసీల్దార్ ఆక్రమణను పరిశీలించి అభ్యంతరాలు లేకపోతే డివిజనల్ కమిటీకి సిఫార్సు చేస్తారు. డివిజనల్ కమిటీ పరిశీలించాక 90 రోజుల్లో పట్టా అందజేస్తారు. ఒకవేళ తహసీల్దార్ డివిజనల్ కమిటీకి పంపకుండా తిరస్కరించారనే అభ్యంతరాలు ఉంటే నేరుగా డివిజనల్ రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేయవచ్చు.

గూడు చెదిరిపోదు

ఆక్షేపిత ఆక్రమణలంటే ఇవీ..

మాస్టర్‌ప్లాన్ జోనల్ అభివృద్ధి ప్లాన్ రోడ్లు, రోడ్ల అభివృద్ధి ప్రణాళికలో ఉన్న స్థలాల్లో ఆక్రమణలకు అనుమతి ఇవ్వరు. అనుమతి పొందిన లేఅవుట్‌లలో ఉన్న ఖాళీ స్థలాల దరఖాస్తులూ పరిగణలోకి తీసుకోరు. నీటి పథకాల ప్రణాళికలు, తాగునీటి చెరువులు పరిధిలో ఉన్న వాటికి అనుమతి ఉండదు. మొక్కలు ఉన్నవి, పచ్చదనం నిండిన ప్రాంతాలు, గ్రీన్‌బెల్టులు, బఫర్‌జోన్‌గా గుర్తించినవి, నదీ పరీవాహక ప్రాంతాల్లో ఆక్రమణలు అభ్యంతరకరం. ప్రజాప్రయోజనాలకు సేకరించిన స్థలాలు, ఫుట్‌పాత్‌లు, డివిజన్ అతి విలువైన స్థలంగా గుర్తించిన ప్రాంతాల్లో ఉన్న ఆక్రమణలు క్రమబద్ధీకరణకు అనర్హమైనవిగా ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

జిల్లాలో పరిస్థితి ఇదీ..

జిల్లాలో కాకినాడ, రాజమహేంద్రరం, నగరపాలక సంస్థలతో పాటు మండపేట, రామచంద్రపురం, సామర్లకోట, పిఠాపురం, పెద్దాపురం, తుని, అమలాపురంతోపాటు నగర పంచాయతీలు, గ్రామ పంచాయతీల పరిధిలో పలుచోట్ల ఆక్రమణలలో పేదలు నివాసం ఉంటున్నారు. ఆక్రమణలలో వున్న నిర్మాణాలకు సంబంధించి అభ్యంతరాలు లేనివాటి దరఖాస్తులను పరిశీలించి పట్టాలు అందజేస్తారు. అలాగే ఇప్పటివరకు ఆయా నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, గ్రామ పంచాయతీలలో పెండింగ్‌లో ఉన్న ఆక్రమణదారుల దరఖాస్తులకు మోక్షం కలగనుంది.

నిబంధనల మేరకే క్రమబద్ధీకరణ

నిబంధనలకు లోబడి ఉంటేనే క్రమబద్ధీకరిస్తాం. ప్రభుత్వం సూచించిన నిబంధనలకు అనుగుణంగా ఉంటున్న దరఖాస్తుదారులెవరైనా అర్హులే. లబ్ధిదారుడు దారిద్ర్య రేఖకు దిగువన ఉండి ఉండాలి. 2014కు ముందు నిర్మాణం చేసుకుని ఉండాలి. ఒక కుటుంబానికి ఒక్కచోట మాత్రమే క్రమబద్ధీకరణకు అనుమతి ఇస్తాం. ఆక్రమణలో ఉంటున్నట్టు ధ్రువీకరణపత్రం జత చేయాలి.

- కె.సుబ్బారావు, రామచంద్రపురం ఆర్డీవో

గ్రూపుల బెడద.. రెబెల్స్ దెబ్బ

(ఒకటవ పేజీ తరువాయి)

కొనసాగేలా ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు తదితరులు ఇక్కడ నాయకులతో మాట్లాడి గ్రూపు రాజకీయాలను చక్కబెట్టగలిగారు. ఆ సమయంలో టీడీపీకి ధీటైన పోటీ ఇస్తుందంటూ వైసీపీ నేతలు బూస్టప్ చేసుకోగలిగారు.

రెబల్స్ దెబ్బకు వైసీపీ విలవిల..

నగరంలోని 48 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిల్లో 30 వార్డులకుపైగా వైసీపీ రెబల్స్ బరిలో ఉన్నారు. కొన్ని వార్డులలో నలుగురైదుగురు రెబల్స్ పోటీలో ఉండడంతో ఆ పార్టీ యంత్రాంగం అయోమయానికి గురువుతోంది. గ్రూపు రాజకీయాలు ఎక్కువగా ఉండడంతో.. ఒక్కో నేత ఒక్కొక్కరితో నామినేషన్ వేయించారు. ద్వారంపూడి అనుచరులకు టికెట్లు వచ్చిన వార్డులలో ముత్తా శశిధర్ వర్గీయులు, శశిధర్ అనుచరులు పోటీలో ఉన్న చోట ద్వారంపూడి, కన్నబాబు అనుచర వర్గం రెబల్స్‌గా పోటీలో ఉంటూ గందరగోళం సృష్టిస్తున్నారు. ఈ పరిణామాలతో ఖంగుతిన్న వైసీపీ నాయకులు..ఇపుడు ఏం చేయాలో తెలియని అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. 2వ డివిజన్‌లో తనను కాదని సంగిశెట్టి అశోక్ భార్య జాహ్నవికి టికెట్ ఇవ్వడంపై వైసీపీ జిల్లా పార్టీలో ముఖ్య నేత వ్యతిరేకించారు. సదరు వార్డులో ఎలాగైనా ఆమెను ఓడించాలని జిల్లా నేత కంకణం కట్టుకున్నారు.

ఫ్చ్.. పట్టించుకోలేదు..

కార్పొరేషన్ ఎన్నికలలో తనకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వడంలేదంటూ జిల్లా బాధ్యతలు నిర్వహిస్తున్న ఒక నేత ఆవేదన చెందుతున్నట్టు చర్చ జరుగుతోంది. సదరు నేత కాంగ్రెస్, అంతకుముందు ప్రజారాజ్యం పార్టీలోనే బాగుండేదని బాహాటంగానే వ్యాఖ్యానించడంపైనా వైసీపీలో చర్చ జరుగుతోంది. 48 వార్డులకుగాను.. తను సూచించిన వారికి కేవలం మూడు వార్డులలోనే టికెట్లు ఇచ్చారని ఆవేదన చెందుతున్నట్టు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. జగన్ సొంత మనిషిగా గుర్తింపు ఉన్న ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చెప్పిన వారికి 20 వార్డులలో టికెట్లు ఇవ్వడం, అలాగే ముత్తా శశిధర్ వర్గీయులకు 15 వార్డులలో ఇచ్చి.. తనను అవమానించారంటూ సదరు నేత ఆగ్రహంగా ఉన్నారు.

విజయసాయి వ్యూహాలకు గ్రూపుల దెబ్బ..

వైసీపీలో మేధావిగా పేరొందిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి.. కాకినాడ కార్పొరేషన్‌లో ఎలాగైనా పాగావేయాలని సీరియస్‌గా వ్యూహాలు రూపొందించుకున్నారు. అయితే వైసీపీ సిటీ కో-ఆర్డినేటర్లు ద్వారంపూడి, ముత్తా శశిధర్, కాకినాడ పార్లమెంటరీ పార్టీ ఇన్‌చార్జి సునీల్ మధ్య గ్రూపు విభేదాలు తారస్థాయికి చేరడంతో ఆ వైసీపీ నేత వ్యూహాలు అమలయ్యేలా కన్పించడంలేదంటూ ఆ పార్టీ నేతలే వ్యాఖ్యానించుకుంటున్నారు. ఎన్నికలకు పది, పన్నెండు రోజుల ముందే పరిస్థితి ఇలా ఉంటే ఇక ఎన్నికల నాటికి గ్రూపుల మరింత ముదిరితే ఏమవుతుందోనంటూ ఆ పార్టీ సీనియర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వెళ్లిరండి

(ఒకటవ పేజీ తరువాయి)

సహాయకులను ఏడాదికోసారి రెన్యువల్ చేస్తుంటారు. కానీ ఈ ఏడాది ఇంతవరకు రెన్యువల్ కూడా చేయకపోవడంతో పనిచేస్తున్నవారికి వేతనాలు ఎప్పుడు అందుతాయో తెలియని పరిస్థితి ఉంది.

7,500 పనిదినాలు కల్పించడమే లక్ష్యం

గ్రామానికొక క్షేత్ర సహాయకుడు ఉన్నారు. ఏడాదికి ఒక్కొక్కరూ 7,500 పనిదినాలను ఉపాధి హామీ కూలీలకు కల్పించాలి. ఇది ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు అధిగమించలేకపోతున్నారు. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. మేజర్ గ్రామ పంచాయతీల విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో పాటు ఉపాధి హామీలో చేసుకునేందుకు పనులకు వారికి ప్రత్యేక ప్రణాళిక ఉంటుంది. ఇక అతితక్కువ జనాభా ఉన్న చిన్నచిన్న గ్రామాల్లో 7,500 పనిదినాలు కల్పించడం కష్టతరమేనట. ఇదే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి సైతం క్షేత్రసహాయకుల సంఘం తీసుకెళ్లింది. అయినా పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఒక్క అమలాపురం రూరల్ మండలంలోనే చిన్నగ్రామాలైన రెడ్డిపల్లి, సవరప్పాలెం, సాకుర్రు, ఇమ్మిడివరప్పాడు గ్రామాల క్షేత్రసహాయకుల లక్ష్యాలను అధిగమించకపోవడంతో విధులనుంచి తొలగించారు. అయినా ప్రస్తుతానికి వారే విధులు నిర్వహిస్తున్నారు. అలాగని కొత్తవారిని నియమించే సాహసం మాత్రం ఉన్నతాధికారులు ఎందుకు చేయడంలేదు మరి. చిన్న గ్రామాల్లో లక్ష్యాన్ని కుదించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంఘ ప్రతినిధులు చెబుతున్నారు.

ముగ్గురికి పాముకాట్లు

కాకినాడ క్రైం:

వేర్వేరు ప్రాంతాలకు చెందిన ముగ్గురు పాముకాట్లకు గురయ్యారు. వివరాలు ఇలా వున్నాయి... శంఖవరం మండలం మండపం గ్రామానికి చెందిన నక్కా ఎర్రబ్బాయి (60) బుధవారం రాత్రి తన ఇంటి సమీపంలో బహిర్భూమికి వెళ్లగా పాముకాటుకు గురయ్యాడు. అతడు బిగ్గరగా కేకలు పెట్టడంతో కుటుంబీకులు వచ్చి 108 అంబులెన్సులో జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు. తాళ్లరేవు మండలం పెదవలసల గ్రామానికి చెందిన అంగండి లోవరాజు (23) గురువారం పొలంలో పనిచేస్తుండగా పాముకాటుకు గురయ్యాడు. దీనిని గమనించిన సహచరులు అతడిని 108 అంబులెన్సులో జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు. పెదపూడి నంది వీధికి చెందిన అమరాతి చంటిబాబు (60) గురువారం పొలంలో పనిచేసుకుంటుండగా తాచుపాము కాటేసింది. తీవ్ర అస్వస్థతకు గురైన ఆయన్ను స్థానికులు, కుటుంబీకులు 108 అంబులెన్సులో జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు.

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తాం

ఎమ్మెల్యే అనంతలక్ష్మి

కరప: ఈ నెల 29న జరిగే కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తామని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు ధీమా వ్యక్తం చేశారు. గురువారం కరప పర్యటనకు విచ్చేసిన వారు విలేకరులతో మాట్లాడారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలో ఆరు డివిజన్లకు ఎన్నికలు జరగనుండగా అందులో ఒకటి మిత్రపక్షమైన బీజేపీకి కేటాయించామన్నారు. ఈ ఆరు డివిజన్లను క్లీన్‌స్వీప్ చేయడంతో పాటు మిగిలిన 42 డివిజన్లలో మెజారిటీ సీట్లను కైవసం చేసుకుంటామన్నారు. చేసిన అభివృద్ధి ప్రజల కళ్ళ ముందు సాక్షాత్కరిస్తోందని, ఓటర్లంతా తమ పాలన పట్ల సంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రినే చంపుతామని బెదిరించి వైసీపీ తన అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని, ఆ పార్టీకి ఓటేస్తే భవిష్యత్‌లో జరిగే అనర్థాలను ఊహించిన ప్రజానీకం టీడీపీ పట్ల సానుకూలంగా ఉందన్నారు. కాకినాడ కార్పొరేషన్‌తో పాటు నంద్యాల అసెంబ్లీ సీటును కూడా తమ పార్టీ గెలిచి తీరుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, కరప డీసీ చైర్మన్ కోటగిరి మహేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి.

మిథునరాశి: (మే21-జూన్21): బిల్లులు, చెక్కులు అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయాల్లో కొత్త ఆలోచనలు అమలు చేసేందుకు తగిన సమయం. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సినీ, రాజకీయ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. దీర్ఘకాలంగా వాయిదాపడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. అలజడి తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రక్షణ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రాజకీయ, బోధన, న్యాయ, రక్షణ రంగాల వారు ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలకు అనుకూలం. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): స్పెక్యులేషన్ల, పెట్టుబడులపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. శ్రీవారు, శ్రీమతి సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కరాటే పోటీలలో జిల్లాకు మూడో స్థానం



గెలుపొందిన విద్యార్థులలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే రత్నం

రామచంద్రపురం: శ్రీకాకుళం జిల్లా రణస్థలి శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో ఈనెల 12, 13 తేదీలలో జరిగిన ఐదో రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో జిల్లా మూడో స్థానం దక్కించుకుంది. ఈ పోటీలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన 400మంది విద్యార్థులు పాల్గొనగా మన జిల్లానుంచి 48మంది విద్యార్థులు పాల్గొన్నట్లు కిన్‌యూరే కరాటే అసోసియేషన్ స్టేట్ కార్యనిర్వాహక అధ్యక్షుడు బీకే రత్నం, ఉపాధ్యక్షుడు ఎం.శేఖర్‌లు తెలిపారు. ఈ పోటీలో స్థానిక శ్రీకృత్తివెంటి ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.అక్షయ, పిల్లావారి ఉన్నతపాఠశాల విద్యార్థిని బీఎస్ఎస్ సుధారాణి, ద్రాక్షారామ సూర్యపబ్లిక్ స్కూల్ విద్యార్థి వి.మురళీలు గ్రూపు స్పారింగ్‌లో బంగారు పతకాలను సాధించారు. అదేవిధంగా రవీంద్ర భారతి విద్యార్థి వి.వంశీకృష్ణ సిల్వర్, బ్రాంజ్ పతకాలను, ద్రాక్షారామ సెయింట్ మేరీస్ చైతన్య స్కూల్‌కు చెందిన కె.ప్రభాస్ వ్యక్తిగత విభాగంలో బంగారు పతకాలను పొందారు. రాజమహేంద్రవరం, తుని, అమలాపురం యానంలకు చెందిన పలువురు విద్యార్థులు 13పతకాలను పొంది మన జిల్లాను మూడో స్థానంలో నిలిపినట్లు వారు చెప్పారు. ఈ పోటీలకు రిఫరీలుగా పి.జగన్నాథం, ఎస్.వెంకటేష్, ఎంశేఖర్‌లు వ్యవహరించారు.

రత్నగిరిపై భక్తుల రద్దీ



వ్రత మాచరిస్తున్న భక్తులు

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుని సన్నిధిలో గురువారం భక్తుల రద్దీ నెలకుంది. బుధవారం రత్నగిరిపై వివాహాలు చేసుకున్న జంటలతోపాటు వివిధ ప్రాంతాల్లో పెళ్లిళ్లు చేసుకున్న నవవధూవరులు స్వామివారి వ్రత మాచరించుకోవడానికి విచ్చేయడంతో ఈ రద్దీ నెలకొంది. సుమారు 3500వ్రతాలు జరగగా వివిధ విభాగాల ద్వారా సుమారు 30లక్షల ఆదాయం లభించింది. స్వామివారి ఉచిత దర్శనానికి రెండు గంటలు ప్రత్యేక దర్శనానికి గంట సమయం భక్తులు వేచియుండాల్సివచ్చింది. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు ఏర్పాట్లుచేశారు.

మూడు రోజుల్లో హాస్టల్ భవనాన్ని అప్పగించాలి

ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం డీఈ వేణుగోపాల్

డొంకరాయి: ఎట్టి పరిస్థితుల్లోను మూడురోజుల్లో హాస్టల్ భవనాన్ని పూర్తిచేసి తమకు అప్పగించాలని, లేకపోతే చర్యలు తప్పవని రంపచోడవం ఐటీడీఏకు చెందిన గిరిజన సంక్షేమ డీఈ వేణుగోపాల్ డొంకరాయి బాలికల హాస్టల్ కాంట్రాక్టర్‌కు హుకుం జారీ చేశారు. రెండు కోట్ల రూపాయల ఐటీడీఏ నిధులతో ఈ హాస్టల్ భవన నిర్మాణ పనులు 2011లో ప్రారంభం కాగా నేటికీ పూర్తి కాకపోవడంపై గురువారం 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమయ్యింది. ఈనేపథ్యంలో డీఈ గురువారం రంపచోడవరం నుంచి ఇక్కడికి వచ్చి హాస్టల్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అయితే ఇక్కడి కాంట్రాక్టర్ అందుబాటులో లేకపోవడంతో సూపర్‌వైజర్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు చేస్తున్న కూలీలకు గాని, సిమెంట్ సప్లై చేస్తున్న వ్యాపారులకు గాని, కాంట్రాక్టరు డబ్బులు చెల్లించకపోవడంతోనే నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు హడావిడి చేస్తున్నారని, ఇలాగైతే మరో మూడు నెలలైనా పనులు సాగవని అంటున్నారు.

ఉత్సాహంగా షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

క్వాలిఫైయింగ్ రౌండులో తలపడిన 540 మంది క్రీడాకారులు

హోరాహోరీగా మెయిన్ డ్రా పోటీలు

నేడు ప్రి క్వార్టర్, క్వార్టర్ ఫైనల్స్

రాజమహేంద్రవరం అర్బన్: రాష్ట్రస్థాయి అండర్-13, అండర్-15 సబ్‌జూనియర్ బాలురు, బాలికల షటిల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు రాజమహేంద్రవరంలో ఉత్సాహంగా సాగుతున్నాయి. క్వాలిఫైయింగ్ రౌండు నేపథ్యంలో గురువారం ఉదయం నుంచి ఆయా క్రీడావేదికల వద్ద పోటీల్లో సందడి నెలకొంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంట్రీలు నమోదు చేసుకున్న క్రీడాకారులంతా క్వాలిఫైయింగ్ రౌండులో తలపడ్డారు. క్వాలిఫైయింగ్ రౌండులో అన్ని కేటగిరీల్లోనూ 450మంది క్రీడాకారులు పోటీపడ్డారు. క్వాలిఫైయింగ్ రౌండ్‌లో బాలుర సింగిల్స్ విభాగం నుంచి 16మంది, డబుల్స్ నుంచి 8మంది, బాలికల సింగిల్స్ నుంచి 8మంది, డబుల్స్ నుంచి 8మంది మెయిన్ రౌండుకు ఎంపికయ్యారు. మెయిన్ డ్రా అనంతరం ఆయా విభాగాలవారీగా ఫస్ట్ రౌండ పోటీలు ప్రారంభించారు. సాయంత్రం ఏడు గంటల సమయానికి మెయిన్ డ్రాలో అన్ని విభాగాల్లోనూ రెండు రౌండ్స్ పోటీలు పూర్తయ్యాయి. పోటీల కోసం మొత్తం నాలుగు ఇండోర్ క్రీడావేదికలను సిద్ధం చేశారు. ఆఫీసర్స్‌క్లబ్‌తోపాటు కేఎస్ఎన్ ఇండోర్‌స్టేడియం, భాను పిడుగు ఇండోర్‌స్టేడియం, కాస్మోపాలిటన్ క్లబ్‌ల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో ఈ పోటీలు జరుగుతున్నాయి. టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొడాలి తనూజ స్వయంగా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం ప్రిక్వార్టర్, క్వార్టర్ ఫైనల్స్ జరగనున్నాయి. 19వ తేదీన ఫైనల్స్ జరుగుతాయని, ఆరోజు సాయంత్రం ముగింపు వేడుక నిర్వహిస్తామని ఈసందర్భంగా కొడాలి తనూజ వెల్లడించారు. ఈపోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు ఈ ఏడాది డిసెంబర్‌లో నెల్లూరులో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత పొందుతారని తెలిపారు. క్రీడాకారులందరికీ ఉచితంగా టీ షర్టులు ఇస్తున్నామని, ఉచిత వసతి, మంచి భోజన, రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.



గుంటూరు - పశ్చిమగోదావరి జిల్లా బాలుర పోటీలు



బాలుర విభాగంలో జరుగుతున్న బ్యాడ్మింటన్ పోటీ దృశ్యాలు

నేడు ప్రీక్వార్టర్, క్వార్టర్ ఫైనల్స్

శుక్రవారం ఉదయం ప్రీక్వార్టర్ పోటీలు జరుగుతాయి. సాయంత్రం క్వార్టర్ ఫైనల్స్ నిర్వహిస్తారు. భాను పిడుగు ఇండోర్‌స్టేడియంతోపాటు ఆఫీసర్స్‌క్లబ్, కేఎస్ఎన్ స్టేడియంలో ఈ పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. 16మంది టెక్నికల్ స్టాఫ్ ఈ పోటీలకు సహకారం అందిస్తున్నారు. ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బెజవాడ వెంకట్, కొత్తపల్లి బాలు, డాక్టర్ విజయ భాస్కర్ పిడుగు, విద్యాసాగర్ కాటూరి, నల్లమిల్లి సత్తిరెడ్డి, పి.రవికుమార్, ఎం.శంకర్, కె.శ్రీనివాసరావు, భద్రం పోటీలను పర్యవేక్షిస్తున్నారు.

పంట లక్ష్యాలను సాధిద్దాం

అవకాశం ఉన్నంత వరకు పంటలు వేయించండి

రాజమండ్రి సబ్‌కలెక్టర్ విజయరామరాజు

కలెక్టరేట్: జిల్లాలో ఈ ఏడాది బిందు సేద్యం ద్వారా ఉత్పత్తికి అవకాశం ఉన్నంత వరకు పంటలు వేసి లక్ష్యాల సాధనకు చర్యలు చేపడతామని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వి.విజయరామరాజు తెలిపారు. కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశహాల్లో ఉద్యానవనశాఖ, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇరిగేషన్ కంపెనీలు సంబంధిత శాఖల అధికారులు, ఆర్డీవోలు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో 18వేల హెక్టార్లలో ఉద్యాన, ఆయిల్ పామ్, వ్యవ సాయం, చెరుకు, పట్టు, తదితర పంటలు పండించడానికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఈ పంటలు పండించే రైతుల డేటాను అందజేయాలన్నారు. ఐదు ఎకరాల వరకు 90శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం ప్రభుత్వం అందిస్తుందన్నారు. క్షేత్ర స్థాయి సిబ్బందిని నియమించామన్నారు. రైతుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ చేసి బిందుసేద్యం, పంటల దిగుబడిపై అవగాహన పెంచాలన్నారు. జేసీ-2 రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో లక్షా 62వేల ఎకరాల్లో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేసే అవకాశం ఉందన్నారు. వాటిని చెరుకు. మొక్కజొన్న, ఆయిల్‌పామ్, ప్రత్తి, పట్టు తదితర పంటలు సాగు చేయవచ్చన్నారు. 12,743హెక్టార్లలో ప్రత్తి, 9237హెక్టార్లలో మొక్కజొన్న, 9644 హెక్లార్లలో చెరుకు, 420హెక్టార్లలో పట్టును బిందు సేద్యం ద్వారా పంట దిగుబడి జరుగుతుందన్నారు. 130మంది ఎంపీవోలను నియమించామన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఆనంద్, ఏపీఎంఐపీ పీడీ సుబ్బారావు, ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ విజయరామరాజు

27, 28 తేదీల్లో శాసన సభా కమిటీ పర్యటన

కలెక్టరేట్: షెడ్యూల్ తెగల సంక్షేమంపై ఏర్పాటైన రాష్ట్ర శాసనసభా కమిటీ ఈనెల 27, 28 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నది. కమి టీ చైర్మన్ ఎం.శ్రీనివాసరావు నేతృత్వంలో సభ్యు లు ఎమ్మెల్యేలు బి.చిరంజీవులు, కె.సూర్యానాగ సన్యాసిరావు, జి.వీరాంజనేయులు, బి.ప్రసాద్, కె.అప్పలనాయుడు, జి.ఈశ్వరి, పుష్పశ్రీవాణి, ఎమ్మెల్సీలు బాలసుబ్రహ్మణ్యం, రత్నాబాయి ఈ పర్యటనలో పాల్గొంటారు. 27న సాయంత్రం 4.50 గంటలకు ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ నుంచి బయల్దేరి రాత్రి 7.30గంటలకు రాజమండ్రి చేరి ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో రాత్రి బస చేస్తారు. 28న 9గంటలకు రాజమండ్రి బయల్దేరి స్థానిక పర్యటనల అనంతరం 11.30గంటలకు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం చేరుకుంటారు. అక్కడ గిరిజనులు, గిరిజన సంఘాల నుంచి అర్జీలు, ఫిర్యాదులను స్వీకరిస్తారు. మధ్యాహ్నం 2గంటలకు ఐటీడీఏ కార్యాలయంలో కలెక్టర్, జిల్లా అధికారులు జీజీసీ అధికారులతో సమావేశయవుతారు. ఎస్టీ సబ్‌ప్లాన్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపై సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం 4.30గంటలకు రంపచోడవరం నుంచి బయల్దేరి గిరిజన సంక్షేమం వసతి గృహాలను సందర్శిస్తారు. రాత్రి 8గంటలకు విజయవాడ చేరుకుంటారు.



పిఠాపురం పట్టణంలోని శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంలో నిర్వహించిన వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా సత్యదత్త వ్రతాలు

పిఠాపురం: పట్టణంలోని శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంలో గురువారం సత్యదత్త వ్రతాలు ఘనంగా జరిగాయి. ఉభయ తెలుగురాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర, కర్నాటక తదితర రాష్ట్రాలు నుంచి భక్తులు సత్యదత్త వ్రతాలు ఆచరించారు. ఈసందర్భాన్ని పురస్కరించుకుని శ్రీపాదవల్లభులు, దత్తాత్రేయస్వామికి, పాదుకలకు సర్వ పుష్ప అలంకారం చేశారు. అంతకు ముందు స్వామికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామిని భక్తులు దర్శించుకుని పూజలు జరిపారు. పీఠాధిపతి సజ్జనగడ రామస్వామి భక్తులకు ఆశీర్వాదం అందజేశారు. శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానం, సేవా సంఘ్ అధ్యక్షుడు రెడ్డెం శేషారావు(బాబులు), చక్కా చలపతిరావు ఇతర పాలకవర్గ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



శ్రీపాదవల్లభుడి, దత్తాత్రేయులకు విశేష అలంకారం

బదిలీ అయిన ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

అల్లవరం: బోడసకుర్రు పంచాయతీ దేవర్లంక ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు కుడుపూడి శివకుమార్‌ను గ్రామస్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతికి ఆయన అందించిన కృషిని అభినందించారు. విధి నిర్వహణలో ఉపాధ్యాయుల సేవలు ఆదర్శమని ఎంపీపీ చింతా రూసీస్సలక్ష్మిగౌరి అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మేటి శ్యాంప్రకాష్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి దొమ్మేటి రామకృష్ణ, అడపా శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ అడపా ఏసుబాబు, ఉపాధ్యాయులు అడపా రమణ, భవాని, గ్రామస్థులు పాల్గొన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



ఆర్థికసంఘం నిధులతో అభివృద్ధి

అల్లూరి వెంకటలక్ష్మి, సర్పంచ్, మొగళ్లమూరి

● **ఉపాధి హామీనిధులతో చేసిన అభివృద్ధి ఏమిటి?**

ఉపాధి, పంచాయతీ నిధులను జతచేసి రూ.29 లక్షలతో శిరగట్లపల్లి, బిల్లువారిపేట, ఇందిరమ్మకాలనీ, తూర్పుచెరువుగట్టు, గెద్దాడ కాలనీతోపాటు ఏడు సీసీ రోడ్లు నిర్మించాం.

● **ఆర్థికసంఘం నిధులతో చేసిన అభివృద్ధి ఏమిటి?**

13వ ఆర్థికసంఘం నిధులు రూ.3.65 లక్షలతో ఓహెచ్ఆర్ ట్యాంకు మెట్ల నిర్మాణం, సీసీ రోడ్డు, 13 పాంచాళ్లు నిర్మించాం.

● **సబ్‌ప్లాన్ నిధులు మంజూరయ్యాయా?**

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో బీరవారిపేటకు సీసీ రోడ్డు, మార్కెట్‌కమిటీ నిధులతో పుంతరోడ్డు నిర్మించాం.

● **గ్రామంలో తాగునీటి సమస్య ఉందా?**

శిరగట్లపల్లి, తూర్పుచెరువుగట్టు, బీరవారిపేటలలో తాగునీటి సమస్య ఉంది. పంచాయతీ ఏకగ్రీవ ఎన్నిక ప్రోత్సాహక నిధులు రూ.7లక్షలతో తొమ్మిది సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం.

● **అల్లవరం**

లయన్స్‌క్లబ్ వశిష్ట వితరణ

అమలాపురం రూరల్: పాలగుమ్మి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బెల్టులు, టైలను అమలాపురం లయన్స్‌క్లబ్ వశిష్ట ఆధ్వర్యంలో అందించారు. క్లబ్ అధ్యక్షురాలు మాకిరెడ్డి పూర్ణిమ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బొక్కా రాజేశ్వరి, ఎంపీటీసీ కుడుపూడి జగదీశ్వరరావు, క్లబ్ కార్యదర్శి సీహెచ్ మధుశ్రీ, పీఎస్ కామేశ్వరిదేవి, కె.ఉషాబాల పాల్గొన్నారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి
స్క్రీన్-1 గౌతమ్‌నంద
స్క్రీన్-2 బాహుబలి
గణపతి వైశాఖం
రమా నిన్నుకోరి
శేఖర్ స్క్రీన్-1 నక్షత్రం
స్క్రీన్-2 దర్శకుడు
శ్రీలలిత ఇదేం దెయ్యం
వెంకటరామా జాబ్‌హరిమేట్‌సజీల్
వెంకటరమణ ఫిదా

మంత్రి ఆదినారాయణను బర్తరఫ్ చేయాలి

● దళితుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆగ్రహజ్వాలలు ● పోలీసులకు ఫిర్యాదు ● దిష్టిబొమ్మ దహనం

అమలాపురం టౌన్: దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్రమంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణం మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ వైసీపీ దళిత నాయకులు గురువారం ఆందోళనకు దిగారు. అమలాపురం ఎర్రవంతెన వద్ద జాతీయరహదారిపై ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నినాదాలుచేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిపై అట్రాసిటీ కేసు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. ఈదరపల్లి సర్పంచ్ నక్కా సంపత్‌కుమార్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సరెళ్ల రామకృష్ణ, పట్టణాధ్యక్ష, కార్యదర్శులు గుమ్మళ్ల విజయ్, మెండు సురేష్‌బాబు, ఇలకోటి రాంబాబు, ఈతకోట శ్రావణ్, రేవు శ్రీను, నవుండ్రు రమేష్, పందిరి సుబ్బరాజు, ఇలకోటి శ్రీను, మెండు రాజ్‌కుమార్, పినిపే శ్రీను వైసీపీ యువజన ప్రతినిధులు ముషిణి రాఘవేంద్ర, పాటి రవి, పెచ్చెట్టి నాని పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్‌లో మంత్రిపై ఫిర్యాదు చేస్తున్న దళితులు

దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో దహనం చేశారు. కోనసీమ దళిత ఐక్యవేదిక చైర్మన్ డీబీ లోక్ ఆధ్వర్యంలో ఐక్యవేదిక ప్రతినిధులు ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఇకపై టీడీపీ ఎక్కడ పోటీచేసినా ఓడించేందుకు దళితులంతా కంకణం కట్టుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉండ్రు బాబ్జీ, ఉల్లింగి సత్తిబాబు, గెల్లా రాజేందర్, ముత్తాబత్తుల రమణ, జ్ఞానేశ్వరరావు, ఉబ్బన శ్రీను, ఊటాల వెంకటేష్, ఉండ్రు శ్యామలరావు, గన్నవరపు శ్రీను, పరమట శ్రీను, నాగార్జున, పొలమూరి లోవరాజు, పి.వెంకటరామయ్య పాల్గొన్నారు.



ఉప్పలగుప్తంలో మంత్రి దిష్టిబొమ్మను దహనం

ఉప్పలగుప్తం: ఆదినారాయణరెడ్డిని మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ ఆధ్వర్యంలో దళితులు గురువారం గొల్లవిల్లి సెంటర్‌లో ఆందోళన చేశారు. ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. వైసీపీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు పోతుమూడి కొండబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పినిపే జయరాజ్, పెట్టా అప్పారావు, ఊటాల రామాంజనేయులు, బదుగు గణేష్, బళ్ల చంటి, కాట్రు కృష్ణ, పందు చిరంజీవి పాల్గొన్నారు.



ఎర్రవంతెన వద్ద నిరసన తెలుపుతున్న దళితులు

అమలాపురం(ఆంధ్రజ్యోతి): దళితులను కించపర్చేవిధంగా మాట్లాడిన ఆదినారాయణరెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ అమలాపురం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు ఎంఏకే భీమారావు ఆధ్వర్యంలో దళితులు ఫిర్యాదుచేశారు. దళితులను కులపరంగా అవమానించడంతోపాటు హేళన చేసిన ఆదినారాయణరెడ్డిపై తక్షణం విచారణ జరిపించి తగుచర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. రాష్ట్ర కార్యదర్శి పినిపే రాధాకృష్ణ, ఉబ్బన శ్రీను ఫిర్యాదుచేసినవారిలో ఉన్నారు.

తపాలా ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం

రోడ్డుపైనే వంటావార్పుతో డాక్ సేవకుల నిరసన

అమలాపురం టౌన్: 160సంవత్సరాలుగా తపాలాశాఖలో వెట్టిచాకిరి చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులను కేంద్రప్రభుత్వం గుర్తించకపోవడం శోచనీయమని విశ్రాంత సూపరింటిండెంట్ వి.మూర్తి, ఎన్ఎఫ్‌టీఈ(బీఎస్ఎన్ఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంగళంపల్లి అంజిబాబు అన్నారు. జీడీఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను కేంద్రం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ తపాలా ఉద్యోగులు దేశవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం రెండోరోజుకు చేరుకుంది. దీక్షా శిబిరాన్ని రాష్ట్ర నాయకులు అంజిబాబు, మూర్తి సందర్శించి సంఘీభావం తెలిపారు. తపాలాశాఖలో కనీస వేతనం, ఇతర సౌకర్యాలు లేకుండా పనిచేస్తున్న తపాలా ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యధోరణి విడనాడాలని రాష్ట్రసంఘ కోశాధికారి వి.రామకృష్ణ అన్నారు. తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పట్ల మొండివైఖరి విడనాడకుంటే నిరాహారదీక్షలు చేస్తామని హెచ్చరించారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను తక్షణం అమలుచేయాలని, తపాలాశాఖలో 8 గంటల పనివిధానం కల్పించి డిపార్ట్‌మెంటల్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. డివిజన్‌శాఖ అధ్యక్షుడు గిడ్ల మల్లేశ్వరరావు, జీవీవీ సత్యనారాయణ, జె.శంకరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరుకు నిరసనగా రోడ్డుపైనే వంటావార్పు నిర్వహించారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో పీఎం ఖాన్, టి.నాగమణి, ఎ.రత్నకుమారి, టి.రాహుల్, ఎ.కనకదుర్గ, ఎస్.శ్రీలక్ష్మి, ఎ.సుబ్బారావు, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



వంటావార్పు నిర్వహిస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

బుచ్చిబాబుకు ఎంపీ పండుల పరామర్శ

ఉప్పలగుప్తం: అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు గురువారం గోపవరంలో మాజీ ఎంపీ ఏ.జె.వి.బి.మహేశ్వరరావు(బుచ్చిబాబు) కుటుంబాన్ని పరామర్శించారు. బుచ్చిబాబు కుమారుడు సంజయ్ ప్రథమవర్ధంతి సందర్భంగా ఎంపీ ఆయనను, భార్య జ్ఞాన ఇందిరను పరామర్శించి సానుభూతి తెలిపారు. సంజయ్ స్మారక మందిరాన్ని ఎంపీ ప్రారంభించారు. సంజయ్‌కి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఆల్డావైర్మన్ యాళ్ల దొరబాబు, బీజేపీ నాయకులు మోకా సుబ్బారావు, బసవా చినబాబు, కాంగ్రెస్ నాయకుడు గెద్దం సురేష్‌బాబు, టీడీపీ నాయకులు ఏవీ కృష్ణారావు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.



సంజయ్ సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న రవీంద్రబాబు

విద్యార్థులకు నగదు పురస్కారం అందజేత

ఉప్పలగుప్తం: ఎస్.కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో పదోతరగతి పరీక్షల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం పంపిణీచేశారు. మాజీ సర్పంచ్ బొడ్డు నాగేశ్వరరావు, బీజేపీ నాయకుడు వేగేశ్న కృష్ణంరాజు ఈ నగదును సమకూర్చారు. ట్రినిటీ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు కొంకి భగవాన్‌దాసు ఈ విద్యాసంవత్సరానికి తాగునీరు, టాయిలెట్ వస్తువుల ఏర్పాటుకు అవసరమయ్యే వ్యయాన్ని సమకూర్చారు. గ్రామసర్పంచ్ అంకే రామకృష్ణవర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీలు గుత్తుల సుజాత, ఓలేటి తాతాజీ, ఎస్ఎంసీ చైర్మన్ వి.శ్రీను పాల్గొన్నారు.

అర్హులకే కార్పొరేషన్ రుణాలు



అల్లవరంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

అల్లవరం: అర్హులైన వారికి ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలు ఇవ్వడమే లక్ష్యమని ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ మంతెన రవివర్మ పేర్కొన్నారు. అల్లవరం ఎస్‌బీఐలో ఎంపీడీవో వి.శాంతామణి, ఎంపీపీ చింతా రూసీస్సలక్ష్మిగౌరి, ఎస్సీ, బీసీ, కాపుకార్పొరేషన్ దరఖాస్తుదారులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు 15 యూనిట్లు బీసీ కార్పొరేషన్‌కు 8యూనిట్లు, కాపు కార్పొరేషన్‌కు 18యూనిట్లు లక్ష్యంగా మంజూరు చేస్తామని బీఎం రవివర్మ తెలిపారు. అధికసంఖ్యలో దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరుకావడంతో బ్రాంచి కార్యాలయ ఆవరణ కిక్కిరిసిపోయింది. ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ వి.సందీప్, కమిటీ సభ్యులు దొమ్మేటి రామకృష్ణ, సాధనాల వెంకట్రావు, ఎంపీటీసీ నాతి వినీల, సర్పంచ్ మోకా బాలయోగి పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: ఉప్పలగుప్తం ఆంధ్రాబ్యాంకు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వివిధ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉప్పలగుప్తం, ఎన్.కొత్తపల్లి, గొల్లవిల్లి, సన్నవిల్లి, వానపల్లిపాలెం గ్రామాల పరిధిలో ఇంటర్వ్యూలు జరిగాయి. కాపు కార్పొరేషన్‌కు 87, ఎస్సీ 51, బీసీ 20, ఎస్టీ ఒకటి, మైనార్టీ రెండు యూనిట్ల ఎంపికకు ఆంధ్రాబ్యాంకు మేనేజర్ యు.వ్యాఘ్రేశ్వరుడు ఇంటర్వ్యూలు జరిపారు. లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ శిరంగు రాజా, ఈవోపీఆర్డీ కేవీఎస్ గోరేకుమారి, కార్యాలయ పర్యవేక్షకుడు ఏ.దీక్షితులు, కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో ఆధునిక యాజమాన్య పద్ధతులు

● అధికారుల సమన్వయంతో రైతుల సంక్షేమానికి కృషి ● ఆత్మ కమిటీ చైర్మన్ వెంకన్న



ఆత్మ చైర్మన్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు తదితరులు

అమలాపురం రూరల్: ఆధునిక వ్యవసాయ సాంకేతిక యాజమాన్య పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తానని ఆత్మ కమిటీ చైర్మన్ లింగోలు వెంకన్న(పెదకాపు) అన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుని రైతుల సంక్షేమానికి పాటు పడతానన్నారు. రైతు సలహాకమిటీ చైర్మన్‌గా నియమితులైన లింగోలు పెదకాపుతో పాటు పాలకవర్గసభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం గురువారం అమలాపురం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. వ్యవసాయశాఖ సహాయసంచాలకుడు కె.శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఆత్మ చైర్మన్ పెదకాపు, సభ్యులు అయితాబత్తుల నాగేశ్వరరావు, సత్తి ఛాయాదేవి, ఉందుర్తి బుజ్జి, బండిగుప్తాపు సత్యనారాయణ, పెయ్యల దుర్గారావు, గుత్తుల గంగాభవాని, జల్లి ప్రసన్నవాణి, కుంపట్ల కృష్ణమూర్తి, రమణ, కొల్లు దుర్గ, గొల్లపల్లి సత్యవతి, మామిడిశెట్టి సీతామహాలక్ష్మి, నాగారపు సుజాత, కుడుపూడి వెంకటేశ్వరరావు, బండి సుబ్బారావు, సీహెచ్ వేణుగోపాలకృష్ణ, ఎం.శ్రీను, వి.రవి, వై.గోపాలం, వేటుకూరి శ్రీరామకృష్ణంరాజు, గెడ్డం శ్రీదుర్గ ప్రమాణ స్వీకారం చేశారు.

రైతులకు, ప్రభుత్వానికి వారధి

ప్రభుత్వం పథకాలను క్షేత్రస్థాయిలో సద్వినియోగం చేసుకునే విధంగా రైతులకు, ప్రభుత్వానికి ఆత్మ ప్రతినిధులు వారధులుగా నిలవాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సూచించారు. ఆత్మ నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, జడ్పీటీసీలు అధికారి జయవెంకటలక్ష్మి, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మెట్ల రమణబాబు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, వైస్‌చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, నాయకులు అల్లాడ సోంబాబు, నల్లా స్వామి, మల్లుల పోలయ్య, దాట్ల గోపీరాజు, జి.సుగుణ, జి.వాసు, చుట్టుగుళ్ల జ్యోతి, సత్తిబాబు, ఈ.సత్యవతి, బాలసుబ్బారావు, ఈ.నాగేశ్వరరావు, ఎస్ .ఉదయబాబు, జి.చినబాబు, జె.రామరాజు, పి.ధర్మపాల్, మంద గెద్దయ్య, ఏవోలు ఎన్.సత్యనారాయణ, కె.ధర్మప్రసాద్ పాల్గొన్నారు.

సీబీసీఎస్‌తో ఉద్యోగవకాశాలు మెరుగు

సమన్వయకర్త పెచ్చెట్టి కృష్ణకిశోర్



ఎస్‌కేబీఆర్‌లో అధ్యాపకులతో మాట్లాడుతున్న కృష్ణకిశోర్

అమలాపురం టౌన్: దూర విద్య కోర్సుల్లో భాగంగా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్(సీబీసీఎస్) విధానాన్ని ప్రవేశపెట్టిందని సమన్వయకర్త పెచ్చెట్టి కృష్ణకిశోర్ చెప్పారు. అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాలలో అధ్యాపకులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్, సమన్వయకర్త కృష్ణకిశోర్ మాట్లాడారు. మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా సార్వత్రిక విశ్వవిద్యాలయం పలు మార్పులు చేపట్టిందని వివరించారు. సీబీసీఎస్‌లో సెమిస్టర్ పద్ధతిలో ప్రతి ఆరునెలలకు పరీక్షలు జరుగుతాయని, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. 2017-18 నుంచి ఈవిధానం అమలులోకి వచ్చిందన్నారు. సమావేశంలో ఎస్‌వీకే శాస్త్రి, ఎస్.కొల్లూరి, సూరిబాబు, వెంకటరత్నం, డీవీఎస్ శర్మ, ఎస్ఎన్ మద్దులేటి, సీహెచ్ భాస్కరరావు, మణికుమార్, బీఎస్ రెడ్డి, కేఎన్ ప్రసాద్, దొరయ్యనాయుడు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి అనుమానాస్పద మృతి



శివకుమార్(ఫైల్)

తెనాలి క్రైం: అమలాపురం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసే తోట శివకుమార్ అనుమానాస్పద స్థితిలో మృతదేహమై కూచిపూడి వద్ద కాల్వలో కనిపించాడు. తెనాలి పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని నందివెలుగు గ్రామానికి చెందిన తోట శివకుమార్ (33) అమలాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రెండు నెలల క్రితం భార్యభర్తలిద్దరికి మనస్పర్ధలు రావడంతో భార్య భర్తను విడిచి పుట్టినిల్లయిన నరసరావుపేటలోని తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. స్వగ్రామానికి వచ్చిన శివకుమార్ ఈ నెల 15 తేదీన సాయంత్రం 6.30 గంటల సమయంలో దుగ్గిరాల వెళ్లివస్తానని తల్లిదండ్రులకు చెప్పి మరలా కనిపించ లేదు. తండ్రి ఆదినారాయణ కుమారుడి ఆచూకీపై పోలీస్ స్టేషన్ లో 16వ తేదీన ఫిర్యాదు ఇచ్చాడు. శివకుమార్ గురువారం శవమై కూచిపూడి లాకుల వద్ద కాల్వలో కనిపించాడు. ఉద్యోగ రీత్యా శివకుమార్ అమలాపురంలో విధులు నిర్వహిస్తున్న కుటుంబం రాజమండ్రిలో ఉందని ప్రతి రోజూ పాఠశాలకు వెళ్లి వస్తుంటాడని సమాచారం. కుటుంబ కల హాల నేపథ్యంలో ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్నాడా లేక ఎవరయినా హత్య చేసి కాల్వలో పడి వేసి ఉంటారా అని అను మానం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎంపీ రవీంద్రబాబు, ఎమ్మెల్యే పులపర్తి



తొండవరంలో శిలఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

అంబాజీపేట: గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు వెచ్చిస్తోందని అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు పేర్కొన్నారు. తొండవరం జడ్పీ హైస్కూల్‌లో నిర్మించనున్న ప్రహారి నిర్మాణానికి పి.గన్నవరం ఎమ్మెల్యే పులపర్తి నారాయణ మూర్తి, ఎంపీ రవీంద్రబాబు భూమి పూజ చేశారు. స్థానిక పాఠశాలలో సర్పంచ్ మేడేపల్లి నర్సమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీ, ఎమ్మెల్యేలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసగించారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య, మౌలిక వసతులను కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీ రవీంద్రబాబు సూచించారు. ఎమ్మెల్యే నారాయణమూర్తి మాట్లాడుతూ దూరప్రాంతాల నుంచి వచ్చే 10తరగతి విద్యార్థినీలకు సైకిళ్లను అందించామన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించాలని, పదోతరగతి పరీక్ష కేంద్రాన్ని తొండవరం పాఠశాలలో ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఎంపీని కోరారు. వచ్చే విద్యాసంవత్సరానికి పరీక్షా కేంద్రం ఏర్పాటుకు కృషిచేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఎంపీ, ఎమ్మెల్యే తిలకించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సత్యనారాయణ, జడ్పీటీసీ బొంతు పెదబాబు, వైస్‌ఎంపీపీ నిమ్మకాయల సుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు గణపతి వీరరాఘవులు, సర్పంచ్ కాండ్రేగుల గోపాలకృష్ణ, ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాధ్, హెచ్.ఎం ఎం.ప్రకాష్, నాయకులు అరిగెల బలరామమూర్తి, మేడేపల్లి నాగేశ్వరరావు, పేరాబత్తుల పెదసుబ్బరాజు, చింతా రత్నంరాజు, రవణం రాము, దొమ్మేటి పరమేశ్వరరావు, పితాని కేశవ, పబ్బినీడి రాంబాబు, కేతా రాజులు పాల్గొన్నారు.

ఆర్ఎంఎస్ఏ డీవైఈవోగా సత్యనారాయణ



వ ూ వి ు డి క ం దురు: రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ డీవైఈవోగా మామిడికుదురు ఎంఈవో పీవీవీ సత్యనారాయణను నియమించినట్టు జాయింట్ డైరెక్టర్ నుంచి ఉత్తర్వులు అందాయి. జిల్లాలో ఐదుగురిని డీవైఈవోలుగా నియమించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆర్ఎంఎస్ఏ డీవైఈవోగా నియామకం పొందిన ఎంఈవోకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

ముద్రగడకు సంఘీభావంగా కాపుల నిరసనలు



అమలాపురంలో తాతాజీ ఆధ్వర్యంలో జోడెడ్లుగా కాపులు నిరసన

అమలాపురం టౌన్: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు సంఘీభావంగా కాపు నాయకుల ఆధ్వర్యంలో గురువారం వేర్వేరుగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. స్థానిక కాపు నాయకుడు కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో కాపుల పరిస్థితిని వివరిస్తూ జోడెడ్లుగా కాడి లాగుతూ నిరసన వ్యక్తంచేశారు. కాపులకు రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ముద్రగడ పాదయాత్రకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. కాపుల బతుకులను చంద్రబాబుకు వివరించేందుకే దుక్కిదున్ని కాడి లాగుతున్నట్టు నిరసన తెలిపామన్నారు. కార్యక్రమంలో మానే కృష్ణ, కొమ్మూరి త్రిమూర్తులు, యేడిద శ్రీను, అరళ్లపల్లి ముత్యం, వర్రే శేషు, సలాది చక్రి, పినిశెట్టి భాను, కల్వకొలను బాబి, సలాది శ్రీరామ్, నల్లా సాయి, బండారు దొరబాబు, కల్వకొలను నాయుడు, వాకపల్లి శ్రీను, అరిగెల సత్యనారాయణ, కందుల శివ, రాయపురెడ్డి శివ పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన

కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపకుడు దివంగత నల్లా సూర్యచంద్రరావు స్వగృహం వద్ద ప్రభుత్వ తీరుకు నిరసనగా కాపులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ప్రభుత్వ మొండి వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. ముద్రగడ పాదయాత్రను విజయవంతం చేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కొవ్వొత్తుల ప్రదర్శనలో నాయకులు నల్లా అజయ్, మామిడిపల్లి రాము, సలాది నాగేశ్వరరావు, సుంకర సుధ, అరిగెల నాని, సుంకర కృష్ణ, కురచ ఆంజనేయులు, గుర్రం చందు, పోలిశెట్టి కన్న పాల్గొన్నారు.

రూ.1.24 లక్షల చోరీ

అంతర్వేది: సఖినేటిపల్లి లూథరన్ చర్చిని నిర్వహిస్తున్న ఫాదర్ ఇంట్లో దొంగలు పడి రూ.1.24లక్షలు విలువైన బంగారు ఆభరణాలను చోరీచేసినట్టు ఉన్నమట్ల ప్రభాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 15వ తేదీ రాత్రి చర్చి ఫాదర్ పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగిన సమావేశానికి వెళ్లారు. తిరిగి వచ్చే సరికి చోరీ జరిగినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం



వ్యవసాయంలో ఆధునిక యాజమాన్య పద్ధతులు

● అధికారుల సమన్వయంతో రైతుల సంక్షేమానికి కృషి ● ఆత్మ కమిటీ చైర్మన్ వెంకన్న



ఆత్మ చైర్మన్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు తదితరులు

అమలాపురం రూరల్: ఆధునిక వ్యవసాయ సాంకేతిక యాజమాన్య పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తానని ఆత్మ కమిటీ చైర్మన్ లింగోలు వెంకన్న(పెదకాపు) అన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుని రైతుల సంక్షేమానికి పాటుపడతానన్నారు. రైతు సలహాకమిటీ చైర్మన్‌గా నియమితులైన లింగోలు పెదకాపుతో పాటు పాలకవర్గసభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం గురువారం అమలాపురం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. వ్యవసాయశాఖ సహాయసంచాలకుడు కె.శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఆత్మ చైర్మన్ పెదకాపు, సభ్యులు అయితాబత్తుల నాగేశ్వరరావు, సత్తి ఛాయాదేవి, ఉందుర్తి బుజ్జి, బండిగుప్తాపు సత్యనారాయణ, పెయ్యల దుర్గారావు, గుత్తుల గంగాభవాని, జల్లి ప్రసన్నవాణి, కుంపట్ల కృష్ణమూర్తి, రమణ, కొల్లు దుర్గ, గొల్లపల్లి సత్యవతి, మామిడిశెట్టి సీతామహాలక్ష్మి, నాగారపు సుజాత, కుడుపూడి వెంకటేశ్వరరావు, బండి సుబ్బారావు, సీహెచ్ వేణుగోపాలకృష్ణ, ఎం.శ్రీను, వి.రవి, వై.గోపాలం, వేటుకూరి శ్రీరామకృష్ణంరాజు, గెడ్డం శ్రీదుర్గ ప్రమాణ స్వీకారం చేశారు.

రైతులకు, ప్రభుత్వానికి వారధి

ప్రభుత్వం పథకాలను క్షేత్రస్థాయిలో సద్వినియోగం చేసుకునే విధంగా రైతులకు, ప్రభుత్వానికి ఆత్మ ప్రతినిధులు వారధులుగా నిలవాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సూచించారు. ఆత్మ నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, జడ్పీటీసీలు అధికారి జయవెంకటలక్ష్మి, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మెట్ల రమణబాబు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, వైస్‌చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, నాయకులు అల్లాడ సోంబాబు, నల్లా స్వామి, మల్లుల పోలయ్య, దాట్ల గోపీరాజు, జి.సుగుణ, జి.వాసు, చుట్టుగుళ్ల జ్యోతి, సత్తిబాబు, ఈ.సత్యవతి, బాలసుబ్బారావు, ఈ.నాగేశ్వరరావు, ఎన్ .ఉదయబాబు, జి.చినబాబు, జె.రామరాజు, పి.ధర్మపాల్, మంద గెద్దయ్య, ఏవోలు ఎన్.సత్యనారాయణ, కె.ధర్మప్రసాద్ పాల్గొన్నారు.

సీబీసీఎస్‌తో ఉద్యోగవకాశాలు మెరుగు

సమన్వయకర్త పెచ్చెట్టి కృష్ణకిశోర్



ఎస్‌కేబీఆర్‌లో అధ్యాపకులతో మాట్లాడుతున్న కృష్ణకిశోర్

అమలాపురం టౌన్: దూరవిద్య కోర్సుల్లో భాగంగా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్(సీబీసీఎస్) విధానాన్ని ప్రవేశపెట్టిందని సమన్వయకర్త పెచ్చెట్టి కృష్ణకిశోర్ చెప్పారు. అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాలలో అధ్యాపకులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్, సమన్వయకర్త కృష్ణకిశోర్ మాట్లాడారు. మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా సార్వత్రిక విశ్వవిద్యాలయం పలు మార్పులు చేపట్టిందని వివరించారు. సీబీసీఎస్‌లో సెమిస్టర్ పద్ధతిలో ప్రతి ఆరునెలలకు పరీక్షలు జరుగుతాయని, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. 2017-18 నుంచి ఈవిధానం అమలులోకి వచ్చిందన్నారు. సమావేశంలో ఎస్‌వీకే శాస్త్రి, ఎస్.కొల్లూరి, సూరిబాబు, వెంకటరత్నం, డీవీఎస్ శర్మ, ఎస్ఎన్ మద్దులేటి, సీహెచ్ భాస్కరరావు, మణికుమార్, బీఎస్ రెడ్డి, కేఎన్ ప్రసాద్, దొరయ్యనాయుడు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి అనుమానాస్పద మృతి



శివకుమార్(ఫైల్)

తెనాలి క్రైం: అమలాపురం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసే తోట శివకుమార్ అనుమానాస్పద స్థితిలో మృతదేహమై కూచిపూడి వద్ద కాల్వలో కనిపించాడు. తెనాలి పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని నందివెలుగు గ్రామానికి చెందిన తోట శివకుమార్ (33) అమలాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రెండు నెలల క్రితం భార్యభర్తలిద్దరికి మనస్పర్ధలు రావడంతో భార్య భర్తను విడిచి పుట్టినిల్లయిన నరసరావుపేటలోని తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. స్వగ్రామానికి వచ్చిన శివకుమార్ ఈ నెల 15 తేదీన సాయంత్రం 6.30 గంటల సమయంలో దుగ్గిరాల వెళ్లివస్తానని తల్లిదండ్రులకు చెప్పి మరలా కనిపించ లేదు. తండ్రి ఆదినారాయణ కుమారుడి ఆచూకీపై పోలీస్ స్టేషన్ లో 16వ తేదీన ఫిర్యాదు ఇచ్చాడు. శివకుమార్ గురువారం శవమై కూచిపూడి లాకుల వద్ద కాల్వలో కనిపించాడు. ఉద్యోగ రీత్యా శివకుమార్ అమలాపురంలో విధులు నిర్వహిస్తున్న కుటుంబం రాజమండ్రిలో ఉందని ప్రతి రోజూ పాఠశాలకు వెళ్లి వస్తుంటాడని సమాచారం. కుటుంబ కల హాల నేపథ్యంలో ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్నాడా లేక ఎవరయినా హత్య చేసి కాల్వలో పడివేసి ఉంటారా అని అను మానం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎంపీ రవీంద్రబాబు, ఎమ్మెల్యే పులపర్తి



తొండవరంలో శిలఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

అంబాజీపేట: గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు వెచ్చిస్తోందని అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు పేర్కొన్నారు. తొండవరం జడ్పీ హైస్కూల్‌లో నిర్మించనున్న ప్రహరి నిర్మాణానికి పి.గన్నవరం ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి, ఎంపీ రవీంద్రబాబు భూమి పూజ చేశారు. స్థానిక పాఠశాలలో సర్పంచ్ మేడేపల్లి నర్సమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీ, ఎమ్మెల్యేలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసగించారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య, మౌలిక వసతులను కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీ రవీంద్రబాబు సూచించారు. ఎమ్మెల్యే నారాయణమూర్తి మాట్లాడుతూ దూరప్రాంతాల నుంచి వచ్చే 10తరగతి విద్యార్థినీలకు సైకిళ్లను అందించామన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించాలని, పదోతరగతి పరీక్ష కేంద్రాన్ని తొండవరం పాఠశాలలో ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఎంపీని కోరారు. వచ్చే విద్యాసంవత్సరానికి పరీక్షా కేంద్రం ఏర్పాటుకు కృషిచేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఎంపీ, ఎమ్మెల్యే తిలకించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సత్యనారాయణ, జడ్పీటీసీ బొంతు పెదబాబు, వైస్‌ఎంపీపీ నిమ్మకాయల సుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు గణపతి వీరరాఘవులు, సర్పంచ్ కాండ్రేగుల గోపాలకృష్ణ, ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాధ్, హెచ్.ఎం ఎం.ప్రకాష్, నాయకులు అరిగెల బలరామమూర్తి, మేడేపల్లి నాగేశ్వరరావు, పేరాబత్తుల పెదసుబ్బరాజు, చింతా రత్నంరాజు, రవణం రాము, దొమ్మేటి పరమేశ్వరరావు, పితాని కేశవ, పబ్బినీడి రాంబాబు, కేతా రాజులు పాల్గొన్నారు.

ఆర్ఎంఎస్ఏ డీవైఈవోగా సత్యనారాయణ



వ రా వి ు డి క ం దురు: రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ డీవైఈవోగా మామిడికుదురు ఎంఈవో పీవీవీ సత్యనారాయణను నియమించినట్టు జాయింట్ డైరెక్టర్ నుంచి ఉత్తర్వులు అందాయి. జిల్లాలో ఐదుగురిని డీవైఈవోలుగా నియమించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆర్ఎంఎస్ఏ డీవైఈవోగా నియామకం పొందిన ఎంఈవోకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

ముద్రగడకు సంఘీభావంగా కాపుల నిరసనలు



అమలాపురంలో తాతాజీ ఆధ్వర్యంలో జోడెడ్లుగా కాపులు నిరసన

అమలాపురం టౌన్: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు సంఘీభావంగా కాపు నాయకుల ఆధ్వర్యంలో గురువారం వేర్వేరుగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. స్థానిక కాపు నాయకుడు కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో కాపుల పరిస్థితిని వివరిస్తూ జోడెడ్లుగా కాడి లాగుతూ నిరసన వ్యక్తంచేశారు. కాపులకు రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ముద్రగడ పాదయాత్రకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. కాపుల బతుకులను చంద్రబాబుకు వివరించేందుకే దుక్కిదున్ని కాడి లాగుతున్నట్టు నిరసన తెలిపామన్నారు. కార్యక్రమంలో మానే కృష్ణ, కొమ్మూరి త్రిమూర్తులు, యేడిద శ్రీను, అరళ్లపల్లి ముత్యం, వర్రే శేషు, సలాది చక్రి, పినిశెట్టి భాను, కల్వకొలను బాబి, సలాది శ్రీరామ్, నల్లా సాయి, బండారు దొరబాబు, కల్వకొలను నాయుడు, వాకపల్లి శ్రీను, అరిగెల సత్యనారాయణ, కందుల శివ, రాయపురెడ్డి శివ పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన

కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపకుడు దివంగత నల్లా సూర్యచంద్రరావు స్వగృహం వద్ద ప్రభుత్వ తీరుకు నిరసనగా కాపులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ప్రభుత్వ మొండి వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. ముద్రగడ పాదయాత్రను విజయవంతం చేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కొవ్వొత్తుల ప్రదర్శనలో నాయకులు నల్లా అజయ్, మామిడిపల్లి రాము, సలాది నాగేశ్వరరావు, సుంకర సుధ, అరిగెల నాని, సుంకర కృష్ణ, కురచ ఆంజనేయులు, గుర్రం చందు, పోలిశెట్టి కన్న పాల్గొన్నారు.

రూ.1.24 లక్షల చోరీ

అంతర్వేది: సఖినేటిపల్లి లూథరన్ చర్చిని నిర్వహిస్తున్న ఫాదర్ ఇంట్లో దొంగలు పడి రూ.1.24లక్షలు విలువైన బంగారు ఆభరణాలను చోరీచేసినట్టు ఉన్నమట్ల ప్రభాకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 15వ తేదీ రాత్రి చర్చి ఫాదర్ పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగిన సమావేశానికి వెళ్లారు. తిరిగి వచ్చే సరికి చోరీ జరిగినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం



195 మందికి నేత్ర పరీక్షలు

బిక్కవోలు: బలభద్రపురంలో గురువారం పిఠాపురం క్రిస్టియన్ మెడికల్ సెంటర్ ఆధ్వర్యంలో 195 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. 45 మందిని ఆపరేషన్లు కోసం శుక్రవారం పిఠాపురంలో ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్టు బీజేపీ నాయ కుడు కాటే సింహాచలం తెలిపారు.

చంద్రన్న రైతు క్షేత్రాలను పరిశీలించిన జేడీ

బిక్కవోలు: బలభద్రపురంలోని చంద్రన్న రైతు క్షేత్రాలను గురువారం జిల్లా వ్యవసాయశాఖ జేడీ కెఎస్ఎన్ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరి పొలాలు పిలకలు పెట్టే దశలో వుఉన్నాయని, అయితే అక్కడక్కడా తాటాకు తెగులు ఆశించిందన్నారు. తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే ప్రొఫినోఫాస్‌ను ఎకరానికి 400 ఎంఎల్‌ను పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఈ తొలకరికి తొందరలోనే ఎలుకల నివారణా మందును పంపిణీ చేస్తామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు నిధులు మంజూరు అయ్యాయని, త్వరలో రాయితీపై రైతులకు అందిస్తామన్నారు. ఈయన వెంట వ్యవసాయశాఖ డీడీ వీటీ రామారావు, అనపర్తి ఏడీఏ కాకి నాగేశ్వరరావు, ఆత్మ ఛైర్మన్ మల్లిడి అబ్బాయిరెడ్డి, అభ్యుదయ రైతు నల్లమిల్లి సుబ్బారెడ్డి, ఏవో సీహెచ్ శివశ్రీనివాస్, ఎంపీఈవోలు ప్రభాకర్, భాస్కరరెడ్డి ఉన్నారు. అనంతరం ఆయన బలభద్రపురంలోని కేపీఆర్ ఫెర్టిలైజర్స్‌లోని ఎరువులు, పురుగుమందుల యూనిట్‌లోని రికార్డులను పరిశీలించారు.



బలభద్రపురంలో చంద్రన్న రైతు క్షేత్రాలను పరిశీలిస్తున్న జేడీ ప్రసాద్

మిషన్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

బిక్కవోలు: బిక్కవోలులోని మిషన్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఈవో వై.శివరామ కృష్ణయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను తనిఖీ చేశారు. రిజిష్టరును ఎప్పటికప్పుడు సరిచేయాలన్నారు. బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలన్నారు. మధ్యాహ్నభోజనంలో వారానికి మూడు గుడ్లు విద్యార్థులకు అందజేయాలని హెచ్ ఎం.లక్ష్మణస్వామిని ఆదేశించారు. అనంతరం పిల్లల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



బిక్కవోలు మిషన్ పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈవో

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

బిక్కవోలు: ఆరికరేవుల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు గరగ సత్తిబాబు నోటు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. విద్యార్థులు పుస్తకాలను వినియోగించుకుని, మంచి మార్కులు సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. హెచ్ఎం జి.సత్తిరెడ్డి, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.



ఆరికరేవులలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న ఎస్ఎంసీ ఛైర్మన్ సత్తిబాబు

'మంత్రి ఆదినారాయణరెడ్డిని పదవి నుంచి తొలగించాలి'

అనపర్తి(పెదపూడి) : దళితులపై చిన్నచూపు తగదని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి కొండబాబు హితవు పలికారు. ఇటీవల మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం పెదపూడి మండల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వదలిపెట్టే సమస్య లేదన్నారు. వెంటనే మంత్రిని భర్తరఫ్ చేసి ఎస్.సి, ఎస్.టీ. కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆది నారాయణరెడ్డిపై పెదపూడి ఎస్ఐ కిషోర్‌బాబుకు ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు ఐ.చంద్రరావు, గుబ్బల ఆదినారాయణ, ఎస్. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



పెదపూడి ఎస్ఐ కిషోర్‌బాబుకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు



పులగుర్తలో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ జేడీ ప్రసాద్

లబ్ధిదారులకు
ఇంటర్వ్యూలు

రంగంపేట: ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులు బాంకుల వద్ద నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీ డీవో కిషోర్‌కుమార్ సూచించారు. ఈ నెల 18 రంగంపేట ఆంధ్రాబ్యాంకు వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు రంగంపేట, చంద్రేడు, పెదరాయవరం, ముకుందవరం, జి దొంతమూరు, దొడ్డిగుంట గ్రామాల దరఖాస్తుదారులు, 19 వతేదీన రెండు గంటలకు వడిశలేరు ఆంధ్రాబ్యాంకు వద్ద వడిశలేరు, ఈలకొలను అభ్యర్థులకు, 21 వతేదీ మధ్యాహ్నం 2గంటలకు వడిశలేరు సిండికేట్ బ్యాంకు వద్ద వీరంపాలెం, ఎస్టీరాజాపురం అభ్యర్థులు, 22వతేదీ రెండు గంటలకు ఎస్‌బీఐ రంగంపేట వద్ద కోటపాడు, మర్రిపూడి, సింగంపల్లి, నల్లమిల్లి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అభ్యర్థులు ధృవీకరణ పత్రాలు తీసుకురావాలని సూచించారు.

నేడు వేదసభ

సామర్లకోట:

సామర్లకోట భీమేశ్వర పండిత వేదపరిషత్ ఆధ్వర్యంలో 19వ వేదసభ శుక్రవారం మాండవ్య నారాయణస్వామి ఆలయ ఆవరణలో నిర్వహించనున్నట్టు పండిత వేదపరిషత్ అధ్యక్షుడు డాక్టర్ అనంతపద్మనాభం పేర్కొన్నారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ — **లై**

సత్యగౌరి — **నేనేరాజు నేనే మంత్రి**

మాజీ ఎమ్మెల్యే మూలారెడ్డి పరామర్శ

రంగంపేట: చంద్రేడు మాజీ సర్పంచ్ కంటిపూడి చినవెంకట్రావు కుటుంబ సభ్యులను అనపర్తి మాజీ ఎమ్మెల్యే ఎన్.మూలారెడ్డి పరామర్శించారు. చిన వెంకట్రావు తల్లి సత్యవతి బుధవారం మరణించటంతో మూలారెడ్డి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. టీడీసీ నాయకులు పెం డ్యాల రవికుమార్, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వి.గిరిబాబు, ఎస్. వెంకట్రావు, ఎం.రవిశంకర్, వై.రాంబాబు, వి .శ్రీనివాస్ తదితరులు వెంకట్రావును, ఆయన సోదరుడు హరే రామకృష్ణను పరామర్శించారు.

ఎస్‌డబ్ల్యూఎం యూనిట్ నిర్వహణపై శిక్షణ

● పాల్గొన్న రూరల్, రంగంపేట, సీతానగరం ఎంపీడీవోలు

రాజమహేంద్రవరంరూరల్: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్లను నెలకొల్పాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ యూనిట్లు నెలకొల్పడంలో గ్రామాలు చాలావరకు వెనకబడి ఉన్నాయి. వీటిద్వారా చెత్త రహిత (జీరో వేస్టు) గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ధ్యేయం. జిల్లావ్యాప్తంగా సుమారు 70 చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను నెలకొల్పారు. వీటిలో జిల్లాలో 8 కేంద్రాలను పనితీరులో అత్యుత్తమ కేంద్రాలుగా నిర్ణయించారు. దీనిలో రాజమహేంద్రవరం రూరల్ మండలం వెంకటనగరంలో నెలకొల్పిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఒకటి. అన్ని గ్రామాల్లోను ఇలాంటి కేంద్రాలు ఏర్పా టు చేయాలనే లక్ష్యంతో రూరల్ మండలానికి చుట్టుప్రక్కల మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులకు, మండల స్థా యి అధికారులకు వెంకటనగరంలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్దకు తీసుకొచ్చి యూనిట్ పని తీరుపై శిక్షణా కార్యక్రమం డీఆర్‌పీ ఆర్మ్‌స్ట్రాంగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నెలకొల్పడం ద్వారా గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా నెలకొల్పడమే కాకుండా గ్రామంలో కొంతమందికి జీవనోపాధి కల్పించవచ్చన్నారు. దీంతోపాటు యూనిట్లు ద్వారా వచ్చే సేంద్రియ ఎరువును అమ్మడం ద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ మండలం ఎంపీడీవో రమణారెడ్డి, సీతానగరం ఎంపీడీవో శ్రీనివాస్, రంగంపేట ఎంపీడీవో కిషోర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి కే స్టీఫెన్, ఏరుబండి శివనాగేశ్వరరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్మ్‌స్ట్రాంగ్

సూక్ష్మ పోషకాల పంపిణీ పూర్తి

అనపర్తి : ఇ పంట నమోదు, సూక్ష్మ పోషకాల పంపిణీ దాదాపు పూర్తి చేసినట్టు జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు కేఎస్‌వి ప్రసాద్ తెలిపారు. అనపర్తి మండలం పులగుర్త గ్రామంలో జరుగుతోన్న సీఆర్‌కె కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాలలో వరిపై ఎలుకల వల్ల కలుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎలుకల నివారణ కార్యక్రమం ప్రతిష్ఠాత్మకంగానిర్వహిస్తున్నామని అన్నారు. ఈ వారాంతంలో ఎలుకల నివారణ కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలి పారు. ప్రస్తుతం వరి పంట చిరుపొట్ట దశలో ఉందని, ఎరువుతో బాటు వేప పిండిని కూడా కలపాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ కాకి నాగేశ్వరరావు, ఏవో శ్రీలక్ష్మి, మాజీ సర్పంచ్ విసుబాబు, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.


కుటుంబంలో ఘర్షణ

ఇద్దరిపై కత్తితో దాడి

నక్కపల్లి: శుభకార్యంలో ఓ కుటుంబ మధ్య వివాదం చెలరేగింది. ఇద్దరిపై ఒక వ్యక్తి సురకత్తితో దాడి చేశాడు. దీంతో గాయపడిన ఇద్దరిని విశాఖ కేజీహెచ్‌కు ఆస్పత్రికి తరలించారు. ఎస్ఐ పి.సింహాచలం అందిం చిన వివరాలిలా వున్నాయి. అనపర్తి మండలం పొలమూరుకు చెందిన చెందిన షేక్ మస్తానుకు ఇటీవల వివాహమైంది. ఆయనకు నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లులో బంధువులు ఉన్నారు. దీంతో చినదొడ్డిగల్లు గ్రామంలో సత్తెమ్మతల్లి అమ్మవారి మొక్కు తీర్చుకోవడానికి మస్తాను కుటుంబీకులు వచ్చారు. మధ్యాహ్నం కుటుంబ సభ్యుల మధ్య వివాదం చెలరేగింది. దీంతో షేక్ మస్తాను తండ్రి షేక్ నాగూర్ సాహెబ్ (నాగేశ్వరరావు) మేకలను కోసే సురకత్తితో ఒక్కసారిగా బంధువులపైకి దాడికి పాల్పడ్డాడు. దీంతో షేక్‌మదీనా బీబీ(28), షేక్ నాగూర్ సాహెబ్ (46) గాయపడ్డారు. అక్కడున్న వారు అడ్డుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. బాధితురాలు మదీనాబీబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ సింహాచలం చెప్పారు. క్షతగాత్రులను నక్కపల్లి 30 పడకల ఆస్పత్రిలో చేర్పగా, ప్రాథమిక చికిత్స అనంతరం కేజీహెచ్‌కు తరలించారు.



దాడిలో గాయపడిన క్షతగాత్రులు



ఇలా అయితే...

మాస్టర్ ప్లాన్ ఎలా?



వేంకటేశ్వరనగర్‌లో పార్కు పక్కన వీధిని ఆక్రమించిన దృశ్యం

వెంకటేశ్వరనగర్‌లో నాన్ లే అవుట్‌లో అస్తవ్యస్త కట్టడాలు

రోడ్డును మింగేస్తున్న యజమానులు.. ఎస్‌బీఐ పార్కు రోడ్డుకు అడ్డంకే

ఆంధ్రజ్యోతి, రాజమహేంద్రవరం: చారిత్రక రాజమహేంద్రవరం మహానగరంగా అభివృద్ధి చెందుతోంది. ఇటీవల కొన్ని గ్రామాలను కలుపుతూ మాస్టర్‌ప్లాన్ కూడా అమల్లోకి వచ్చింది. కానీ ఇంకా అస్తవ్యస్త నిర్మాణాలు ఆగడంలేదు. రోడ్లను, డ్రైన్లను మింగేసే వ్యవహారాలు తగ్గడంలేదు. కమిషనర్ విజయరామరాజు ఒకపక్క ఆక్రమణల మీద ఉక్కుపాదం మోపినప్పటికీ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది నిర్లక్ష్యంవల్ల అక్కడక్కడా వ్యవహారాలు పక్కాగా సాగిపోతున్నాయి. ప్రముఖంగా ఉండే ప్రాంతంగా పేరొందిన వెంకటేశ్వరానగర్‌లోని ఈ సమస్య తప్పడంలేదు. వెంకటేశ్వరనగర్ పార్కు దిగువన ఎస్‌బీఐ కాలనీ పార్కు, సమీపాన ఓ నాన్‌లేఅవుట్ ఉంది. 30, 40ఏళ్ల క్రితమే ఈ స్థల యజమాని ఇళ్లస్థలాల నిమిత్తం కొందరికి విక్రయించారు. ఎకరం 80 సెంట్లభూమిని 2ఎకరాల 20 సెంట్లు అని చెప్పి విక్రయించారనే సాకుతో అక్కడ స్థలాలు కొనుక్కున్న ప్రముఖుల రోడ్లు, డ్రైన్లను కూడా ఆక్రమించేస్తున్నారు. వెంకటేశ్వరనగర్‌లో ప్రధాన పార్కులోని ఆ పార్కుకు వెనుకభాగంలో ఈ నాన్‌లే అవుట్ ఉంది. ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు ఇక్కడ ఎల్ఆర్ఎస్ చేయించుకుని హౌసులు నిర్మించుకున్నారు.మిగతా ప్రాంతమంతా ఖాళీస్థలంగా ఉంది. కొంతప్రాంతం డొంకగా మారింది. వెంకటేశ్వరాపార్కు లెఫ్ట్‌సైడు నుంచి 60 అడుగులరోడ్డు ఉంది. అది నాన్ లేఅవుట్‌లోకి వచ్చేసరికి ఒకస్థల యజమాని సగం వరకూ గోడ కట్టేశారు. తన స్థలం వరకూ తను కట్టుకున్నట్టు అక్కడివారు చెబుతున్నట్టు సమాచారం. కానీ ఆ రోడ్డును అక్కడ నిర్మించిన ఆక్రమణలను పరిశీలిస్తే ముక్కు మీదవేలేసుకోవాల్సిందే. అక్కడ కనీసం రోడ్డుకు సరైన స్థలం లేకుండా ఇద్దరు ప్రముఖులు తమ స్థలాల్లో గోడలు నిర్మించుకున్నారు. ఈ నాన్‌లేఅవుట్‌కు మర సమస్యకూడా ఉంది. ఇది పల్లపు ప్రాంతం. వెంకటేశ్వరనగర్‌పార్కు వైపు నుంచి ఎస్‌బీఐ పార్కువైపు నుంచి కూడావాన నీరుకానీ, డ్రైన్ నీరు కానీ ఇటువైపే వస్తుంది. అయినా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఇప్పటివరకూ కనీసం రోడ్లు నిర్మించలేదు. డ్రైన్లు నిర్మించలేదు. ఇప్పటికే ఇక్కడ ఇల్లు నిర్మించుకున్న వారిలో ఒకాయన సొంతస్థలంలో 40 అడుగుల రోడ్డుకు డాక్యుమెంటేషన్ చేశారు. ఒక డ్రైన్ కూడా సొంత ఖర్చుతో నిర్మించారు. కానీ తీరాచూస్తే డాక్యుమెంటేషన్ చేసిన రోడ్డు ప్రతిపాదనలను ఇటీవల రూపొందిన మాస్టర్‌ప్లాన్‌లో లేకుండా కొందరు ప్రయత్నం చేసినట్టు సమాచారం. దీంతో ఈ ప్రాంతానికి మరింత కష్టం ఏర్పడినట్టే. ఎల్ఆర్ఎస్ లేకుండానే ఇక్కడ స్థలాల్లో గోడలు కట్టేస్తున్నప్పటికీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎవ్వరూ పట్టించుకోకపోవడం గమనార్హం. పైగా విద్యావంతులు, ధనవంతులు ఉన్న ఈ ప్రాంతంలోనే ఇలా జరుగుతుంటే మిగతా ప్రాంతాల్లో ఇంకేదైనా జరుగుతుందనడంలో సందేహం లేదు.మరో విషయం ఈ నాన్‌లేఅవుట్ నుంచి ఎస్‌బీఐ పార్కువెళ్లే రోడ్డు కూడా మూతపడిపోయింది. ఈ నాన్‌లే అవుట్‌కంటే ఎస్‌బీఐ పార్కు ఏరియా బాగా ఎత్తులో ఉంటుంది. అయినా ఈ రోడ్డును పార్కు రోడ్డుకు కలపడం వల్ల ఈ నగర్‌కి మరింత అందం వచ్చేది. కానీ ఇది కూడా ఆక్రమణలకు గురైంది. దీంతో ఈనాన్‌లే అవుట్ అస్తవ్యస్తంగా తయారైంది. సరైన రోడ్లు లేక బాధపడుతుంటే, మామూలు దారి కూడా కొందరి స్వార్థంవల్ల ఇరుకై పోతుంది. ఇక్కడ డ్రైన్ కూడా నిర్మించే అవకాశంలేదు.ముందుగానే అధికారులు పట్టించుకోకపోతే ఇక్కడ భవనాలు నిర్మించిన తర్వాత వారు చేసేదేముందని ఈ ప్రాంత ప్రజల ప్రశ్న. మాస్టర్‌ప్లాన్‌తో విశాలమైన రోడ్లునిర్మించి చారిత్రక నగరాన్ని ప్రజలకు అనుకూలంగా మారుస్తారో లేక పాతసిటీలాగ అస్తవ్యస్తంగా మారుస్తారో అధికారులు చేపట్టే చర్యల మీదే ఆధారపడి ఉంటుంది.



వేంకటేశ్వరనగర్‌లో కబ్జా జరిగిన పార్కు స్థలం



ఎస్‌బీఐ పార్కువెళ్లే దారికి అడ్డంకులు

ఏడు దశాబ్ధాలు పైబడిన..

శ్రీదశావతార సీతారామాలయం

గోదావరి సిటీ: ఊరూర వాడవాడలా రామాలయాలు మనకు దర్శనమిస్తుంటాయి. సీతారామాలయం లేని ఊరు ఉండదు. రామ అనే తారక మంత్రం సకల కార్యాలకు విజయం. రామానామం జపించిన చాలు ముక్తి మార్గం. దేవాలయాలు ఎన్ని ఉన్నా రామాలయానికి ఉన్న ప్రత్యేకత వేరు. అలాంటి రామాలయాల్లో అరుదుగా కనిపించే రామాలయమే రాజమహేంద్రవరం. స్థానిక దేవీచౌక్ రోడ్ వెంకటేశ్వరమఠం శ్రీదశావతార సీతారామాలయం. నగరం నడిబొడ్డున ఈ ఆలయం ఒకప్పుడు ఊరు చివర భాగంగా ఉండడం.. 1945లోనే సీతా రామ మందిరం స్థాపించి పరిసరప్రాంతంలో గానుగ ఆడడం వల్ల గానుగ రామాలయంగా పిలువబడేది. భజనలు చేసుకునే ఆలయంగా ఉండి తుమ్మలావ అనే ప్రాంతం చుట్టూ ఆవతో ఉండి తూర్పుచెట్లతో ఉండడం ఇటు నుంచి పేపరుమిల్లు వైపు వెళ్లాలంటే రామాలయం దగ్గర ఆగి నలుగురు జనం వచ్చాక లాంతరు పట్టుకుని అటుగా వెళ్లేవారు. ఈ ప్రాంతంలో కుస్తీ పోటీలు నేర్చుకునేవారు. కాలక్రమేణ వడియా బ్రాహ్మణుడు కొంత కాలం రామాలయం ముందర హోటల్ నడుపుతూ రామాలయ నిర్వహణలు ఏర్పడి భక్తుల సహకారంతో అబివృద్ధి చెందినదే ఈ శ్రీదశావతార సీతారామాలయం.



గర్భాలయంలో సీతారాములు

గరుడ వాహనంలో సీతారాములు లక్ష్మణ, ఆంజేయ, భరత శత్రఘ్నులవకుశ, వాల్మీకి మహర్షి సమేతంగా గర్భాలయంలో దర్శనమిస్తూ నిత్య పూజలందుకుంటున్నారు. ఆ పక్కన ఆరేళ్లక్రితం సాయినాధుని మందిరాన్ని నిర్మించారు. వైభవోపేతంగా సీతారామకళ్యాణం నిత్యం అర్చనలు అభిషేకాలతో పూజలు అందుకునే సీతారాములు కళ్యాణ మహోత్సవం పాంచరాత్ర కళ్యాణంగా వైభవంగా నిర్వహిస్తారు. ఐదురోజలు నిర్వహించే కళ్యాణమహోత్సవాల్లో ముందుగా పెళ్లికుమారుణ్ణి, పెళ్లికుమార్తెను చేయడం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ ఆరాధన, నవకలశారాదన విష్ణు పంచాయతన ఆరాధన సర్వ మండపారాదన, అంకురార్పణం, ధ్వజారోహణం, మహానివేదన జరుగుతాయి.

మొదటిరోజు వేడుకల్లో భాగంగా ఉదయం నుంచి ఆవాహిత దేవతలకు పునః ఆరాధన స్వామివారి కళ్యాణ మహోత్సవం వైభోపేతంగా జరుగుతుంది.

రెండోరోజు ఆవాహిత దేవతలకు పునః ఆరాధన నవగ్రహ సహిత లక్ష్మీనారాయణ రామ గాయత్రి మంత్రి పూర్వకలహవనం. నీరాజన మంత్రపుష్పాలు..

మూడోరోజు ఆవాహిత దేవతలకు పునఃఆరాధన నవగ్రహ సహిత లక్ష్మీగణపతి అరుణ మంత్రపూర్వక వాహనము జరుగుతాయి.

నాలుగోరోజు లక్ష్మీగణపతి సహిత, హనుమాన్ గాయత్రి మంత్రపూర్వక ఆవాహనం, ఆవాహనం, సీతారామస్వామికి క్షీరాభిషేకం జరుగుతాయి.

● నేడు సామూహిక వరలక్ష్మీదేవి వ్రతం

శ్రావణబహుళ ఏకాదశి సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీవరలక్ష్మీదేవి వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు బత్తుల కామరాజుతెలిపారు. ఏవిధమైన రుసుములేదని ఈ వ్రతంలో అందరు పాల్గొనవచ్చని పిలుపునిచ్చారు.

● వైభవంగా ధనుర్మాస ఏకాదశి మహోత్సవం

ఆలయంలో ఉదయాన్నే సుప్రభాతసేవ నిత్యార్చనతో పాటు లక్ష్మీనారాయణ హోమం, గోపూజామహోత్సవం, మంగళహారతులు, తీర్థప్రసాద వితరణ జరుగుతాయి.


ఆధ్యాత్మికం



దశావతార సీతారామాలయం

విష్ణుసహస్రనామ పారాయణం వంటివి ఈ ఆలయంలో నిత్యం జరుగుతూనే ఉంటాయి.

● దశావతారరామాలయంలో నిత్యపూజలు



ఏడుదశాబ్ధాలుగా ఈ రామాలయంలో నిత్యపూజలు, అభిషేకాలు, అర్చనలు, హారతులు నిర్వహిస్తున్నారు. 2002నుంచి సీతారాములు సన్నిధిపక్కనే సాయిఆలయం నిర్మించి అక్కడ కూడా పూజలు వైభవంగా చేస్తున్నాం. ఉదయం 6నుంచి మధ్యాహ్నం 12వరకు సాయం త్రం 6నుంచి రాత్రి 9గంటలవరకు ఆలయం తెరిచే ఉంటుంది. ఈ ఆలయాన్ని గౌరవ అధ్యక్షుడు తోలేటి ధనరా జు, అద్యక్షుడు అప్పారావు, కార్యదర్శి వెంకన్న కమిటీసభ్యుల సహకారంతో ఆలయం అభివృద్ధి పథంలో పయనిస్తుంది.

-బత్తుల కామరాజు, అర్చకులు



తిమ్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు ఎల్‌సీడీ టీవీ బహూకరణ

తిమ్మాపురం (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కాకినాడ వైభవ్ జ్యుయలర్స్ అందజేసిన ఎల్‌సీడీ టీవీని ఉప సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ గురువారం బహూకరించారు. కార్యక్రమంలో వైభవ్ జ్యుయలర్స్ మేనేజరు రాజేంద్రబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణ, ఉపాధ్యాయుడు ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అనంతలక్ష్మి



పండూరులో గృహాల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

కొవ్వాడ (ప్రతాప్‌నగర్): పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం పండూరులో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో రూ.7.50 కోట్లతో 300 గృహాల నిర్మాణానికి గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, పండూరు సర్పంచ్ వీరబాబు, ఉప సర్పంచ్ బావిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అదే విధంగా కొవ్వాడలో ఆర్‌డబ్ల్యూఎస్, సీపీడబ్ల్యూఎస్ నిధులు రూ.75 లక్షలతో నిర్మించనున్న రెండు మంచినీటి ట్యాంకులకు ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తూ గ్రామాలను అభివృద్ధి చేయాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్ష అన్నారు. కార్యక్రమంలో పిల్లి సత్తిబాబు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ప్రకాష్‌గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణ, శ్రీను, సత్యనారాయణ, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు స్థానికులు సహకరించాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్‌హెచ్‌వో చైతన్యకృష్ణ

కాకినాడ క్రైం: నేరాల నియంత్రణకు స్థానికుల సహకారం తప్పనిసరని సర్పవరం ఎస్‌హెచ్‌వో డీఎస్ చైతన్యకృష్ణ పేర్కొన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా బాపన్నదొర కాలనీలో దొంగతనాల నియంత్రణపై గురువారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ యువత సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తే నేరాలను చాలా వరకు నియంత్రించవచ్చన్నారు. ఎస్పీ విశాల్‌గున్ని ప్రారంభించిన ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. దొంగతనాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను కాలనీవాసులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సత్యనారాయణరెడ్డి, సిబ్బంది, స్థానిక పెద్దలు వి.నరేంద్రప్రసాద్, కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలి

కరప: పాత్రికేయుల సమస్యల పట్ల ప్రభుత్వం తక్షణం స్పందించి పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా సంయుక్త కార్యదర్శి డీహెచ్‌వీ సాంబశివరావు కోరారు. ఏపీయూడబ్ల్యూజే 60వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల పాత్రికేయులతో కలిసి ఆయన గాంధీజీ విగ్రహానికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని కోరారు. పాత్రికేయులపై జరుగుతున్న దాడులను నివారించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాత్రికేయులు సీహెచ్ సత్యనారాయణ, గునిపే శోభన్‌బాబు, మేడిశెట్టి బాబీ, అడబాల శ్రీనివాస్, గుబ్బల ప్రసాదరావు, గోన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహానికి మెమోరాండం అందజేస్తున్న పాత్రికేయులు



నవదంపతులకు హోం మంత్రి ఆశీర్వాదం

అమలాపురం(ఆంధ్రజ్యోతి): చల్లపల్లి నీటి సంఘం అధ్యక్షుడు దంగేటి వెంకటరెడ్డినాయుడు(చిట్టిబాబు), గంగాభవాని దంపతుల కుమారుడు రామాంజనేయ వెంకటసాయి సత్యనారాయణమూర్తి(అంజిబాబు) వివాహం మాధురితో కాకినాడ ద్వారంపూడి భాస్కరరెడ్డి పద్మావతి కల్యాణ మండపంలో బుధవారం రాత్రి వైభవంగా జరిగింది. హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎంపీలు తోట నరసింహం, పండుల రవీంద్రబాబు, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, గొల్లపల్లి సూర్యారావు, పిల్లి అనంతలక్ష్మి, వనమాడి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతోపాటు పలువురు ప్రముఖులు హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు.

అందుబాటులో ఉండే వారినే ఎన్నుకోండి

8, 9 డివిజన్లలో 'గడపగడపకు సీపీఐ'

భానుగుడి: తమ పార్టీ అభ్యర్థుల విజయం కోరుతూ సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో 8, 9 డివిజన్లలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ ఈ రెండు డివిజన్లలో భవన నిర్మాణరంగ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు ఎక్కువగా ఉన్నారన్నారు. కార్మికుల సమస్యలపై గతంలో సీపీఐ, ఏఐటీయూసీ అనేక పోరాటాలు చేశాయన్నారు. తమకు అందుబాటులో ఉండే అభ్యర్థులనే ప్రజలు ఎన్నుకోవాలన్నారు. ఈ నెల 27వ తేదీ వరకు 'గడపగడపకు సీపీఐ' నిర్వహిస్తామని ఆ పార్టీ నాయకుడు తోకల ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జుత్తుక కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సీహెచ్ శ్రీనివాస్, సీపీఐ నాయకుడు ఏసుపాదం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కా శ్రీనివాసరావు, మంగ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, బీజేపీ అభ్యర్థులకే మా మద్దతు

ఆర్‌పీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టా వరప్రసాద్

నాగమల్లితోట జంక్షన్: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులను బలపర్చడానికి తీర్మానించినట్టు రిపబ్లికన్ పార్టీ ఇండియా (ఎ) (ఆర్‌పీఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టా వరప్రసాద్ తెలిపారు. ఆ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన జిల్లా సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు ఆయన చెప్పారు. ఎన్డీయేలో భాగస్వామిగా ఉన్న ఆర్‌పీఐ మిత్రపక్షాలైన టీడీపీ, బీజేపీ అభ్యర్థుల గెలుపునకే కృషి చేయాలని తీర్మానించామన్నారు. ప్రజలు కూడా సహకరించాలని కోరారు. సమావేశంలో ఆర్‌పీఐ (ఎ) జిల్లా అధ్యక్షుడు అయినాపురపు సూర్యనారాయణ పాల్గొన్నారు.

పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి




కొవ్వాడ (ప్రతాప్‌నగర్): తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని తూరంగి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ చాణుక్య పబ్లిక్ స్కూల్లో శుక్రవారం సుమారు 350 మంది పిల్లలకు కరస్పాండెంట్ సత్యప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ గురువారం వివిధ పాఠశాలల్లోని సుమారు 1327 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశామన్నారు. వైద్య సిబ్బంది శంకర్, శ్రీధర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌టీఏ సభ్యత్వం స్వీకరించిన పళ్లంరాజు

నాగమల్లితోట జంక్షన్: ఆర్‌యూపీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.పళ్లంరాజు ఆ సంఘానికి రాజీనామా చేసి ఎస్ఎల్‌టీఏ సభ్యత్వం స్వీకరించారు. భాషా పండితుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం (ఎస్ఎల్‌టీఏ) కార్యక్రమాలకు ఆకర్షితుడనై దానిలో చేరినట్టు పళ్లంరాజు తెలిపారు. 14,15 జీవోలపై న్యాయ పోరాటం చేసి అన్ని జిల్లాలకు పదోన్నతులు ఇప్పించిన ఘనత రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘానిదేనన్నారు. అందుకు కృషి చేసిన రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడు అంకాల్ కొండయ్య, కార్యదర్శి శివానందరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పీఎన్‌జేకే ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శరత్ పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం



కాకినాడ క్రైం: కాకినాడ ప్రతాప్‌నగర్ బాలయోగి వీధికి చెందిన అంగర సూర్యభగవాన్ (65) ఈ నెల 12వ తేదీన మెయిన్‌రోడ్డులోని తిలక్ వీధి సెంటర్లో ప్రమాదవశాత్తూ పడిపోయాడు. గాయాలపాలైన అతడిని స్థానికులు 108 అంబులెన్సులో జీజీహెచ్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న అతడి భార్య స్వరాజ్యలక్ష్మి ఆసుపత్రికి వెళ్లి చూడగా సూర్యభగవాన్ అప్పటికే ఎక్కడికో వెళ్లిపోయాడు. దాంతో కుటుంబీకులు చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల ఇళ్ల వద్ద వెదికినా ప్రయోజనం లేకపోయింది. స్వరాజ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు మ్యాన్ మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు 94407 96539, 0884 2379033 నెంబర్లకు ఫోను చేసి తెలియపరచాలని ఇన్‌స్పెక్టర్ ఏఎస్ రావు కోరారు.

చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

జీజీహెచ్ (కాకినాడ): వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు వివిధ కారణాలతో కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన కాయల సూరిబాబు (36) వ్యక్తిగత కారణాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ నెల 15న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీనిని గమనించిన కుటుంబీకులు కాకినాడ జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. కిర్లంపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కె.గంగవరం మండలం శేరుపాలెం గ్రామానికి చెందిన కుడుపూడి సత్తిబాబు బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలపాలయ్యాడు. కుటుంబీకులు అతడిని జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కె.గంగవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

103 సీసీ రోడ్ల నిర్మాణానికి నేడు శంకుస్థాపన

సర్పవరం (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం సర్పవరంలో 'వాడవాడలా చంద్రన్న' బాట కింద రూ.4 కోట్లతో 103 సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి శుక్రవారం శంకుస్థాపన చేస్తారని ఎంపీపీ పుల్ల సుధాచందు తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచ్, వార్డు సభ్యులు, జన్మభూమి, గ్రామ కమిటీల సభ్యులు తప్పక హాజరుకావాలని ఎంపీపీ కోరారు.

నేడు ఆర్థిక మంత్రి జిల్లాకు రాక

కలెక్టరేట్: రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖల మంత్రి యనమల రామకృష్ణుడు శుక్రవారం జిల్లాలో పర్యటిస్తారు. ఉదయం 10.25 గంటలకు హైదరాబాద్ నుంచి విమానంలో బయల్దేరి 11.35 గంటలకు రాజమహేంద్రవరం చేరుకుంటారు. రాత్రి తిమ్మాపురంలోని అతిథి గృహంలో బస చేస్తారు.



టీడీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే వనమాడి


టీడీపీలో 200 మంది చేరిక

గాంధీనగర్ (నాగమల్లితోట జంక్షన్): రామారావుపేటకు చెందిన వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు కలగా వాసు 200 మంది అనుచరులతో గురువారం సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. టీడీపీ కార్యకర్తలను ఆదరిస్తున్న విధానానికి ఆకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. వనమాడి మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలే పార్టీ సిద్ధాంతం గురించి తెలియజేస్తాయన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాకినాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నృసింహదేవర వెంకట విశ్వనాథం, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పెంకే శ్రీనుబాబా, నాయకులు పసుపులేటి వెంకటేశ్వరరావు, వాసురెడ్డి శ్రీనివాసు, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పళ్లంరాజు

కార్పొరేషన్: నగరపాలక సంస్థ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 17 మంది అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు కష్టపడి పని చేయాలని కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు కోరారు. స్థానిక కళా వెంకట్రావు భవనంలో గురువారం ఏర్పాటుచేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నగరంలో మంచినీటి ఎద్దడి సమస్యను కాంగ్రెస్ పాలనలో పరిష్కరించగలిగామన్నారు. మేజర్ డ్రైన్లు, రోడ్లు, ఫ్లైఓవర్‌లు నిర్మించామన్నారు. ఇవన్నీ ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని అభ్యర్థులకు సూచించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమాలకు పెద్దపీట వేసిన విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. తమ అభ్యర్థులు పోటీ చేస్తున్న 17 డివిజన్లకు ఇన్‌చార్జిలను నియమించామన్నారు. వారు డివిజన్లలో పర్యటన, కార్యక్రమాల నిర్వహణ వివరాలు తెలుసుకోవాలన్నారు. అనంతరం కాంగ్రెస్ బీసీ విభాగం రాష్ట్ర చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, మానవ హక్కుల సంఘం విభాగం రాష్ట్ర చైర్మన్ గుల్లా ఏడుకొండలు ప్రసంగించారు. సమావేశంలో ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్ కాశి లక్ష్మణస్వామి, నాయకులు కామన ప్రభాకరరావు, మార్టిన్, బాలేపల్లి మురళీధర్, ఎన్వీ శ్రీనివాస్, తూము బన్ను, సబ్బతి ఫణి, బొండా వెంకట్, ఆకుల వెంకటరమణ, రవిరాజా, శిరంగు శ్రీనివాసు, రాయుడు సతీష్, అయితాబత్తుల సుభాషిణి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పళ్లంరాజు

22న జిల్లాకు రానున్న అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర

భానుగుడి: అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితులు శ్రీకాకుళం నుంచి చేపట్టిన రాష్ట్రవ్యాప్త చైతన్యయాత్ర ఈ నెల 22వ తేదీన జిల్లాకు చేరుకుంటుందని యూనియన్ గౌరవాధ్యక్షుడు తాటిపాక మధు తెలిపారు. అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు కాకినాడ బాలాజీచెరువు సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. చైతన్య యాత్ర గోడపత్రికను పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మహత్యకు పాల్పడిన అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాలకు తక్షణం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ దొంగలను వెంటనే అరెస్టు చేసి వారి పేరు మీద ఉన్న ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో తోకల ప్రసాద్, జుత్తుక కుమార్, కె.బొద్దరాజు, పి.ఏసురాజు, కె.చంద్రశేఖర్, బి.వరలక్ష్మి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ఆనంద్	లై
అంజని	నిన్ను కోరి
గీత్	ఆన్‌బెల్ క్రియేషన్ (తెలుగు)
సంగీత్	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్క్రీన్1	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్క్రీన్2	ఫిదా
దేవీస్క్రీX 3	గౌతమ్‌నందా
శ్రీప్రియ	1947 (హిందీ)
పద్మప్రియ	జయ జానకి నాయక
సీ1	ఆనందో బ్రహ్మ
సీ2	జయ జానకి నాయక
మయూరి	లై
సత్యగౌరి	నిన్ను కోరి
తిరుమల	ప్రతిక్షణం
వీర్‌కమల్	నిన్నుకోరి
లక్ష్మి	ఆన్‌బెల్ క్రియేషన్ (తెలుగు)

విద్యార్థులకు క్రమశిక్షణ, అంకితభావం అవసరం

ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణుడు డాక్టర్ నాగేశ్వరరావు

కాకినాడ (ఆంధ్రజ్యోతి): విద్యార్థులపై సెల్‌ఫోన్, టీవీ, సినిమా ప్రభావం ఎక్కువగా ఉంటోందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ గంపా నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులకు వ్యక్తిగత క్రమశిక్షణ, అంకితభావం, శ్రద్ధ ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా పోలీసు ఉద్యోగంలో రాణించాలనుకునే వారికి ఇవి అవసరమని చెప్పారు. కాకినాడ విద్యుత్ నగర్‌లో గల శ్యామ్ పోలీస్ శిక్షణా సంస్థ యాజమాన్యం నిర్వహించిన వ్యక్తిత్వవికాస సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రస్తుతం కష్టపడితే జీవితాంతం సుఖపడే అవకాశం ఉంటుందని, లేకపోతే భవిష్యత్తులో ఎక్కువగా ఇబ్బందిపడతారని సూచించారు. తాత్కాలిక ఆనందానిచ్చే సినిమాలు, టీవీలు, చాటింగ్‌లను విద్యార్థులు తగ్గించుకోవాలన్నారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ గౌరవాధ్యక్షుడు జి.శ్యామ్ మాట్లాడుతూ తమ వద్ద శిక్షణ పొందే అభ్యర్థులకు ఉద్యోగాలు సాధించడమే లక్ష్యంగా కాకుండా మార్గదర్శకాలు, నైతిక విలువలు పెంపొందేలా శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ శైలజ శ్యామ్, చీఫ్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న నాగేశ్వరరావు

17వ రోజుకు జీజీహెచ్ పారిశుధ్య కార్మికుల సమ్మె

జీజీహెచ్: కాకినాడ ప్రభుత్వాసుపత్రిలోని పారిశుధ్య కార్మికులు డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన ఆందోళన గురువారం 17వ రోజుకు చేరుకుంది. కార్మికులు ఆసుపత్రి ఆవరణ నుంచి ప్రదర్శనగా బయల్దేరి బాలాజీచెరువు వరకు నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. కార్మిక సంఘం అధ్యక్షుడు సీహెచ్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మూడు నెలలుగా బకాయి వేతనాలు చెల్లించకుండా ఆసుపత్రి అధికారులు తాత్సారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాలు పస్తులుంటున్నా కూడా నిరుపేద రోగులకు ఇబ్బంది లేకుండా సేవలు అందిస్తున్నామన్నారు. గత నెలతో పాత కాంట్రాక్టు అయిపోయిందని, కొత్త కాంట్రాక్టరుకు ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి ఉత్తర్వులుజారీ చేయలేదన్నారు. ఈ నేపథ్యంలో బకాయి వేతనాలతో పాటు నూతనంగా పెంచిన వేతనాలను తమకు అందజేసేది ఎప్పుడు అని ఆసుపత్రి అధికారులను ప్రశ్నించారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా అత్యవసర సేవలకు ఆటంకం కలిగించకుండా శాంతియుతంగా ఆందోళన చేపడుతున్నామన్నారు. గురువారం అర్ధనగ్నంగా ర్యాలీ చేస్తూ తీన్‌మార్ డప్పులతో నిరసన తెలిపినట్టు విజయకుమార్ చెప్పారు. తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ర్యాలీలో రాయుడు రమేష్, జె.శేషుబాబు, వాసు, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.



నగరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు

ఇద్దరి సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీలుగా

జేఎన్టీయూకే ఆమోదం

జేఎన్టీయూకే: పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు బసవరాజు, లోకేశ్వరరావు సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీలుగా జేఎన్టీయూకే ఆమోద ముద్ర లభించినట్టు పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. బసవరాజుకు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలోను, లోకేశ్వరరావుకు మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలోను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డులు లభించాయన్నారు. బసవరాజు తన సిద్ధాంత వ్యాసాన్ని హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కుమార్, సీబీఐటీ కళాశాల సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. లోకేశ్వరరావు రాజానగరంలోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

విద్యాభివృద్ధికి 'లయన్స్ ఎలైట్' తోడ్పాటు

వ్యవస్థాపకుడు ముంజులూరి విశ్వేశ్వరరావు

కార్పొరేషన్: విద్యాభివృద్ధికి లయన్స్ ఎలైట్ తోడ్పాటునందిస్తోందని క్లబ్ వ్యవస్థాపకుడు ముంజులూరి విశ్వేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల నుంచి కాకినాడ వచ్చి చదువుకుంటున్న 500 మంది విద్యార్థులకు రూ.20 వేల వ్యయంతో ఆర్టీసీ బస్ పాస్‌లు పంపిణీ చేశారు. వీటిని క్లబ్ వ్యవస్థాపకుడు విశ్వేశ్వరరావు, క్లబ్ అధ్యక్షుడు అజ్జరపు మల్లికార్జునరావు, కార్యదర్శి చంద్రమౌళీశ్వరశర్మ అందజేశారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఆర్టీసీ అధికారుల విజ్ఞప్తి మేరకు క్లబ్ సభ్యుల సహకారంతో బస్‌పాస్‌లు అందజేశామన్నారు. విద్యార్థులకు సేవా కార్యక్రమాలను పరిచయం చేయడమే తమ లక్ష్యమన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో జి.వేమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకుని విద్యార్థులకు లక్ష రూపాయల విలువ చేసే క్రీడా పరికరాలను, బెంచీలను అందజేశామన్నారు. బస్ పాస్‌లను ఉచితంగా అందజేయడంపై ఆర్టీసీ కాకినాడ డిపో మేనేజర్ భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జోన్ చైర్‌పర్సన్ మండలీక వెంకటశాస్త్రి, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

20న కరపలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

కరప: కరపలో ఈ నెల 20వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు టీడీపీ నాయకుడు కాకర్ల బుజ్జి బాబు చౌదరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక పాపారావు చౌదరి అటుకుల మిల్లు ప్రాంగణంలో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం జరుగుతుందన్నారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారు విచ్చేసి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. శస్త్ర చికిత్స అవసరమైన వారిని అదే రోజు కిరణ్ కంటి ఆసుపత్రికి తీసుకెళతామన్నారు. కళ్లజోళ్లు, మందులు ఉచితంగా అందజేస్తామన్నారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చౌదరి కోరారు.

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అనంతలక్ష్మి


కరపలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

కరప: ప్రజల కోరిక మేరకు గ్రామాల్లో అన్ని మౌలిక వసతులను కల్పించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి తెలిపారు. కరప, రామకంచిరాజునగర్ కాలనీల్లో రూ.24 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. రూ. 10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్, ఎస్‌డీఎఫ్, 14వ ఆర్థిక సంఘం, ఎంపీ నిధులతో కలిపి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. పెద్ద ఎత్తున సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతోందని, వచ్చే ఏడాదికల్లా నూరుశాతం పూర్తి చేసి సీసీ డ్రైన్లపై దృష్టిసారిస్తామన్నారు. ఏదేమైనా వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గంలో అన్ని సమస్యలను పరిష్కరించి ప్రజల అభిమానాన్ని చూరగొంటామన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పిల్లి సత్తిబాబు, ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, కరప డీసీ చైర్మన్ కోటగిరి మహేంద్ర బాబు, సర్పంచ్‌లు పోలిశెట్టి తాతీలు, పంపన కన్నారావు, ఉప సర్పంచ్ ఆచంట నాగేశ్వరరావు, పేకేటి వెంకన్న, పులపకూర మహేష్, నీటి సంఘాల అధ్యక్షులు బండారు పెదరాంబాబు, నాగం బాబులు, మద్దూరి స్వామి, సుకుమార్, పాట్నీడి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి జేవీ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.


లక్ష కుంకుమార్చన నిర్వహిస్తున్న వేద పండితులు

దుర్గాదేవి ఆలయంలో లక్ష కుంకుమార్చన

కరప: శ్రావణమాసం సందర్భంగా స్థానిక దుర్గాదేవి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలువురు వేదపండితుల సమక్షంలో అమ్మవారికి విఘ్నేశ్వర పూజ, మహాన్యాసపూర్వక ఈశ్వర రుద్రాభిషేకం, దుర్గాభిషేకం, మండపార్చన, లక్ష కుంకుమార్చన, రుద్ర హోమం, దుర్గా హోమం, జ్యోతిర్లింగార్చన, సూర్య నమస్కారాలు, నీరాజన మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తిలను శాస్త్రోక్తంగా జరిపారు. గ్రామానికి చెందిన వందలాది మంది మహిళలు అమ్మవారిని దర్శించుకుని పూజలను తిలకించారు. ఆలయ అర్చకుడు కప్పగంతుల దుర్గాప్రసాద్, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు


దరఖాస్తుదారులను ఇంటర్వ్యూ చేస్తున్న ఎంపీడీవో భీమేశ్వరరావు, ఎస్‌బీఐ పెనుగుదురు బ్రాంచి మేనేజరు రంగారావు

కరప: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం కరప మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరిగాయి. పెనుగుదురు స్టేట్ బ్యాంకు పరిధిలోని గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులను అధికారులు ఇంటర్వ్యూచేశారు. దరఖాస్తుదారుడు పెట్టనున్న యూనిట్, ఆ యూనిట్ వల్ల నెలకు వచ్చే ఆదాయం తదితర అంశాలను చర్చించారు. పెనుగుదురు స్టేట్ బ్యాంకు పరిధిలో రుణాల కోసం 250 మంది ఓసీలు, 12 మంది ఎస్సీలు, 15 మంది బీసీలు దరఖాస్తు చేసుకున్నట్టు ఇన్‌చార్జి ఎంపీడీవో గుత్తుల భీమశంకరరావు తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, అర్హులైనవారందరికీ త్వరితగతిన రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. ఎస్‌బీఐ మేనేజరు తలాటం రంగారావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రరావు మాస్టారు సేవలు ఆదర్శనీయం

కరప ఎంఈవో బులికృష్ణవేణి

కరప: నక్కావారిపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ రామచంద్రపురం మండలం గణపతినగరం పాఠశాలకు బదిలీపై వెళ్లిన రాపర్తి వీరభద్రరావును గురువారం అధికారులు, సహచర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. మండల విద్యా శాఖాధికారిణి కొప్పుల బులి కృష్ణవేణి వీరభద్రరావు మాస్టారుకు శాలువా కప్పి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఎంతో నిబద్ధతతో పనిచేసే వీరభద్రరావు మాస్టారు అంటే అందరికీ ఎంతో అభిమానమన్నారు. ఆయన తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి ఉపాధ్యాయులందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం పెద్దలు వీరభద్రరావు మాస్టారుకి పుష్పగుచ్ఛాలందించి చేసిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు వడ్డి వెంకటేశ్వరరావు, కె.రవి కుమార్, గ్రామస్తులు సాదే వీర్రాఘవులు, జిల్లా శివకుమార్, అప్పారావు, పాపారావు, జగ్గారావు, కరప కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


వీరభద్రరావు మాస్టారుని సన్మానిస్తున్న ఎంఈవో బులికృష్ణవేణి, ఉపాధ్యాయులు

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	లై
శ్రీవీరేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
సత్య (నీలపల్లి)	జయ జానకి నాయక
దేవీమహల్(తాళ్లరేవు)	నేనే రాజు నేనే మంత్రి

యానాం సమాచారం



వినాయక చవితి ఉత్సవాలకు రాట ముహూర్తం

యానాం: పిల్లారాయ వీధిలోని పిళ్లయ్యార్ స్వామి (వినాయక) ఆలయంలో చవితి ఉత్సవాలకు నిర్వాహకులు శ్రీకారం చుట్టారు. ఈ నెల 25 నుంచి తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ఆలయంలో గురువారం రాట ముహూర్తం చేశారు. వేంకటేశ్వరస్వామి ఆలయ సముదాయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్ నేతృత్వంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయం బయట ప్రత్యేక పూజల అనంతరం చలువ పందిళ్లు వేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి కాదా వెంకటేశ్వరరావు, తుపాకుల ప్రసాదరావు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.


రాట పాతుతున్న కాపగంటి ఉమాశంకర్

నేటి నుంచి సెంటాక్ కౌన్సెలింగ్

యానాం: పుదుచ్చేరి సెంట్రలైజ్ అడ్మిషన్ కమిటీ (సెంటాక్) ద్వారా పలు వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి శుక్రవారం నుంచి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు కోఆర్డినేటర్ పీటీ రుద్రగౌడ తెలిపారు. సోమవారం నిర్వహించతలపెట్టిన మేనేజ్‌మెంట్, ఎన్ఆర్ఐ కోటాల కౌన్సెలింగ్‌ను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మికంగా వాయిదా వేశారు. పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలుగు, క్రిస్టియన్ మైనారిటీ వర్గాల అభ్యర్థులకు ర్యాంకు 1 నుంచి 1375 వరకు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి కౌన్సెలింగ్ జరుగుతుంది. 12 గంటల నుంచి ఆలిండియా కోటా ద్వారా నీట్‌లో 656 నుంచి 324 వరకు మార్కులు సాధించిన 1308 మందికి కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఇతర వివరాలకు అభ్యర్థులు సెంటాక్ వెబ్‌సైట్ చూడాలన్నారు.

ఏపీ మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

యానాం: దళితులను కించపరిచే విధంగా మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి సీహెచ్ ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలని రాజీ సంక్షేమ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.మనోజ్‌కుమార్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌నగర్‌లోని దీనపోషక సమాజంలో గురువారం జరిగిన సమావేశంలో ఈ అంశంపై చర్చించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గురించి అలా మాట్లాడడం సరికాదన్నారు. ఇటువంటి వారు ప్రజాప్రతినిధులుగా ఉండటం దేశానికి సిగ్గుచేటన్నారు. తక్షణం మంత్రిని బర్తరఫ్ చేసి ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. సమావేశంలో స్టూడెంట్స్ అసోసియేషన్ కన్వీనర్ టి.కళ్యాణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

దరియాలతిప్పలో వ్యక్తి ఆత్మహత్య

యానాం: యానాం శివారు దరియాలతిప్పలో ఒక వ్యక్తి మనస్తాపంతో వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... దరియాలతిప్ప గ్రామానికి చెందిన రొక్కం చంటిబాబు (36)కు 11 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. భార్య కువైట్‌లో ఉంటోంది. ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. ఆర్థికపరమైన అంశాలకు సంబంధించి గురువారం ఉదయం భార్యతో ఫోన్‌లో వాగ్వాదానికి దిగాడు. అనంతరం ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకున్నాడు. దీనిని గమనించిన తల్లి అరుపులు, కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వారు వచ్చి తలుపులు బద్దలుకొట్టారు. అప్పటికే చంటిబాబు మృతి చెందాడు. ఈ మేరకు ఎస్ఐ కట్ట సుబ్బరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నిరుద్యోగులకు ఉపాధి

ఆత్రేయపురం: నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు ఎంపీపీ వాకలపూడి వెంకట కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం ఆత్రేయపురం డీసీసీబీ బ్రాంచి కార్యాలయంలో కాపు కార్పొరేషన్ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తులను పరిశీలించి అర్హులైన నిరుపేదలకు బ్యాంకుల సహకారంతో రుణాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఎంపీడీవో జేఏ ఝాన్సీ, బ్రాంచి మేనేజర్ క్రాంతి కృష్ణ, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



వెంకన్న హుండీ ఆదాయం రూ.21.43లక్షలు

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకలను గురువారం లెక్కింపు నిర్వహించారు. తనిఖీదారులు సీహెచ్ ఉదయబాబు నాయుడు, రాజమహేంద్రవరం ఈవో పీటీవీవీ సత్యనారాయణమూర్తి, పర్యవేక్షణలో కానుకలను లెక్కించారు. 32రోజులకు రూ.21, 43,904లు ఆదాయం లభించింది. బంగారం ఆరు గ్రాముల 500మిల్లీగ్రాములు, వెండి 73గ్రాములు భక్తులద్వారా స్వామివారికి ఆదాయం లభించినట్టు చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులు వేగేశ్న లక్ష్మీపతిరాజు, ఏపుగంటి వెంకన్న, పీపీ రాజగోపాల్, తూము వెంకట్రావు పాల్గొన్నారు.



వెంకన్నకు బంగారు ఉత్తర జంధ్యాల బహూకరణ

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వర స్వామికి బంగారు ఉత్తర జంధ్యాలు బహూకరించారు. భీమవరానికి చెందిన అల్లూరి మురళీ కృష్ణంరాజు దంపతులు స్వామి వారికి బంగారంతో ఉత్తర జంధ్యాలు తయారు చేయించారు. గురువారం స్వామివారికి సమర్పించారు. ఆలయచైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజుల చేతులమీదుగా స్వామివారికి సమర్పించారు.

పేదలకు దుస్తుల పంపిణీ

రావులపాలెం రూరల్: రావులపాలెం ఉపసర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డి పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. ఆయనకు పలువురు పార్టీ నాయకులు, పంచాయతీ సిబ్బంది పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



రావులపాలెంలో పేదలకు దుస్తులు, పండ్లు పంచుతున్న ఉపసర్పంచ్

• సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	లై
అక్షర-2	ఆనందోబ్రహ్మ
పద్మశ్రీ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

కేదార్లంక కూరగాయల యార్డును సందర్శించిన కలెక్టర్

హైకోర్టు ఆదేశాల మేరకు పరిశీలన

కొత్తపేట: కొత్తపేట-కేదార్లంక సమీపంలోని కూరగాయల యార్డును గురువారం కలెక్టర్ కార్తికేయ మిశ్రా సందర్శించారు. హైకోర్టు ఆదేశాల మేరకు యార్డు నిర్మాణం తదితర అంశాలను ఆయన పరిశీలించారు. కొత్తపేట-కేదార్లంకలో రైతుల సౌకర్యార్థం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో అప్పటి కలెక్టర్ హెచ్.అరుణ్‌కుమార్ మంజూరు చేసిన వినూత్న నిధులతో కూరగాయల యార్డును ఆర్అండ్‌బీ స్థలంలో నిర్మించారు. అయితే దీనికి ఆనుకుని ఉన్న స్థల యజమాని ఈ యార్డును ఇక్కడ నిర్మించవద్దంటూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ లోపుగా నిర్మాణం పూర్తిచేసి ప్రజాప్రతినిధుల ఆధ్వ ర్యంలో ప్రారంభం చేయడం గతేడాది జరిగిపోయింది. అయితే దీని నిర్మాణంతో కేదార్లంకవాసులు, రైతులు వెళ్లడానికి చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, యార్డు నిర్మాణం ఆర్అండ్‌బీ రోడ్డుకు దగ్గరలో నిర్మించారని, తద్వారా పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ నిర్మాణం చట్టవిరుద్ధమంటూ హైకోర్టును ఆశ్రయించారు. ఈమేరకు హైకోర్టు ప్రస్తుతం ఉన్న కలెక్టర్‌ను స్వయంగా పరిశీలించి అక్కడ ఉన్న పరిస్థితులను కోర్టు దృష్టికి తీసుకురావాలని ఆదేశించడంతో ప్రస్తుత జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఈ యార్డును సందర్శించి ఆర్అండ్‌బీ స్థలాన్ని పరిశీలించారు. ఉద్యాన శాఖా ధికారులు, రెవెన్యూ అధికారులు, ఆర్అండ్‌బీ అధికారులు కలెక్టర్‌కు వాస్తవ పరిస్థితిని వివరించారు. ఈ మేరకు నివేదిక కోర్టు దృష్టికి తీసుకువెళ్లనున్నారు. కార్యక్రమానికి యార్డును వినియోగించుకుంటున్న రైతులు కూడా వారి సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో గణేష్ కుమార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మల్లిఖార్జున, ఆర్డీవో జి.గణేష్‌కుమార్, ఉద్యానవనశాఖ ఏడీ సీహెచ్ శ్రీనివాసులు, ఉద్యానవనశాఖ అధికారి బబిత, తహసీల్దార్ ఎన్.శ్రీధర్, ఎంపీడీవో పి.వీణాదేవి, ఆర్అండ్‌బీ అధికారులు, నాయకులు రంకిరెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



స్థలవివాదంపై కలెక్టర్ మిశ్రాకు వివరాలు తెలియజేస్తున్న అధికారులు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

కొత్తపేట: కాపు, ఎస్సీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి.వీణాదేవి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మండల కమిటీ పర్యవేక్షణలో సాగిన ఈ ఇంటర్వ్యూలో ఆంధ్రా బ్యాంకు, ఎస్‌బీఐ, చైతన్య గోదావరి బ్యాంకులకు సంబంధించి ఇంట ర్వ్యూలు నిర్వహించారు. కాపు కార్పొరేషన్‌కు సంబంధించి 677మందికిగాను 503మంది, బీసీ కార్పొరేషన్‌కు సంబంధించి 127మందికి 88మంది, ఎస్సీ 69కు 53మంది, ఎస్టీ, మైనారిటీకి సంబంధించి 16మందికి ఏడు గురు హాజరైనట్టు ఎంపీడీవో పి.వీణాదేవి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి అనంతకుమారి, జడ్పీటీసీ ధర్నాల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీను, రెడ్డి మోహన్, బండారు వెంకటసత్తిబాబు, కడియం భాస్కర్, ఈవోపీఆర్డీ ఓవీవీ సత్యనారాయణ తదితరులున్నారు.

సత్యనారాయణను పరామర్శించిన బండారు

ఆలమూరు: మాతృ వియోగంతో ఉన్న చిన్నకారుల యాజమాన్యుల సంఘం అధ్యక్షుడు టి.సత్యనారాయణను గురువారం ఆలమూరులో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. నాయకులు ఈదల రాంబాబు, సలాది నాగేశ్వరరావు, మానేపల్లి శ్రీనివాస్ తదితరులు పరామర్శించారు.

రైతులకు బ్యాలెట్ బాక్స్ పరీక్ష

-వ్యవసాయాధికారులు వినూత్న ప్రయోగం

ఆలమూరు రైతులలో వ్యవసాయ పరిజ్ఞానాన్ని పరీక్షించేందుకు వ్యవసాయాధికారులు వినూత్న ప్రయోగం ఆలమూరులో నిర్వహించారు. వ్యవసాయాధికారి కెవీఎస్.రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో పినపళ్లలో పొలంబడి గురువారం నిర్వహించారు. రైతులకు వ్యవసాయంలో వారికి ఉన్న పరిజ్ఞానంపై బ్యాలెట్‌బాక్స్ ద్వారా పరీక్షను నిర్వహించారు. 30మంది రైతులు పాల్గొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంపై అవగాహన పెంచడానికి బ్యాలెట్ పరీక్ష నిర్వహించినట్టు వ్యవసాయాధికారి కె.రమేష్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తణాధికారి సీహెచ్.భవనేశ్వరి, బి.మనోహర్, పి.శ్రీలక్ష్మి, దుర్గాప్రసాద్, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.



రైతులకు పరిజ్ఞాన పరీక్ష నిర్వహిస్తున్న ఏవో



గోపాలపురంలో వినూత్నంగా నిరసన తెలుపుతున్న నాయకులు

రిజర్వేషన్ కల్పించేవరకు పోరాడతాం

రావులపాలెం రూరల్: కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించేవరకు కాపు పోరాట ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం అడుగుజాడల్లో పోరాడతామని కాపుసంఘ నాయకులు అన్నారు. మండల పరిధిలోని గోపాలపురంలో ముద్రగడకు మద్దతుగా కాపు నాయకులు కొబ్బరికాయలు ఒలుస్తూ నిరసన ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చాలంటూ శాంతియుత పాదయాత్ర చేపట్టిన ముద్రగడను అడ్డుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు కలిగించినా రిజర్వేషన్ కల్పించే వరకు ఉద్యమం ఆపేది లేదన్నారు.



చంద్రన్నబీమా నగదుపంపిణీ చేస్తున్న దృశ్యం

చంద్రన్న బీమా నగదు పంపిణీ

రావులపాలెం రూరల్: ముమ్మిడివరప్పాడుకు చెందిన ఆకుల దేవి మృతిచెందడంతో చంద్రన్నబీమా ద్వారా మంజూరైన నగదును ఆమె భర్తకు అందజేశారు. గురువారం గ్రామానికి చెందిన ఆకుల దేవి మృతి చెందింది. దీంతో చంద్రన్నబీమా ద్వారా అందిన రూ.5వేలు సర్పంచ్ నిచ్చెనకోళ్ల వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ ఇరగవరపు రాజమోహనరావు, కేవీవీ సత్యనారాయణ మృతురాలి భర్త త్రిమూర్తులుకు అందజేశారు. కార్యక్రమంలో బీమామిత్ర రామలక్ష్మి, యానిమేటర్ కాప రాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

డిజిటల్ క్లాస్ రూమ్‌కు విరాళం

ఆలమూరు: ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారం జడ్పీ హైస్కూల్‌లో రూ.లక్ష వ్యయంతో డిజిటల్ క్లాస్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. జడ్పీ హైస్కూల్స్‌లో డిజిటల్‌క్లాసు రూమ్‌లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి మూలస్థానం గ్రామానికి చెందిన వెత్సా వీరవెంకట్రాజు రూ.లక్ష విరాళం అందించారు. డిజిటల్‌క్లాసు రూమ్‌ను గురువారం వెత్సా సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇనపకోళ్ల కనక శ్రీనివాస్, ఇనపకోళ్ల రామకృష్ణ, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు వరలక్ష్మి పూజలు

ఆలమూరు: ఈనెల 18న సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఆల మూరు జనార్దన స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్.సుబ్బారావు తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ఎటువంటి రుసుం చెల్లించనవరం లేదన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఆత్రేయపురం: ప్రసిద్ధి గాంచిన షిరిడీ సాయినాధుని మందిరాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్రేయపురం, ర్యాలి, వెలిచేరులో బాబా మందిరాలు భక్తజనంతో కిటకిటలాడాయి. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఏర్పాట్లు నిర్వ హించారు.



ఉపాధి సిబ్బందితో సమీక్షిస్తున్న ఏపీవో

ఉపాధి పనులు వేగవంతం చేయాలి

ఆత్రేయపురం: ఉపాధి హామీ పనులు వేగవంతంగా చేపట్టాలని ఏపీవో సత్యవతి పేర్కొన్నారు. గురువారం స్త్రీశక్తి భవనంలో ఉపాధి సిబ్బందితో ఆమె సమీక్షించారు. ఓడీఎఫ్ గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. ఉపాధి ద్వారా 143 మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందని, ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో సాంకేతిక ఇంజనీర్ సాగర్, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు దాతల సహకారం

ఆత్రేయపురం: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దాతలు సహాయ సహకారాలు అందజేస్తున్నారు. గురువారం రాజవరం ప్రాథమిక పాఠశాలలో గారపాటి సత్యనారాయణ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. అయ్యంగారి పట్టాభిరామయ్య విద్యార్థులకు ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు. హెచ్ఎం పీడీవీ సత్యనారాయణ, మట్టా స్వరూపారాణి, గరికపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

ఆలమూరు: ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికకు ఆలమూరు మండలం మడికి ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఇంట ర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో నాతి బుజ్జి, ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి, జడ్పీటీసీ సభ్యులు దండంగి మమత, సర్పంచ్ గుత్తుల సీతామహాలక్ష్మి, జన్మభూమి కమిటీ సభ్యులు రాయుడు సూరిబాబు, దండంగి రామారావు, బ్యాంక్ అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు జరిగాయి.



గ్రామాల్లో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్

కపిలేశ్వరపురం: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ అందజేశారు. ఈ సందర్భంగా వాకతిప్ప పీహెచ్‌సీ పరిధిలోని టేకి అంగన్‌వాడీ కేంద్రాల్లో, అచ్యుతాపురం పీహెచ్‌సీ పరిధిలోని కాలేరు, నల్లూరు, వెదురుమూడి, వడ్లమూరు, నేలటూరు గ్రామాల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. వ్యాక్సిన్ వల్ల కలిగే ప్రయోజనాలు, రోగ నివారణ, తదితర అంశాలను వివరించారు. కార్యక్రమాల్లో అచ్యుతాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి కె. శివరంజనీ, వాకతిప్ప ఎంపీహెచ్‌ఈవో జె. మల్లికార్జునుడు, కార్యదర్శులు కరుణ, లక్ష్మీ, యు. వీర్రాజు, వైద్య, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపటి వరకు 'అందరికీ ఇళ్లు' డీడీల చెల్లింపు గడువు

మండపేట: ఆల్ ఫర్ హౌసింగ్‌లో లబ్ధిదారులు ప్రభుత్వానికి డీడీలు చెల్లించేందుకు గడువును ఈ నెల 19 వరకు పెంచినట్టు కమిషనర్ వీ.వీ.కన్యాకుమారి తెలిపారు. వేగుళ్ల వీర్రాజునగర్‌లో నిర్మించే ఇళ్ల పథకంలో భాగంగా రెండో విడత లబ్ధిదారులు కూడా డీడీలు ఇవ్వాలని కోరారు. తొలి విడతలో 4064 ఇళ్లు, రెండో విడత 2212 ఇళ్లు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. తొలివిడత జాబితాలో 2800 మంది డీడీ చెల్లించారన్నారు. ఎవరైతే డీడీలు చెల్లిస్తారో వారికే ఇళ్లు కేటాయిస్తారని కమిషనర్ తెలిపారు. డీడీలను మున్సిపల్ కమిషనర్ మండపేట పేరును తీసి కార్యాలయంలో ఈ నెల 19కల్లా అందించాలని ఆమె కోరారు. లబ్ధిదారుడికి కేటాయించిన ప్లాట్ నెం, ఆధార్‌కార్డు, ఫోన్ నెంబరు ఇవ్వాలన్నారు.



మట్టి విగ్రహాలపై అవగాహన కల్పిస్తున్న చిత్రం

పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ

రాయవరం: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని కోరుతూ గురువారం మాచవరం బ్రిలియంట్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కరస్పాండెంట్ షాజీ జయరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం సంధ్యారాణి మాట్లాడుతూ రసాయనాలు పూసిన, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహాలను నీటిలోని నిమజ్జనం చేయడంవల్ల జలచరాల మనుగడకు ముప్పు ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర, నల్లూరు ఉన్నత పాఠశాలల్లో గురువారం యోగాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గాజువాకకు చెందిన సిద్ధార్థ పిరమిడ్ ధ్యానమందిరం శిక్షకురాలు మంజులత విద్యార్థులకు యోగా ప్రాముఖ్యం, వాటి ప్రయోజనం, తదితర అంశాలపై వివరించారు. ధ్యాన సాధన ద్వారా పొందే ఫలితాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సూరంపూడి సత్యనారాయణ, అంగర ఉన్నత పాఠశాల హెచ్ఎం కె. ఆనందరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



శాఖల ప్రగతిని అధికారులు వివరించాలి: ఎంపీపీ

కపిలేశ్వరపురం: అధికారులు తమ శాఖల ప్రగతిని ప్రజాప్రతినిధులకు క్షుణ్ణంగా వివరించాలని ఎంపీపీ కాద వెంకట రాంబాబు అన్నారు. కపిలేశ్వరపురం మండల సమావేశం గురువారం ఆయన అధ్యక్షతన జరిగింది. ప్రత్యేకాధికారి టీవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో శాఖల వారీ సమీక్ష జరిగింది. తుపాను కు దెబ్బతిన్న పంటల పరిస్థితులపై ఉద్యానవనశాఖ అధికారులను ఎంపీపీ ప్రశ్నించగా వివరాలను నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపినట్టు తెలిపారు. ప్రతీ మధ్యంషాపు వద్ద ఎమ్మార్పీ ధరల లిస్టు పెట్టాలని లేకుంటే సంబంధిత శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తున్నట్టు తెలిపారు. అంగర ఎంపీటీసీ సూరంపూడి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్ని శాఖల అధికారులు ఎంత మంది సమావేశానికి హాజరవుతున్నారో తెలపాలని సమావేశానికి రాని వారి వివరాలు నమోదు చేయాలన్నారు. గ్రామాల్లోని విద్యుత్ సమస్యలను వాకతిప్ప, నేలటూరు ఎంపీటీసీలు కడలి గోవిందరాజు, పంచగట్ల సోమేశ్వరావు ఆ శాఖ ఏఈ దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఐసీడీఎస్ సీడీపీవో బి. విజయశ్రీ మాట్లాడుతూ అన్న అమృతహస్తం పథకం ద్వారా బాలింతలకు అందిస్తున్న బియ్యం, ఆయిల్, పాలు మార్చాలని కోరుతున్నారని ఇందుకోసం పాత బియ్యం సరఫరా చేయాలంటూ తహసీల్దార్‌కు వివరించినట్టు తెలిపారు. దీనిపై అద్దంకివారి లంక సర్పంచ్ గొలకోటి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఈ పథకం ఆమోదయోగ్యంగా లేదని, బాలింతలు ఈ ఫుడ్ తినేందుకు ముందుకు రావడంలేదన్నారు. ఏవో పి. సురేష్ మాట్లాడుతూ నియోజకవర్గానికి 41 పెద్ద ట్రాక్టర్లు, మండలానికి 31 పవర్‌టిల్లర్స్ వచ్చాయన్నారు. పెద్ద ట్రాక్టర్లకు సబ్సిడీ రూ.లక్షా50వేలు పోను మిగిలింది రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. పవర్‌టిల్లర్స్‌కు ఓసీలకు 50శాతం, ఎస్సీ, బీసీలకు 70శాతం సబ్సిడీ ఉన్నప్పటికీ మొత్తం కట్టాల్సి ఉంటుందన్నారు. నీటి పారుదల శాఖ ఏఈ శివకుమార్ మాట్లాడుతూ నీరు-చెట్టు పథకంలో భాగంగా ఈ ఏడాది తాతపూడి నీటి సంఘం పరిధిలో రూ.72 లక్షలతో రెండు పర్కులు, అంగర నీటి సంఘం పరిధిలో రూ.18 లక్షలతో 10 పర్కులు పూర్తి చేశామన్నారు. క్వాలిటీ కంట్రోల్ మినహా తాతపూడి బ్రిడ్జి పనులు పూర్తయ్యాయని వచ్చే నెలలో బిడ్జిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. వెలుగు ఏపీఎం సన్నిబాబు మాట్లాడుతూ చంద్రన్నబీమా పథకంలో 97 క్లెయిలు నమోదు చేశామని, వాటిలో ఎనిమిదింటికి బీమా సొమ్ము చెల్లించామన్నారు. చంద్రన్న బీమా పథకం రెన్యువల్‌కు వచ్చే సెప్టెంబర్ 2 వరకు గడువు ఉందని ఈనెలాఖరులోగా సిబ్బంది ఇంటింటికీ తిరిగి నమోదు చేస్తారని ఇందు కోసం రూ.15 చెల్లించి నమోదు చేసుకోవాలని కోరారు. అంగర పీహెచ్‌సీ పరిధిలో 4,257 మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయాల్సి ఉండగా 3,812 మందికి వ్యాక్సిన్ వేసినట్టు వైద్యాధికారి రాకేష్ చౌదరి తెలిపారు. వాకతిప్ప పీహెచ్‌సీ పరిధిలో 3,376 మందికి 2,436 మందికి వ్యాక్సిన్ వేసినట్టు ఎంపీహెచ్ఈఎస్ జె. మల్లికార్జునుడు తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ కేపీ నరసింహులు, ఎంఈవో కె. తాతారావు, మండల పరిషత్ సూపరింటెండెంట్ ప్రతాప్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రాంబాబు

మంత్రి ఆదినారాయణ రెడ్డిపై ఎమ్మార్పీఎస్ ఫిర్యాదు

మండపేట: దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం మండపేటలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బుంగా సంజయ్ మాదిగ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దళితును అవమానించిన మంత్రిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. నారాయణరెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అంతకుముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీగా స్టేషన్‌కు చేరుకున్నారు. వర్గీకరణకు ఆటంకం కల్పిస్తున్న సీఎంకు 2019 ఎన్నికలలో దళితులు తగిన బుద్ధి చెబుతామన్నారు. కార్యక్రమంలో దళిత సంఘనాయకులు మందపల్లి సంజయ్, చంద్రమళ్ల సత్యం, బొచ్చా ప్రసాద్, ఆకుమర్తి సుభాష్, బుంగా సునీల్‌దత్, బుంగా ఏసు, రాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



ఫిర్యాదు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

దళిత జాతిని అవహేళన చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కపిలేశ్వరపురం: దళితజాతిని అవహేళన చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదే ప్రసాదరావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ల పూర్తయినా ఇప్పటికీ దళితులు వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ఆదినారాయణ రెడ్డి తీరును ఆయన ఖండించారు. దళిత జాతి ఉద్ధరణకు కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నానని, లెక్కలు చెబుతూనే దళితజాతి ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తూ మాట్లాడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో నాయకులు ఎం. మధుసూదనరావు, డీఆర్ అంబేడ్కర్, పి. కృష్ణకిషోర్, బి. ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.



రాయవరంలో వెంకన్న కల్యాణం

రాయవరం: రాయవరం శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం స్వామివారి నక్షత్ర కల్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం మృగశిర నక్షత్రం పురస్కరించుకుని భక్తసంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో పురోహితులు అంగర బాబు నేతృత్వంలో తొలుత స్వామికి ప్రత్యేకాభిషేకాలు, సుప్రభాతసేవ, అర్చనలు తిరుమంజం నిర్వహించారు. కల్యాణ కార్యక్రమంలో భాగంగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మాంగల్య పూజ, మధుపర్కసమర్పణ అనంతరం స్వామి, అమ్మవార్ల దివ్యకాంతికల్యాణం వైభవంగా నిర్వహించారు. సుమారు 200మంది జంటలు కల్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దింటి శేషాచార్యులు, పెద్దింటి కృష్ణామాచార్యులు, ఎ.ఆర్‌డీ భట్టాచార్యులు, పి.రామకృష్ణమాచార్యులు, అంగర జనార్దన్, భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ల

ఒకటి నుంచి 'ఇంటింటా తెలుగుదేశం'

మండపేట: నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం గురువారం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ల అధ్యక్షతన జరిగింది. వేగుళ్ల మాట్లాడుతూ వచ్చే నెల 1 నుంచి ప్రారంభమయ్యే ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. కాకినాడ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడి తమ బంధువులు టీడీపీకే ఓటు వేసేలా ఇక్కడ వారంతా పనిచేయాలని కోరారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వల్లూరి నారాయణరావు, జిల్లాగ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ చుండ్రుశ్రీవరప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు వి.సాయికుమార్‌బాబు, మండపేట, కపిలేశ్వరపురం ఎంపీపీలు గోసాల సుజాతప్రసాద్, కాదా వెంకటరాంబాబు, మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు యరగతపు బాబ్జి, కొవ్వూరి రాజగోపాల్‌రెడ్డి, కాదా ప్రభాకరరావు, పట్టణాధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర మార్కెట్ ప్రాథమిక పాఠశాలలో 1996-97 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు 5వ తరగతి విద్యార్థులకు గురువారం ప్రతిభా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు చదువు, ఆటపాటల్లో ముందుండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు మెండి వీరన్నబాబు, యానాల సుబ్బారావు, వెలిదిండి వెంకట సూర్యనారాయణ, టి. నాగేశ్వర్రావు, యర్రంశెట్టి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏపీడబ్ల్యుజే వ్యవస్థాపక దినోత్సవం

మండపేట: పట్టణంలో గురువారం ఏపీడబ్ల్యుజే వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రామచంద్రపురం డివిజన్ అధ్యక్షుడు టి.రామకృష్ణ ఆధ్వర్యంలో పాత్రికేయులంతా ట్రావెల్స్‌బంగ్లా వద్ద వజ్రోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీడబ్ల్యుజే పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్‌హుస్సేన్ మాట్లాడుతూ మండపేటలో ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి యూనియన్ కృషి చేస్తోందన్నారు. అనంతరం అంధుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, మిఠాయిలను పంచారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎల్రక్టానిక్ మీడియా అధ్యక్షుడు యార్లగడ్డ ప్రసాద్, మేముసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు యిమ్మిడిశెట్టి నాగభూషణం, ఆటో యూనియన్ అధ్యక్షుడు బొచ్చాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న ఏపీడబ్ల్యుజే నాయకులు

● సినిమా గైడ్

మండపేట	
సత్యశ్రీ	లై
రాజరత్న	జయ జానకి నాయక
రాజరత్న మినీ	లై
అంబికా	జయ జానకి నాయక
సప్తగిరి	నేనే రాజు నేనే మంత్రి
సప్తగిరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
కృష్ణ	...
విజయమహల్	ఫిదా
కపిలేశ్వరపురం	
అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై

అనాథ పిల్లలకు సాయం అందజేత

ఐ.పోలవరం: టి.కొత్తపల్లి బెనెట్ చారిటబుల్ ట్రస్టుకు చెందిన అనాథ పిల్లలకు రవి జూనియర్ కళాశాల విద్యార్థులు సాయం అందించారు. అనాథ పిల్లలకు బియ్యం, దుస్తులు, వంటసామగ్రి అందజేసినట్టు సంస్థ డైరెక్టర్ మణికుమార్ తెలిపారు. ట్రస్టు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అనాథ పిల్లలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ట్రస్టు నడుపుతున్నట్టు తెలిపారు. ట్రస్టుకు సంబంధించి అనాథలకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

ముమ్మిడివరం: కార్పొరేషన్ రుణాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నవారికి గురువారం ముమ్మిడివరం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో 16 గ్రామపంచాయతీలకు సంబంధించి కాపు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ముమ్మిడివరం ఆంధ్రాబ్యాంకుకు 379మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీటికి సంబంధించి 231మంది అభ్యర్థులు హాజరుకాగా, వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ఎన్ ప్రసాద్, ఎంపీడీవో డి.రాంబాబు, జడ్పీటీసీ సభ్యుడు శీలం సత్యనారాయణ మాట్లాడుతూ రుణాలు పొందిన అభ్యర్థులు ఆయా యూనిట్లను నెల కొల్పి ఆర్థికాభివృద్ధిని సాధించడం ద్వారా ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని సూచించారు. ఇంటర్వ్యూలలో ఆంధ్రాబ్యాంకు మేనేజర్ బి.బాపూజీ, గుత్తుల లీలావతి, బొంతు నాగరాజు, టీఎస్‌బీ నారాయణ, అర్థాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సూటి ఎరువులతో సేద్యపు వ్యయం ఆదా



అన్నంపల్లిలో వరిపొలాలను పరిశీలిస్తున్న ఏరువాక శాస్త్రవేత్తలు ప్రవీణ, నందకిశోర్

ముమ్మిడివరం: వరి సాగులో సూటి ఎరువులను వినియోగించడం ద్వారా సేద్యపు వ్యయాన్ని ఆదా చేసుకోవచ్చునని ఏరువాక శాస్త్రవేత్త టీఎల్ఆర్‌జే ప్రవీణ రైతులకు సూచించారు. శాస్త్రవేత్తలు ప్రవీణ, ఎం.నందకిశోర్, వ్యవసాయాధికారుల బృందం గురువారం మండలంలోని అన్నంపల్లి, గాడిలంక గ్రామాల్లోని చిరుసంచుల ప్రదర్శనా క్షేత్రాన్ని పరిశీలించారు. వరి సాగులో కాంప్లెక్స్ ఎరువులకు బదులుగా ఎకరాకు 25 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ సూటి ఎరువులను వేసుకోవాలన్నారు. ఎరువులు వేసిన మరుసటి రోజున కలుపు తీయించడం మంచిదన్నారు. మనుషుల ద్వారా కలుపు తీయడం వల్ల మొక్క వేరు వ్యవస్థ కదిలి వేసిన ఎరువును మొక్క పూర్తిగా తీసుకుంటుందన్నారు. నాట్లు వేసిన మొదటి 45రోజుల్లో చీడపీడల ప్రభావం అంతగా ఉండదన్నారు. క్రిమిసంహారక మందులకు బదులుగా వేపనూనె, పంచగవ్యం వంటి ప్రకృతి సహజమైన కీటక నాశనాలను వాడటం వల్ల రైతులకు ఖర్చు తగ్గి అధిక దిగుబడులు పొందగలుగుతారన్నారు. వరి నాట్లను సంప్రదాయ పద్ధతిలో కాకుండా యాంత్రీకరణ విధానంలో వేయడం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. చిరుసంచుల ప్రదర్శనాక్షేత్రంలో రైతులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్, పిండి లక్ష్మణమూర్తిలు సాగుచేసిన ఎంటీయూ-1229, ఎంటీయూ-1226, ఎంటీయూ-1210 రకాలను వారు పరిశీలించారు. ఈవరి రకాలు ఖరీఫ్‌లో ముంపును తట్టుకుని ఎకరాకు 30నుంచి 35బస్తాల వరకు దిగుబడి ఇస్తాయన్నారు. బ్యాక్టీరియా, ఎండాకు తెగులును తట్టుకుని మంచి దిగుబడులు ఇస్తాయన్నారు. వీరి వెంట ఏవో వై.మధుకుమార్, ఏఈవోలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

స్వయంశక్తితో ఎదిగి ఉపాధి కల్పించాలి: ఎంపీడీవో



లబ్దిదారుల నుద్దేశించి ప్రసంగిస్తున్న ఎంపీడీవో చినబాబు

తాళ్లరేవు: ప్రభుత్వ ఉద్యోగం రాకపోయినప్పటికీ నిరుత్సాహ పడకుండా ప్రతీఒక్కరూ స్వయంశక్తిగా ఎదిగి మరికొందరికి ఉపాధి కల్పించేందుకు ప్రయత్నించాలని ఎంపీడీవో సీహెచ్.చినబాబు నిరుద్యోగులకు సూచించారు. గురువారం తాళ్లరేవు ఆంధ్రాబ్యాంకు పరిధిలోని పోలేకుర్రు, నీలపల్లి, జార్జీపేట, తాళ్లరేవు గ్రామాల నిరుద్యోగులకు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు టేకుమూడి అనంతలక్ష్మి అధ్యక్షతన ఎస్సీఎస్టీ, బీసీ, ఓసీ, క్రిస్టియన్, మైనార్టీ కార్పొరేషన్ల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ప్రభుత్వం నుంచి కోటి 25లక్షలు సబ్సిడీ రాగా 456మంది లబ్ధిదారులు బ్యాంకు రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఆంధ్రాబ్యాంకు మేనేజర్ జి.ఎస్.ప్రశాంతకుమార్ మాట్లాడుతూ బ్యాంకు రుణాలు తీసుకున్న లబ్ధిదారులు సకాలంలో చెల్లించకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎటువంటి రాజీలు లేవన్నారు. రుణాలకు సంబంధించిన నిబంధనలు, పద్ధతులపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్డీవో వి.నరేష్, ఈవోపీఆర్డీ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు పొన్నమండ రామలక్ష్మి, సర్పంచ్‌లు వాసంశెట్టి శ్రీనివాస్, మొండి హరిచిన్నారావు, టీడీపీ మండలాధ్యక్షుడు దున్నా సత్యనారాయణ, ఎంపీటీసీ పులపకూర అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

దళితుల వ్యతిరేకి టీడీపీ ప్రభుత్వం

మండల దళిత సంఘం విమర్శ

తాళ్లరేవు: తెలుగుదేశం ప్రభుత్వం దళితులకు వ్యతిరేకంగా పనిచేస్తుందని మండల దళితసంఘం ఉపాధ్యక్షుడు జక్కుల మోహన్‌కుమార్ ఆరోపించారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవనం వద్ద దళిత సంఘం కార్యవర్గం అత్యవసర సమావేశం దడాల జగదీశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మోహన్‌కుమార్ మాట్లాడుతూ దళితుడుగా ఎవరూ పుట్టాలనికోరని గతంలో ముఖ్యమంత్రే అవమానపరచారని, ప్రస్తుతం మంత్రి సభ్యుడు ఆదినారాయణరెడ్డి మరోసారి దళితులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం అన్యాయమన్నారు. దళితులను అవమాన పరచేలా మట్లాడిన మంత్రిని ప్రభుత్వం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు కాపూరి సత్యనారాయణ, గోడి భాస్కరరావు, ఎం.తనుకురాజు, నల్లి బాలకృష్ణ, ముర్రే బాలకృష్ణ పాల్గొన్నారు.

కేశనకుర్రుపాలెంలో విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్



కేశనకుర్రుపాలెంలో ఎంఆర్ వ్యాక్సిన్ ప్రారంభిస్తున్న ఇందుకూరి పద్మ

ఐ.పోలవరం: పిల్లలను ప్రాణాంతక వ్యాధుల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వం చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం గురువారం కేశనకుర్రు గ్రామంలో జరిగింది. కేశనకుర్రు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ ఇందుకూరి పద్మ ప్రారంభించారు. ఈసందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారిణి జి.స్వాతి పర్యవేక్షణలో జడ్పీ పాఠశాల విద్యార్థులకు, ఎంపీ పాఠశాల విద్యార్థులకు, ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులకు, అంగన్‌వాడీ పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఇందుకూరి కేశవరామరాజు, ఎంపీహెచ్ఈవో జి.ఈశ్వరుడు, వైద్యారోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట



కాట్రేనికోనలో ఎస్సీ కార్పొరేషన్ సమకూర్చిన ఆటోను లబ్ధిదారునికి అందిస్తున్న జడ్పీటీసీ నాగిడి నాగేశ్వరరావు

కాట్రేనికోన: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో టీడీపీ ప్రభుత్వం బడ్జెట్‌లో పెద్ద పీట వేసిందని జడ్పీటీసీ సభ్యుడు నాగిడి నాగేశ్వరరావు అన్నారు. గురువారం కాట్రేనికోనలో ఆయన ఎస్సీ కార్పొరేషన్ సమకూర్చిన ఆటోను స్థానిక చిలకమ్మచెరువుకు చెందిన లబ్ధిదారుడు కాశినానికి అందించారు. జడ్పీటీసీ నాగేశ్వరరావు మాట్లాడుతూ రూ.2.25 లక్షల విలువైన ఆటోను 50 శాతం సబ్సిడీపై ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్నట్టు తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకుని తమ జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాశి పరివాజ్‌కుమార్, పెనుమల్ల ఎంపీటీసీ చీకురుమిల్లి చక్రధరరావు, ఎయిమ్స్ డైరెక్టర్ వనచర్ల నాగేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి జంగా శ్రీనివాస్, మండల బీసీ సెల్ నాయకుడు బొక్కా చిన్న పాల్గొన్నారు.

నేడు టీడీపీ మండల కార్యకర్తల సమావేశం

తాళ్లరేవు: తాళ్లరేవు లయన్స్‌క్లబ్‌లో టీడీపీ మండల కార్యకర్తల సమావేశం శుక్రవారం ఉదయం 10గంటలకు పార్టీ మండల అధ్యక్షుడు దున్నా సత్యనారాయణ అధ్యక్షతన జరగనున్నట్లు మండల ప్రధాన కార్యదర్శి వాడ్రేవు వీరబాబు గురువారం తెలిపారు. మండలంలోని టీడీపీ ప్రజాప్రతినిధులు, టీడీపీ సీనియర్ నాయకులు, గ్రామకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

పి.గన్నవరం రూరల్: ప్రతిరైతు విధిగా సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలని ఏడీ బి.నాగకుమార్ పేర్కొన్నారు. బెల్లంపూడి చీకరమిల్లి బాలరాజు రైతుక్షేత్రంలో సర్పంచ్ చీకరమిల్లి శ్యామ్ అధ్యక్షతన ఆత్మా ఆధ్వర్యంలో వ ర్క్‌షాపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిరైతు ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, కలుపు యాజమాన్యం విధిగా పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. కంది విత్తనాలు నూ రుశాతం రాయితీతో రైతులు పొందవచ్చునని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఈవో ఎస్ఏ సూరిబాబు, ఆత్మా బీటీఎం ఎన్‌వీడీవీ ప్రసాద్, ఎంపీఈవోలు సీహెచ్ సాగర్, బి.శ్రీహర్ష, ఎ.వెంకటరమణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'రుణాలను సక్రమంగా చెల్లించాలి'

పి.గన్నవరం రూరల్: బ్యాంకులు అందించే రుణాలను సక్రమంగా చెల్లించి మళ్లీ రుణాలు పొందాలని ఎంపీపీ సంసాని లక్ష్మీగౌరి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటీల లబ్ధిదారులకు రుణాలందించారు. కార్యక్రమానికి ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు అధ్యక్షత వహించగా ఆమె పాల్గొని మాట్లాడారు. స్టేట్ బ్యాంకు మేనేజర్ రజనీ మాట్లాడుతూ రుణాలు పొందిన ప్రతి అభ్యర్థి సకాలంలో చెల్లిస్తే బ్యాంకు అభివృద్ధి చెందడంతోపాటు మరికొంత మంది లబ్ధిదారులకు రుణాలందించడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వివిధ కార్పొరేషన్లకు సంబంధించిన 76మందికి రూ.90.70లక్షలు రుణాలను అందించారు. అనంతరం బ్యాంకు మేనేజర్లు రజనీ, శర్మలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ యర్రంశెట్టి నాగేశ్వరరావు, నక్కా వీవీ సత్యనారాయణ, సికిలే డేవిడ్‌రాజు, గోగి రమేష్, శేరు శ్రీనుబాబు, యాండ్ర శ్రీనివాసరావు, కుసుమ ప్రసాద్, కొండా వెంకటేశ్వరరావు, పిండి వరదరాజు, కుంపట్ల నాయుడు పాల్గొన్నారు.

'టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి'

మామిడికుదురు: టీడీపీనా గ్రామస్థాయిలో బలోపేతం చేసేదిశగా నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని జడ్పీటీసీ విత్తనాల మాణిక్యాలరావు కోరారు. గెద్దాడలో టీడీపీ మండల సమావేశం మండలాధ్యక్షుడు సూదా బాబ్జీ అధ్యక్షతన గురువారం జరిగింది. లంక గ్రామాలకు సాగునీరందించేందుకు ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించాలని, అదేవిధంగా పాశర్లపూడిలోని ఆర్‌డబ్ల్యుఎస్ పథక నిర్వహణ బాధ్యత సంబంధిత శాఖకే అప్పగించాలని, దీనికి ప్రజాప్రతినిధులు హైపవర్ కమిటీ ఏర్పాటుచేసి, అభివృద్ధి పరచాలని తీర్మానించారు.

19న విద్యుత్ సరఫరా నిలుపుదల

సామర్లకోట: సామర్లకోట పట్టణ పరిధిలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ వార్షిక మరమ్మతులలో భాగంగా ఈ నెల 19న శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డీఈ ప్రసాద్ తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఫీడర్ పరిధిలోని ఉండూరు, నవర, పవర, అచ్చం పేట, గొంచాల ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేయనునట్టు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మోతాదు మించితే అనర్థం

● అధికంగా పురుగు మందుల వినియోగం
● అనవసరంగా పెరుగుతున్న ఖర్చు

సామర్లకోట: పంట పొలాల్లో ఇటీవల ఎరువులు, పురుగుమందుల వాడకం పెరిగింది. దీంతో పంట పొలాలు నిస్సారం అవుతున్నాయి. భూమిలో ఉన్న పోషక విలువలు హరించుకుపోతున్నాయి. ఎరువులు, రసాయన పురుగు మందులు అవసరాలకు మించి వాడటం వల్ల ప్రజలకు పలు అనర్థాలు వచ్చే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. కాకినాడ వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో కాకినాడ రూరల్, పెదపూడి, సామర్లకోట మండలాల్లో ఈ ఏడాది ఖరీఫ్ సాగులో 20వేల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేయాల్సిన లక్ష్యం కాగా సుమారు 18వేల హెక్టార్లలో ఖరీఫ్ సాగు అయినట్టు వ్యవసాయశాఖ గణాంక వివరాల ద్వారా తెలుస్తోంది. సామర్లకోట, పెదపూడి మండలాల పరిధిలో రైతులు విచక్షణారహితంగా ఎరు వులు, పురుగుమందులు వినియోగిస్తున్నారని సమాచారం . ఏటా లక్షల్లో అనవసర వ్యయ ంతోపాటు పెట్టుబడి ఖర్చులు కూడా గణనీయంగా పెరిగిపోతున్నాయి. సాధారణంగా ఎకరాకు పంట కాలంలో రెండు బస్తాలు డీఏపీ, రెండు బస్తాలు యూరియా, ఒక బస్తా పొటాష్ సరిపోతుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ అవసరానికి మించి ఎరువులు, పురుగుమందులు వినియోగిస్తున్నారు. దీంతో వ్యయం పెరగడంతో పాటు పురుగు మందులను తట్టుకొనే సామర్థ్యం కీటకాలకు పెరుగుతుంది.

రైతులను చైతన్యవంతం చేస్తున్నాం-ఏడీ భవాని

భూసార పరీక్షల ఫలితాలకు అనుగుణంగా ఎరువులు, పురుగుమందులు వినియోగించేలా రైతులను చైతన్యవంతం చేస్తున్నాం. అనవసరంగా వీటిని వాడడం వలన భూమి నిస్సారమవుతుంది. సేంద్రీయ ఎరువులు వినియోగిస్తే భూసారం పెరుగుతుంది. ఈ దిశగా రైతులు ప్రయత్నాలు ప్రారంభించాలి.



ఎరువులు జల్లుతున్న రైతు

నేడు కాండ్రకోటలో
గీతా పారాయణం

పెద్దాపురం రూరల్ : మండలంలోని కాండ్రకోటలో స్థానిక సాయి మందిరం వద్ద ఈ నెల 18న గీతాపారాయణం నిర్వహించనున్నట్టు భగవద్గీత ప్రచార సమితి కన్వీనర్ పచ్చిపాల ప్రసాదరావు తెలిపారు. ఉప్పులూరి శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో గీతాపారాయణం జరుగుతుందని తెలిపారు.

వీధిలైట్లు ఏర్పాటు చేయండి

పెద్దాపురం రూరల్ : మండలంలోని సీబీ దేవం పాత ఊరులో గత రెండు నెలల నుంచి వీధి దీపాలు వెలగడం లేదని గ్రామానికి చెందిన ఆచంట వెంకట్రాజు (బస్‌బాబు) ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశామని, అయితే కావాలనే తమ ప్రాంతంలో వీధి దీపాలు వేయడం లేదని ఆరోపించారు. విషపురుగులు కారణంగా ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తమ ప్రాంతంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ఈవోపీఆర్డీ కరక హిమమహేశ్వరిని వివరణ కోరగా తక్షణమే ఆప్రాంతంలో వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నవరత్నాలతో
ప్రజలకు విశేష సేవలు

సామర్లకోట: వైసీపీ నేత వై.ఎస్.జగన్ రూపొందించిన నవరత్నాల పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయని పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సుబ్బారావు నాయుడు పేర్కొన్నారు. సామర్లకోట పట్టణ పరిధి మాణుగులదిబ్బ సెంటర్ బూత్‌స్థాయి కమిటీల సమావేశం గురువారం సాయంత్రం ముత్యం రాజు బాబు ఆధ్వర్యంలో పార్టీ కన్వీనర్ మద్దాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా సుబ్బారావునాయుడు మాట్లాడుతూ మంచి రోజులు రానున్నాయని చెప్పారు. సమావేశంలో వైసీపీ కౌన్సిల్ పక్ష నాయకుడు ఆవాల లక్ష్మీనారాయణ, మేకా శ్రీనివాస్, పితాని సూర్యనారాయణ, జుత్తుక సుబ్బలక్ష్మి, సేపేని సురేష్, శెట్టిబత్తుల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

సామర్లకోట: సామర్లకోట మండలం, బ్రహ్మానందపురంలో గురువారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. అచ్చంపేట సర్పంచ్ పోతల నాగమహేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో జండుపార్మా సంస్థకు చెందిన వైద్యనిపుణులు, డాక్టర్ బి.సునీత, సహజద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకోండి

హోంమంత్రి చినరాజప్ప

సామర్లకోట: వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు రైతులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సామర్లకోట మండలం, వికె రాయపురంలో రూ.28లక్షల నిధులతో వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవన నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన పూజలు నిర్వహించారు. గ్రామసర్పంచ్ కుర్రా నారాయణ స్వామి, సొసైటీ అధ్యక్షుడు పూటా వాసు ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి రాజప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వి.కె. రాయపురం నుంచి ఏలేరు మీదుగా నత్వరపుపేటకు వెళ్లే కాజ్‌వే పునఃనిర్మాణానికి నిధుల మంజూరుకు మంత్రి హామీ ఇచ్చారు. గ్రామంలో శ్మశానవాటిక అభివృద్ధికి, డ్రైన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలకుర్తి శ్రీనుబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాస్, ఎఎంసీ వైస్ ఛైర్మన్ అడబాల చిట్టిబాబు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ అడబాల రాజా, సర్పంచ్ కుర్రా నారాయణస్వామి డీసీసీబీ కార్యదర్శి వై.వి.రామరాజు తదితరులు పాల్గొన్నారు.



పూజలలో పాల్గొన్న హోంమంత్రి రాజప్ప

నేడు సామూహిక
వరలక్ష్మీ పూజలు

సామర్లకోట: శ్రావణ మాస మహాపర్వదినాలు పురస్కరించుకుని కుమారారామ భీమేశ్వరాలయంలో బాలాత్రిపురసుందరి అమ్మవారి ఎదుట సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కంటే జగదీష్ మోహన్, ఈవో పులినారాయణమూర్తి తెలిపారు. వ్రత పూజలలో పాల్గొనే మహిళలకు బిక్కిన వరమేశ్వరసాయి సత్య నారాయణ దంపతులచే వరలక్ష్మీ రూపులు అందజేయనున్నట్టు తెలిపారు. ఫొటోగ్రాఫర్ దివాకర్ లక్ష్మీదేవి చిత్రపటాలు నుఅందజేయనున్నట్టు తెలిపారు. అన్నదాన ట్రస్టు ఆధ్వ ర్యంలో అన్నదానం ప్రసాద వితరణ చేస్తారని తెలిపారు.

వైభవంగా గణపతి
విగ్రహ ప్రతిష్ఠ

సామర్లకోట: సామర్లకోట మండలం, వేట్లపాలెం వంతెన సమీపంలో ట్రాక్టర్ డ్రైవర్లు,యజమానుల సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన గణపతి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ గురువారం మధ్యాహ్నం ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యులు గుమ్మళ్ల విజయలక్ష్మి రామకృష్ణ దంపతులు , జాస్తి సూరిబాబు, అడబాల శ్రీను దంపతులు పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాలకుర్తి బాసియ్య, కొండపల్లి రాంబాబు, గుండేపల్లి అబ్బన్న, కొసన హరిబాబు, కొసన బాబ్జి, అనపర్తి రమణయ్య, జోగినాయుడు పాల్గొన్నారు.

నేడు వేదసభ

సామర్లకోట: సామర్లకోట భీమేశ్వర పండిత వేదపరిషత్ ఆధ్వర్యంలో 19వ వేద సభ శుక్రవారం మాండవ్య నారాయణ స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించనున్నట్టు పండిత వేదపరిషత్ అధ్యక్షుడు డాక్టర్ అనంతపద్మనాభం పేర్కొన్నారు.

రోడ్డుకు శంకుస్థాపన

పెద్దాపురం: స్థానిక 14వ వార్డు రామారావు పేటలోని ఎండీవో ఆఫీసు కార్యాలయం రోడ్డు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన జరిగింది. కోటి, 30 లక్షల రూపాయలతో నిర్మించే ఈ రోడ్డుకు మున్సిపల్ వైస్ ఛైర్మన్ కె.రాజు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ కమిషనర్ బీఆర్ శేషాద్రి, త్సలికి సత్యభాస్కరరావు, కౌన్సిలర్లు బి. సత్తిబాబు, ఆకుల కృష్ణ బాపూజి, పెదకాపు, మృత్యుంజయరావు, ఆలీ, కుమార్, ఆరెల్ల రాఘవ, వార్డు కౌన్సిలర్ ఎ. నాగమణి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో కానరాని పారిశుధ్యం?

● నేడు డీఆర్ఎం రాక

సామర్లకోట: కోట్లాది రూపాయల ఆదాయం ప్రయాణి కుల, గూడ్స్ యార్డు ద్వారా లభిస్తున్నప్పటికీ సామర్లకోట రైల్వేస్టేషన్ అభివృద్ధిని విస్మరించారన్న ఆరోపణలు ఉన్నాయి. రైల్వే స్టేషన్‌లో పారిశుధ్య సమస్య నెలకొంది. రైల్వే ఉన్నతాధికారుల పర్యటన రోజులు మినహా, మిగిలిన అన్ని రోజుల్లో పారిశుధ్య సమస్య వెంటాడుతోంది. టాయిలెట్స్ నుంచి అవుట్‌లెట్స్ మున్సిపల్ కాలువలోకి యథేచ్ఛగా వదలడంతో స్టేషన్ సెంటర్ ఆవరణ వ్యర్థ మలినాలతో దుర్గంధం వెదజల్లుతోంది.

ఏఎంసీ వైస్ చైర్మన్ రాజన్న ప్రమాణ స్వీకారం

పెద్దాపురం రూరల్ : పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా సీబీ దేవం గ్రామానికి చెందిన ఆచంట రాజన్న (రాజబాబు) గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఏఎంసీ కార్యదర్శి కె.సూర్యప్రకాష్ రెడ్డి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి) పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేశారు.



ఏఎంసీ వైస్ చైర్మన్‌గా బాధ్య తలు స్వీకరిస్తున్న రాజన్న

'నూతన పాలకవర్గం హయాంలో భవన నిర్మాణం'

పెద్దాపురం: వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం హయాంలో కార్యాలయానికి నూతన భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటుందని మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ముత్యాల రాజబ్బాయి అన్నారు. ఆయన గురువారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మాట్లాడారు. పట్టణంలోని వారపు సంత మార్కెట్‌లో ఆధునిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని మార్కెట్ కమిటీ సెక్రటరీ కె.సూర్యప్రకాష్ ప్రమాణ స్వీకారం చేయించారు.

నూతన పాలక వర్గం వీరే: అధ్యక్షుడిగా ముత్యాలరాజబ్బాయి, ఉపాధ్యక్షుడిగా ఆచంట రాజబాబు, సభ్యులు కంటిబోయిన వెంకటేశ్వరరావు, కర్రి వెం కట జగదీశ్వరరావు, కాకర్ల సూరిబాబు, సానిపిని వెంకటేశ్వరరావు, గుద్దటి వీర్రాజు, గొంతి సత్తిబ్బాయి, కొత్తెం పావని, షేక్ ముస్తఫా, యాళ్ల వీరవెంకట సత్యనారాయణ, నాళం సూర్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ (వ్యవసాయ శాఖ పెద్దాపురం), మున్సిపల్ ఛైర్మన్ (పెద్దాపురం), నూతన సభ్యులు తోట రామకృష్ణ, దువ్వా రాజ, పికెఎస్ మూర్తి, చల్లా చినవీర్రాజు ప్రమాణ స్వీకారం చేశారు.

బసవరాజు బాటలో ముందుకు సాగాలి

పెద్దాపురం: సమసమాజ స్థాపన కోసం ప్రాణత్యాగం చేసిన బొమ్మన బసవరాజు బాటలో నడవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దడాల సుబ్బారావు అన్నారు. బొమ్మన బసవరాజు వర్ధంతి సందర్భంగా గురువారం సినిమా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. బసవరాజు సేవలను కొనియాడారు. ప్రజానాట్యమండలి కళాకారులు గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శులు ఎస్.సూరిబాబు, కే.ప్రసాదరావు, డి.కృష్ణ, ఎం.రాజాబు, డి.సత్యనారాయణ, ఆర్.వీర్రాజు, ఎస్.శ్రీనివాస్, కే.కాటంరాజు, ఎస్.మరిడియ్య, జి.సత్తిబాబు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

సామాజిక అవగాహనతో ప్రజాచైతన్యం

పెద్దాపురం: సామాజిక రాజకీయ అవగాహనతోనే ప్రజలలో చైతన్యం సాధ్యమని సీపీఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు దడాల సుబ్బారావు అన్నారు. స్థానిక సూర్యారావు భవనంలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కె.అప్పన్న, వై.రమేష్, ఎన్.మంగ, అనంత, సుబ్బలక్ష్మి, డి.సత్యనారాయణ, కృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దడాల

ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర కీలకం

పెద్దాపురం రూరల్ : ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర కీలకమని ఎంపీపీ గుడాల రమేష్ అన్నారు. స్థానిక ఎంపీ డీవో కార్యాలయంలో ఏపీయూడబ్ల్యూజే సభ్యుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వజ్రోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఏపీ యూడబ్ల్యూజే పతాకాన్ని సీనియర్ జర్నలిస్ట్ అడపా వెంకట్రావు ఆవిష్కరించారు. సీనియర్ పాత్రికేయులు రెడ్డిపల్లి రమణమూర్తి (బుల్లియ్య), దాకుర్తి రాంబాబు, మాసా చంద్రరావు (చందు) ప్రసంగించారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా సభ్యులు పి.వీరభద్రవర్మ, సుబ్బు, మల్లేష్, విజయ్, చంద్రదాస్, రాజా, , ఆకుల మురళీకృష్ణ, బూరాడ శ్రీనివాసరావు, గంజి కృష్ణ, వినాయక్, ఆలీ,సుధాకర్, గూనాపు విజయ్, చవ్వాకుల ఈశ్వరరావు ఆనంద్, శ్రీకాంత్, సారధి, సాయి,గుత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	లై
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	ఆనందోబ్రహ్మ
శ్రీలలిత	జయ జానకీనాయక
అరుణ	లై
వీరభద్ర	నేనే రాజు నేనే మంత్రి

సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

పి.గన్నవరం రూరల్: ప్రతిరైతు విధిగా సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలని ఏడీ బి.నాగకుమార్ పేర్కొన్నారు. బెల్లంపూడి చీకరమిల్లి బాలరాజు రైతుక్షేత్రంలో సర్పంచ్ చీకరమిల్లి శ్యామ్ అధ్యక్షతన ఆత్మా ఆధ్వర్యంలో పొలంబడి నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిరైతు ఎరువుల యాజమాన్యం, నీటియాజమాన్యం, కలుపు యాజమాన్యం విధిగా పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. కంది విత్తనాలు నూరుశాతం రాయితీతో రైతులు పొందవచ్చునని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఈవో ఎస్ఏ సూరిబాబు, ఆత్మా బీటీఎం ఎన్‌వీవీ ప్రసాద్, ఎంపీఈవోలు సీహెచ్ సాగర్, బి.శ్రీహర్ష, ఎ.వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

'నేత్ర వ్యాధులపై అవగాహన అవసరం'



పి.గన్నవరం రూరల్: విద్యార్థి దశ నుంచే కంటివ్యాధులపై అవగాహన పెంపొందించుకోవాలని పి.గన్నవరం ఆప్తాల్మిక్ అధికారి బద్దే రామకృష్ణ అన్నారు. పి.గన్నవరం హైస్కూలులో పిల్లల్లో కంటివ్యాధుల నివారణపై అవగాహనా సదస్సు ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి హెచ్ఎం కొక్కిరి దామోదరం అధ్యక్షత వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రారంభదశలోనే దృష్టిలోపాలను గుర్తించాలన్నారు. అలాగే కంటి వ్యాధులున్నవారు పండ్లు, ఆకుకూరలు విధిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్ సత్యనారాయణ, ఆర్.జలజాక్షి, బి.లక్ష్మీనారాయణ, డి.రాజు, ఎస్.సత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

'చెత్త నుంచి సంపద సృష్టి'తో అదనపు ఆదాయం

● ఇన్‌చార్జి డీఎల్‌పీవో యజ్ఞనారాయణ ● అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన



కుందాలపల్లిలో చెత్తతో సంపదతయారీకేంద్రాన్ని సందర్శిస్తున్న కొత్తపేట, పి.గన్నవరం మండలస్థాయి అధికారులు

పి.గన్నవరం రూరల్: చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల వల్ల గ్రామాలు అభివృద్ధి చెందడంతోపాటు గ్రామపంచాయతీలకు అదనపు ఆదాయం లభిస్తుందని ఇన్‌చార్జి డీఎల్‌పీవో యజ్ఞనారాయణ పేర్కొన్నారు. కుందాలపల్లి చెత్తతో సంపద తయారీకేంద్రం జిల్లాలోనే రెండో లోకల్ ట్రైనింగ్ సెంటర్‌గా గుర్తింపు పొందింది. దీనిలో భాగంగా గురువారం పి.గన్నవరం, కొత్తపేట మండలాల మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు విచ్చేశారు. వారికి జరిగిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో యజ్ఞనారాయణ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో యు.కొత్తపల్లి, కుందాలపల్లి, వెంకటనగరం గ్రామాలు లోకల్ ట్రైనింగ్ సెంటర్లుగా ఎంపికయ్యాయని ఆయన అన్నారు. మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులకు చెత్తతో సంపద తయారీకేంద్రాలపై ఐదు విభాగాల్లో శిక్షణ ఇస్తామని ఆయన చెప్పారు. కేంద్రాల నిర్మాణం, తడి, పొడిచెత్త సేకరణ, వర్మీకంపోస్టు తయారీ, తయారైన ఎరువును ప్రభుత్వానికి ఏవిధంగా విక్రయించాలి, పంచాయతీకి ఏ రకంగా ఆదాయం పెంచుకోవాలనే అంశాలపై సమగ్ర శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు. నేడు మరో రెండు మండలాల వారికి శిక్షణ ఇస్తామని ఆయన చెప్పారు. కుందాలపల్లి ట్రైనింగ్ సెంటర్ కావడానికి కృషిచేసిన సర్పంచ్ పప్పుల సుబ్బలక్ష్మి, మండల అధికారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో డి.సునీల్ బాబు, ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు, ఎంపీపీ సంసాని లక్ష్మీగౌరి, ఎంఈవోలు హెలీనా, హరిశ్చంద్రప్రసాద్, రెడ్డిబాబు, ఏపీఎం వరహాలబాబు, ఎం.రాఘవులు, పాము వెంకటేశ్వరరావు, పి.సత్తిబాబు, పి.ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మార్ వ్యాక్సినేషన్

మామిడికుదురు: ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకుని భయంకర వ్యాధులైన తట్టు, రూబెల్లా వ్యాధులను తరిమికొట్టాలని నగరం పీహెచ్‌సీ వైద్యాధికారి కాశిన ప్రభాకరరావు అన్నారు. ఎంఆర్ వ్యాక్సినేషన్ నగరం శ్రీచైతన్య పాఠశాల, మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాల, పాశర్లపూడి ప్రాథమిక పాఠశాల, అప్పనపల్లిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో గురువారం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో పీహెచ్‌సీ వైద్యులు పాల్గొని మాట్లాడుతూ 9నెలలనుంచి 15ఏళ్ల లోపు వారందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో డీపీఎంవో విజయకుమార్, సూపర్‌వైజర్ ఎం.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు మైలవరపు రవీంద్రనాథ్, అద్దంకి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



చెవిలో పువ్వులతో నిరసన



అంబాజీపేటలో చెవిలో పువ్వులతో నిరసన తెలుపుతున్న కాపులు

అంబాజీపేట: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ కాపునేతలు చెవిలో పువ్వులు పెట్టుకొని, కంచాలు వాయిస్తూ నిరసన వ్యక్తం చేశారు. స్థానిక సెంటర్‌లో కాపు నాయకులు ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాపులకు ఇచ్చిన హామీల కోసమే ముద్రగడ పాదయాత్ర చేస్తున్నారని, తక్షణమే హామీలన్నింటిని నెరవేరిస్తే పాదయాత్రను విరమిస్తారన్నారు. పోలీసులు పాదయాత్రపై ఉక్కుపాదం మోపుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో వైశ్య సంఘ సభ్యుడు గాదె సతీష్, శిరిగినీడి వెంకటేశ్వరరావు, అప్పన శ్రీను, మైపాల తాతాజీ, వంగా రామకృష్ణ, అరిగెల సూరిబాబు, కొర్లపాటి కోటబాబు, యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, గాదె నెహ్రూ, రవణం హరి నందెపు శ్రీను పాల్గొన్నారు.

'టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి'

మామిడికుదురు: టీడీపీనా గ్రామస్థాయిలో బలోపేతం చేసేదిశగా నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని జడ్పీటీసీ విత్తనాల మాణిక్యాలరావు కోరారు. గెద్దాడలో టీడీపీ మండల సమావేశం మండలాధ్యక్షుడు సూదా బాబ్జీ అధ్యక్షతన గురువారం జరిగింది. లంక గ్రామాలకు సాగునీరందించేందుకు ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించాలని, అదేవిధంగా పాశర్లపూడిలోని ఆర్‌డబ్ల్యూఎస్ పథక నిర్వహణ బాధ్యత సంబంధిత శాఖకే అప్పగించాలని, దీనికి ప్రజాప్రతినిధులు హైపవర్ కమిటీ ఏర్పాటుచేసి, అభివృద్ధి పరచాలని తీర్మానించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో బాలబాలాజీ దేవస్థానం ఛైర్మన్ మొల్లేటి శ్రీనివాస్, నాయకులు ఉండ్రు శేషారత్నం, చుట్టుగుళ్ల కిషోర్, కొండా జగదీష్, ముజావర్ కల్మీంబ్యాన్ పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:	
శ్రీలక్ష్మి	జయ జానకి నాయక
పద్మప్రియ	రైల్వే ఆంటీ
వెంకటేశ్వర	లై
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి
అంబాజీపేట:	
వీరభద్ర	దువ్వాడ జగన్నాథం

దళితజాతిని అవమానపరిచారు

మంత్రి ఆదినారాయణరెడ్డిపై పోలీసులకు దళితుల ఫిర్యాదు



పి.గన్నవరంలో మంత్రి దిష్టిబొమ్మ దహనం

పి.గన్నవరం రూరల్: మంత్రి ఆదినారాయణరెడ్డి దళితజాతి అవమానపడేలా వ్యాఖ్యలను చేశారని వైసీపీ కోఆర్డినేటర్ కొండేటి చిట్టిబాబు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి మండిపడ్డారు. మంత్రిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పి.గన్నవరం త్రిరోడ్‌సెంటర్‌లో వైసీపీ శ్రేణులు మంత్రి ఆదినారాయణరెడ్డికి వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వం మంత్రిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండు చేశారు. అలాగే లంకలగన్నవరం వంతెన వద్ద యన్నాబత్తుల ఆనంద్ ఆధ్వర్యంలో దళిత నాయకులు మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తంచేశారు. మండల కన్వీనర్ నక్కా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విప్పర్తి వేణుగోపాలరావు, అడ్డగళ్ల వెంకటసాయిరాం, దొమ్మేటి శివరామన్, కొక్కిరి రవికుమార్, దొమ్మేటి దుర్గారావు, దాసరికాశీ, పితాని నరసింహారావు, యన్నాబత్తుల నాగరాజు, అడ్డగళ్ల శ్రీను, తాటికాయల మధు పాల్గొన్నారు.

'రుణాలను సక్రమంగా చెల్లించాలి'

పి.గన్నవరం రూరల్: బ్యాంకులు అందించే రుణాలను సక్రమంగా చెల్లించి మళ్లీ రుణాలు పొందాలని ఎంపీపీ సంసాని లక్ష్మీగౌరి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటీల లబ్ధిదారులకు రుణాలందించారు. కార్యక్రమానికి ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు అధ్యక్షత వహించగా ఆమె పాల్గొని మాట్లాడారు. స్టేట్ బ్యాంకు మేనేజర్ రజనీ మాట్లాడుతూ రుణాలు పొందిన ప్రతి అభ్యర్థి సకాలంలో చెల్లిస్తే బ్యాంకు అభివృద్ధి చెందడంతోపాటు మరికొంతమంది లబ్ధిదారులకు రుణాలందించడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వివిధ కార్పొరేషన్లకు సంబంధించిన 76మందికి రూ.90.70లక్షలు రుణాలను అందించారు. అనంతరం బ్యాంకు మేనేజర్లు రజనీ, శర్మలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్ఎంపీపీ యర్రంశెట్టి నాగేశ్వరరావు, నక్కా వీవీ సత్యనారాయణ, సికిలే డేవిడ్‌రాజు, గోగి రమేష్, శేరు శ్రీనుబాబు, యాండ్ర శ్రీనివాసరావ, కుసుమ ప్రసాద్, కొండా వెంకటేశ్వరరావు, పిండి వరదరాజు, కుంపట్ల నాయుడు పాల్గొన్నారు.

ఫెడరేషన్ గ్రూపులకు ఇంటర్వ్యూలు

పి.గన్నవరం రూరల్: 2017-18 సంవత్సరానికి సంబంధించి మండల పరిధిలోని ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటీ అభ్యర్థులకు ఈ నెల 19నుంచి 24వ తేదీ వరకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు పేర్కొన్నారు. ప్రతి అభ్యర్థి ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్, రేషన్‌కార్డులతో హాజరుకావాలని ఆయన సూచించారు.

పలువురికి సన్మానం

వీఆర్వో రాయుడుకు సత్కారం



రాయుడును సన్మానిస్తున్న పంచాయతీ సభ్యులు

పి.గన్నవరం రూరల్: ఉత్తమ వీఆర్వోగా పురస్కారాన్ని అందుకున్న రాజులపాలెం వీఆర్వో రాయుడుకు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవలందించిన ప్రతి ఉద్యోగిని ప్రభుత్వం, ప్రజలు గుర్తిస్తారని పలువురు వక్తలు కొనియాడారు. అనంతరం దుశ్శాలువాతో రాయుడును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గుత్తుల వీరయ్య, పేరిచర్ల నాగరాజు, గుత్తుల చంటి, కె.సత్యనారాయణరాజు, ఎన్.సత్యనారాయణరాజు, ఉయ్యూరి పెద్దిరాజు, కార్యదర్శి బి.సత్యనారాయణ, వార్డుమెంబర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు సభ



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

మామిడికుదురు: మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో ఇతర పాఠశాలలకు వెళ్లిన తొమ్మిదిమంది ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు మైలవరపు రవీంద్రనాథ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. పాఠశాల అభివృద్ధికి చేసిన వారి సేవలను కొనియాడారు. బదిలీ అయిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బి.రమేష్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నప్రసాద ట్రస్టుకు రూ.50,049



దాతకు సిద్ధివినాయకుని చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

అయినవిల్లి: అయినవిల్లి సిద్ధివినాయకుని ఆలయంలో అన్నప్రసాద ట్రస్టుకు ఓ భక్తుడు రూ.50,049 విరాళం అందజేశారు. గురువారం మామిడికుదురు మండలం కొమరాడకు చెందిన వలవల సత్యమూర్తి, సత్యవేణి దంపతులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాద ట్రస్టుకు విరాళం అందజేశారు. ప్రధానార్చకుడు సురేష్ వేదాశీర్వచనం చేయగా, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు రావిపాటి సుబ్బరాజు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. దాతను ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ అభినందించారు.




జోరందుకుంటున్న ప్రచారం

భానుగుడి: కార్పొరేషన్ ఎన్నికలు ఎక్కడ ఆగిపోతాయోనన్న సందేహం అభ్యర్థులకు ఇప్పటివరకు ఉండేది. హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వారిలో నూతనోత్సాహం నిండింది. దీంతో ప్రచారానికి నడుం బిగించారు. నెమ్మదిగా డివిజన్లకు వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఏరోజు ఏ వీధికి వెళ్లాలి? ఏ సమయానికి వెళ్లాలి? ప్రత్యర్థుల టైమింగ్స్ అన్నీ ఆరా తీసుకుని.. ఆ ప్రకారం లెక్కలు వేసుకుంటున్నారు. మరోవైపు రెండుపార్టీల్లో రెబల్స్ బెడద పట్టి పీడిస్తోంది. 5వ డివిజన్‌లో మొత్తం ఏడుగురు అభ్యర్థులు బరిలో ఉండటంతో ఓటర్లు కొంత అయోమయంలో పడుతున్నారు. ఇలాంటి పరిస్థితి ప్రతి డివిజనX లో ఉంది. ఇండిపెండెంట్లు 48 డివిజన్లలో 200పైనే ఉన్నారు. వీరి హడావుడే ఎక్కువగా ఉంది. దీంతో తెలుగుదేశం, వైసీపీ నేతలు రెబల్స్‌తో మంతనాలు చేస్తున్నారు. వారిని బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కొన్ని వీధుల్లో ప్రచారం నెమ్మదిగా సాగుతోంది. రెబెల్స్‌ను పోటీలోంచి తప్పించకపోతే.. ఉత్సాహంగా కార్యకర్తలు పనిచేయలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్ని సమస్యలున్నా.. ఎన్నికలు తప్పదు కాబట్టి.. నేటి నుంచి డివిజన్లు అభ్యర్థుల హోరాహోరీ ప్రచారాలతో మోత మోగనుంది. ఇక ఓటర్లను వలలో పడవేసేందుకు రకరకాల ఎత్తు గడలతో అభ్యర్థులు సిద్ధమవుతుండటం విశేషం.

అభివృద్ధి కావాలా? గూండాయిజం కావాలా?

టీడీపీ కరపత్రాల జోరు



కాకినాడ సిటీ: టీడీపీ కరపత్రాల ద్వారా వినూత్న ప్రచారానికి తెరలేపింది. అభివృద్ధి కావాలా... గుండాయిజం కావాలా అంటూ కాకినాడ ప్రజలు కాకినాడ నగర పాలక సంస్థకు జరిగే ఎన్నికల్లో తమ తీర్పును తెలియజేయాలని పత్రాల్లో పేర్కొన్నారు. గురువారం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కిమిడి కళావెంకట్రావు, డిప్యూటీ సీఎం నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా పార్టీ అధ్యక్షులు, నామన రాంబాబు తదితర నేతలు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ పత్రాల్లో అటు టీడీపీ, ఇటు వైసీపీ అనుసరిస్తున్న విధానాలను రాశారు. ఇటీవల జగన్ చేసిన వ్యాఖ్యలను కూడా ఈ పత్రాలలో వివరిస్తూ సీఎంను కాల్చి చంపండి, ఉరి తీయండి అనే ఉన్మాద ప్రకటనను, ప్రజల అభివృద్ధి, భవిష్యత్తు కోసం టీడీపీ కోసం చేస్తున్న అభివృద్ధి పనులను పత్రాల్లో వివరించారు. పేదల బాగు కావాలా..భూ కబ్జా నాయకులు కావాలా అంటూ ఓటర్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, కాకినాడను స్మార్ట్ సిటీగా, స్వచ్ఛభారత్ నగరంగా ఎన్డీయే ప్రభుత్వంతీసుకున్న చర్యలను ఉరంకించారు.

నగరంలో మూడేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి రుజువులు ఇవే..

☆ రూ.40.06 కోట్లతో 290 కిలోమీటర్లు రహదారుల నిర్మాణం
☆ రూ.20.25 కోట్లతో 24 కిలోమీటర్ల డ్రైనేజీల నిర్మాణం
☆ రూ.77.05 కోట్లతో కొత్తగా డ్రైన్‌ల నిర్మాణాలకు అనుమతించడం..
☆ 2019 నాటికి ముంపు బారి నుంచి నగరాన్ని పైకి తీసుకురావడం
☆ అన్ని వీధుల్లో.. ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసి త్వరలో పూర్తి చేయడం
☆ 100శాతం ఇళ్ళకు మంచినీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వడం
ఈ పనులను రూ.259 కోట్లతో పనులు చేపట్టడం
☆ పార్కుల అభివృద్ధి కోసం రూ.23.83 కోట్లతో అభివృద్ధి పనులు
☆ పేదవర్గాలు, ఇళ్ళు లేని వారికి 34,179 మందికి ఇళ్ళ నిర్మాణానికి భారీ ప్రణాళికలు తయారు చేయాలని నిర్ణయం

☆ 100 గజాలలోపు పేదలకు అభ్యంతరం లేని ఆక్రమిత స్థలాలను క్రమబద్ధీకరించడం

☆ విద్యాభివృద్ధి కోసం మున్సిపల్ పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసి డివిజల్ క్లాస్‌రూమ్‌లుగా అభివృద్ధి చేయాలని, దీనికి కాకినాడకు సంబంధించి రూ. 12.50 కోట్లు ఖర్చు చేయడం.

☆ స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ఉద్యోగ అర్హతలను సాధించేందుకు మొదటి దఫాగా 3,069 మందికి చంద్రబాబు శిక్షణ ఇవ్వడం. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల బోధన అంగన్‌వాడీలలో ఎంపిక చేసిన వాటికి సౌకర్యాలు కల్పించడం.

☆ స్వయం ఉపాధి పథకాల కోసం షెడ్యూల్ కులాల సామాజిక వర్గాలకు చెందిన 568 మంది లబ్ధిదారులకు రూ.602.54 లక్షలతో సబ్సిడీ మంజూరు చేయడం

☆ వివిధ వృత్తి పథకాల మంజూరు కోసం వెనుకబడిన తరగతులకు చెందిన 801 మంది లబ్ధిదారులకు రూ.826.84 లక్షలతో సబ్సిడీ మంజూరు చేయడం, కాపుసామాజిక వర్గానికి చెందిన 635 మంది అభ్యర్థులకు 1150.50 లక్షలతో సబ్సిడీ ద్వారా వివిధ పథకాలు మంజూరు చేయడం వంటి అంశాలు కరపత్రంలో వివరించారు.

☆ సామాజిక పెన్షన్లు కాకినాడ నగరానికి సంబంధించి ప్రతీనెలా 20.720 మందికి రూ. 228.75 లక్షల పింఛన్ల పంపిణీ, బ్రాహ్మణుల సంక్షేమం కోసం రూ.2.89 కోట్లు ఉపకార వేతనాలు, పింఛన్లు మంజూరు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ మైనార్టీ విద్యార్థులు కళాశాలలో చదివేందుకు చెల్లించాల్సిన ట్యూషన్ పీజులకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు చెల్లించడంలో కాకినాడ నగరానికి ప్రాధాన్యత, రూ.3 కోట్లతో ముస్లిం సామాజికవర్గీయులకు సంక్షేమ పథకాలు అమలు, షాదీఖానా నిర్మాణానికి, మసీదు మరమ్మతులకు ప్రత్యేక నిధులు మంజూరు, పేద ముస్లిం యువతుల వివాహాలకు రూ.50వేలు చొప్పున ఆర్థిక సహాయం వంటి అంశాలు ఈ కరపత్రంలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలు చేస్తూ అభివృద్ధిని ప్రత్యక్షంగా పర్యవేక్షించడాన్ని వివరిస్తున్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో..

9వ డివిజన్

ఎటు చూసినా.. చెత్త



పల్లంరాజునగర్ నుంచి దుర్గానగర్ వెళ్లే.. రహదారి పక్కన ఇష్టానుసారంగా వేసిన చెత్త

భానుగుడి: డివిజన్‌లో మొత్తం ఓటర్లు 4356, వారిలో పురుషులు 2056, స్త్రీలు 2300 ఉన్నారు. అభివృద్ధికి దూరంగా ఆమడ దూరంలో 9వ డివిజన్ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. పాలకులు ఎందరు మారినా డివిజన్ అభివృద్ధిలో మాత్రం మార్పులేదు. సుదీర్ఘకాలంగా ఈ డివిజన్‌లో పారిశుధ్యం, డ్రైనేజి, తాగునీరు తదితర సమస్యలు తిష్టవేసుకు కూర్చున్నాయి.

● **భౌగోళిక పరిస్థితులు..** తూర్పున పరిశ్రమలు ఉండగా దక్షిణాన డైరీ ఫారం సెంటర్ నుంచి బీచ్‌కు వెళ్లే రోడ్డు, పడమట దిక్కున మిలట్రీ రోడ్డు, ఉత్తరాన గొడారిగుంట వై.జంక్షన్ నుంచి మూడుగుళ్ల సెంటర్ మొత్తంగా కాకినాడ నగరానికి తూర్పు వైపునున్న చివరి డివిజన్లలో ఈ డివిజన్ ఒకటిగా ఉంది.



అభివృద్ధికి నోచుకోని పార్కు



డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

● **డివిజన్‌ల పరిధిలో...** స్థానిక డైరీ ఫారమ్ సెంటర్ నుంచి గొడారిగుంట మూడుగుళ్ల సెంటర్ వరకు కుడివైపు ఉన్న ప్రాంతం అంతా డివిజన్ పరిధిలోకి వస్తుంది. పల్లంరాజునగర్, రాజారామ్మోహన్‌నగర్, లక్ష్మికాలనీ, రాధానగర్, గొడారిగుంట న్యూలైఫ్ పాఠశాల ఏరియా, ఉప్పర్లు కాలనీ, రాజారామ్‌రత్నంనగర్, సీతారామనగర్, సత్యానగర్, దుర్గానగర్ తదితర వీధులన్నీ ఈ డివిజన్ పరిధిలోకే వస్తాయి. గతంలో 9వ డివిజన్‌లో సగభాగం, 3వ డివిజన్‌లో సగభాగం కలిసి ప్రస్తుత 9వ డివిజన్‌గా ఏర్పడింది.

● **సమస్యలు...** పల్లంరాజునగర్‌లో రోడ్ నెం.5, 6 మధ్యలో సుమారు రెండు ఎకరాల్లో నగరపాలక సంస్థ వారు చక్కని పార్కు నిర్మించారు. దాని అభివృద్ధి విషయమే మర్చిపోయారు. ప్రస్తుతం పిచ్చిమొక్కలు, ముళ్లచెట్లు, పచ్చగడ్డితో పార్కు ఆవరణమంతా నిండిపోయింది. పార్కు ఆవరణలో కొంత భాగంలో ఎవరివో సిమెంట్ పైపులు ఉన్నాయి.

● **రోడ్డుపక్కనే చెత్తాచెదారం..** డైరీఫారమ్ సెంటర్ నుంచి గొడారిగుంట మూడుగుళ్ల సెంటర్ వరకు గల రహదారిలో, పల్లంరాజునగర్ నుంచి దుర్గానగర్ మధ్యలో రహదారి కుడివైపున రోడ్డు దిగువ భాగమంతా ఎక్కడి నుంచో తెచ్చిన చెత్తా చెదారంతో నింపి వేశారు. దాంతో ఇక్కడ పందులు ఇష్టారీతిన సంచరిస్తాయి. ఈ ప్రాంతం మున్సిపల్ డంపింగ్ యార్డును తలపిస్తుంది. ఈ దారిలో ప్రయాణం చేసే ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, ఇతర వాహన చోదకులు ముక్కుకు చేతిరుమాలు అడ్డుపెట్టుకుని వెళ్లాల్సిందే. అంతటి దుర్గంధం ఆ ప్రాంతం నుంచి వ్యాపిస్తుంది.

● **డ్రైనేజీ సమస్య...** ప్రధానంగా ఈ డివిజన్‌లో డ్రైనేజీ సమస్య... చాలా ఏళ్లుగా పట్టి పీడిస్తుంది. సక్రమ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రాంతం ముంపునకు గురవుతూ ఉంటుంది. గొడారిగుంట మూడుగుళ్ల సెంటర్ సమీపంలో గల కొండేలపేట, పల్లిపేట ప్రాంతాలలో డ్రైనేజీ సౌకర్యం లేక మురుగునీరు రోడ్డుపై ప్రవహించడం ఉదాహరణగా చెప్పవచ్చు. రాజారత్న నగర్ నుంచి ఉప్పర్లకాలనీ మీదుగా సముద్రంలో మురుగు, వరదనీరు కలవడానికి ఔట్‌లైట్ డ్రైనేజీ లేకపోవడంతో వర్షాలు, వరదలు సంభవించిన సమయంలో ఈ ప్రాంతం ఒక చెరువులా తయారవుతుంది.

తాగునీరు సక్రమంగా రాదు: మచ్చా శివప్రసాద్, స్థానికుడు



పల్లంరాజునగర్‌లో గల అన్ని ప్రాంతాల ఇళ్లలోనూ తాగునీరు సక్రమంగా రాదు. వీధిలైట్లు సక్రమంగా వెలగకపోవడంతో తరచూ చిన్న చిన్న చోరీలు జరుగుతున్నాయి. తాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేలా, వీధి లైట్లు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలి. రోడ్లకు ఇరువైపులా చెత్త పేరుకుపోయి ఉంటుంది. దానివల్ల అనారోగ్య పరిస్థితులు తలెత్తుతున్నాయి.

వినాయక ఉత్సవాలకు పందిరి రాట

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు సిద్దపువారి వీధి రా మాలయం సమీపంలోని మేడదొడ్డివద్ద వినాయక ఉత్సవాల నిర్వాహణకు గురువారం పందిరిరాటను ప్రతిష్టించారు. ఏటా వినాయక ఉత్సవాలు పురస్కరించుకుని మేడదొడ్డివద్ద సంప్రదాయబద్ధంగా పందిరిరాట వేసి వినాయక ఉత్సవాలకు శ్రీకారం చుడుతున్నారు. ఈ క్రమంలో తొమ్మిదిరోజులు పాటు గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు.


ప్రత్తిపాడులో వినాయక ఉత్సవాలకు పందిరిరాట వేస్తున్న దృశ్యం

'సతీష్‌చంద్ర బాధ్యత క్వారీ యాజమాన్యందే'

ప్రత్తిపాడు: మండలంలోని వంతాడ మైనింగ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుడు సతీష్‌చంద్ర బాధ్యత క్వారీ యాజమాన్యానిదేనని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్రకార్యదర్శి బుగతా బంగార్రాజు చెప్పారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పొదురుపాక గ్రామానికి చెందిన సతీష్‌చంద్ర ఈనెల 11న క్వారీలో విధుల నిర్వాహణకు వెళ్లి అదృశ్యమైనట్లు బుగతా తెలిపారు. ఆ రోజు క్వారీ పనుల్లో జాయిన్ అయినట్లు వేలిముద్రలు వేశాడని బంగార్రాజు చెప్పారు. రెండురోజులు గడిచిన సతీష్‌చంద్ర పొదురుపాకలో ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు సతీష్ చంద్ర కోసం క్వారీ యాజమాన్యాన్ని అడిగితే సరైన సమాధానం చెప్పడం లేదని విధి నిర్వాహణలో ఉన్న వ్యక్తి ఏమయ్యాడనేది క్వారీ యాజమాన్యానికి సంబంధంలేదా అని ప్రశ్నించారు. తక్షణం క్వారీ యాజమాన్యం స్పందించి అదృశ్యమైన సతీష్‌చంద్రను తల్లిదండ్రులకు అప్పగించాలని లేకుంటే తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

260 మందికి ఇంటర్వ్యూలు


డీసీసీబీ బ్రాంచ్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో గురువారం రుణాల లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించి 260మంది అభ్యర్థులు హాజరుకాగా వారిని బ్రాంచ్ మేనేజర్ పాటంశెట్టి మురళీకృష్ణ, ఎంపీడీవో రామకృష్ణ, ఎస్సీ కార్పొరేషన్ అసిస్టెంట్ ఈడీ కిషోర్, ఈవోఆర్డీ సుబ్రహ్మణ్యం ఇంటర్వ్యూలు జరిపారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించే యూనిట్లు నెలకొల్పాలని కోరారు.

ధర్మవరంలో అన్నదానం

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరంలోని రామారావుపేటవద్ద గురువారం అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. కృష్ణాష్టమి ఉత్సవాలు ముగింపు సందర్భంగా రామారావుపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. గ్రామంలోని పెద్దఎత్తున భక్తులు అన్నదానంలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనే రాజు నేనే మంత్రి

కత్తిపూడి:

సత్యనారాయణ	జయ జానకీ నాయక

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు

'అన్న అడుగు జాడల్లోనే నడుస్తా'

శంఖవరం: దివంగత నేత పర్వత చిట్టిబాబు అడుగు జాడల్లో నడిచి ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన సోదరుడు, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు పర్వత రాజబాబు అన్నారు. గురువారం పర్వత చిట్టిబాబు 60వజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శంఖవరం ఆసుపత్రిలోని రోగులకు, బాలుర వసతిగృహంలోని విద్యార్థులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు, అన్న ప్రజాసేవలోనే తరించారని తాను కూడా కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మ, పర్వత జానకమ్మ, పర్వత వివేక్, ఎంపీటీసీ బైరా రాంబాబు, పగడాల బాబ్జీ, బెహరా శేషయ్య, కుర్రే సూర్రాజు, తదితరులు పాల్గొన్నారు.


చిట్టిబాబు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజబాబు

దివంగత నేత చిట్టిబాబు సేవలు మరువలేనివి

రౌతులపూడి: దివంగత నేత పర్వత చిట్టిబాబు ఎమ్మెల్యేగా ప్రత్తిపాడు నియోజకవర్గానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు టీడీపీ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సర్పంచ్ పైల సాంబ శివరావు అన్నారు. రౌతులపూడి పంచాయతీ కార్యాల యంలో చిట్టిబాబు జయంతి వేడుకలు నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు శెట్టి రమణ, మాజీ సొసైటీ అధ్యక్షుడు వాసిరెడ్డి భా స్కర్‌బాబు, బండారు సత్తిబాబు, అల్లు బుజ్జి, గొర్రిపాటి దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా రథయాత్రకు ఘనస్వాగతం

ప్రత్తిపాడు: సాయిబాబా రథయాత్రకు గురువారం సాయంత్రం ప్రత్తిపాడులో ఘన స్వాగతం లభించింది. ఈనెల 14న ఒరిస్సాలోని పూరీజగన్నాథస్వామి ఆలయ ప్రాంగణం వద్ద నుంచి బయలుదేరిన రథయాత్ర ఈనెల 24న అనంతపురం జిల్లా పుట్టపర్తి చేరుకోవడం ద్వారా పూర్తవుతుంది. సాయిబాబా చిత్రపటంతో కూడిన ఈరథం గురువారం సాయంత్రం ప్రత్తిపాడు ఫారెస్టు చెక్‌పోస్టు సెంటర్ వద్దకు చేరుకోగానే స్థానిక సాయిబాబా సేవాసమితి ప్రతినిధులు జయబాబు, గోగుల కృష్ణమూర్తి, చిట్టిబాబు, ప్రసాద్ తదితరులు స్వాగతం పలికారు. రథంపై రమణమూర్తి ప్రత్యేక పూజలు, హారతులు వంటి కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం రథం ప్రత్తిపాడు రహదారి మీదుగా చిన్నింపేట వైపుకు వెళ్లింది.


ప్రత్తిపాడులో సాయిబాబా రథానికి ఘన స్వాగతం పలుకుతున్న భక్తులు

'ముద్రగడ రిలే నిరాహార దీక్షకు తరలిరండి'


ముద్రగడకు మద్దతుగా కిర్లంపూడి తరలివెళుతున్న కాపులు


కత్తిపూడిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపునేతలు

రౌతులపూడి: కాపు రిజర్వేషన్ల కోసం ముద్రగడ పద్మనాభం చేస్తున్న రిలే నిరాహారదీక్షకు కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులస్తులు తరలిరావాలని మండల జేఏసీ అధ్యక్షుడు కూరగాయల వెంక టరమణ అన్నారు. ముద్రగడకు మద్దతు తెలిపేందుకు ఎస్.పైడిపాల నుంచి బైక్‌లపై ర్యాలీగా కిర్లంపూడి వెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 9గంటలకు ముద్రగడ ఇంటివద్ద ప్రారంభమవుతుందన్నారు. రాయి త్రిమూర్తులు, దార్లంపూడి బాబులు, నందారపు లోవరాజు, ఎం.కూటయ్య పాల్గొన్నారు.

ముద్రగడ పాదయాత్రకు అనుమతినివ్వాలి

శంఖవరం: కాపులకు బీసీల హోదా కల్పించాలని ముద్రగడ చేస్తున్న పాదయాత్రకు ప్రభుత్వం అనుమతిలివ్వాలని కత్తిపూడి కాపునేతలు డిమాండ్ చేశారు. కత్తిపూడిలోని కోరలమ్మగుడివద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గౌతు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాదయాత్రకు అనుమతి ఇవ్వకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గౌతు అర్జి బాబు, గౌతు వాసు, గెడ్డం రాజబాబు, గౌతు గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

'సభ్యత్వం లేని వరుపులను ఎలా తీసుకున్నారు'


కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న పర్వత ప్రసాద్

శంఖవరం: ములగపూడికి చెందిన టీడీపీ కార్యకర్తలు వైసీపీలోకి వస్తే సభ్యత్వం లేదంటున్న టీడీపీ నాయకులు ఏ సభ్యత్వం ఉందని వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచిన వరుపులను పార్టీలోకి తీసుకున్నారని వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో రౌతులపూడి మండలం ములగపూడికి చెందిన చింతకాయల వీరవెంకట సత్యనారాయణ, రుత్తాల బొజ్జ, ఏ.పాత్రుడు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ నాయకత్వంలో పనిచేసేందుకే వైసీపీ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు. త్వరలోనే ములగపూడిలో గడప గడపకు వైయస్సార్ కార్యాక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిరెడ్డి శ్రీను, రౌతు బాస్కర్, యామల సురేష్, యామల వీరబాబు ఎం.చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యలపై ఉద్యమిద్దాం'

ఏలేశ్వరం : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ప్రతిపక్షంగా ఉద్యమిద్దామని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో గురువారం సాయంత్రం వైసీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఆపార్టీ జిల్లా కార్యదర్శి అలమండ చలమ్మయ్య, మండల పార్టీ కన్వీనర్ కాశెపు నూకాపతిరావు నేతృత్వంలో జరిగిన ఈకార్యక్రమానికి పర్వత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన అల్లం ఆదినారాయణ, మజ్జూరి గణేష్, మదినే వీరబాబు, ఎల్లపు కృష్ణ, బోడసింగ్ శ్రీను, అంకంరెడ్డి శ్రీను తదితర పలువురు నాయకులు, కార్యకర్తలు పర్వత సమక్షంలో వైసీపీలో చేరారు. పర్వత వారందరికీ కండువాలువేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కొప్పుల బాబ్జి, మున్సిపల్ కౌన్సిలర్ సామంతుల సూర్య కుమార్, పీతల నూకరాజు, మక్కా కృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి

శంఖవరం: తప్పనిసరిగా 9నెలల నుంచి 15సంవత్సరాల లోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని కత్తిపూడి పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ నాయుడు ఈశ్వరరావు అన్నారు. గురువారం కత్తిపూడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈసందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ మెదడువాపు, తట్టు అమ్మ వారు వంటి ప్రమాదకర వ్యాధులు రాకుండా ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక చర్యలే ఎంఆర్ వ్యాక్సిన్ అని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు బాలాజీ, రాజు, ఏఎన్ఎంలు, ఇన్‌చార్జీ ప్రధానోద్యాయిని జ్యో తి, సునీత, లక్ష్మణ్, అప్పలరాజు, వెంకటేశ్వరరావు, కన్నారావు పాల్గొన్నారు.


శంఖవరంలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

ప్రాణాంతక వ్యాధులు దూరం

రౌతులపూడి: ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించడంతో తట్టు, రుబెల్లా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు దూరమవుతాయని ఎంపీపీ యిటంశెట్టి సూర్య భాస్కరరావు అన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ పైల సాంబశివరావుతో కలసి ఎంపీపీ ప్రారంభించారు. ప్రతిఒక్కరూ 9నెలలు నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. వైద్యాధికారిణి ఎన్.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు 2657మందికిగాను 2364 89శాతం ఎంఆర్ వ్యాక్సిన్లు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణకుమారి, తహసీల్దార్ ఎం.సావిత్రి, ఎంఈవో ఎస్‌వీ నాయుడు ప్రధాన ఉపాధ్యాయుడు గాడి కొండబాబు, పాఠశాల చైర్మన్ కొరుప్రోలు వరహాలాబు, హెల్త్ సిబ్బంది శ్రీను, నానాజీ, కొరుప్రోలు నారాయణమ్మ పాల్గొన్నారు.


ఎంఆర్ టీకాలు ప్రారంభిస్తున్న ఎంపీపీ, తదితరులు

కిడ్నీవ్యాధిగ్రస్తుడికి రూ.30వేలు సాయం

ప్రత్తిపాడు: మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సేవా సంస్థ కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి రూ.30వేలు ఆర్థిక సహాయం అందించింది. హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ నిర్వాహకులు చక్కపల్లి ఆకాశ్, తోపాటి ఫణీంద్ర కాసులు, నగదును చెక్ రూపంలో బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు. జిల్లాలోని కొండగుంటూరు గ్రామానికి చెందిన ఎండి అన్వర్ షరీఫ్ రెండేళ్ల కుమారుడు ఎండీ షరీఫ్ ఆలీకి కిడ్నీ ఆపరేషన్ నిమిత్తం రూ.30వేలు అందజేస్తున్నట్లు హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి షరీఫ్ ఆలీ కిడ్నీ ఆపరేషన్‌కు లక్షలాది రూపాయలు అవసరం కావడంతో షరీఫ్ కుటుంబం దిక్కు తోచని స్థితిలో అల్లాడుతుందని తమకు మాదిరిగానే జిల్లాలోని సేవాసంస్థలు, చేయూతనందించే దాతలు కిడ్నీ వ్యాధిగ్రస్తుడు షరీఫ్‌ఆలీ ఆపరేషన్‌కు విరాళ మందించి తోడ్పడాలని హెల్పిండ్ హాండ్స్ ఫౌండేషన్ నిర్వాహకులతో పాటు బాధిత కుటుంబ సభ్యులు కోరారు. బాలుడి కిడ్నీ ఆపరేషన్‌కు తక్షణం రూ.3లక్షలు అవసరమున్న దృష్ట్యా సహాయమందించే దాతలు 8555041116, వాట్సాప్ 8523888523కు సంప్రదించాలని కోరారు.


కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి సహాయం అందజేస్తున్న దృశ్యం

నేడు కోదండరామాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

పిఠాపురం: పట్టణంలోని పుల్లయ్యకాలువ వీధిలోని కోదండరామాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఈ నెల 18న సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధి నల్లా శ్రీనివాస్, అర్చకుడు విజయజనార్దనాచార్యులు తెలిపారు. ఉదయం స్వామి విశేష సహస్ర నామ పూజ అనంతరం వ్రతాలు జరుగుతాయని చెప్పారు. పూజల్లో పాల్గొనే భక్తులు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వ్రతాలు ఆచరించిన భక్తులకు అమ్మవారి ఫోటో ప్రతిమ, రవికల వస్త్రం, ప్రసాదం అందజేయనున్నట్టు చెప్పారు.

ట్రైలర్‌ను ఢీకొన్న లారీ

● డ్రైవర్‌కు తీవ్రగాయాలు

పిఠాపురం: పట్టణంలోని బైపాస్‌రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడి పరిస్థితి విషమంగా ఉంది. బంగారయ్యపేట నుంచి చొల్లంగి మెటల్‌లోడుతో వెళ్లుతున్న లారీ పిఠాపురం బైపాస్‌రోడ్డులో తేటగుంట నుంచి పెద్దాపురం విద్యుత్ స్తంభాల లోడుతో వెళ్లుతున్న లారీని వెనుకనుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో మెటల్ లోడు లారీ పూర్తిగా దెబ్బతిన్నది. ప్రమాదంలో కొండెవరం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ పంచదార శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా సీతారామలక్ష్మణుల విగ్రహప్రతిష్ట

పిఠాపురం రూరల్: మండలంలోని బి.ప్రత్తిపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో హనుమాన్ సహిత సీతారామలక్ష్మణుల విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. రూ.20లక్షలతో ఈ రామాలయాన్ని పునర్నిర్మించారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కేశవరపు రాంబాబు, వరలక్ష్మి, మండా నరసింహరాజు, సుధ దంపతులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేదపండిత మంత్రోచ్చారణల మధ్య విగ్రహాలను ప్రతిష్టించగా భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదపండితుడు తుట్టగుంట కాశీవిశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరగగా ఆలయకమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



పూజలు నిర్వహిస్తున్న పండితులు

అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు వ్యాక్సినేషన్

గొల్లప్రోలు: తొమ్మిది నెలలు వయస్సు నిండిన పిల్లలందరికీ ఎమ్ఆర్ వ్యాక్సినేషన్ చేయించాలని గొల్లప్రోలు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రావణి తెలిపారు. గొల్లప్రోలు పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలను నాలుగు వైద్యబృందాలు గురువారం సందర్శించాయి. అక్కడ ఉన్న 366మంది పిల్లలకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేశారు. వ్యాక్సినేషన్ చేయించుకోని వారిని గుర్తించి వ్యాక్సిన్ చేస్తామని తెలిపారు.

● సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఫిదా
అన్నపూర్ణ	లై
వెంకటేశ్వర	--
శివదుర్గ	లై
శ్రీసత్యా	నేనేరాజు నేనేమంత్రి

సంకెళ్లతో కాపు మహిళల నిరసన

గొల్లప్రోలు రూరల్: కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండ్‌తో మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం చేస్తున్న పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరిసిస్తూ మండలంలోని దుర్గాడ గ్రామంలో మహిళలు గురువారం చేతికి నల్లరిబ్బన్లు సంకెళ్లుగా కట్టుకుని ఆందోళన నిర్వహించారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తానని ప్రకటించినా ముద్రగడను అనుమతించకుండా పోలీసులు నిలిపివేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముద్రగడకు వారు తమ మద్దతు ప్రకటించారు.

కాగడాల ప్రదర్శన

పిఠాపురం: మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంకు సంఘీభావంగా పట్టణంలోని కోటగుమ్మం సెంటర్ వద్ద కాపు ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం రాత్రి కాపులు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ముద్రగడ పాదయాత్రను 23రోజులుగా పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసించారు. కాపులను బీసీల్లో చేరుస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల హామీని నెరవేర్చమనే ముద్రగడ అడుగుతున్నారన్నారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తామని తెలిపినా పోలీసులతో కలిసి అడ్డుకోవడం దారుణమన్నారు. కాపులను బీసీల్లో చేర్చాలని, ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని నినాదాలు చేశారు. ఆందోళనలో కాపు జేఏసీ నాయకులు గుండా వెంకటరమణ, తలిశెట్టి వెంకటేశ్వరరావు, గండేపల్లి బాబి, బాలిపల్లి రాంబాబు, గోపు అచ్యుత రామయ్య, రాచమళ్ల వెంకటేశ్వరరావు, బొజ్జా మాణిక్యాలరావు, కొండేపూడి శంకరరావు, కొత్తెం బాబూరావు, బత్తుల సాయి తదితరులు పాల్గొన్నారు.



గొల్లప్రోలు మండలం దుర్గాడలో చేతికి సంకెళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్న మహిళలు



పిఠాపురం మండలం కోటగుమ్మం సెంటర్‌లో కాగడాలతో ప్రదర్శన నిర్వహిస్తున్న కాపు జేఏసీ నాయకులు

చెత్తకేంద్రం ద్వారా 9మండలాలకు శిక్షణ

కొత్తపల్లి: స్థానిక ఊరచెరువు గట్టుపై నిర్మించిన తడి, పొడి చెత్త సంపద (సాలీడ్‌వేస్ట్‌మేనేజ్‌మెంట్)కేంద్రం ద్వారా తొమ్మిది మండలాలకు చెత్త సేకరణపై శిక్షణ ఇచ్చేందుకు ఎంపికయిందని ఎంపీడీవో పాటంశెట్టి నారాయణమూర్తి తెలిపారు. దీనిలో భాగంగా గురువారం తొండంగి, తుని, కోటనందూరు మండలాలకు చెందిన మండల స్థాయి అధికారుల బృందం కొత్తపల్లి చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది వీధుల్లో రిక్షాల ద్వారా చెత్త సేకరించడం, సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు సంపద కేంద్రానికి తరలించడం, వీధుల్లో ఇంటింటా డస్ట్‌బిన్‌లను సరఫరా చేయడం వంటి విధానాలను మూడు మండలాలకు చెందిన అధికారులు పరిశీలించారు. ఎంపీడీవో నారాయణమూర్తి మాట్లాడుతూ కొత్తపల్లి సంపద కేంద్రానికి 4నెలల పాటు ప్రతీ రోజూ మూడు మండలాలకు చెందిన అధికారులు చెత్తసేకరణపై శిక్షణకు కొత్తపల్లి వచ్చారన్నారు. సర్పంచ్ కాపుల వెంకటలక్ష్మి ఆమె భర్త ఈ చెత్త సంపద కేంద్రాన్ని జిల్లాలో ఆదర్శంగా తీర్చిదిద్దడం పట్ల మండలస్థాయి అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ఎస్‌కేఎస్ వరలక్ష్మి, ముత్యాలరామమోహనచౌదరి, డీపీఆర్పీ శర్మ పాల్గొన్నారు.



చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న మూడు మండలాల అధికారులు

మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మ దహనం

గొల్లప్రోలు రూరల్: దళితులకు కించపరిచే విధంగా రాష్ట్ర మంత్రి ఆదినారాయణ రెడ్డి చేసిన వాఖ్యలపై ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. మంత్రి వాఖ్యలు దళితుల మనోభావాలను దెబ్బతీశాయన్నారు. మంత్రిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో పిల్లా చంద్రం తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న యువత

రుణ లబ్ధిదారుల ఎంపికకు బ్యాంకుల వద్ద ఇంటర్వ్యూలు



దరఖాస్తుదారుల పత్రాలు పరిశీలిస్తున్న నగరపంచాయతీ, బ్యాంకు అధికారులు

గొల్లప్రోలు: కాపు కార్పొరేషన్‌తో పాటు బీసీ, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం బ్యాంకుల వద్ద ఇంటర్వ్యూలు నిర్వహించారు. గొల్లప్రోలు పట్టణంలోని ఆంధ్రాబ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ దరఖాస్తులు, ఇతర పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో నగరపంచాయతీ ఇన్‌చార్జి కమిషనరు జయకర్, ఆంధ్రాబ్యాంకు మేనేజరు రవికుమార్, ఆయా బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

అధిక వోల్టేజీ తీగలకు రక్షణ చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కొత్తపల్లి: ఎట్టకేలకు స్థానిక ఊరచెరువు సెంటర్లో ట్రాన్స్ ఫార్మర్ నుంచి ఫ్యూజ్‌ఆఫ్ కాల్ బాక్స్ వచ్చే అధిక విద్యుత్ ప్రవహించే తీగలకు రక్షణ చర్యలు పూర్తిచేశారు. ఇటీవల ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఫ్యూజ్‌ఆఫ్ కాల్ వద్ద పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షికన వెలువడిన కథనంపై విద్యుత్ అధికారులు స్పందించారు. మెయిన్ విద్యుత్‌లైన్ నుంచి ఫ్యూజ్‌ఆఫ్ కాల్ బాక్స్ వచ్చే హైవోల్టేజి తీగలకు ఇన్సిలేషన్ చేశారు. అదే విధంగా చేతికి అందే ఎత్తులో ఉండే ఫీజు బాక్స్‌ను కూడా బాగా ఏర్పాటుచేశారు.



విద్యుత్ తీగలకు రక్షణ కవచం ఏర్పాటుచేస్తున్న సిబ్బంది

రమణక్కపేటలో తాటాకు ఇల్లు దగ్ధం

రమణక్క పేట(కొత్తపల్లి): రమణక్కపేటలో గురువారం సంబవించిన అగ్నిప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమయింది. సాథనికుల కథనం ప్రకారం రమణక్కపేటకు చెందిన బావిశెట్టి అప్పారావుకు చెందిన తాటాకింట్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వ్యవసాయపనులు కావడంతో ఇళ్ళ వద్ద ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఈ ప్రమాదంలో మంచాలు, కుర్చీలు, ఫ్యాన్, టీవీ, బట్టలు మంటల్లో కాలిబూడిదయ్యాయని తెలిపారు. వ్యవసాయపనులు ముగించుకుని ఇంటికి చేరిన అప్పారావు తన ఇల్లు మంటల్లో కాలిపోవడం చూసి కన్నీటి పర్వంతమయ్యాడు. కేవలం కట్టు బట్టలు తప్ప మిగిలినవన్నీ మంటల్లో కాలిపోయాయని వాపోయాడు. స్థానిక రేషన్ డీలర్లు అప్పారావు కుటుంబానికి 50కిలోల బియ్యం సాయంగా అందజేశారు.

వినాయకచవితి రాట ముహూర్తం

కొత్తపల్లి: స్థానిక పోలంగుమ్మం సెంటర్లో వినాయక చవితి పురస్కరించుకుని గురువారం రాట ముహూర్తం చేశారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సెంటర్లో వినాయక చవితి సందర్భంగా రాటను ఏర్పాటుచేశారు. ఇక్కడ సుమారు 25సంవత్సరాల నుంచి గణేష్ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అధిక సంఖ్యలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు రాట ముహూర్తం కార్యక్రమంలో పాల్గొన్నారు.



ముహూర్తపు రాటను వేస్తున్న కమిటీ సభ్యులు

ఈనెల 20న 'ఆనంద ఆదివారం'

రామచంద్రపురం: ఈనెల 20వ తేదీన మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆనంద ఆదివారం కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఇన్‌ఛార్జి కమిషనర్ జి.రాధాకృష్ణ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఆదివారం ఉదయం 7నుంచి 9వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

● మినీ ఇంటర్వ్యూ



స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుతాం

ఎం.రామకృష్ణారెడ్డి, ఈవో పీఆర్ అండ్ ఆర్డీ

●పారిశుధ్య కార్యక్రమం ఏమిటి?
ముగ్గురు మండల స్థాయి అధికారులు వారం పాటు ఒక్కో గ్రామంలో పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తారు.

●గత వారం ఎంపిక చేసిన గ్రామాలు ఏవి?
ఎంపీడీవో జగన్నాయకులపాలెం, ఏఈ ఆర్‌డబ్ల్యుఎస్ నెలపర్తిపాడు, అన్నాయిపేట గ్రామాలున్నాయి.

●ఏకార్యక్రమాలు చేపట్టారు?
డ్రైన్లు శుభ్రపరచడం, దోమల నివారణకు ఏబెట్ పిచికారీ, రహదారి వెంబడి పోగుపడిన చెత్తను తొలగింపచేస్తున్నాం.

●ప్రత్యేక నిధులు మంజూరు చేశారా?
ఈవోపీఆర్ అండ్ ఆర్డీ కౌంటర్ సంతకంతో పంచాయతీ సాధారణ నిధులు నుంచి డ్రైన్లు శుభ్రం చేసేందుకు ఖర్చు చేయవచ్చు.

●ఈవారం ఏ గ్రామాలు ఎంచుకున్నారు?
తోటపేట ఏఈఆర్‌డబ్ల్యుఎస్, ఉట్రుమిల్లి ఈవోపీఆర్అండ్ ఆర్డీ, తాడిపల్లి ఎంపీడీవోలు పర్యవేక్షిస్తారు.

●ఎప్పటి వరకు ఈ కార్యక్రమం ఉంటుంది?
అక్టోబరు 5వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది.

●ద్రాక్షారామ

కళా రంగానికి ఆకెళ్ళ లేనిలోటు తీరనిది

రామచంద్రపురం: ఏపీ జానపద కళాకారుల సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి, బుర్రకథ, భజన కళాకారిణిగా కళారంగంలో మంచి గుర్తింపు పొందిన ఆకెళ్ళ వెంకటరమణ లేనిలోటు తీరనిదని పలువురు కళాకారులు పేర్కొన్నారు. గురువారం స్థానిక చెలికాని రామారావు స్మారక భవనంలో జరిగిన సంతాపసభలో ఇటీవల మృతిచెందిన కళాకారిని వెంకటరమణకు పలువురు నివాళులు అర్పించారు. ఆమె కళారంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో కళాకారులు గొర్రెల రాము, మండపల్లి ప్రేమానందం, వేమవరపు రాంబాబు, మహ్మద్ బాబ్జీ, పెద్దిరెడ్డి రాము, జుత్తుక ఈశ్వరరావు, గుబ్బల శేషగిరిరావు, గరగ బాబూరావు, గొర్రెల కృష్ణ, కోటంశెట్టి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం:

అన్నపూర్ణ	లై
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	---
సూర్య స్ర్కీన్-1	నేనే రాజు నేనే మంత్రి
సూర్య స్ర్కీన్-2	ఫిదా
ద్రాక్షారామ:	
శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సూర్య	లై

ప్రీ స్కూల్స్‌లో ఆకర్షిస్తున్న ఆట వస్తువులు

రామచంద్రపురం: ప్రీ స్కూల్స్‌గా అభివృద్ధి చేసిన అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలను ఆకర్షించే విధంగా ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఆ పాఠశాలల గోడలు, కిటికీలను రంగురంగులతో గోడలే పాఠాలు చెబుతున్నంతగా తీర్చిదిద్దిన సంగతి తెల్సిందే. పట్టణంలో ఉన్న 12అంగన్ వాడీ సెంటర్లకుగాను పురపాల కసంఘ భవనాలలో ఉన్న నాలుగు సెంటర్లను రంగులతో తీర్చిదిద్ది ఎల్ఈడీ టీవీలను, బెడ్‌షీట్స్‌ను, పిల్లలకు అవసరమైన ఏకరూపదుస్తులు, కుర్చీలతోపాటు ఆట వస్తువులను ఏర్పాటుచేశారు. పిల్లలు ఆడుకొనేందుకు అవసరమైన రంగులరాట్నం, ఊగుడు బల్లలను ఏర్పాటుచేశారు. కాగా ప్రయివేటు భవనాలలో ఉన్న మిగిలిన ఎనిమిది పాఠశాలలను కూడా మున్సిపాలిటీయే అభివృద్ధి చేయనుంది. ఆయా పాఠశాలలలో కూడా అన్ని సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన మీదట వాటి అభివృద్ధిని మున్సిపాలిటీ చేపట్టనుంది. ఇన్‌ఛార్జి కమిషనర్ జి.రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏఈ వై నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఆపనులు చురుకుగా సాగుతున్నాయి.







నంద్యాల, కాకినాడలలో బుద్ధి చెప్పే తీర్పు

●ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

ఆలమూరు: ఈనెలలో జరిగే నంద్యాల ఉప ఎన్నిక, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో టీడీపీకి బుద్ధి చెప్పే తీర్పు ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి జోస్యం చెప్పారు. మండలంలోని పెదపళ్ల గ్రామంలో ఆయన గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ ఎన్నికల అనంతరం టీడీపీ నుంచి నాయకుల వలస ప్రారంభమతుందన్నారు. టీడీపీ మంత్రి వర్గాన్ని తక్షణం బర్తరఫ్ చేయాలని ఎందుకంటే టీడీపీ మంత్రి వర్గం కులాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. ఎస్సీలపై ఆదినారాయణరెడ్డి చేసి వ్యాఖ్యలు విచారకరమని ఆయన తక్షణం అంబేద్కర్ విగ్రహం వద్ద కాళ్ల పట్టుకుని క్షమార్పణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుల ఓట్లు అడగకుండా ఎన్నికలలో గెలవాలని ఆయన సవాల్ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలు పూర్తిగా పచ్చచొక్కాలు ఉన్నవారికే మంజూరు చేస్తున్నారని, జన్మభూమి కమిటీలు రద్దు చేశామని చెబుతునే మళ్లీ వారి ద్వారానే అర్హులను ఎంపిక చేయిస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు కొల్లి రాజారత్నం, చల్లా ప్రభాకరరావు, తమ్మన శ్రీనివాస్, కర్రి నాగిరెడ్డి, నెక్కంటి బుజ్జి, ఏడిద మెహర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో ఆరోగ్య రక్షణ



యర్రపోతవరంలో రెబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

కె.గంగవరం: ఎంఆర్ వ్యాక్సిన్ వేయించడం వల్ల పిల్లలను ఎన్నో వ్యాధుల నుంచి రక్షించవచ్చని దంగేరు వైద్యాధికారి ప్రియాంక పేర్కొన్నారు. మండలంలోని యర్రపోతవరం గ్రామంలో గురువారం జరిగిన వ్యాక్సిన్ క్యాంపులో ఆమె పాల్గొన్నారు. 9నెలల నుంచి 15సంవత్సరాల లోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

'వరికి ఆకునల్లిపై రైతులు అప్రమత్తంకండి'



పలివెలలో చంద్రన్న రైతుక్షేత్రాన్ని పరిశీలిస్తున్న జేడీఏ ప్రసాద్

కొత్తపేట: ప్రస్తుతం క్లిష్ట వాతావరణ పరిస్థితుల్లో వరికి ఆకునల్లి తెగులు అక్కడక్కడా సోకిందని, దాని నివారణకు రైతులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ జేడీఏ కేవీఎస్ ప్రసాద్ తెలిపారు. మండలపరిధి అవిడి, మోడేకుర్రు, పలివెల గ్రామాల్లో చంద్రన్న రైతుక్షేత్రాలను పరిశీలించిన ఆయన రైతులతో ముఖాముఖిగా వరిపంటపై మాట్లాడారు. రైతులు ఎరువుల యాజమాన్యంలో కొద్దిపాటి మార్పులు చేసుకోవాల్సి ఉందని, ముఖ్యంగా భాస్వరం ఎరువు విషయంలో మార్పు చేయాలని, ఆఖరిదమ్ములో భాస్వరాన్ని వినియోగించుకోవాలని, వేరు అభివృద్ధిచెంది సరైన సమయంలో కంకిచ్చే పిలకను ఇస్తాయన్నారు. కార్యక్రమంలో ఏడీఏ కె.బాబూరావు, వ్యవసాయాధికారి వై.మధుబాబు, ఏఈవో జి.కృష్ణమోహన్, ఎంపీఈవోలు సురేష్, రమణ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

చేతులకు సంకెళ్లు వేసుకుని కాపుల నిరసన



సంకెళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్న కాపులు

ఆలమూరు: కాపులను బీసీలలో చేర్చాలని ముద్రగడ పద్మనాభం చేస్తున్న ఆందోళనకు మద్దతుగా ఆలమూరులో గురువారం కాపులు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. మండల కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు అధ్వర్యంలో కాపు యువకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ చేతులకు సంకెళ్లతో నిరసన తెలిపారు. ముద్రగడను గృహనిర్బంధించడం అన్యాయమని, పాదయాత్ర చేయడానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

'పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయాలి'

కె.గంగవరం: వైసీపీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. నియోజకవర్గంలోని గ్రామ కమిటీలు, బూత్ కమిటీల సమావేశం గురువారం జరిగింది. ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు జగన్ పిలుపు మేరకు సెప్టెంబరు 2నుంచి 8 వరకూ గడపగడపకు వైసీపీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ అధ్యక్షుడు ప్రకటించిన నవరత్నాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. పార్టీ నాయకుడు వట్టికూటి సూర్యచంద్రరాజశేఖర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నేతలు మాగాపు అమ్మిరాజు, యనమదల మురళీకృష్ణ, ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు టేకుమూడి సత్యనారాయణ, బత్తుల విజయకుమారి, పండు గోవిందరాజు, కాదా వెంకట రమణ, బత్తుల అప్పారావు, పంపన సుబ్బారావు, గాదంశెట్టి శ్రీధర్, వాడ్రేవు ప్రసాద్, పంటగడ ప్రసాద్, దంగేటి అరుణ్‌కుమార్, పోతురాజు బాబూరావు, తాడి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న పిల్లి బోస్

వీధిదీపాలను సర్వే చేయాలి

కోరుకొండ: గ్రామాల్లోనే ఆయా వీధుల్లో వీధిదీపాలు సర్వే జాబితాను తయారుచేయాలని ఉపాధి హామీ ఏపీవో బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామాల్లో ఎల్ఈడీ దీపాలను సంఖ్యనమోదు చేయాల్సిఉందన్నారు. అందువలన గ్రామాల్లో వీధిదీపాల చిత్రాలను తియ్యాలన్నారు. గ్రామాల్లో ఉపాధి కూలీలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంట కుంటలు, పంట సంజీవిని వంటి కార్యక్రమాలు త్వరతితగతిన పూర్తిచేయాలని సూచించారు.

విద్యుత్X స్తంభాలతో రోడ్లు ఛిద్రం



ట్రాక్టరుతో సిమెంట్ విద్యుత్X స్తంభాలను ఈడ్చుకు వెళుతున్న దృశ్యం

సీతానగరం: మండలంలోని రోడ్డు అనతి కాలంలోనే శిథిలావస్థకు చేరుతున్నాయి. లక్షలాది రూపాయలతో వేసిన రోడ్డు మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలుతున్నాయి. భారీవిద్యుత్X స్తంభాలను ట్రాక్టరు కట్టి రోడ్డుపై ఈడ్చుకు వెళ్లడంతో రోడ్లు పాడవుతున్నాయి. రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పలుమార్లు హెచ్చరించినా ప్రభుత్వ పనులలోనే ఇటువంటి సంఘటనలు చోటుచేసుకోవం గమనార్హం. ఆయన మాటలు అధికారులే నిర్లక్ష్యం చేయడంతో సామాన్యులు కూడా భారీ వస్తువులను రోడ్లపై ఈడ్చుకుని వెళుతున్నారు. దీని వల్ల రోడ్లు పాడవుతున్నాయి. ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

'ఆదినారాయణ రెడ్డిని పదవి నుంచి బర్తరఫ్ చేయాలి'

గోకవరం: దళితుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన ఆదినారాయణ రెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని మండలంలోని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు వారు గోకవరంలో గురువారం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు దేవీచౌక్ నుంచి బయలుదేరి పాతబస్టాండ్ వరకు మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు ప్రదర్శన నిర్వహించారు. అనం తరం పోలీస్‌స్టేషన్‌లో మంత్రి ఆదినారాయణరెడ్డిపై అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. దళితుల ఓట్లతో అధికారాన్ని దక్కించుకున్న తెలుగుదేశం ప్రభుత్వానికి అదే దళితజాతి పట్ల ఏమాత్రం ప్రేమానురాగాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో దళిత నాయకులు వరసాల ప్రసాద్, గునిపే భరత్, గరమారెపు శ్రీను, మత్సా మోహన్, కొల్లం సంపత్‌కుమార్, పెనుగొండ సత్యానందం, మత్సా మురళీ కొల్లపు అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

గండేపల్లి: మండలంలోని ఎస్టీరాజాపురానికి చెందిన ప్రేమజంట గురువారం గండేపల్లి పోలీసులను ఆశ్రయించింది. ఎస్టీరాజాపురానికి చెందిన కుక్కల లోవరాజు, కాకినాడ రమణయ్యపేట ఖండిబిల్లి అనంతలక్ష్మి కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. పెద్దలు పెళ్లికి అంగీకరించకపోవడంతో గురువారం తెల్లవారుజామున సోమవరం ఆల యంలో పెళ్లి చేసుకుని గండేపల్లి పోలీసులను ఆశ్రయించారు.

జగ్గమ్మ చెరువు ఆక్రమణలు పరిశీలించిన ఇరిగేషన్ శాఖాధికారులు

గండేపల్లి: మండలంలోని జెడ్.రాగంపేట గ్రామంలో జగ్గమ్మచెరువుపై ఆక్రమణలను గురువారం ఇరిగేషన్ శాఖాధికారులు పరిశీలించారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు ఆక్రమణలు పరిశీలించి వివరాలు సేకరించారు. ఆ చెరువు గట్టు పరిశీలించారు. చెరువుగట్టుపై ఉంటున్న షాపుల యజమానులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు.

ప్రజారోగ్యంపై కల్తీ పడగ

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వ్యాపార కేంద్రాలు

రాజానగరం: ఆహార కల్తీలతో ప్రజారోగ్యం మంచం పడుతోంది. నాసిరకం వంట నూనె వాడకం, వాడిన నూనెను మళ్లీ మళ్లీ వినియోగిస్తుండటం వ్యాపారస్తులకు నిత్య కృత్యమై పోతోంది. అంతేకాకుండా ఆహార పదార్థాలు ఆకర్షణ కోసం రంగులు అద్దడం, కల్తీ నాసిరకం కారం, సెనగపిండి, పసుపు వంటి పదార్థాలతో కూడిన వంటకాలతో వినియోగదారులు ఆనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారు. దీనిని నిరోదించాల్సిన ఆహార పదార్థాల తనిఖీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రమైన రాజానగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వందల సంఖ్యలో ఆహార, భోజన హోటళ్లు, బజ్జీలు, మిఠాయి దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. నిత్యం వేలాది రూపాయల వ్యాపారం వీటి ద్వారా జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం వంటకాల్లో శుచి, శుభ్రత పాటించడంలేదని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. జంక్ ఫుడ్స్ వల్ల కూడా ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. పరిశుభ్రత పాటించక పోవడం వల్ల అతిసారం, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.


జాడలేని తనిఖీలు

ఆహార కల్తీ నిరోధించే అంశంలో పర్యవేక్షణ తగ్గిందనే విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఆహార భద్రత, స్టాండర్డ్ చట్టం-2006 అమలు బాధ్యతను పురపాలక సంఘాల నుంచి జిల్లా ఆహార కల్తీ నిరోధక శాఖకు అప్పగించారు. పురపాలక సంఘాలకు అధికారం ఉన్న సమయంలో ప్రతి నెలా ఆహార తనిఖీ అధికారి 12 నమూనాలు తీసి ప్రయోగశాలకు కల్తీ నిర్ధారణకు పంపించాల్సి ఉండేది. మేజర్ పంచాయతీలకు ఒక్కొక్క అధికారి ఉండేవారు. ప్రస్తుతం జిల్లా ఆహార కల్తీ విభాగంలో ఒక గెజిటెడ్ అధికారి మాత్రమే ఉండటంతో కల్తీ వ్యాపారుల ఆగడాలు రోజు రోజుకు పెచ్చు మీతిపోతున్నాయి.

అవగాహన ఏదీ..


విక్రయదారులకు ఆహార పదార్థాలపై దుమ్ము, ధూళీ పడకుండా మూతలతో కప్పి ఉంచాలని తెలియజేయాల్సి ఉంది. ఆవిధంగా అమలుచేయని వారిపై అపరాధ రుసుం విధించాలి. వారు కొనుగోలుచేసే ముందు ముడి సరుకుల్లో కల్తీలు జరిగితే ఎవరికి ఫిర్యాదు చేయాలనే అంశంపై కూడా అవగాహన ఉండాలి. కల్తీ ఉన్న అహార పదార్థాల బారిన పడి రోగాలు తెచ్చుకుంటున్న వారి సంఖ్య అధికంగా ఉంటోంది. మండలంలోని 6మందుల దుకాణంలో నిత్యం లక్షలాది విలువైన ఔషధాలు అమ్ముతుండటం గమనార్హం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రంగనాథ స్వామి ఆలయాన్ని బాగుచేయండి



శిథిలమైన రంగనాథస్వామి ఆలయం

కోరుకొండ: ఎన్నో వందల సంవత్సరాల చారిత్రక నేపథ్యం గల కోరుకొండ శ్రీరంగనాథస్వామి వారి ఆలయాన్ని మరమ్మతులు చేసి బాగుచేయాలని, ఆలయ జీర్ణోద్ధరణకు ప్రభుత్వ సహకరించాలని భక్తులు కోరుతున్నారు. కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి దక్షిణం వైపు గల రంగనాథస్వామి ఆలయం ఎంతో విశిష్టమైనది. ఈ ఆలయం ఒకప్పుడు రాజులచేత నిర్మించబడి వందలాది ఎకరాల భూములు కలిగి ఎంతో విశిష్టతను సంతరించుకుంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో గల ఈ ఆలయం ప్రస్తుతం అన్నవరం దేవస్థానం అజమాయిషీలో ఉంది. ప్రతి సం వత్సరం కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజు రాత్రి రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాలు నిర్వహిస్తారు. అదేవిధంగా దనుర్మాసంలో భోగిపండుగ రోజున గోదా రంగనాథుల కల్యాణం నిర్వహిస్తారు. శ్రీవైష్ణవ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం 5 రోజులపాటు ఈ ఆలయ ప్రాంగణంలో విశిష్టాద్వైత పండిత సభ లు నిర్వహిస్తారు. ఇంత ప్రాధాన్యత గల రంగనాథస్వామి ఆలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. భూపతిపాలెం గ్రామంలో వందల ఎకరాలు భూములు ఉన్నట్లు శిలాశాసనాలు తెలియజేస్తున్నాయి. అందువల్ల రంగనాథస్వామి వారి ఆలయానికి తక్షణం మరమ్మతులు జరిపించి స్వామివారికి పూర్వవైభవం తీసుకురావాలని గొట్టుముక్కల అన్నమాచార్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.



అన్నమాచార్యులు



వర్షం నీరు కారుతున్న స్లాబ్‌లు

బ్యాంకు రుణాలకు ఇంటర్వ్యూలు

రాజానగరం: మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, ఫెడరేషన్ ద్వారా రుణాలు పొందడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్X కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఈవోపీఆర్‌అండ్‌ఆర్డీ జాన్‌మిల్టన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన రాజానగరంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, కెనరా బ్యాంకు మేనేజర్లు హాజరై అభ్యర్థులకు ఆయా యూనిట్లకు సంబంధించిన ఇంటర్వ్యూలు చేశారన్నారు. ఈ ఇంటర్వ్యూలకు దాదాపు 200మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. వీరందరికి వచ్చే నెల మొదటి వారంలో యూనిట్లు మంజూరు చేస్తారని ఈవోపీఆర్‌అండ్‌ఆర్డీ చెప్పారు. ఈఇంటర్వ్యూలో మండల జన్మభూమి కమిటీ చైర్మన్ బచ్చు ప్రసాద్ పాల్గొన్నారు.



మండల పరిషత్X కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు

బాపు కుటీరానికి కొత్త రూపు



రేకులషెడ్‌గా మారి కొత్తరూపు సంతరించుకున్న బాపు కుటీరం

సీతానగరం: కస్తూర్బాగాంధీ జాతీయ స్మారక సంస్థలోని బాపు కుటీరం కొత్తరూపు సంతరించుకుంది. మహాత్మాగాంధీ 1923-1933లలో సీతానగరం ఆశ్రమాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన బసచేసిన ఆవిరి గడ్డి కుటీరం ఆయన జ్ఞాపకార్థం మార్పులేకుండా ఇప్పటి వరకు యథాతథ స్థితిని కొనసాగించారు. కాగా గత వేసవి కాలంలో బాపు కుటీరం అగ్ని ప్రమాదానికి గురికావడంతో హుటాహుటిన అలనాటి జ్ఞాపకాలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. తదుపరి ఆవిరిగడ్డి కుటీరం ప్రస్తుతం రేకులషెడ్‌గా మారి సురక్షితంగా ఉంది.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు



సాయిబాబాకు పూజలు చేస్తున్న దృశ్యం

కోరుకొండ: పవిత్ర శ్రావణమాసం దశమి గురువారం సందర్భంగా కోరుకొండ మండలం బురుగుపూడి ద్వారాకా షిరిడీ సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు అర్చనలు, నిర్వహించారు. ఈసందర్భంగా బాబావారిని 108 లీటర్ల పాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ గురుదేవులు మామిడిపల్లి రామారావు, ఆలయ చైర్మన్ కంటే నాగకేశవరావు ఆధ్వర్యంలో బాబావారికి ప్రత్యేక పూజలు, పంచహారతులు, విశేష అర్చనలు జరిగాయి. ఈసందర్భంగా బాబా ఆలయంవద్ద సాయిచాలీసా పారాయణ, సాయిసచరిత్ర పారాయణ నిర్వహించారు. సాదువులకు, సన్యాసులకు, నిరుపేదలకు వస్త్రదానం చేశారు. అనంతరం పెద్దఎత్తున భక్తులందరికీ అన్నసమారాధన నిర్వహించారు. అదేవిధంగా కోరుకొండ పెట్రోలు బంకు సమీపంలో గల సాయిబాబా ఆలయంనందు, శివాలంయరోడ్డులో గల సాయిబాబా ఆలయంనందు, గాదరాడ ఓంశివశక్తి పీఠం నందుగల సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు జరిగాయి. అన్నసమారాధన నిర్వహించారు.

ప్రతిభావంతులకు ట్యాబ్‌ల పంపిణీ

గండేపల్లి: మండలంలో ప్రతిభా అవార్డులు పొందిన ఆరుగురు విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తామని ఎంఈవో నాయక్ తెలిపారు. 2016లో పదో తరగతిలో ఎక్కువ పాయింట్లు సాధించిన చాగంటి రత్నకుమారి, గరికిపాటి పల్లవి, జలిం మౌనిక, పోతుల కల్యాణి, పోతుల రేఖ, ఉప్పలపాటి పద్మ ప్రతిభా అవార్డులు సాధించా రన్నారు. అప్పుడు వీరి ఖాతాలకు రూ.20వేలు చొప్పున నగదు జమైందన్నారు. ప్రస్తుతం వీరికి ప్రభుత్వం ద్వారా ట్యాబ్‌లందాయని, త్వరలోనే విద్యార్థులకు పంపిణీ చేస్తా మని ఎంఈవో నాయక్ చెప్పారు.

అవినీతి ఆరోపణలపై వీఆర్వో శ్రీరామచంద్ర మూర్తి సస్పెన్షన్

రౌతులపూడి: పి.చామవరం, శృంగవరం గ్రామాల వీఆర్వో ఎం.శ్రీరామచంద్రమూర్తి సస్పెండయ్యారు. కలెక్టరేట్ నుంచి ఉత్తర్వులు అందినట్టు తహసీల్దార్ ఎం.సావిత్రి తెలిపారు. అవినీతి ఆరోపణలపై సస్పెండ్ చేసినట్టు తెలిపారు. తరచూ గ్రామస్థులను డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేసినట్టు తెలిపారు. ఆయన స్థానంలో శృంగవరానికి చెందిన శివరామకృష్ణకు, పి.చామవరం నాగేశ్వరరావుకు అదనపు బాధ్యతలు ఇచ్చినట్టు తెలిపారు. వీఆర్వోలపై అవినీతి ఆరోపణలు వస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

జిల్లా ఉత్తమ తహసీల్దార్ జ్ఞానాంబకు సత్కారం



జ్ఞానాంబను సత్కరిస్తున్న చిత్రం

అమలాపురం టౌన్: జిల్లాస్థాయిలో తొమ్మిదవ పర్యాయం ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు ను అందుకున్న బండి బేబీజ్ఞానాంబను రెవె న్యూ ఉద్యోగులు, రేషన్ డీలర్లు గురువారం ఘనంగా సత్కరించారు. ఉత్తమ సేవలందించి అమలాపురం మండలాన్ని జిల్లాలో ప్రథమస్థానంలో నిలిపిన జ్ఞానాంబను రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వాసా ఎస్.దివాకర్ కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్‌కుమార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కేశవదాసు రాంబాబు, వీఆర్‌వోల సంఘ జిల్లా అధ్యక్షుడు కల్వకొలను వెంకటరమణ(బాబు), మండల సంఘ అధ్యక్షుడు జి.ముక్తేశ్వరరావు, నవుండ్రు జయరాజు, పార్థసారథి, శ్రీనివాస్ శ్రీధర్, గణేష్ తదితరులున్నారు.

ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ఎన్ఎంయూ కృషి

రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరరావు



ఎన్ఎంయూ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల పతాకాన్ని ఆవిష్కరించిన దృశ్యం

అమలాపురం టౌన్: ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఘనత నేషనల్ మజ్దూర్ యూనియన్‌కు దక్కుతుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఈశ్వరరావు అన్నారు. కార్మికుల సంక్షేమంలో భాగంగా ఎస్‌బీఎస్, ఎస్‌బీటీ, మెర్జెడ్ పేస్కేల్, 12,20 సంవత్సరాల ఇంక్రిమెంట్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను సాధించిన ఘనత ఎన్ఎంయూకు దక్కుతుందన్నారు. ఎన్ఎంయూ ఆవిర్భవించి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా అమలాపురం ఆర్టీసీ డిపో ఆవరణలోని కార్యాలయం వద్ద గురువారం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహించారు. ముఖ్యఅతిథి ఈశ్వరరావు ఎన్ఎంయూ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి విశ్రాంత నాయకులు సూదా గణపతి, ఎంఎస్‌కేఎస్ శర్మ, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

సీతానగరం:

గీతా బాలాజీ : నక్షత్రం

రామదుర్గ : పటేల్ సార్

కోరుకొండ:

రామకృష్ణ : నేనే రాజు నేనే మంత్రి, జయ జానకీ నాయక

తొలకరికి రూ.3,890 కోట్ల రుణాలిచ్చాం : జేడీ ప్రసాద్



బిక్కవోలు: ఈ ఏడాది జిల్లాలో తొలకరికి సంబంధించి ఇప్పటి వరకు రూ. 3,890 కోట్ల వ్యవసాయ రుణాలను 2లక్షల 9వేల 713 మంది రైతులకు అందించామని జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కెఎస్ఎన్ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన బలభద్రపురంలో మాట్లాడారు. ఇప్పటి వరకు కల్టివేషన్ ఆఫ్ సర్టిఫికెట్ పొందిన 22వేల 216 మంది రైతులకు రూ. 80.05 కోట్లు రుణాలు అందించామన్నారు. లక్షా 4వేల 26 మంది కౌలు రైతులకు రుణ అర్హతకార్డులు ఇచ్చామని, వీరిలో 53వేల 201 మందికి రూ. 134.28 కోట్ల రుణాలు ఇచ్చామన్నారు. జిల్లాలో 5లక్షల 50వేల మందికి పంటల బీమా చేయించాలనుకోగా 3లక్షల 49వేల 341 మందికి చేయించామన్నారు. 2837 రైతుమిత్ర గ్రూపులద్వారా 38వేల 226 మంది రైతులకు రూ. 72.63 కోట్లు రుణాలందిం చామని తెలిపారు. 3393 జేఎల్‌జీ గ్రూపులద్వారా 15వేల 985 మంది రైతులకు రూ. 34.641 కోట్లు రుణాలిచ్చామన్నారు. ఈ ఏడాది జిల్లాలో సాధారణంగా 486.8 మి.మీ వర్షపాతం కురవాల్సి ఉండగా 443 మి.మీ వర్షం కురిసిందని చెప్పారు. తూర్పు, మధ్య డెల్టాలలో లక్షా 38వేల 572 హెక్టార్లలో వరినాట్లు పడాల్సి ఉండగా లక్షా 29వేల 387 హెక్టార్లలో నాట్లు పడ్డాయన్నారు. మెట్ట ప్రాంతంలో 93వేల 930 హెక్టార్లలో నాట్లు పడాల్సి ఉండగా వర్షం తక్కువగా ఉండడం వల్ల 45వేల 209 హెక్టార్లలో నాట్లు పడ్డాయని మిగిలిన ప్రాంతంలో ఈనెలాఖరులోగా నాట్లు పడతాయన్నారు. లక్షా 91వేల 078 హెక్టార్లలో ఈ క్రాపింగ్ చేయాల్సి ఉండగా లక్షా 89వేల 189 హెక్టార్లలో నమోదు చేశామన్నారు. సూక్ష్మపోషక ఎరువులను 1235 టన్నులను పంపిణీ చేయాల్సి ఉండగా 1322.34 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని ఆయన వివరించారు. ఈ నెల 25 నుంచి ఎలుకల నివారణామందును అన్ని మండలాలలోని రైతులకు అందించేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నామని తెలిపారు. ఈయన వెంట డీడీ విటి రామారావు ఉన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థిపై దొంగతనం కేసు

తుని: విశాఖ జిల్లా నాతవరం మండలం శృంగవరానికి చెందిన బీటెక్ విద్యార్థిపై గురువారం తుని రైల్వే పోలీసులు దొంగతనం కేసు నమోదు చేశారు. ఈనెల 13న మంజుల అనే ప్రయాణికురాలు ఒకటో నెంబరు ప్లాట్‌ఫారంపై గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు తుని రైల్వేస్టేషన్‌లో వేచి ఉంది. రాజమహేంద్ర వరంలో ఇంజనీరింగ్ చదువుతున్న ఆ విద్యార్థి ఆమె మెడలోని పుస్తెలతాడును లాకున్నాడు. ఆమె బలంగా పట్టుకోవడంతో ఆ వస్తువు రెండు ముక్కలైంది. సగ భాగం బంగారు తాడుతో దొంగ పరారయ్యాడు. బంధువులకు ఫోన్ చేసి రైల్వే జీఆర్పీ పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. గురువారం ప్లాట్ ఫారంపై ఆ విద్యార్థి అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో పోలీసులు పట్టుకున్నారు. దొంగిలించిన బంగారు వస్తువును రికవరీ చేసి, కేసునమోదు చేసినట్టు ఎస్ఐ తిరుపతయ్య తెలిపారు.

చల్లయ్యమ్మ ట్రస్టు సేవలు అభినందనీయం

కిర్లంపూడి: పేపకాయల చల్లయ్యమ్మ మెమోరియల్ ట్రస్టు ఫౌండర్ రామిశెట్టి నాగేశ్వరరావు, చైర్మన్ రామిశెట్టి రామకృష్ణ, సెక్రటరీ పేపకాయల వీర్రాజు(బుజ్జి) సేవలు అభినందనీయమని హెచ్ఎం జగన్నాథరాజు అన్నారు. మండలంలోని సోమవరం జడ్పీ హైస్కూల్‌లో గురువారం పాఠశాలకు సౌండ్ సిస్టమ్, ఫర్నీచర్, విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. హెచ్ఎం మాట్లాడుతూ క్రీడా పోటీల్లో రాణించిన విజేతలకు రూ.5వేలు, ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందించి క్రీడలకు మరింత ప్రోత్సాహం ఇస్తున్నారన్నారు. ట్రస్టు సేవలను ఆదర్శంగా తీసుకుని ప్రభు త్వ పాఠశాల్లో విద్యార్థులు చదువు, క్రీడల్లో నైపుణ్యాలు ప్రదర్శించాలన్నారు. వారిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజలు అభినందించారు.



నిందితుల వివరాలు తెలుపుతున్న ఎస్ఐ

10 కిలోల గంజాయితో ముగ్గురి అరెస్టు

తునిరూరల్: గంజాయిని అక్రమంగా తరలిస్తూ ముగ్గురు చిక్కినట్టు ఎస్ఐ కె.సుధాకర్ తెలిపారు. విశాఖ జిల్లా నర్సీపట్నం నుంచి అన్నవరం వైపు గంజాయిని తరలిస్తుండగా జగన్నాథగిరి కూడలిలో పట్టుబడినట్టు తెలిపారు. నిందుతులు నర్సీపట్నానికి చెందిన ఉల్లి కోటేశ్వరరావు, నర్సీం లింగరాజు, శంకర్, పవర్‌తో పాటు ఓ ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసి రిమాండ్‌కు పంపుతున్నట్టు తెలిపారు.

గేదెను ఢీకొన్న మోటార్ సైక్లిస్ట్ మృతి

కె.గంగవరం: మండలంలోని దంగేరు సెంటర్‌లో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుడుపూడి సత్తిబాబు(46) చికిత్స పొందుతూ మృతి చెందినట్టు పామర్రు పోలీసులు తెలిపారు. సత్తిబాబు కోటిపల్లి నుంచి కుందూరు శివారు శేరిపాలెం తన మోటార్‌సైకిల్‌పై వెళుతున్నాడు. దంగేరు సెంటర్‌కు వచ్చేసరికి గేదెను ఢీకొని రోడ్డుపై పడిపోయాడు. తలకు తీవ్ర గాయమైంది. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్ సీ జి.సురేష్‌కుమార్ తెలిపారు.

పీఠంలో సుబ్రహ్మణ్యేశ్వరుడికి త్రిశతి హోమం

రాయవరం: మండలంలోని వెదురుపాక విజయదుర్గాపీఠం 45వ వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి త్రిశతి హోమం, స్వామికి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. తమిళనాడు తిరుత్తణి అర్చకులు, వేదపండితులతో శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి త్రిశతి హోమం నిర్వహించారు. వేదపండితులు సంపత్‌గురుకుల్, గోపిగురుకుల్ ఆధ్వర్యంలో వివిధ రకాల పుష్పాలతో అష్టోత్తర, సహస్ర నామ అర్చనలు నీరాజన మంత్రపుష్పాలు, పూర్ణాహుతి జరిపారు. పీఠాధిపతి గాడ్ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ సుబ్రణ్యేశ్వరస్వామిని పూజించడం వల్ల సంతాన ప్రాప్తి, శతృజయం, సకలశుభాలు కలుగుతాయన్నారు. అనంతరం శాంతి కల్యాణం ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన శ్రీసాయిసత్సంగ నిలయం ఆధ్యాత్మికవేత్త కోట సునీల్‌కుమార్, అన్నవరం దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ సభ్యుడు కందర్ప హనుమాన్, ద్రోణంరాజు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



త్రిశతి పూజ నిర్వహిస్తున్న అర్చకులు



అదృశ్యమైన వ్యక్తి మృతి

ఆలమూరు/కె.గంగవరం: అదృశ్యమైన వ్యక్తి బుధవారం రాత్రి మృతి చెందినట్టు పోలీసులు గుర్తించారు. ఆలమూరు మండలం నవాబుపేటకు చెందిన చిక్కిరెడ్డి శ్రీనివాస్ (40) ఈ నెల 11 నుంచి కనిపించడం లేదు. బంధువుల ఇళ్లవద్ద గాలించగా ఎటువంటి ఆచూకీ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆల మూరు ఎస్ఐ పి.దొరరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం రాత్రి కోటిపల్లి వద్ద కాలువలో మృతదేహం ఉన్నట్టు గుర్తించారు. శ్రీనివాస్ మృతదేహంపై గాయాలు ఉండడంతో హత్యగా అనుమానిస్తున్నారు. తలపై బలమైన గా యం, మెడకు బెల్ట్ బిగించి ఉండవచ్చునని బంధువులు భావిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం రామచంద్రపురం తరలించినట్టు ఆయన తెలిపారు.

ఇద్దరి మృతి

జీజీహెచ్ (కాకినాడ): వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. కిర్లంపూడి మండలం రామచంద్రపురానికి చెందిన కాయల సూరిబాబు (36) ఈ నెల 15న పురుగుల మందు తాగాడు. కె.గంగవరం మండలం శేరుపాలేనికి చెందిన కుడుపూడి సత్తిబాబు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డా డు. వీరిద్దరూ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు.

రుణాల కోసం ఇంటర్వ్యూలు

గండేపల్లి: మండలానికి సంబంధించి ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల కోసం గురువారం ఇంటర్వ్యూలను పెద్దాపురం ఏడీబీ రోడ్డులోని ఎస్‌బీఐలో జరిగినట్టు ఎంపీడీవో కె.రమేష్ తెలిపారు. ఇంటర్వ్యూలకు 25మంది హాజరయ్యారన్నారు. ఇచ్చిన తేదీల ప్రకారం మిగిలిన లబ్ధిదారులు కూడా బ్యాంకుల్లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

ఆంధ్రజ్యోతి
4
రాజమహేంద్రవరం సిటీ
శుక్రవారం 18/8/2017
రాజమహేంద్రవరం సిటీ । అర్బన్ । దేవీచౌక్ । ప్రకాష్‌నగర్ । కల్చరల్ । లీగల్

22న జిల్లాకు అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర

భానుగుడి(కాకినాడ): అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రి గోల్డ్ బాధితులు శ్రీకాకుళం నుంచి చేపట్టిన రాష్ట్రవ్యాప్త చైతన్యయాత్ర ఈ నెల 22వ తేదీన జిల్లాకు చేరుకుంటుందని యూనియన్ గౌరవాధ్యక్షుడు తాటిపాక మధు తెలిపారు. అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు కాకినాడ బాలాజీచెరువు సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. చైతన్య యాత్ర గోడపత్రికను పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మహత్యకు పాల్పడిన అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాలకు తక్షణం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. అగ్రిగోల్డ్ దొంగలను వెంటనే అరెస్టు చేసి వారి పేరు మీద ఉన్న ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

వైద్యవిధానపరిషత్ ఆస్పత్రుల్లో..

ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలి


రాజమహేంద్రవరం అర్బన్: జిల్లావ్యాప్తంగా వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులన్నింటినీ తక్షణమే భర్తీ చేయాలని, ఈ మేరకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఏపీవైద్య విధాన పరిషత్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు పలువురు డీసీహెచ్‌ఎస్ టి.రమేష్‌కిషోర్‌ను కోరారు. జిల్లావైద్యసేవల సమన్వయాధికారి(డీసీహెచ్‌ఎస్)గా డాక్టర్ రమేష్‌కిషోర్ ఉద్యోగబాధ్యతలు చేపట్టి గురువారంతో రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అసోసియేషన్ నాయకులు ఆయన్ను ఛాంబర్‌లో కలసి పూలదండలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రవికుమార్ మాట్లాడుతూ ఆస్పత్రుల్లో ఉద్యోగఖాళీలు భారీగా ఉన్నాయని, దీనివల్ల ఉన్న సిబ్బందిపై పనిభారం పెరిగిందని అన్నారు. ఇటీవల స్టాఫ్‌నర్సుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినా పారామెడికల్, నాలుగో తరగతి ఉద్యోగుల నియామకానికి ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. వెంటనే అన్ని ఉద్యోగాలను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలని కోరుతున్నామన్నారు. కొత్తగా విలీనమైన 19 సీహెచ్‌సీలకు పూర్తిస్థాయి అధికారులు వైద్యవిధాన పరిషత్‌కు ఇవ్వాలన్నారు. వీటిని వెంటనే ఆధునీకీకరించి పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని కోరుతున్నామని అన్నారు. ఆసుపత్రి నిర్వహణలో పరిపాలనా పరంగా తీసుకునే న్యాయసమ్మతమైన విధాన నిర్ణయాలకు తమ అసోసియేషన్ పూర్తిసహకారం ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్‌ఆర్‌కే రాజు, కార్యదర్శి పి.రవికుమార్, ఆశీర్వాదం, ఉమాశంకర్, ఎస్‌కే శేఖర్, ఏఎఫ్‌ఓ రమణ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

డీసీహెచ్‌ఎస్‌ను సత్కరించిన ఉద్యోగుల సంఘ నాయకులు



డీసీహెచ్‌ఎస్ టి.రమేష్‌కిషోర్‌ను సత్కరిస్తున్న ఏపీ వైద్యవిధాన పరిషత్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు

● మినీ ఇంటర్వ్యూ



రైతుబజార్లలో రూ.21కే కిలో ఉల్లిపాయలు

సీహెచ్ సత్యనారాయణ, నటరాజ్ రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్

ప్రశ్న: ఉల్లిపాయల ధరలుఎలా ఉన్నాయి?
బహిరంగమార్కెట్లో ఉల్లిపాయల ధరలు ఎక్కువగానే ఉన్నాయి. రూ.35- రూ.40లకు అమ్ముతున్నారు. దీంతో ప్రభుత్వం అన్ని రైతుబజార్లకు కర్నూలు నుంచి ఉల్లిపాయలు సరఫరా చేస్తోంది. మా రైతు బజార్‌కు గురువారం 70బస్తాల ఉల్లిపాయలు వచ్చాయి. వీటికి మంచి డిమాండ్ ఉంది. ఈ ఉల్లిపాయలను రైతుబజార్లలో కిలోల రూ.21కు విక్రయిస్తున్నాం. కర్నూలు ఉల్లిపాయలు అందుబాటులోకి రావడంతో బహిరంగమార్కెట్లో ధరలు తగ్గే అవకాశం ఉంది.

ప్రశ్న: టమోటా, ఇతర కూరగాయల ధరల మాటేంటి?
రైతుబజార్లలో టమోటా ధర కిలో రూ.42 ఉంది. స్థానికంగా టమోటా సాగు లేకపోవడంవల్ల అంతా చిత్తూరు జిల్లా మదనపల్లి టమోటాలపైనే ఆధారపడుతున్నారు. దీంతో డిమాండ్ పెరిగి ధర దిగిరావడం లేదు. వంకాయలు, బీరకాయలు, బెండకాయలు వంటి ధరలన్నీ అందుబాటులోకి వచ్చాయి. కొత్తిమీర, ఇతర ఆకుకూరల ధర తక్కువగానే ఉంది.

ప్రశ్న: రైతుబజార్ అభివృద్ధికి చర్యలేమిటి?
కొత్తగా ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులు రానున్నాయి. రైతుబజార్‌లో విక్రయించే కూరగాయలు, ఆకుకూరల ధరలు ఎలక్ట్రానిక్ బోర్డులపై ప్రదర్శిస్తాం. ఇటీవలే కొత్త కంప్యూటర్ ఇచ్చారు. దీనిద్వారా ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ధరలపై అధికారులకు తెలియజేస్తున్నాం. ఇతర ప్రాంతాల్లో ధరలు ఎలా ఉన్నాయో కూడా తెలుసుకునే వీలు ఏర్పడింది. కొన్ని సీసీ కెమెరాలు ఉన్నాయి, మరిన్ని కూడా వచ్చే అవకాశం ఉంది.

● రాజమహేంద్రవరం అర్బన్

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	ప్రతిక్షణం
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	ఆనబెల్ క్రియేషన్
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	ఆనబెల్ క్రియేషన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	ఆనందోబ్రహ్మ



పోలీసులు అదుపులోకి తీసుకున్న పందెం రాయుళ్లు

కోడి పందాల శిబిరంపై దాడి - పది మంది అరెస్టు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేట గ్రామ శివార్లలో కోడిపందేల శిబిరాలపై ఏజీఎస్ పోలీసులు మెరుపుదాడి చేశారు. ఎస్పీ రాజకుమారికి వచ్చిన సమాచారం మేరకు ఆమె ఆదేశాలతో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ బి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఏజీఎస్ ఎస్సై రాంబాబు తన సిబ్బందితో కలిసి గురువారం హుకుంపేట శివారు ప్రాంతాల్లో కోడిపందేలు శిబిరంపై దాడి చేశారు. ఈ సందర్భంగా అక్కడ పదిమందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.6,760 నగదు, రెండు కోడి పుంజులు, మూడు బైక్‌లు, ఐదు కోడి కత్తులు, ఏడు సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని బొమ్మూరు పోలీసులకు అప్పగించారు.

సాహిత్య సేవకుడు కోమలి అస్తమయం

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో మూడు దశాబ్దాలుగా అనేక సాహిత్య సభలకు సేవలందించిన కోమలి రామ్‌ప్రసాద్(65) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య ఉన్నారు. రాజమహేంద్రవరంలో కోమలి కుటుంబానికి పెద్ద పేరు ఉంది. వీరు గాంధేయవాదులు. ఆరుద్ర, సీ నారాయణరెడ్డి వంటి మహాకవులు, రచయితలు రాజమహేంద్రవరంలో సాహిత్య సభలు పెట్టాలంటే ఆ రోజుల్లో కోమలి రామ్‌ప్రసాదే అన్ని ఏర్పాట్లు చేసేవారు. ఆయన కుటుంబం పూర్వం కోమలి గానుగ పేరుతో గానుగ నూనె ఉత్పత్తి కేంద్రాన్ని నిర్వహించేది. సాహిత్యంపై ఉన్న మక్కువతో రాజమహేంద్రవరంలో ఏ సాహిత్య సభ జరిగినా ఆ సభ కరపత్రాల నుంచి విలువైన పుస్తకాల వరకు అందరికీ ఇంటింటికి వెళ్లి అందజేసిన సాహిత్య సేవకుడు కోమలి రామ్‌ప్రసాద్. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించారు. రామ్‌ప్రసాద్ మృతిచెందిన విషయం తెలుసుకున్న రాజమహేంద్రవరం సాహిత్యవేత్తలు ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు. సన్నిధానంశాస్త్రి, డాక్టర్ సంజీవరావు, సన్నిధానం నరసింహశర్మ, సూర్యవంశీ, గూటంస్వామి, మాజేటి రవిప్రకాష్, రవికాంత్, సింహాద్రి, వీరభద్రరావు తదితరులు రామ్‌ప్రసాద్ మృతిపట్ల సంతాపం ప్రకటించారు. అనంతరం ఇన్నీస్‌పేట కైలాసభూమిలో అంత్యక్రియలు నిర్వహించారు.

వ్యక్తిపై బీరు సీసాలతో దాడి

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక కాతేరు శాంతినగర్ ఆటోస్టాండ్‌వద్ద వీరబాబు అనే వ్యక్తిపై అదే ప్రాంతానికి చెందిన కొల్లి నాని, సతీష్, వివేక్ అనే ముగ్గురు యువకులు పాత గొడవల నేపథ్యంలో బీరు సీసాలతో దాడి చేశారు. గాయపడిన వీరబాబును స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

మహిళపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: స్థలం సరిహద్దు తగాదాలో ఒక మహిళపై దాడి చేశారు. ఈ సంఘటన రాజమహేంద్రవరం రూరల్ మండలం రాజవోలులో చేటు చేసుకుంది. కొత్తపేటకు చెందిన శ్యామలా అనే మహిళ రాజవోలులో ఉన్న స్థలం సరిహద్దులో ప్రహరీ నిర్మిస్తోంది. ఈ సమయంలో పక్కస్థలంలో ఉన్న రామకృష్ణ, పద్మావతులతో గొడవ జరిగింది. దీంతో వారిద్దరూ శ్యామలాపై దాడి చేశారు. స్థానికులు ఆమెను చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుడి అనుమానాస్పద మృతి

తెనాలి క్రైం: అమలాపురం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసే తోట శివకుమార్ అనుమానాస్పద స్థితిలో మృతదేహమై కూచిపూడి వద్ద కాల్వలో కనిపించాడు. తెనాలి పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని నందివెలుగు గ్రామానికి చెందిన తోట శివకుమార్(33) అమలాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రెండు నెలల క్రితం భార్యభర్తలిద్దరికీ మనస్పర్థలు రావడంతో భార్య భర్తను విడిచి నరసరావుపేటలోని తన పుట్టింట్లో తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. స్వగ్రామానికి వచ్చిన శివకుమార్ ఈ నెల 15 తేదీన సాయంత్రం 6.30 గంటల సమయంలో దుగ్గిరాల వెళ్లివస్తానని తల్లిదండ్రులకు చెప్పి మళ్లీ కనిపించలేదు. తండ్రి ఆదినారాయణ కుమారుడి ఆచూకీ కోసం పోలీస్‌స్టేషన్ లో 16న ఫిర్యాదు ఇచ్చాడు. శివకుమార్ గురువారం శవమై కూచిపూడి లాకుల వద్ద కాల్వలో కనిపించాడు. ఉద్యోగ రీత్యా శివకుమార్ అమలాపురంలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ అతడి కుటుంబం రాజమహేంద్రవరంలో ఉందని ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లి వస్తుంటాడని సమాచారం. కుటుంబ కలహాల నేపథ్యంలో ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్నాడా లేక ఎవరైనా హత్య చేసి కాల్వలో పడి వేసి ఉంటారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

17-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	42-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	30-00
దొమ్మేరు వంకాయలు	*34-00*
పచ్చిమిర్చి	17-00
బెండకాయలు	20-00
కాకరకాయలు	22-00
బీరకాయలు	14-00
క్యాబేజీ	18-00
క్యారెట్	28-*00*
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	22-00
దోసకాయలు	12-00
ఆనబకాయ	13-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	*68-00*
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	20-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	28-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	54-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	26-00
అల్లం	48-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	50-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

ఎస్తేరు రాణి మృతి తీరని లోటు

దేవీచౌక్: అంధులైన అనాథ పిల్లలను ఆదరించి, పోషించి విద్యాకుసుమాలను పూయించి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన జియోన్ అంధుల పాఠశాల అధినేత ఎస్తేరు రాణి మృతి తీరని లోటు అని శ్రీవిశ్వనాథ్ ధర్మ ప్రచార సేవా సమితి అధ్యక్షుడు ముసిని విశ్వేశ్వరరావు (మున్నా) తెలిపారు. చూపులేని వందలాది మందిని ఆమె ఎంతో సహనంతో సాకారని, వారిని విద్యలో నిష్ణాతులుగా తీర్చిదిద్ది ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించే విధంగా కృషి చేశారని గుర్తు చేశారు. సేవా సంస్థలు ముందుకు వచ్చి అంధులకు బాసటగా నిలిచి ఎస్తేరు రాణి లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.

నేడు మహాప్రస్థానంలో పాటల సీడీ ఆవిష్కరణ

గోదావరి సిటీ: స్థానిక ఆదిత్యా కళాశాలలో గురువారం సాయంత్రం 5గంటలకు కళాగౌతమి ఆధ్వర్యంలో శ్రీశ్రీ మహాప్రస్థానంలో కొన్ని పాటలతో సంకలనం చేసిన మహాఖడ్గం పాటల సీడీని ఆవిష్కరిస్తున్నట్లు బీవీఎస్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ఆదాయపు పన్నుల శాఖ అధికారి రామావతారం ముఖ్యఅతిథిగా హాజరౌతారని తెలిపారు.

నేడు సామూహిక కుంకుమార్చన

గోదావరి సిటీ: స్థానిక వంకాయలవారి వీధిలోని అష్టలక్ష్మీఆలయంలో 4వ శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని సాయంత్రం 6.30 గంటలకు సామూహిక కుంకుమార్చన(సౌభాగ్యవ్రతం) నిర్వహిస్తున్నట్లు ఆలయం చైర్మన్ భాస్కరగుప్తా, కార్యదర్శి జి.శ్రీనివాసు తెలిపారు.

మట్టి గణపతినే పూజించాలని కళాజాత ప్రదర్శన

దేవీచౌక్(రాజమహేంద్రవరం): ఈనెల 25వ తేదీ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి గణపతిని పూజించాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విభూతి బ్రదర్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ వారు గురువారం కోటిపల్లి బస్టాండ్, గోకవరం బస్టాండ్‌లో కళాజాతా ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాజాతా బృందం నిర్వాహకుడు విభూతి రవితేజా మాట్లాడుతూ నీటిలో కరగని రంగులతో ఇనుము, పాదరసం, క్రోమియం, సీసం, లెడ్ వంటి రసాయనాలు వాడి తయారుచేసే విగ్రహాలవల్ల నీరు కలుషితమై విషపూరితమై మనుషులకు, పశువులకు హాని కలిగిస్తాయన్నారు. పురాణాలు, శాస్త్రాలు మట్టి వినాయకుని విగ్రహాలే వాడాలని చెబుతున్నాయని తెలిపారు. జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజనల్ అధికారి మట్టి వినాయకుని విగ్రహాలు తయారు చేయించి విక్రయిస్తున్నారని వీటిని ప్రజలు కొనుగోలు చేసి వినియోగించుకోవాలన్నారు.

రూ.8లక్షలతో రహదారులకు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రాజమహేంద్రవరం సిటీ: శేషయ్యమెట్ట రహదారులు ఛిద్రమయ్యాయని ఇటీవల ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనానికి రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అధికారులు స్పందించారు. 34వ డివిజన్ పరిధిలోని శేషయ్యమెట్ట, నన్నయ్య హైస్కూల్, ఏబీ నాగేశ్వరరావు పార్కు సమీపంలోని రహదారులు, రజకుల వీధుల్లో అక్కడక్కడా పూర్తిగా పాడైన రహదారులకు మరమత్తులను రూ.8లక్షల వ్యయంతో చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో ఎక్కడెక్కడ పాడైయినవో అక్కడ యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నారు. ఒక్క రజకుల వీధి మాత్రమే మిగిలి ఉంది. అది కూడా పూర్తి చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. మొత్తం మీద ఆంధ్రజ్యోతి కథనానికి అధికారులు స్పందించి ఆ డివిజన్‌లో రహదారుల మరమ్మతులు వేగవంతం చేశారు.


శేషయ్యమెట్టలో సీసీ రోడ్డు మరమ్మతు చేస్తున్న దృశ్యం

దేవీచౌక్ వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడిగా రావిపాటి



రాజమహేంద్రవరం సిటీ: దేవీచౌక్ వర్తక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా శ్రీవెంకటేశ్వరా ఫైనాన్స్ అధినేత రావిపాటి మదన్‌గోపాల్ ఎన్నికయ్యారు. స్థానిక దేవీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం జరిగిన నూతన కార్యవర్గ సమావేశంలో మదనగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా స్వాతీ టిఫిన్స్ అధినేత వీరవెంకటసత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షుడిగా గట్టుపల్లి సత్యనారాయణ, బత్తుల రాజేశ్వరరావు, నక్కా సురేష్, కళ్లేపల్లి వెంకటకృష్ణ, కార్యదర్శిగా కొమ్మన శ్రీనివాస్, కోశాధికారిగా కాళ్లకూరి భీమలింగం, సంయుక్త కార్యదర్శులుగా చింతా వెంకటచలపతి, కనిగిచెర్ల శ్రీనివాస్‌గుప్తా, అడబాలరాజు, గ్రంధి వెంకన్నతోపాటు 27మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. నూతన కమిటీని ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ అధ్యక్షుడు బూర్లగడ వెంకటసుబ్బారాయుడు, కాలేపు రామచంద్రరావు, అశోక్‌కుమార్‌జైన్, నందెపు శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

ఆదరణ స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రారంభం

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం భాస్కరనగర్‌లో ఆదరణ స్వచ్ఛంధ సేవాసంస్థను గుడా చైర్మన్ గన్నికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సేవా సంస్థలు ద్వారా సమాజంలో నిరాదరణకు గురైన వారిని ఆదరించి అక్కున చేర్చుకోవాలన్నారు. తలారి వరప్రసాద్ జయంతిని పురస్కరించుకుని రాచపల్లి, మలక, తలారి, కుసుమ, రాయల కుటుంబాలు కలసి ఒక స్వచ్ఛంధ సేవా సంస్థను ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమని, ఈ సంస్థ ఏర్పాటుకు కృషి చేసిన న్యాయవాది, మాజీ కార్పొరేటర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాచపల్లి ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంచారు.


పేద మహిళలకు చీరలు అందజేస్తున్న గన్ని కృష్ణ

కార్పొరేషన్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

రాజమహేంద్రవరం సిటీ: నగరపాలకసంస్థ నూతన కార్యాలయ భవన్నాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన భవననిర్మాణ ఆకర్షణీయంగా రుపుదిద్దుకుందని సంతృప్తి వ్యక్తం చేశారు. 150 ఏళ్ల చరిత్ర కలిగిన నగరపాలక సంస్థ ప్రాంగణంలో నిర్మితమౌతున్న స్మారక స్థూపాన్ని పరిశీలించిన ఆయన ఈ నిర్మాణం చరిత్రకు తార్కాణంగా నిలుస్తుందని అభివర్ణించారు. కార్పొరేషన్ కార్యాలయం వెలుపల పార్కు, బ్రిటీష్ కాలం నాటి రోడ్డురోలర్ తదితర వాటిని పరిశీలించి ఇవి సందర్శకులను ఆకర్షిస్తాయన్నారు. కార్పొరేషన్ కార్యాలయాన్ని ప్రాంగణాన్ని నిర్మించడంలో ప్రాధాన్యమిస్తూ నాణ్యతతో నిర్మింపచేస్తున్న కమిషనర్‌కు అభినందనలు తెలిపారు.


కార్పొరేషన్ కార్యలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల

రాయవరంలో వెంకన్న కల్యాణం

రాయవరం: రాయవరం శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురు వారం స్వామివారి నక్షత్ర కల్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం మృగశిర నక్షత్రం పురస్కరించుకుని భక్తసంఘం ఆధ్వ ర్యంలో పురోహితులు అంగర బాబు నేతృత్వంలో తొలుత స్వామికి ప్రత్యేకాభిషేకాలు, సుప్రభాతసేవ, అర్చనలు తిరుమంజం నిర్వహించారు. కల్యాణ కార్యక్రమంలో భాగంగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మాంగల్యపూజ, మధుపర్కసమర్పణ అనంతరం స్వామి, అమ్మ వార్ల దివ్యశాంతికల్యాణం వైభవంగా నిర్వహించారు. సుమారు 200మంది జంటలు కల్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

తొలకరికి రూ.3,890 కోట్ల రుణాలిచ్చాం

జేడీ ప్రసాద్

బిక్కవోలు: ఈ ఏడాది జిల్లాలో తొలకరికి సంబంధించి ఇప్పటి వరకు రూ. 3,890 కోట్ల వ్యవసాయ రుణాలను 2లక్షల 9వేల 713 మంది రైతులకు అందించామని జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు కెఎస్ఎన్ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన బలభద్రపురంలో మాట్లాడారు. ఇప్పటి వరకు కల్టివేషన్ ఆఫ్ సర్టిఫికెట్ పొందిన 22వేల 216 మంది రైతులకు రూ. 80.05 కోట్లు రుణాలు అందించామన్నారు. లక్షా 4వేల 26 మంది కౌలు రైతులకు రుణ అర్హతకార్డులు ఇచ్చామని, వీరిలో 53వేల 201 మందికి రూ. 134.28 కోట్ల రుణాలు ఇచ్చామన్నారు. జిల్లాలో 5లక్షల 50వేల మందికి పంటల బీమా చేయించాలనుకోగా 3లక్షల 49వేల 341 మందికి చేయించామన్నారు. 2837 రైతుమిత్ర గ్రూపులద్వారా 38వేల 226 మంది రైతులకు రూ. 72.63 కోట్లు రుణాలందిం చామని తెలిపారు. 3393 జేఎల్‌జీ గ్రూపులద్వారా 15వేల 985 మంది రైతులకు రూ. 34.641 కోట్లు రుణాలిచ్చామన్నారు. ఈ ఏడాది జిల్లాలో సాధారణంగా 486.8 మి.మీ వర్షపాతం కురవాల్సి ఉండగా 443 మి.మీ వర్షం కురిసిందని చెప్పారు. తూర్పు, మధ్య డెల్టాలలో లక్షా 38వేల 572 హెక్టార్లలో వరినాట్లు పడాల్సి ఉం డగా లక్షా 29వేల 387 హెక్టార్లలో నాట్లు పడ్డాయన్నారు. మెట్ట ప్రాంతంలో 93వేల 930 హెక్టార్లలో నాట్లు పడాల్సా ఉండగా వర్షం తక్కువగా ఉండడం వల్ల 45వేల 209 హెక్టార్లలో నాట్లు పడ్డాయని మిగిలిన ప్రాంతంలో ఈనెలాఖరులోగా నాట్లు పడతాయన్నారు. లక్షా 91వేల 078 హెక్టార్లలో ఈ క్రాపింగ్ చేయాల్సి ఉండగా లక్షా 89వేల 189 హెక్టార్లలో నమోదు చేశామన్నారు. సూక్ష్మపోషక ఎరువులను 1235 టన్నులను పంపిణీ చేయాల్సి ఉండగా 1322.34 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని ఆయన వివరించారు. ఈ నెల 25 నుంచి ఎలుకల నివారణామందును అన్ని మండలాలలోని రైతులకు అందించేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నామని తెలిపారు. ఈయన వెంట డీడీ విటి రామారావు ఉన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

గండేపల్లి: మండలంలోని ఎన్టీరాజాపురానికి చెందిన ప్రేమజంట గురువారం గండేపల్లి పోలీసులను ఆశ్రయించింది. ఎన్టీరాజాపురానికి చెందిన కుక్కల లోవరాజు, కాకినాడ రమణయ్యపేట ఖండిబిల్లి అనంతలక్ష్మి కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. పెద్దలు పెళ్లికి అంగీకరించకపోవడంతో గురువారం తెల్లవారుజామున సోమవారం ఆలయంలో పెళ్లి చేసుకుని గండేపల్లి పోలీసులను ఆశ్రయించారు.

ఇద్దరి మృతి

జీజీహెచ్(కాకినాడ): వేర్వేరు ప్రాంతాలకు చెందిన ఇద్దరు కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. కిర్లంపూడి మండలం రామచంద్రపురానికి చెందిన కాయల సూరిబాబు (36) ఈనెల 15న పురుగుల మందు తాగాడు. కె.గంగవరం మండలం శేరుపాలేనికి చెందిన కుడుపూడి సత్తిబాబు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. వీరిద్దరూ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు.

అదృశ్యమైన వ్యక్తి మృతి


ఆలమూరు/కె.గంగవరం: అదృశ్యమైన వ్యక్తి బుధవారం రాత్రి మృతి చెందినట్టు పోలీసులు గుర్తించారు. ఆలమూరు మండలం నవాబుపేటకు చెందిన చిక్కిరెడ్డి శ్రీనివాస్(40) ఈ నెల 11 నుంచి కనిపించడం లేదు. బంధువుల ఇళ్లవద్ద గాలించగా ఎటువంటి ఆచూకీ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆల మూరు ఎస్ఐ పి.దొరరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం రాత్రి కోటిపల్లి వద్ద కాలువలో మృతదేహంఉన్నట్టు గుర్తించారు. శ్రీనివాస్ మృతదేహంపై గాయాలు ఉండడంతో హత్యగా అనుమానిస్తున్నారు.తలపై బలమైన గాయం, మెడకు బెల్ట్ బిగించి ఉండవచ్చునని బంధువులు భావిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమి త్తం రామచంద్రపురం తరలించినట్టు ఆయన తెలిపారు.



22న జిల్లాకు అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర

భానుగుడి(కాకినాడ): అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రి గోల్డ్ బాధితులు శ్రీకాకుళం నుంచి చేపట్టిన రాష్ట్రవ్యాప్త చైతన్యయాత్ర ఈ నెల 22వ తేదీన జిల్లాకు చేరుకుంటుందని యూనియన్ గౌరవాధ్యక్షుడు తాటిపాక మధు తెలిపారు. అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు కాకినాడ బాలాజీచెరువు సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. చైతన్య యాత్ర గోడపత్రికను పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మహత్యకు పాల్పడిన అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాలకు తక్షణం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. అగ్రిగోల్డ్ దొంగలను వెంటనే అరెస్టు చేసి వారి పేరు మీద ఉన్న ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

• మినీ ఇంటర్వ్యూ



రైతుబజార్లలో రూ.21కే కిలో ఉల్లిపాయలు

సీహెచ్ సత్యనారాయణ, నటరాజ్ రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్

ప్రశ్న: ఉల్లిపాయల ధరలుఎలా ఉన్నాయి?

బహిరంగమార్కెట్లో ఉల్లిపాయల ధరలు ఎక్కువగానే ఉన్నాయి. రూ.35- రూ.40లకు అమ్ముతున్నారు. దీంతో ప్రభుత్వం అన్ని రైతుబజార్లకు కర్నూలు నుంచి ఉల్లిపాయలు సరఫరా చేస్తోంది. మా రైతు బజార్‌కు గురువారం 70బస్తాల ఉల్లిపాయలు వచ్చాయి. వీటికి మంచి డిమాండ్ ఉంది. ఈ ఉల్లిపాయలను రైతుబజార్లలో కిలోల రూ.21కు విక్రయిస్తున్నాం. కర్నూలు ఉల్లిపాయలు అందుబాటులోకి రావడంతో బహిరంగమార్కెట్లో ధరలు తగ్గే అవకాశం ఉంది.

ప్రశ్న: టమోటా, ఇతర కూరగాయల ధరల మాటేంటి?

రైతుబజార్లలో టమోటా ధర కిలో రూ.42 ఉంది. స్థానికంగా టమోటా సాగు లేకపోవడంవల్ల అంతా చిత్తూరు జిల్లా మదనపల్లి టమోటాలపైనే ఆధారపడుతున్నారు. దీంతో డిమాండ్ పెరిగి ధర దిగిరావడం లేదు. వంకాయలు, బీరకాయలు, బెండకాయలు వంటి ధరలన్నీ అందుబాటులోకి వచ్చాయి. కొత్తిమీర, ఇతర ఆకుకూరల ధర తక్కువగానే ఉంది.

ప్రశ్న: రైతుబజార్ అభివృద్ధికి చర్యలేమిటి?

కొత్తగా ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులు రానున్నాయి. రైతుబజార్‌లో విక్రయించే కూరగాయలు, ఆకుకూరల ధరలు ఎలక్ట్రానిక్ బోర్డులపై ప్రదర్శిస్తాం. ఇటీవలే కొత్త కంప్యూటర్ ఇచ్చారు. దీనిద్వారా ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ధరలపై అధికారులకు తెలియజేస్తున్నాం. ఇతర ప్రాంతాల్లో ధరలు ఎలా ఉన్నాయో కూడా తెలుసుకునే వీలు ఏర్పడింది. కొన్ని సీసీ కెమెరాలు ఉన్నాయి, మరిన్ని కూడా వచ్చే అవకాశం ఉంది.

• రాజమహేంద్రవరం అర్బన్

వైద్యవిధానపరిషత్ ఆస్పత్రుల్లో..

ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలి

రాజమహేంద్రవరం అర్బన్: జిల్లావ్యాప్తంగా వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులన్నింటినీ తక్షణమే భర్తీ చేయాలని, ఈ మేరకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఏపీవైద్య విధాన పరిషత్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు పలువురు డీసీహెచ్ఎస్ టి.రమేష్‌కిషోర్‌ను కోరారు. జిల్లావైద్యసేవల సమన్వయాధికారి(డీసీహెచ్ఎస్)గా డాక్టర్ రమేష్‌కిషోర్ ఉద్యోగబాధ్యతలు చేపట్టి గురువారంతో రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అసోసియేషన్ నాయకులు ఆయన్ను ఛాంబర్‌లో కలసి పూలదండలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రవికుమార్ మాట్లాడుతూ ఆస్పత్రుల్లో ఉద్యోగఖాళీలు భారీగా ఉన్నాయని, దీనివల్ల ఉన్న సిబ్బందిపై పనిభారం పెరిగిందని అన్నారు. ఇటీవల స్టాఫ్‌నర్సుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినా పారామెడికల్, నాలుగో తరగతి ఉద్యోగుల నియామకానికి ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. వెంటనే అన్ని ఉద్యోగాలను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలని కోరుతున్నామన్నారు. కొత్తగా విలీనమైన 19 సీహెచ్‌సీలకు పూర్తిస్థాయి అధికారులు వైద్యవిధాన పరిషత్‌కు ఇవ్వాలన్నారు. వీటిని వెంటనే ఆధునికీకరించి పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని కోరుతున్నామని అన్నారు. ఆసుపత్రి నిర్వహణలో పరిపాలనాపరంగా తీసుకునే న్యాయసమ్మతమైన విధాన నిర్ణయాలకు తమ అసోసియేషన్ పూర్తిసహకారం ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్‌ఆర్‌కే రాజు, కార్యదర్శి పి.రవికుమార్, ఆశీర్వాదం, ఉమాశంకర్, ఎస్‌కే శేఖర్, ఏఎఫ్ఓ రమణ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

డీసీహెచ్ఎస్‌ను సత్కరించిన ఉద్యోగుల సంఘ నాయకులు



డీసీహెచ్ఎస్ టి.రమేష్‌కిషోర్‌ను సత్కరిస్తున్న ఏపీ వైద్యవిధాన పరిషత్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు



పోలీసులు అదుపులోకి తీసుకున్న పందెం రాయుళ్లు

కోడి పందాల శిబిరంపై దాడి - పది మంది అరెస్టు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేట గ్రామ శివార్లలో కోడిపందేల శిబిరాలపై ఏజీఎస్ పోలీసులు మెరుపుదాడి చేశారు. ఎస్పీ రాజకుమారికి వచ్చిన సమాచారం మేరకు ఆమె ఆదేశాలతో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ బి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఏజీఎస్ ఎస్సై రాంబాబు తన సిబ్బందితో కలిసి గురువారం హుకుంపేట శివారు ప్రాంతాల్లో కోడిపందేలు శిబిరంపై దాడి చేశారు. ఈ సందర్భంగా అక్కడ పదిమందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.6,760 నగదు, రెండు కోడి పుంజులు, మూడు బైక్‌లు, ఐదు కోడి కత్తులు, ఏడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని బొమ్మూరు పోలీసులకు అప్పగించారు.

సాహిత్య సేవకుడు కోమలి అస్తమయం

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో మూడు దశాబ్దాలుగా అనేక సాహిత్య సభలకు సేవలందించిన కోమలి రామ్‌ప్రసాద్(65) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య ఉన్నారు. రాజమహేంద్రవరంలో కోమలి కుటుంబానికి పెద్ద పేరు ఉంది. వీరు గాంధేయవాదులు. ఆరుద్ర, సీ నారాయణరెడ్డి వంటి మహాకవులు, రచయితలు రాజమహేంద్రవరంలో సాహిత్య సభలు పెట్టాలంటే ఆ రోజుల్లో కోమలి రామ్‌ప్రసాదే అన్ని ఏర్పాట్లు చేసేవారు. ఆయన కుటుంబం పూర్వం కోమలి గానుగ పేరుతో గానుగ నూనె ఉత్పత్తి కేంద్రాన్ని నిర్వహించేది. సాహిత్యంపై ఉన్న మక్కువతో రాజమహేంద్రవరంలో ఏ సాహిత్య సభ జరిగినా ఆ సభ కరపత్రాల నుంచి విలువైన పుస్తకాల వరకు అందరికీ ఇంటింటికి వెళ్లి అందజేసిన సాహిత్య సేవకుడు కోమలి రామ్‌ప్రసాద్. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించారు. రామ్‌ప్రసాద్ మృతిచెందిన విషయం తెలుసుకున్న రాజమహేంద్రవరం సాహిత్యవేత్తలు ఆయన పార్థివదేహానికి నివాళులర్పించారు. సన్నిధానంశాస్త్రి, డాక్టర్ సంజీవరావు, సన్నిధానం నరసింహశర్మ, సూర్యవంశీ, గూటంస్వామి, మాజేటి రవిప్రకాష్, రవికాంత్, సింహాద్రి, వీరభద్రరావు తదితరులు రామ్‌ప్రసాద్ మృతిపట్ల సంతాపం ప్రకటించారు. అనంతరం ఇన్నీస్‌పేట కైలాసభూమిలో అంత్యక్రియలు నిర్వహించారు.

వ్యక్తిపై బీరు సీసాలతో దాడి

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక కాతేరు శాంతినగర్ ఆటోస్టాండ్‌వద్ద వీరబాబు అనే వ్యక్తిపై అదే ప్రాంతానికి చెందిన కొల్లి నాని, సతీష్, వివేక్ అనే ముగ్గురు యువకులు పాత గొడవల నేపథ్యంలో బీరు సీసాలతో దాడి చేశారు. గాయపడిన వీరబాబును స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

మహిళపై దాడి

రాజమహేంద్రవరం సిటీ: స్థలం సరిహద్దు తగాదాలో ఒక మహిళపై దాడి చేశారు. ఈ సంఘటన రాజమహేంద్రవరం రూరల్ మండలం రాజవోలులో చేటు చేసుకుంది. కొత్తపేటకు చెందిన శ్యామలా అనే మహిళ రాజవోలులో ఉన్న స్థలం సరిహద్దులో ప్రహరీ నిర్మిస్తోంది. ఈ సమయంలో పక్కస్థలంలో ఉన్న రామకృష్ణ, పద్మావతులతో గొడవ జరిగింది. దీంతో వారిద్దరూ శ్యామలాపై దాడి చేశారు. స్థానికులు ఆమెను చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుడి అనుమానాస్పద మృతి

తెనాలి క్రైం: అమలాపురం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసే తోట శివకుమార్ అనుమానాస్పద స్థితిలో మృతదేహమై కూచిపూడి వద్ద కాల్వలో కనిపించాడు. తెనాలి పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని నందివెలుగు గ్రామానికి చెందిన తోట శివకుమార్(33) అమలాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రెండు నెలల క్రితం భార్యభర్తలిద్దరికీ మనస్పర్థలు రావడంతో భార్య భర్తను విడిచి నరసరావుపేటలోని తన పుట్టింట్లో తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. స్వగ్రామానికి వచ్చిన శివకుమార్ ఈ నెల 15 తేదీన సాయంత్రం 6.30 గంటల సమయంలో దుగ్గిరాల వెళ్లివస్తానని తల్లిదండ్రులకు చెప్పి మళ్లీ కనిపించలేదు. తండ్రి ఆదినారాయణ కుమారుడి ఆచూకీ కోసం పోలీస్‌స్టేషన్ లో 16న ఫిర్యాదు ఇచ్చాడు. శివకుమార్ గురువారం శవమై కూచిపూడి లాకుల వద్ద కాల్వలో కనిపించాడు. ఉద్యోగ రీత్యా శివకుమార్ అమలాపురంలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ అతడి కుటుంబం రాజమహేంద్రవరంలో ఉందని ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లి వస్తుంటాడని సమాచారం. కుటుంబ కలహాల నేపథ్యంలో ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్నాడా లేక ఎవరైనా హత్య చేసి కాల్వలో పడి వేసి ఉంటారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

17-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	42-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	30-00
దొమ్మేరు వంకాయలు	34-00
పచ్చిమిర్చి	17-00
బెండకాయలు	20-00
కాకరకాయలు	22-00
బీరకాయలు	14-00
క్యాబేజీ	18-00
క్యారెట్	28-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	22-00
దోసకాయలు	12-00
ఆనబకాయ	13-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	68-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	20-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	28-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	54-00
బీన్స్ గింజలు	42-00
బొబ్బర్లు	26-00
అల్లం	48-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	50-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

• సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	ప్రతిక్షణం
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	అనబెల్ క్రియేషన్
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	అనబెల్ క్రియేషన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	ఆనందోబ్రహ్మ

చిన్నారికి ఆర్థికసాయం

రాజోలు: పెదపట్నంకు చెందిన పితాని గీతాకుమా రి(5)కి లివర్ కేన్సర్ ఆపరేషన్ నిమిత్తం కోనసీమ శెట్టిబ లిజ యువసేన నాయకులు గురువారం రూ.50వేలు ఆర్థిక సాయం అందించారు. రాజోలు తాలూకా శెట్టిబలిజ సంఘం ప్రధాన కార్యదర్శి గుబ్బల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోనసీమ శెట్టిబలిజ గ్రూపు అడ్మిన్‌లైన చెల్లుబోయిన సన్ని, చెల్లుబోయిన సాయిబాబు, అప్పారి బాబి విరాళాలు సేక రించి ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో చింత పల్లి వాసు, చెల్లుబోయిన బోసు, యాండ్ర నాని, చెల్లుబో యిన శ్రీనుబాబు, కడలి శ్రీను, చెల్లుబోయిన రాంబాబు, కట్టా సత్తిబాబు, మామిడిశెట్టి వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

సఖినేటిపల్లి మండలాన్ని తీర్చిదిద్దుతాం: ఎంపీపీ

అంతర్వేది: సఖినేటిపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లామని ఎంపీపీ పప్పుల లక్ష్మీనరస్వతి అన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం సర్వసభ్య సమావేశం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులతో మండల అభివృద్ధిపై సమీక్ష నిర్వ హించారు. మండలంలో ముఖ్యంగా తాగునీటి సమస్య ఎక్కు వగా ఉందని సభ్యులు ప్రశ్నించారు. అనంతరం రోడ్లు, పారి శుధ్యం, విద్యుత్, ఇరిగేషన్, ఎన్ఆర్ఈజీఎస్, వైద్య, విద్య వంటి కార్యక్రమాలపై అధికారులతో సమావేశమయ్యారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎంఆర్ టీకాలపై మండల గ్రామాల్లో గ్రామస భలు నిర్వహించి అవగాహన కల్పిస్తామని వైద్యసిబ్బంది తెలి పారు. ఎన్టీఆర్ గృహనిర్మాణం, కొత్తగా మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణంపై తహసీల్దార్ సుధాకరరాజు, ఎంపీడీవో గొల్లమందల వరప్రసాద్‌బాబు గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారులకు అందేలా చూస్తామన్నారు. అనంతరం ఎంపీపీ లక్ష్మీసరస్వతి మాట్లా డుతూ రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు సహకారంతో సఖినేటిపల్లి మండలాన్ని మోడల్‌మండలంగా అభివృద్ధి చేస్తా మన్నారు. అనంతరం సర్వసభ్య సమావేశానికి ప్రతి అధికారి నిర్ణీత కాలంలోనే హాజరుకావాలన్నారు. ఆలస్యంగా ఎవరైనా వస్తే సమావేశాన్ని కించపరిచిన వారవుతారని, ఇకపై జరగ బోయే సర్వసభ్య సమావేశాలకు ప్రతి అధికారి నిర్ణీత సమ యంలో హాజరుకావాలని ఎంపీపీ కోరారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బత్తుల రవీంద్ర, జడ్పీటీసీ సభ్యురాలు రావి అలేంద్రమణి, పీహెచ్‌సీ చైర్మన్ పులగం దుర్గాభవానీ, ఈవోపీఆర్డీ శ్రీహరి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధశా ఖల అధికారులు పాల్గొన్నారు.



సఖినేటిపల్లి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

స్మార్ట్‌విలేజ్ బృంద సభ్యులతో సమావేశం

అంతర్వేది: మోరిలో శుక్రవారం స్మార్ట్‌వి లేజ్‌లో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జున మండల అధికారులతో సమా వేశం అవుతున్నట్టు తహసీల్దార్ సుధాకర రాజు తెలిపారు. అనంతరం స్మార్ట్ విలేజ్ బృంద సభ్యులు, మండల కోఆర్డినేటర్స్‌తో స మావేశమై మండల అభివృద్ధి కార్యక్రమా లపై చర్చిస్తారన్నారు. సమావేశానికి అధికా రులందరూ మోరి బర్నీ యూనివర్సిటీ భవ నంలో హాజరవ్వాలని కోరారు.

పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

మలికిపురం పత్రికా స్వేచ్ఛను కాపాడా లంటూ మలికిపురం, సఖినేటిపల్లి మండలా లకు చెందిన విలేకరులు మలికిపురం సెంట ర్‌లో గాంధీబొమ్మకు వినతిపత్రం సమర్పిం చారు. మలికిపురం సఖినేటిపల్లి మండలా లకు చెందిన విలేకరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ భవనానికి శంకుస్థాపన

అమలాపురం రూరల్: బండారులంక శ్రీ రాజగోపాల వ్యవసాయ పరపతిసంఘ నూతన భవనానికి గురువారం అమలా పురం ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు శంకుస్థా పన చేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు దంగేటి సత్యనారాయణ(బుల్లబ్బులు) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఓఎన్జీసీ నిధులతోపాటు నియోజక వర్గ అభివృద్ధి నిధులు వెచ్చించే విధంగా కృషి చేస్తానని, ఇందుకు ఎమ్మెల్యే అయితాబ త్తుల ఆనందరావు సహకారం తీసుకుంటా నని ఎంపీపీ ఈశ్వరరావు అన్నారు. కార్యక్ర మంలో ఉపసర్పంచ్ పిచ్చిక శ్యామ్, చేనేత సంఘ అధ్యక్షుడు పుత్సల వరదరాజులు, ఎంపీటీసీ పెనుమాల సునీత, గోసంగి సుశీల, మందా నాగలక్ష్మి, దంగేటి వెంకటేశ్వ రరావు, జల్లి నాగేశ్వరరావు, బళ్ల వీర్రాజు, చింతపట్ల గంగాసత్యనారాయణ, దంగేటి రు ద్ర, ఇనుమర్తి సతీష్ పాల్గొన్నారు.

ఆహార సలహా సంఘ సమావేశం

అల్లవరం: ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం, పంచదార అర్హులందరికీ సక్ర మంగా ఇవ్వాలని, వేలిముద్ర పడనివారికి పెన్సన్లతోపాటు నిత్యావసర సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ఆహార సలహాసంఘం సభ్యులు కోరారు. స లహాసంఘ అధ్యక్షురాలిగా ఎంపీపీ చింతా రూన్నీలక్ష్మీగౌరి, సభ్యులుగా జడ్పీటీసీ వేగిరా జు సత్యప్రవీణ, సర్పంచ్‌లు గుబ్బల సత్యనా రాయణమూర్తి, మోకా బాలయోగి, ఎంపీటీ సీ కొపనాతి లక్ష్మి, మంచిగంటి సత్యనారా యణ, డీలర్లసంఘ అధ్యక్షురాలు చింతపల్లి గంగాభవాని, బండిగుప్పావు సత్యనారాయణ, కడలి వెంకటేశ్వరరావును నియమించినట్టు తహసీల్దార్ సత్యవతి వివరించారు. మండల వ్యవసాయాధికారి కె.ధర్మప్రసాద్, ఆర్‌ఐ దుర్గాశ్రీరామచంద్రమూర్తి, వీఆర్‌వోలు పాల్గొ న్నారు.

● సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	లై
శంకర్	నేనే రాజు నేనే మంత్రి
పద్మజ	జయ జానకి నాయక
సత్యజ్యోతి	గౌతమ్‌నంద

లక్కవరం:

వేణుగోపాల	గౌతమ్‌నంద

నిత్యాన్నదానానికి రూ.50వేల విరాళం

అంతర్వేది: అంతర్వేది శ్రీలక్ష్మీనరసిం హస్వామివారి ఆలయంలో నిత్యాన్నదా న పథకానికి సుదాపాలెంకు చెందిన మట్టపర్తి వెంకట సూర్యసత్యనారాయణ రూ.50వేలు విరాళంగా అందించారు. ఈ విరాళాన్ని ఆలయ ఎఫ్ఏసీ మా చిరాజు లక్ష్మీనారాయణకు అందించారు. అనం తరం దాతలకు లక్ష్మీనరసిం హస్వామి వారి చిత్రపటాలను అందజే శారు.



స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం



శరవేగంగా జరుగుతున్న గోశాల నిర్మాణ పనులు

శరవేగంగా గోశాల నిర్మాణ పనులు

అంతర్వేది: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణం ఉత్తర ద్వార ప్రదే శంలో గోశాల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దాతలు, దేవాదాయశాఖ సహకారంతో కట్టుదిట్టమైన ఇనుపరాడ్లతో గో శాల నిర్మాణం చేపడుతున్నామని ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ ప నులను గురువారం ఆయన పరిశీలించారు. ప్రస్తుతం గోవులను స్వామి వారి కల్యాణ మండప ప్రదేశంలో ఉంచుతున్నామని, ఈ గోశాల నిర్మా ణం అనంతరం వాటిని గోశాల లో ఉంచుతామని తెలిపారు.



భావనారుషి స్వామివారి విగ్రహ పునఃప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి

భావనా రుషిస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ

మలికిపురం: తూర్పుపాలెంలోని భద్రా వతి సమేత శ్రీభావనారుషి స్వామివారి విగ్ర హ పునఃప్రతిష్ఠ గురువారం వైభవంగా జరి గింది. కార్యక్రమంలో రాజోలు ఎమ్మెల్యే గొల్లప ల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామివారి విగ్రహ ప్రతిష్ఠను మానేపల్లి రామలింగయ్య సిద్ధాంతి ఆధ్వర్యంలో వైభ వంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఒగ్గు ఏసు, ఎంపీటీసీ సభ్యుడు మోటూరి సు బ్రహ్మణ్యం, మంగెన నాని, అనుచూరి పురు షోత్తమ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.



గుడిమెల్లంకలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన విద్యార్థులు

మొక్కల పెంపకం అందరి బాధ్యత

గుడిమెల్లంకలో వనం-మనం

మలికిపురం: వనం-మనం కార్యక్రమంలో భాగంగా గురువారం గుడిమెల్లంకలో మలికి పురం ఎంవీఎన్‌జేఎస్ అండ్ ఆర్‌వీఆర్ డిగ్రీ క ళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మొక్కలు నా టారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెల్లింగి సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి సంరక్షణలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన వనం-మనం కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జి.కృష్ణమూర్తి, చెల్లింగి సత్యనారాయణ, కార్య దర్శి ఆర్.ఏసు, వీఆర్వో పి.విస్సు, పి.శ్రీను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎన్.రాహెల్ బాబు, డాక్టర్ బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు.

తెలుగుదేశంపార్టీ కార్యాలయం ప్రారంభం



రాజోలులో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు

రాజోలు: రాజోలులో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యా రావు గురువారం ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సమావేశాలు ఈ కార్యాలయంలో నిర్వహిస్తా మని తెలిపారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో గోదా వరి డెల్టా కమిటీ చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, ఏఎంసీ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణమూర్తి, ఎంపీపీ అనుచూరి సునీత, టీడీపీ మండల అధ్యక్షుడు కోళ్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి కట్టా సూరిబాబు, ఉపాధ్యక్షుడు కాండ్రేగుల రాము, టీడీపీ అధ్యక్షుడు బేతినీడి శ్రీనివాస్, సర్పంచ్‌లు అనుచూరి పురుషోత్తమ్, రాయుడు భాగ్య లక్ష్మి, మోకా పార్వతి, కొణతం దొరబాబు, మా నేపల్లి బాలాజీవేమా, వైస్ ఎంపీపీ అడబాల జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీహాలు భవనానికి శంకుస్థాపన

రాజోలు తాటిపాకలో ఆదర్శ సూర్యబలిజ సంఘం కమ్యూనిటీ హాలు భవనానికి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీరామ్మూర్తి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ సూర్యబలిజ సంఘం అధ్యక్షుడు మద్దెల హరిపద్మనాభం, సెక్రటరీ కోటిపల్లి రత్నమాల మాట్లాడుతూ రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు సహకారంతో కమ్యూనిటీ హాలు భవనం నిర్మించనున్నా మని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సరెళ్ల వరలక్ష్మి, తాటిపాక గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మ లపల్లి నారాయణ, టీడీపీ అధ్యక్షుడు కోళ్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి కట్టా సూరిబాబు, చింత లక్ష్మి, చేగొండి శ్రీనివాస్, ఉల్లంపర్తి భాస్కరరావు, బోళ్ల వెంకటరమణ పాల్గొన్నారు.

450 మంది విద్యార్థులకు ఐడీకార్డుల పంపిణీ

తొండంగి రూరల్: పెరుమాళ్ళపురం గ్రామానికి చెందిన వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గడ్డిపేట ఉన్నత పాఠశాలలో గురువారం 450మంది విద్యార్థులకు గుర్తింపు కార్డులు, బెల్టులు పంపిణీ చేశారు. యూత్ ప్రతినిధులు గంధం శ్రీను, ఎస్.సతీష్‌తో పాటు చవల రాజేంద్ర తదితరులు మాట్లాడుతూ యువజన సంఘ సభ్యులు సేవా ధృక్పథంతో విద్యార్థులకు ఐడీ కార్డులు, బెల్టులు అందించారన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి పాఠశాలకు సహకరించిన వారికి మంచి పేరు తీసుకుని వారు కోరారు.

● మినీ ఇంటర్వ్యూ



ప్రకృతి సాగు దిశగా రైతుల చైతన్యం

అరుణ్‌కుమార్, మండల వ్యవసాయశాఖ అధికారి

●ప్రకృతి సాగులో రైతులకు మీరిచ్చే సూచనలు ఏంటి?
ప్రకృతి సాగువైపుగా రైతులను చైతన్యపరుస్తున్నాం. దానికి ప్రభుత్వ సహకారంతో పలు రాయితీలతో కుడిన పథకాలను అందిజేస్తున్నాం. మండలంలో పలు చోట్ల రైతులు వరి, కూరగాయల పంటలను ప్రకృతి సాగు పద్ధతితో సాగు చేపడుతున్నారు.

●మండలంలో ఈ క్రాప్ నమోదు ఏ మేరకు పూర్తి చేశారు?
ఈ క్రాప్ నమోదు కార్యక్రమం మండలంలో వేగంగా జరుగుతోంది. గడువు లోపు నూరుశాతం పూర్తిచేసి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తాం.

●ఖరీఫ్ సాగులో రైతులకు సూచనలేమిటి?
ఇప్పటికే మండల గ్రామాల్లో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటిస్తూ అధిక ధిగుబడులకు సంబంధించి పలు సూచనలను రైతులకు వివరిస్తున్నాం.

● తునిరూరల్

అర్బన్ హెల్త్ సెంటర్‌లో మంత్రి కామినేని తనిఖీ

తుని: తుని పట్టణం జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌లో వైద్యారోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. విశాఖజిల్లా నర్సీపట్నంలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్తున్న ఆయన తుని చేరుకుని ఈ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. దీంతో ఓపీ రిజిష్టర్ పరిశీలించారు. అనంతరం రోగులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సెంటర్ పరిస్థితి బాగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నర్సీపట్నం బయలుదేరి వెళ్ళారు. ఆయన వెంట ఏరియాసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మణరావు, వైద్యులు పి.రమేష్, సిబ్బంది తదితరులున్నారు.


అర్బన్ హెల్త్ సెంటర్‌లో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి కామినేని శ్రీనివాసరావు

ప్రతిభావంతులకు ట్యాబ్‌ల పంపిణీ

గండేపల్లి: మండలంలో ప్రతిభా అవార్డులు పొందిన ఆరుగురు విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తామని ఎంఈవో నాయక్ తెలిపారు. 2016లో పదో తరగతిలో ఎక్కువ పాయింట్లు సాధించిన చాగంటి రత్నకుమారి, గరికిపాటి పల్లవి, జలిం మౌనిక, పోతుల కల్యాణి, పోతుల రేఖ, ఉప్పలపాటి పద్మ ప్రతిభా అవార్డులు సాధించారన్నారు. అప్పుడు వారి ఖాతాలకు రూ.20వేలు చొప్పున నగదు జమైందన్నారు. ప్రస్తుతం వీరికి ప్రభుత్వం ద్వారా ట్యాబ్‌లందాయని, త్వరలోనే విద్యార్థులకు పంపిణీ చేస్తా మని ఎంఈవో నాయక్ చెప్పారు.

మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

● మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు


కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న యనమల కృష్ణుడు

తుని: ప్రజలకు అవసరమైన మౌలిక వస తులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు తెలిపారు. స్థానిక బాడవతోట సమీపంలో విశ్వబ్రాహ్మణులకు కమ్యూనిటీ భవనాన్ని నిర్మించేందుకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కృష్ణుడు మాట్లాడు తూ విశ్వబ్రాహ్మణ సంఘాలన్నీ కలసికట్టుగా ఉండడం ఆనందంగా ఉందన్నారు. వారంత సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందన్న ఉద్దేశ్యంతోనే సభ్యులు అడిగిన వెంటనే నిధులు కేటాయించారన్నారు. ప్రజలకు అవసరమైన వసతులు ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు వెనుకడుగు వేయడం లేదన్నారు. అలాగేపట్టణానికి ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, అభివృద్ధి పనులకు నిధులు కావాలన్నా వాటిని అందించడంలో పట్టణంలో కోట్లాది రూపాయల పనులు చేసుకోగలిగామన్నారు. అలాగే విశ్వబ్రాహ్మణ సంఘానికి ఏపని కావాలన్న నేరుగా వచ్చి అడిగితే తక్షణం చేసేందుకు తాను కృషి చేస్తానన్నారు. భవిష్యత్ లో ఈసంఘాన్ని మరింత బల పర్చుకొని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నెల్లిపూడి బ్రాహ్మాజీ, లంగోజు వీరన్న, లక్కోజు శ్రీను, లంక శ్రీను, నక్కా సత్తిబాబు, కౌన్సిలర్ కుక్కడపుబాలాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి గణన సర్వే వేగవంతం

కోటనందూరు: సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సర్వే వేగవంతంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మండలంలో మొత్తం 683మంది విద్యార్థులు బడి బయట ఉన్నారని సాధికార సర్వేలో వెల్లడైంది. బడి బయట పిల్లలపై సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో విద్యార్థి గణన చేయాలని నిర్ణయించడంతో ఆ మేరకు సర్వే చేపడుతున్నారు. అందులో భాగంగా మొత్తం 683 పిల్లలతో మొదటి విడతగా 330 మంది విద్యార్థులు వివిధ పాఠశాలలో ఆన్‌లైన్‌లో నమోదు అయినారు. 185 మంది విద్యార్థులు వలస పోయినట్లు 15మంది బడి ఈడు పిల్లలు కంటే తక్కువ వయస్సు ఉన్నవారు 78మంది బడి ఈడు వయస్సు దాటిన వారు 15మంది పెళ్ళియిపోయి వచ్చినట్లు, ముగ్గురు చనిపోయినట్లు, 53మంది విద్యార్థులు రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో చదువుతున్నట్లు గుర్తించామని సీఆర్‌పీ పి.బాబ్జి తెలిపారు. అయితే దీని ఆధారంగా రెండో విడత సర్వే చేయాలని సర్వశిక్షాభియాన్ ఆదేశించడంతో విద్యార్థి గణన మరింత వేగవంతం చేస్తున్నారు. ఈ మేరకు సీఆర్‌పీలు, పార్ట్‌టైం సిబ్బందితో అన్ని గ్రామాల్లో ఈసర్వేను వేగవంతం చేస్తున్నామని విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు. త్వరలో ఈసర్వే పూర్తి అవుతుందని నివేదికలను మండల విద్యాశాఖ కార్యాలయంనకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు యర్ర శేఖర్, ఎం.వరహాలాబు, పార్ట్‌టైం టీచర్లు ఉన్నారు.


కేవో అగ్రహారంలో విద్యార్థిగణన సర్వే చేస్తున్న దృశ్యం

నేటి నుంచి శ్రీప్రకాష్ విద్యాసంస్థల వ్యవస్థాపక దినోత్సవం

తుని: స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థల 14వ వ్యవస్థాపన దినోత్సవం వేడుకలు శుక్రవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు శ్రీప్రకాష్ విద్యాసంస్థల లైజెన్ అధికారి పోలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఈ వేడుకల్లో తుని, పాయకరావుపేట, రాజమహేంద్రవరం, పెద్దాపురం, శ్రీప్రకాష్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు పాటల పోటీలు, జూనియర్, సీనియర్ విభాగాల్లో తునిలో రెడ్‌కాన్వెంట్‌లో జరుగుతుందన్నారు. అలాగే రెండో రోజు జరిగే ఈ పాటల పోటీల ఫైనల్స్‌కు న్యాయ నిర్ణేతగా ప్రముఖ సినీ గాయని గోపికా పూర్ణిమ వ్యవహరిస్తారన్నారు. అనంతరం ఆమె పాటలతో అలరిస్తారన్నారు. 19వ తేదిన మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తారన్నారు.

చంద్రన్న బీమా పేదలకు వరం

● ఎంపీటీసీ రమణ

కోటనందూరు: పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీటీసీ చింతల వెంకటరమణ అన్నారు. గురువారం కోటనందూరులో కొరుప్రోలు నారాయణమూర్తి చనిపోవడంతో ఆకుటుంబ సభ్యులకు చంద్రన్న బీమాలో భాగంగా తక్షణ సహాయంగా రూ.5వేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న బీమా పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తోందన్నారు. పేద కుటుంబాలు ఇబ్బంది పడకుండా ఉండాలనే లక్ష్యంతో ఈ బీమాను పెట్టడం జరిగింది. ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరియ్యమ్మ, బీమామిత్ర కుమారి తదితరులు పాల్గొన్నారు.


కోటనందూరులో చంద్రన్న బీమా అందజేస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్

తొండంగి రూరల్: ఈనెల 21, 22 తేదీల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు 23న ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్ ఉంటుందని ఎంఈవో షేక్ బాబ్జి తెలిపారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానంపై ఒక రోజు టెలికాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. మొదటి రోజు సగం మంది, రెండో రోజు సగం మంది హాజరు కావాలన్నారు. 23న హైస్కూల్ ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులపై శిక్షణ ఉంటుందన్నారు. సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులు శిక్షణకు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. ఆయా కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు టెలికాన్ఫరెన్స్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలో నేషనల్ అచీవ్‌మెంట్ టెస్టు నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు శిక్షణ ఉపయోగపడుతుందన్నారు.

● సినిమా గైడ్

తుని:

వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	నక్షత్రం

పాయకరావుపేట:

గౌతమ్	దర్శకుడు
సాయిమహల్	గౌతమ్
సూర్యమహల్	నక్షత్రం
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

ఎంఆర్ వ్యాక్సిన్‌తో ప్రాణాంతక వ్యాధులు దూరం

తునిరూరల్: చిన్నారుల్లో వ్యాప్తి చెందే ప్రాణాంతక వ్యాధులను తరిమికొట్టడంలో ఎంఆర్ వ్యాక్సిన్ఎంతగానో దోహదపడుతుందని టీడీపీ జిల్లా కార్యదర్శి చోడిశెట్టి త్రిమూర్తులస్వామి అన్నారు. ఎస్.అన్నవరం గ్రామంలో గురువారం ఆయన ఎంఆర్‌వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బందితో పాటుగా టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం





వాహనంలో వస్తువులపై ఆరా తీస్తున్న డీజీ సత్యనారాయణ



సదస్సులో విద్యార్థినులతో మాట్లాడుతూ...

వాహనంలో పనిముట్లన్నీ అందుబాటులో ఉండాలి

అగ్నిమాపకశాఖ డైరెక్టర్ ఆఫ్ జనరల్ సత్యనారాయణ

తుని: ప్రమాదంలో ఉపయోగపడే పనిముట్లన్నీ వాహనంలో అందుబాటులో ఉంచుకోవాలని అగ్ని మాపకశాఖ డైరెక్టర్ ఆఫ్ జనరల్ కె.సత్యనారాయణ తెలిపారు. స్థానిక అగ్నిమాపక కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రికార్డులను, స్టాక్ రూమ్‌లో ఉన్న పనిముట్లను పరిశీలించారు. అనంతరం అగ్నిమాపక వాహనంలో ఏఏ పనిముట్లు ఉన్నాయో బయటకు తీయించి ఏ వస్తువు దేనికి ఉపయోగిస్తారో ఫైర్‌మెన్‌లను అడిగారు. అలాగే తుఫాను సమయం విపత్తులో ప్రజలను కాపాడేందుకు వెళ్ళేటప్పుడు చెట్లు రోడ్లకు అడ్డంగా పడినప్పుడు వాటిని తొలగించేందుకు ఉపయోగించే కత్తి పరిశీలించగా కత్తికి పదును లేక పోవడంతో ఇలా ఉంటే కొమ్మలను తొలగించేందుకు రోజు మొత్తం పడుతుందన్నారు. వెంటనే పదును పెట్టించాలన్నారు. అనంతరం ఆధునిక పరికరాలను వినియోగించడంపై క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా పరిశీలించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో ఉదయ్‌కు మార్, తుని ఫైర్ ఎస్‌ఐ రమణ, సిబ్బంది ఉన్నారు.

సాధించగలనన్న శక్తి సామర్థ్యాలను గుర్తించుకోవాలి

జీవితంలో ఏదైనా సాధించగలనన్న శక్తి సామర్థ్యాలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని అగ్నిమాపకశాఖ డీజీ కె.సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక రోటరీహాల్‌లో ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సులో డీజీ సత్యనారాయణ మాట్లాడుతూ నేను చేయగలను, చేస్తాను అనే పదాలు జీవితాన్ని మార్పు చేస్తాయన్నారు. అవును అనే దాంతో జీవితంలో ఏదైనా సాధించవచ్చున న్నారు. ఉదాహరణకు తానేనన్నారు. ఎందుకంటే పదో తరగతిలో కేవలం 58శాతం మార్కులే సాధించానన్నారు. అలాగే ఇంటర్మీడియట్‌లో అయితే ఏకంగా ఫైల్ అయ్యానన్నారు. అయితే నేను సాధించగలనన్న ధృక్పథమే తనను ఐపీఎస్ చేసింద న్నారు. అలాగే సచిన్ టెండూల్కర్ తల్లిదండ్రులు తన బిడ్డను డాక్టర్ చేయించాలనుకున్నారన్నారు. అయితే అతడికి క్రికెట్‌పై మక్కువ ఉండడంతో ఆబ్యాట్ ద్వారానే భారత్ రత్న అయ్యారన్నారు. అలాగే ప్రతి విద్యార్థిలో ఏదోఒక నైపుణ్యం ఉంటుంది. దానికి పదును పెట్టినప్పుడు అనుకున్నది తప్పని సరిగా సాధించగలుగుతారన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

చురుగ్గా రహదారి అభివృద్ధిపనులు

తొండంగి రూరల్: ఏవీ నగరం రహదారి అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. పెరుమాళ్ళపురం కత్తిపూడి రహదారి విస్తరణలో భాగంగా రహదారిని రెండువైపులా విస్తరించి నిర్మాణపనులు చేపట్టారు. అలాగే రావికంపాడు ఏవీ నగరం మధ్య రహదారినికూడా విస్తరించి మెటల్ వేశారు. గతంలో ఉన్న రహదారితో పాటు విస్తరించిన రహదారిని మెరుగ్గా నిర్మిస్తున్నారు. విస్తరించిన రహదారికి అనుగుణంగా ఇప్పటికే పలు చోట్ల కల్వర్టుల నిర్మాణాలు కూడా చేపట్టారు. ఇప్పటికే జమ్మేరు కాల్వపై రెండు ప్రధాన బ్రిడ్జిలు పూర్తి కావడంతో కొత్తగా నిర్మించిన రహదారి మీదుగా ప్రయాణాలు సాగించేందుకు వీలు కలుగుతుంది. జాతీయ రహదారి నుంచి బీచ్ రోడ్డుకు అను సంధానంగా రహదారి ఉండడంతో ఎక్కువ మంది వాహన దారులు ఈమార్గం గుండా ప్రయాణించే వీలుంటుంది.



ఏవీ నగరం రహదారిని నిర్మిస్తున్న దృశ్యం

పరదేశమ్మకు పల్లకీ సేవ

తునిరూరల్: ఎస్.అన్నవరం ప్రజలు ఆరాధ్య గ్రామ దేవతగా విరాజిల్లుతున్న పరదేశమ్మ అమ్మకు పల్లకీ సేవా కార్యక్రమం గురువారం అట్టహాసంగా నిర్వహించారు. అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురష్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవను గ్రామ పురవీధుల్లో శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు అర్చకస్వామి పేర్కొన్నారు. అమ్మవారి నిత్యపూజలో భాగంగా కుంకుమార్చనలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



ఎస్.అన్నవరంలో పరదేశమ్మ అమ్మవారి పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

గండేపల్లి: మండలంలోని ఎన్టీరాజాపురానికి చెందిన ప్రేమజంట గురువారం గండేపల్లి పోలీసులను ఆశ్రయిం చింది. ఎన్టీరాజాపురానికి చెందిన కుక్కల లోవరాజు, కాకి నాడ రమణయ్యపేట ఖండిబిల్లి అనంతలక్ష్మి కొంత కాలం గా ప్రేమించుకుంటున్నారు. పెద్దలు పెళ్లికి అంగీకరించక పోవడంతో గురువారం తెల్లవారుజామున సోమవరం ఆలయంలో పెళ్లి చేసుకుని గండేపల్లి పోలీసులను ఆశ్ర యించారు.

వ్యాపార, వాణిజ్య రంగాల్లో యువత రాణించాలి

● యనమల కృష్ణుడు

తొండంగి అర్బన్: యువత ఎవరికి వారు స్వంతంగా వ్యాపార, వాణిజ్య రంగాల్లో రాణించాలని జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మన్ల చాంబర్ కన్వీనర్ యనమల కృష్ణుడు అన్నారు. గరువారం ఆయన ఒంటిమామిడి గ్రామంలో ఓప్రైవే టు వ్యాపార సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ యువత ఉద్యోగాలు, ఉపాధి హామీ అంటూ వెంపర్లాడే బదులు స్వంతంగా వ్యాపార, వాణిజ్యాలు చేసి రాణిస్తే తాము ఉపాధి పొందడంతో పాటు తోటి వారికి ఉపాధి కల్పించిన వారవుతారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేస్తే సమాజం దానంతటదే పురోభివృద్ధి సాధించడం కాయ మన్నారు. సర్పంచ్ చొక్కా హరిబాబు మాట్లాడుతూ దానవాయిపేట పంచా యితీ ప్రముఖ వ్యాపార కేంద్రంగా రాణించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో తీరప్రాంతంలో పరిశ్రమలు వస్తే దానవాయిపేట పంచాయితీ మరింత అభివృద్ధి సాధించడం జరుగుతుందన్నారు. కోడ వెంకటరమణ, పేకేటి హరికృష్ణ, పేకేటి యజమాని, బద్ది బుజ్జి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మురాలశెట్టి సత్యనారాయణ, నేమాల సత్యనారాయణ, గోస ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



నూతన వ్యాపార సంస్థను ప్రారంభిస్తున్న యనమల కృష్ణుడు

ప్రభుత్వ పథకాల్లో కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యం

● యడ్ల బేతాళుడు

తొండంగి అర్బన్: ప్రభుత్వ పథకాలు, ఇతర అభివద్ధి, సంక్షేమ పథకాల్లో కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యాన్నిచ్చి ఎంపిక చేస్తామని మండలాభి వృద్ధి కమిటీ ఛైర్మన్ యడ్ల బేతాళుడు అన్నారు. గురువారం ఆయన పంపా ఆయకట్టు ప్రాంతాల రైతులను కలిసి మాట్లాడారు. ఈ ఏడాది పంపా ఆయకట్టు చివరి భూములకు సైతం నీరందించి పంటలు పండించుకునేలా చేస్తామని దీనిపై యనమల సోదరులు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. మండలంలో ఇటీవల ప్రభుత్వ కార్యక్రమాల అమలు వేగం పుంజుకుందని దాన్ని అందరూ గుర్తించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు కూడా అంతే వేగంగా స్పందించి అభివృద్ధిని అందిపుచ్చుకోవాలన్నారు. ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. దీనిపై అధికారులక్కూడా వేగంగా స్పందించాలని ఆదేశాలిచ్చారన్నారు. అందుకనుగుణంగా నిధులను కూడా ఇస్తామని యనమల సోదరులు భరోసా ఇచ్చారన్నారు. ఇకపై పార్టీ పటిష్టతకు అందరూ దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా బల హీన వర్గాలకు పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. కాపులకు ప్రత్యేక కార్పొరేషను ద్వారా నిరుద్యోగ యువతకు రుణాలివ్వడం తెలుగుదేశం ఘనతగా ప్రచారం చేయాలన్నారు. దీనిపై ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన భాధ్యతకూడా కార్యకర్తల పైనే ఉందన్నారు. దూలం బుజ్జి, బంటుపల్లి అన్వేష్, చీకట్ల చక్రరావు, పంపా ఛైర్మన్ మాకినీడి రాంబాబు, పడాల సత్యనారాయణ, మాకినీడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న యడ్ల బేతాళుడు

ఘనంగా శ్రీకృష్ణ విగ్రహం ప్రతిష్ఠ

ధవళేశ్వరం:ధవళేశ్వరం ఎర్రకొండ శ్రీరామ్‌నగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని వడ్లమూడి కృష్ణమూర్తి ఇంటివద్ద శ్రీకృష్ణుడి విగ్రహ ప్రతిష్ఠాపనా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూ ధర్మరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు చేదులూరి గరవయ్య, మారిన రాంబాబు, పుట్టా రాజరావు, సామర్లకోట మున్సిపల్ కౌన్సిలర్ నేతల వెంకటలక్ష్మీహరిబాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణలీలలు, శ్రీకృష్ణతత్వం, హిందూధర్మంపై చేదులూ రి గవరయ్య ప్రసంగం భక్తులను ఆకట్టుకుంది. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీ నాగేశ్వరరావు, మట్టావెంకటకృష్ణ, బి.జనార్ధనరావు, రామతులసీ, వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



పారిశుధ్య సమస్యపై దృష్టి సారిస్తున్నాం

ఎస్.వి.ఆదిత్య, కార్యదర్శి, హుకుంపేట

● గ్రామంలో మంచినీటి ఎద్దడి ఉందా?
రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేటలో మంచినీటి ఎద్దడిలేదు. వీధిలైట్ల సమస్య ఉంది. దీనిని రెండు మూడు రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు చెపడుతున్నాం.

● పారిశుధ్య నిర్వహణ ఎలా ఉంది?
గ్రామంలో రామకృష్ణనగర్‌లో కొన్నిప్రాంతాలు గణేష్‌నగర్, వరలక్ష్మీకాలనీ తదితరప్రాంతాల్లో పారిశుధ్య సమస్య ఉంది. వాటిపై దృష్టి సారిస్తున్నాం. ప్రధానంగా డ్రైనేజ్ సమస్య ఉంది.

● అనధికార లే అవుట్‌లపై మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?
అనధికార లేఅవుట్‌లు, అనధికార భవనాల యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నాం. అపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చెపడతాం.

● ఇంటి పన్నులు బకాయి ఎంత ఉంది?
గ్రామంలో సుమారు 30లక్షల వరకు బకాయిలు ఉన్నాయి. వారికి కూడా నోటీసులు జారీ చేస్తున్నాం.

● రాజమహేంద్రవరం రూరల్

విద్యాభివృద్ధికి రాము సేవలు అభినందనీయం

కడియం: విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుడు రాముచేసిన సేవలు అభినందనీయమని మురమండ సర్పంచ్ ఈదర పాపారావు అన్నారు. మురమండ పాఠశాలలో పని చేసి ఇటీవల బదిలీపై వెళుతున్న రామును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మార్గాని సత్యానారాయణ, సర్పంచ్ ఈదర పాపారారవు, ఎంపీటీసీ కుందుం సత్యానారాయణ, ఎంఈవో వి.లజపతిరాయ్, ఉపాధ్యాయులు చిలుకూరి శ్రీనివాసరావు, ఉంగరాల వీరభద్రరావు, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు దాసరి శివ పాల్గొన్నారు.



రాము దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

● సినిమా గైడ్

వీఎస్ మహాల్	ఫిదా
శ్రీవిజయాటాకీస్	జయ జానకి నాయక
శ్రీవెంకటసూర్య	నేనే రాజు నేనే మంత్రి
మురళీకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి





సమావేశంలో మాట్లాడుతున్న ఆర్మ్‌స్ట్రాంగ్, యూనిట్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

ఎస్‌డబ్ల్యూఎం యూనిట్ నిర్వహణపై శిక్షణ

● పాల్గొన్న రూరల్, రంగంపేట, సీతానగరం ఎంపీడీవోలు

రాజమహేంద్రవరంరూరల్: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్లను నెలకొల్పాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ యూనిట్లు నెలకొల్పడంలో గ్రామాలు చాలావరకు వెనకబడి ఉన్నాయి. వీటిద్వారా చెత్త రహిత (జీరో వేస్టు) గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ధ్యేయం. జిల్లావ్యాప్తంగా సుమారు 70 చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను నెలకొల్పారు. వీటిలో జిల్లాలో 8 కేంద్రాలను పనితీరులో అత్యుత్తమ కేంద్రాలుగా నిర్ణయించారు. దీనిలో రాజమహేంద్రవరం రూరల్ మండలం వెంకటనగరంలో నెలకొల్పిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఒకటి. అన్ని గ్రామాల్లోను ఇలాంటి కేంద్రాలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో రూరల్ మండలానికి చుట్టుప్రక్కల మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులకు, మండల స్థాయి అధికారులకు వెంకటనగరంలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్దకు తీసుకొచ్చి యూనిట్ పనితీరుపై శిక్షణా కార్యక్రమం డీఆర్‌పీ ఆర్మ్‌స్ట్రాంగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నెలకొల్పడం ద్వారా గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా నెలకొల్పడమే కా కుండా గ్రామంలో కొంతమందికి జీవనోపాధి కల్పించవచ్చన్నారు. దీంతోపాటు యూనిట్లు ద్వారా వచ్చే సేంద్రియ ఎరువును అమ్మడం ద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ మండలం ఎంపీడీవో రమణారెడ్డి, సీతానగరం ఎంపీడీవో శ్రీనివాస్, రంగంపేట ఎంపీడీవో కిషోర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి కే స్టీఫెన్, ఏరుబండి శివనాగేశ్వరరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనధికార లే అవుట్‌లు, కట్టడాలపై

విజిలెన్స్ అధికారుల ఆరా

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలం పరిధిలోని 10 గ్రామాలకు సంబంధించి అనధికార లేఅవుట్‌లు, అనధికార భవనాలపై విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు. దీనిలో భాగంగా గ్రామపంచాయతీ అధికారులను కలిసి వివరాలను సేకరిస్తున్నారు. ఇప్పటికే హుక్కుంపేట, పిడింగొయ్యి గ్రామాలకు సంబంధించి నివేధికలు కోరారు. గ్రామాల్లో అనధికార లేఅవుట్‌లు ఎన్ని ఉన్నాయి.

గతంలో వేసిన లేఅవుట్‌లలో సామాజిక స్థలాలు పంచాయతీ ఆధీనంలో ఉన్నాయా, సంబందిత స్థలం పంచాయతీకి రిజిష్టర్ అయిందా లేదా, అదేవిధంగా గతంలో విజిలెన్స్ అధికారులు అనధికార కట్టడాలు, లే అవుట్‌లపై ఇచ్చిన నివేధికకు సంబందించి ఎలాంటి చర్యలు చెపట్టారు, వారందరికీ నోటీసులు జారీ చేసారా లేదా తదితర అంశాలపై పూర్తిస్థాయి నివేదికను అందించాల్సిందిగా పంచాయతీ అధికారులను కోరారు. గతంలో ఎల్‌ఆర్‌ఎస్ ఫీజులు కట్టించుకోవడంలో కోట్లాదిరూపాయలు అవకతవకలు జరిగాయి. పిడింగొయ్యి హుక్కుంపేట గ్రామా ల కార్యధర్శులకు సంబందిత సొమ్ము తక్షణమే వసూలు చేయాలని అర్జింట్ నోటీసులు డీపీవో ద్వారా పంపించారు. నేటికి 20శాతం కూడా వసూలు చేయలేదు. వీటిపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వెంకటనగరం పంచాయతీపరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలు అనధికార లేఅవుట్‌లకు సంబంధించి రికార్డులను విజిలెన్స్ అధికారులు తీసుకుని వాటిపై చర్యలు చెపట్టనున్నారు.

నర్సరీల అభివృద్ధికి ప్రభుత్వం ముందుంటుంది



విజయవాడలో ఎమ్మెల్యే గోరంట్లను కలిసిన నర్సరీ రైతులు

కడియం:అంతర్జాతీయంగా పేరుగాంచిన కడియం నర్సరీల అభివృద్ధికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్లబుచ్చ య్య చౌదరి తెలిపారు. విజయవాడలో ఆర్గానిక్ కం నర్సరీ ఎక్స్‌పో కార్యక్రమంలో హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో నర్సరీల విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబునాయుడుని కలిసి తమ సమస్యను విన్నవించేందుకు నర్సరీ రైతులు విజయవాడ వెళ్ళారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్లను కలిశారు. ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ఇప్పటికే నర్సరీల విద్యుత్ సమస్యను సీఎం చంద్రబాబు దృష్టిలో ఉంచామన్నారు. ఉచిత విద్యుత్ జీవోకు తనవంతు కృషి చేస్తానని నర్సరీ రైతులు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మార్గాని సత్యానారాయణ, వైస్ ఎంపీపీ, వెలుగుబంటి నాని, వారా రాము, పాలపర్తి ప్రకాష్, ఐఎన్ఏ, కేఎన్ఏ రంగాల అధ్యక్షులు పళ్ళ సుబ్రహ్మణ్యం, పుల్లా చంటి, నర్సరీ రైతులు, తాడాల వీరాస్వామి, గంగుమళ్ళ నాగేష్, గెడ్డం శివ, బొడపాటి గోపి తదితరులు ఉన్నారు.

మంత్రిపై చర్యలు తీసుకోవాలని తాహసీల్దార్‌కు వినతి



తాహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దళిత నాయుకులు

ధవళేశ్వరం:మంత్రి ఆదినారాయణరెడ్డి దళితుల మనోభావాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని ఆయన వ్యాఖ్యలతో రాష్ట్రలోని దళితులంతా మనోవేదనకు గురయ్యారని కాబట్టి మంత్రి పై చర్యలు తీసుకోవాలని ధవళేశ్వరం దళిత నాయకులు మెల్లిమి రాజేష్‌గాంధీ, గునిపే కిరణ్‌కుమార్‌లు గురువారం రూరల్ తాహసీల్దార్ పోసయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ పదవుల లో ఉన్నవారు ఒక వర్గం మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సదరు మంత్రి వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని దళిత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మంత్రి వ్యాఖ్యలపై దళితుల ఆగ్రహం



వేమగిరిలో ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

కడియం: దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ వేమగిరిలో గురువారం దళితులు నిరసన తెలిపారు. వైసీపీ రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి బడుగు చిన్ని ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చెపట్టారు. మంత్రి స్థాయిలో ఉండి ఆదినారాయణరెడ్డి ఇలా వ్యాఖ్యలు చేయడం దారుణం అన్నారు. దళితులు స్వశక్తితో నేడు ఎంతోమంది ఉన్నత పదవులలో ఉన్నారని తెలిపారు. మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులకు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. బడుగు చిన్ని, చింతపల్లి రాజ్‌కుమార్, అరవింద్, సీలి జాన్, బూలా రాజేష్, పీతల అశోక్, కాగిత ప్రసాద్, పీతల నాగభూషణం పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజంకోసం పాటు పడాలి

కడియం: ప్రతిఒక్కరూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాటుపడాలని వేమగిరి సర్పంచ్ గుత్తుల హరిప్రసాద్ అన్నారు. వేమగిరిలో గురువారం రూబెల్లా వ్యాక్సిన్ వేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వైద్యంకోసం అనేక కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందన్నారు. 9 నెలలనుంచి 15 సంవత్సరాలలోపు విద్యార్థులకు వ్యాక్సిన్‌లు వేయించి వారు ఆరోగ్యానికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నాగబాబు, అన్నవరం, సురేష్, హెచ్‌ఎం రాజు, ఉపాధ్యాయులు, వైద్యశిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వేమగిరిలో రూబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి
రాజమహేంద్రవరం రూరల్
13
శుక్రవారం 18/8/2017
రాజమహేంద్రవరం రూరల్ । ధవళేశ్వరం । కడియం

అవినీతి ఆరోపణలపై వీఆర్వో శ్రీరామచంద్ర మూర్తి సస్పెన్షన్

రౌతులపూడి: పి.చామవరం, శృంగవరం గ్రామాల వీఆర్వో ఎం.శ్రీరామచంద్రమూర్తి సస్పెండయ్యారు. కలెక్టరేట్ నుంచి ఉత్తర్వులు అందినట్టు తహసీల్దార్ ఎం.సావిత్రి తెలిపారు. అవినీతి ఆరోపణలపై సస్పెండ్ చేసినట్టు తెలిపారు. తరచూ గ్రామస్థులను డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేసినట్టు తెలిపారు. ఆయన స్థానంలో శృంగవరానికి చెందిన శివరామకృష్ణకు, పి.చామవరం నాగేశ్వరరావుకు అదనపు బాధ్యతలు ఇచ్చినట్టు తెలిపారు. వీఆర్వోలపై అవినీతి ఆరోపణలు వస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

మిలీనియం మిత్రమండలి ఔదార్యం



విద్యార్థినికి సాయం అందజేస్తున్న మిలీనియం మిత్రమండలి

కడియం: గత ఐదేళ్లుగా మిలీనియం మిత్రమండలి చేస్తున్న సేవలు అభినందనీయమని మురమండ సర్పంచ్ ఈదర పాపారావు తెలిపారు. తమ మిత్రుడు కసిరెడ్డి దుర్గాప్రసాద్ జ్ఞాపకార్థం ఆయన మిత్రులు మిలీనియం మిత్రమండలి అనే సంస్థను ఏర్పాటు చేసి ప్రతిఏటా 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తుంటారు. ఈ ఏడాది మిలీనియం మిత్రమండలి 10మంది విద్యార్థులకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మిలీనియం మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

విద్యుతX స్తంభాలతో రోడ్లు ఛిద్రం



ట్రాక్టరుతో సిమెంట్ విద్యుతX స్తంభాలను ఈడ్చుకు వెళుతున్న దృశ్యం

సీతానగరం: మండలంలోని రోడ్డు అనతి కాలంలోనే శిథిలావస్థకు చేరుతున్నాయి. లక్షలాది రూపాయలతో వేసిన రోడ్డు మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలుతున్నాయి. భారీవిద్యుతX స్తంభాలను ట్రాక్టరు కట్టి రోడ్డుపై ఈడ్చుకు వెళ్లడంతో రోడ్లు పాడవుతున్నాయి. రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పలుమార్లు హెచ్చరించినా ప్రభుత్వ పనులలోనే ఇటువంటి సంఘటనలు చోటుచేసుకోవం గమనార్హం. ఆయన మాటలు అధికారులే నిర్లక్ష్యం చేయడంతో సామాన్యులు కూడా భారీ వస్తువులను రోడ్లపై ఈడ్చుకుని వెళుతున్నారు. దీనివల్ల రోడ్లు పాడవుతున్నాయి. ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థిపై దొంగతనం కేసు

తుని: విశాఖ జిల్లా నాతవరం మండలం శృంగవరానికి చెందిన బీటెక్ విద్యార్థిపై గురువారం తుని రైల్వే పోలీసులు దొంగతనం కేసు నమోదు చేశారు. ఈనెల 13న మంజుల అనే ప్రయాణికురాలు ఒకటో నెంబరు ప్లాట్‌ఫారంపై గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు తుని రైల్వేస్టేషన్‌లో వేచి ఉంది. రాజమహేంద్ర వరంలో ఇంజనీరింగ్ చదువుతున్న ఆ విద్యార్థి ఆమె మెడలోని పుస్తెలతాడును లాక్కున్నాడు. ఆమె బలంగా పట్టుకోవడంతో ఆ వస్తువు రెండు ముక్కలైంది. సగభాగం బంగారు తాడుతో దొంగ పరారయ్యాడు. బంధువులకు ఫోన్‌చేసి రైల్వే జీఆర్పీ పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. గురువారం ప్లాట్ ఫారంపై ఆ విద్యార్థి అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో పోలీసులు పట్టుకున్నారు. దొంగిలించిన బంగారు వస్తువును రికవరీ చేసి, కేసునమోదు చేసినట్టు ఎస్ఐతిరుపతయ్య తెలిపారు.

'ఆదినారాయణ రెడ్డిని బర్తరఫ్ చేయాలి'

గోకవరం: దళితుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన ఆదినారాయణ రెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని మండలంలోని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు వారు గోకవరంలో గురువారం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు దేవీచౌక్ నుంచి బయలుదేరి పాతబస్టాండ్ వరకు మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు ప్రదర్శన నిర్వహించారు. అనం తరం పోలీస్‌స్టేషన్‌లో మంత్రి ఆదినారాయణరెడ్డిపై అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.

ప్రజారోగ్యంపై కల్తీ పడగ

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వ్యాపార కేంద్రాలు

రాజానగరం: ఆహార కల్తీలతో ప్రజారోగ్యం మంచం పడుతోంది. నాసిరకం వంట నూనె వాడకం, వాడిన నూనెను మళ్లీ మళ్లీ వినియోగిస్తుండటం వ్యాపారస్తులకు నిత్య కృత్యమై పోతోంది. అంతేకాకుండా ఆహార పదార్థాలు ఆకర్షణ కోసం రంగులు అద్దడం, కల్తీ నాసిరకం కారం, సెనగపిండి, పసుపు వంటి పదార్థాలతో కూడిన వంటకాలతో వినియోగదారులు ఆనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారు. దీనిని నిరోదించాల్సిన ఆహార పదార్థాల తనిఖీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రమైన రాజానగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వందల సంఖ్యలో ఆహార, భోజన హోటళ్లు, బజ్జీలు, మిఠాయి దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. నిత్యం వేలాది రూపాయల వ్యాపారం వీటి ద్వారా జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం వంటకాల్లో శుచి, శుభ్రత పాటించడంలేదని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. జంక్ ఫుడ్స్ వల్ల కూడా ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. పరిశుభ్రత పాటించక పోవడం వల్ల అతిసారం, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

జాడలేని తనిఖీలు

ఆహార కల్తీ నిరోధించే అంశంలో పర్యవేక్షణ తగ్గిందనే విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఆహార భద్రత, స్టాండర్డ్ చట్టం-2006 అమలు బాధ్యతను పుర పాలక సంఘాల నుంచి జిల్లా ఆహార కల్తీ నిరోధక శాఖకు అప్పగించారు. పురపాలక సంఘాలకు అధికారం ఉన్న సమయంలో ప్రతి నెలా ఆహార తనిఖీ అధికారి 12 నమూనాలు తీసి ప్రయోగశాలకు కల్తీ నిర్ధారణకు పంపించాల్సి ఉండేది. మేజర్ పంచాయతీలకు ఒక్కొక్క అధికారి ఉండేవారు. ప్రస్తుతం జిల్లా ఆహార కల్తీ విభాగంలో ఒక గెజిటెడ్ అధికారి మాత్రమే ఉండటంతో కల్తీ వ్యాపారుల ఆగడాలు రోజు రోజుకు పెచ్చు మీతిపోతున్నాయి.

అవగాహన ఏదీ..

విక్రయదారులకు ఆహార పదార్థాలపై దుమ్ము, ధూళీ పడకుండా మూతలతో కప్పి ఉంచాలని తెలియజేయాల్సి ఉంది. ఆవిధంగా అమలుచేయని వారిపై అపరాధ రుసుం విధించాలి. వారు కొనుగోలుచేసే ముందు ముడి సరుకుల్లో కల్తీలు జరిగితే ఎవరికి ఫిర్యాదు చేయాలనే అంశంపై కూడా అవగాహన ఉండాలి. కల్తీ ఉన్న అహార పదార్థాల బారిన పడి రోగాలు తెచ్చుకుంటున్న వారి సంఖ్య అధికంగా ఉంటోంది. మండలంలోని 6మందుల దుకాణంలో నిత్యం లక్షలాది విలువైన ఔషధాలు అమ్ముతుండటం గమనార్హం. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రంగనాథ స్వామి ఆలయాన్ని బాగుచేయండి



శిథిలమైన రంగనాథస్వామి ఆలయం

కోరుకొండ: ఎన్నో వందల సంవత్సరాల చారిత్రక నేపథ్యం గల కోరుకొండ శ్రీరంగనాథస్వామి వారి ఆలయాన్ని మరమ్మతులు చేసి బాగుచేయాలని, ఆలయ జీర్ణోద్ధరణకు ప్రభుత్వ సహకరించాలని భక్తులు కోరుతున్నారు. కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి దక్షిణం వైపు గల రంగనాథస్వామి ఆలయం ఎంతో విశిష్టమైనది. ఈ ఆలయం ఒకప్పుడు రాజులచేత నిర్మించబడి వందలాది ఎకరాల భూములు కలిగి ఎంతో విశిష్టతను సంతరించుకుంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో గల ఈ ఆలయం ప్రస్తుతం అన్నవరం దేవస్థానం అజమాయిషీలో ఉంది. ప్రతి సం వత్సరం కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజు రాత్రి రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాలు నిర్వహిస్తారు. అదేవిధంగా దనుర్మాసంలో భోగిపండుగ రోజున గోదారంగనాథుల కల్యాణం నిర్వహిస్తారు. శ్రీవైష్టవ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం 5 రోజులపాటు ఈ ఆలయ ప్రాంగణంలో విశిష్టాద్వైత పండిత సభ లు నిర్వహిస్తారు. ఇంత ప్రాధాన్యత గల రంగనాథస్వామి ఆలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. భూపతిపాలెం గ్రామంలో వందల ఎకరాలు భూములు ఉన్నట్లు శిలాశాసనాలు తెలియజేస్తున్నాయి. అందువల్ల రంగనాథస్వామి వారి ఆలయానికి తక్షణం మరమ్మతులు జరిపించి స్వామివారికి పూర్వవైభవం తీసుకురావాలని గొట్టుముక్కల అన్నమాచార్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.



అన్నమాచార్యులు



వర్షం నీరు కారుతున్న స్లాబ్‌లు

బ్యాంకు రుణాలకు ఇంటర్వ్యూలు

రాజానగరం: మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, ఫెడరేషన్ ద్వారా రుణాలు పొందడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం స్థానిక మండల ప్రజాపరిషతX కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఈవోపీఆర్అండ్ఆర్డీ జాన్‌మిల్టన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన రాజానగరంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, కెనరా బ్యాంకు మేనేజర్లు హాజరై అభ్యర్థులకు ఆయా యూనిట్లకు సంబంధించిన ఇంటర్వ్యూలు చేశారన్నారు. ఈ ఇంటర్వ్యూలకు దాదాపు 200మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. వీరందరికి వచ్చే నెల మొదటి వారంలో యూనిట్లు మంజూరు చేస్తారని ఈవోపీఆర్అండ్ఆర్డీ చెప్పారు. ఈఇంటర్వ్యూలో మండల జన్మభూమి కమిటీ చైర్మన్ బచ్చు ప్రసాద్ పాల్గొన్నారు.



మండల పరిషతX కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు

బాపు కుటీరానికి కొత్త రూపు



రేకులషెడ్‌గా మారి కొత్తరూపు సంతరించుకున్న బాపు కుటీరం

సీతానగరం: కస్తూర్బాగాంధీ జాతీయ స్మారక సంస్థలోని బాపు కుటీరం కొత్తరూపు సంతరించుకుంది. మహాత్మాగాంధీ 1923-1933లలో సీతానగరం ఆశ్రమాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన బసచేసిన ఆవిరి గడ్డి కుటీరం ఆయన జ్ఞాపకార్థం మార్పులేకుండా ఇప్పటి వరకు యథాతథ స్థితిని కొనసాగించారు. కాగా గత వేసవి కాలంలో బాపు కుటీరం అగ్ని ప్రమాదానికి గురికావడంతో హుటాహుటిన అలనాటి జ్ఞాపకాలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. తదుపరి ఆవిరిగడ్డి కుటీరం ప్రస్తుతం రేకులషెడ్‌గా మారి సురక్షితంగా ఉంది.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

కోరుకొండ: పవిత్ర శ్రావణమాసం దశమి గురువారం సందర్భంగా కోరుకొండ మండలం బురుగుపూడి ద్వారాకా షిరిడీ సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు అర్చనలు, నిర్వహించారు. ఈసందర్భంగా బాబావారిని 108 లీటర్ల పాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ గురుదేవులు మామిడిపల్లి రామారావు, ఆలయ చైర్మన్ కంటే నాగకేశవరావు ఆధ్వర్యంలో బాబావారికి ప్రత్యేక పూజలు, పంచహారతులు, విశేష అర్చనలు జరిగాయి. ఈసందర్భంగా బాబా ఆలయంవద్ద సాయిచాలీసా పారాయణ, సాయిసచరిత్ర పారాయణ నిర్వహించారు. సాదువులకు, సన్యాసులకు, నిరుపేదలకు వస్త్రదానం చేశారు. అనంతరం పెద్దఎత్తున భక్తులందరికీ అన్నసమారాధన నిర్వహించారు. .

పీఠంలో సుబ్రహ్మణ్యేశ్వరుడికి త్రిశతి హోమం

రాయవరం: మండలంలోని వెదురుపాక విజయ దుర్గాపీఠం 45వ వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి త్రిశతి హోమం, స్వామికి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. తమిళనాడు తిరుత్తణి అర్చకులు, వేదపండితులతో శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి త్రిశతి హోమం నిర్వహించారు. వేదపండితులు సంపత్‌గురుకుల్, గోపిగురుకుల్ ఆధ్వర్యంలో వివిధ రకాల పుష్పాలతో అష్టోత్తర, సహస్ర నామ అర్చనలు నీరాజన మంత్రపుష్పాలు, పూర్ణహుతి జరిపారు. పీఠాధిపతి గాడ్ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ సుబ్రణ్యేశ్వరస్వామిని పూజించడం వల్ల సంతాన ప్రాప్తి, శత్రుజయం, సకలశుభాలు కలుగుతాయన్నారు. అనంతరం శాంతి కల్యాణం ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన శ్రీసాయిసత్సంగ నిలయం ఆధ్యాత్మికవేత్త కోట సునీల్‌కుమార్, అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు మాజీ సభ్యుడు కందర్ప హనుమాన్, ద్రోణంరాజు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

10 కిలోల గంజాయితో ముగ్గురి అరెస్టు

తునిరూరల్: గంజాయిని అక్రమంగా తరలిస్తూ ముగ్గురు చిక్కినట్టు ఎస్ఐ కె.సుధాకర్ తెలిపారు. విశాఖ జిల్లా నర్సీ పట్నం నుంచి అన్నవరం వైపు గంజాయిని తరలిస్తుండగా జగన్నాథగిరి కూడలిలో పట్టుబడినట్టు తెలిపారు. నిందుతులు నర్సీపట్నానికి చెందిన ఉల్లి కోటేశ్వరరావు, నర్సీం లింగరాజు, శంకర్, పవర్‌తో పాటు ఓ ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసి రిమాండ్‌కు పంపుతున్నట్టు తెలిపారు.